كتاب التوحيد

1 تفهيم السنة

قال رسول الله ﷺ

من عبد قال لا اله الا الله ثم مات على ذلك الا دخل الجنة

# ఏక దైవారాధన

(కితాబుత్తౌహీద్)



teluguislam.net

ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ

కితాబుత్తౌహీద్ كتاب التوحيد

# ఏక దైవారాధన

مَا مِنْ عَبْدٍ قَالَ لَا إِلَهَ إِلَّا اللّٰهُ ثُمَّ مَاتَ عَلَى ذَٰلِكَ إِلَّا دَخَلَ الْجَنَّةَ

అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడని ఎవరైనా సరే విశ్వసించి అదే స్థితిలో మరణిస్తే అతడు తప్పక స్వర్గ ప్రవేశం పొందగలడు
(ముస్లిం)

రచన
**ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ**

అనువాదం
**అబ్దుల్ బాసిత్ ఉమరీ**

ప్రకాశకులు
**హదీస్ పబ్లికేషన్స్**
**హైద్రాబాద్, ఏ.పి. ఇండియా**

# Eka Daivaradhana

## Kitabut Thouhid (Telugu)

Written by : **Muhammad Iqbal Kailani**

Translated by : **Abdulbasith - Umari**

Edited by : Hafiz M.D. Abdul Rawoof Umari

All Rights Reserved with Publishers

Second Edition : August, 2005. Hijri.1426

Copies : 3000

Price : 50/-

Published by : **HADITH PUBLICATION**
**S. Abdul Wahid**
H.No. 8-4-549/314, Netaji Nagar,
Erragadda, Hyderabad-18
A.P. India.. Ph : 23700081

*Copies can be had from :*

**Abdur Rahman Anas**
**S/o. H.Md. Abdul Rawoof Umari**
B1/79, Western Colony,
Srisailam Dam, (East)
Kurnool Dist - 518 102,
Ph : 08524-285290
Cell : 9440291282

**NIZAM MOHIUDDIN**
51-987 A, Plot No. 17,
SBI Colony, Near Water Works,
Kurnool-518 003(A.P.) Ph: 251525

**HUDA BOOK DISTRIBUTORS**
455, Purani Haveli, Hyderabad - 2

**AL- ATHER ISLAMIC CENTRE**
#22-8-444, Purani Haveli, Hyd - 2

**Hadith Publications**
**Syed Ismail Hussaini**
H.No. 11-4-637/A/3,
A.C. Guards,
Hyderabad. A.P.

**MD. Abdul Mastan**
**H.No. 19-428/30 Z.P. Colony,**
chilkalapudi - 521002
Machilipatnam - 2
Krishna district.
Ph : 250027

**HUSSAMI BOOK DEPOT**
Machilikaman, Hyderabad.

**DECCAN TRADERS**
#23-2-378, 1st Floor,
Moghalpura,Hyderabad.

# హదీస్ పబ్లికేషన్స్ పరిచయం

దైవప్రవక్తగారి ప్రవచనాలను తిరస్కరించటానికి ఉద్యమాలు లేపిన విరోధుల దుష్ట యత్నాలు క్రొత్తవేమీ కావు, కానీ ప్రస్తుత కాలంలో ధర్మం గురించి విసుగు చెందిన, పశ్చిమ దేశస్థుల ఆలోచనా సరళికి చెందిన, అన్ని విధాల కట్టుబాట్లను విడనాడదలచుకున్న అనేక మంది భ్రష్టులు కట్టుదిట్టంగా నూతన విధానాలతో ఆ దుష్కార్యాన్ని నెరవేరుస్తున్నారు. ప్రవక్తగారి ప్రవచనాల గురించి అజ్ఞానం వల్ల, ఆ దుర్మార్గుల వలలో అతి తేలిగ్గా చిక్కుకుంటున్నారు. ధార్మిక విద్యావేత్తలకు తెలిసే యదార్థమేమిటంటే సన్మార్గ అనుసరణ కొరకు దివ్య ఖుర్‌ఆన్ బోధనలు మాత్రమే సరిపోతాయని, దైవప్రవక్తగారి ప్రవచనాల అవసరం లేదని భావించటం భ్రష్టత మరియు మూర్ఖత్వం అవుతుంది. స్వయంగా దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తన ప్రవచనాల ప్రాముఖ్యత మరియు ఆవశ్యకత గురించి నొక్కిచెప్పారు. తన అంతిమ హజ్ యాత్ర సందర్భాన ప్రసంగిస్తూ దైవప్రవక్త ఈ విధంగా వక్కాణించారు:

నేను మీ మార్గ దర్శకం కొరకు మీ యందు రెండు ఆధారాలు విడిచి వెళ్ళుచున్నాను. ఆ రెండింటినీ దృఢంగా పట్టుకుని ఉన్నంతకాలం మీరు భ్రష్టులు కాజాలరు. ఆ రెండు ఇవి. 1-అల్లాహ్ యొక్క గ్రంథమైన దివ్య ఖుర్‌ఆన్, 2-అతని ప్రవక్త యొక్క సదాచార విధానం-ప్రవచనాలు.

కావున స్పష్టమయ్యేదేమిటంటే సన్మార్గదర్శనం మరియు సత్య ధర్మానుసరణ కావాలంటే దివ్య ఖుర్‌ఆన్ మరియు పవిత్ర హదీసులు (ప్రవక్తగారి ప్రవచనాలు), ఈ రెండూ తప్పనిసరిగా కావాలి. ఇస్లాం ధర్మ ఆధారాల ద్వారా తెలిసేదేమిటంటే ఇస్లాం ధర్మశాస్త్ర నిర్మాణంలో దివ్య ఖుర్‌ఆన్ మరియు పవిత్ర హదీసులు, ప్రవచనాలు ఒకే స్థాయికి చెందిన రెండు దృఢమైన ఆధారాలు. అందుకని పవిత్ర హదీసులను, ప్రవచనాలను సందేహాస్పదాలుగా భావించి తిరస్కరిస్తే పూర్తి ఇస్లాం ధర్మాన్నే తిరస్కరించినట్లవుతుంది.

కావున దివ్య ఖుర్‌ఆన్ వలెనే పవిత్ర హదీసుల, ప్రవచనాల ప్రాముఖ్యతను స్పష్టపర్చటం, వాటిని బోధించటం అవశ్యం మరియు తప్పనిసరి. ఈ విధంగా ఈ ముఖ్య బాధ్యతను నెరవేర్చటానికి క్రీ.శ. 1985లో హదీస్ పబ్లికేషన్స్ అను ధార్మిక సంస్థ కిల్యాన్ వాలా నగరంలో, గుజ్రాన్‌వాలా జిల్లాలో స్థాపించబడింది.

ఈ సంస్థ లక్ష్యాలు ఈ క్రింద అతి క్లుప్తంగా ఇవ్వబడుచున్నవి.

1. ఇస్లాం ధర్మంలో, ధర్మశాస్త్ర నిర్మాణంలో దైవప్రవక్తగారి హదీసుల, ప్రవచనాల యదార్థ స్థానాన్ని మరియు వాటి ప్రాముఖ్యతను స్పష్టపరచటం.

2. దైవప్రవక్తగారి ప్రవచనాలకు విరుద్ధంగా చేయబడిన దుష్టాచారాలను, కల్పించబడిన అపోహలను ఖండించి దుర్మార్గులచేత సృష్టించబడిన అనుమానాలను, సందేహాలను నిర్మూలించటం.

3. దివ్య ఖుర్ఆన్ మరియు పవిత్ర హదీసుల వెలుగులో ఇస్లాం ధర్మ బోధనలను సులభ రీతిలో సామాన్య ప్రజల వద్దకు చేరవేయటం.

ఈ ఉత్తమ లక్ష్యాల సాధనయే మా ధ్యేయం. ఇందు గురించి మేము చేయదలచు కున్నదేమిటంటే, పవిత్ర హదీసుల ప్రసిద్ధ గ్రంథాల ముఖ్య అధ్యాయాల ఆధారంగా సులభ భాషలో సామాన్యరీతిలో ప్రవచనాలతోపాటు వాటి అనువాదం ఉండునట్లుగా, క్లుప్తంగా మరియు అందమైన రూపంలో పుస్తకాలు తయారుచేసి ప్రచురించాలి. ఈ విధంగా మేము తయారు చేసిన పుస్తకాల్లో సత్య స్వచ్ఛ ప్రవచనాలతోపాటు, అంతకంటే కొద్దిగా తక్కువ స్థానానికి చెందిన, ఆమోదిత, స్వీకార యోగ్యమైన ప్రవచనాలు కూడా పేర్కొనబడినవి.

అల్లాహ్ దయవల్ల మా ధార్మిక సంస్థ అతి స్వల్పకాలంలో ఊహించిన విధంగా, ప్రోత్సాహకరమైన ప్రగతి సాధించింది. ఈ సంస్థ ఇస్లాం ధర్మానికి సంబంధించిన వివిధ అంశాలపై తొమ్మిది పుస్తకాలను ప్రచురించింది. దానికి తోడుగా క్రీ.శ. 1987లో ఈ సంస్థ యొక్క ఒక శాఖ హైదరాబాదు-ఇండియాలో స్థాపించబడింది. ఈ ధార్మిక కేంద్రం ఉర్దూ భాషలోనే కాక ఆంగ్లం మరియు తెలుగు భాషలో కూడా వివిధ అంశాలపై ధార్మిక పుస్తకాలను ప్రచురించి, ఇస్లాం ధర్మసేవలో నిమగ్నమై ఉంది. అంతేకాక క్రీ.శ. 1990లో హైదరాబాదు-సింధులో కూడా మా సంస్థ యొక్క ఒక శాఖ స్థాపించబడింది, ఆ కేంద్రం కూడా మా సంస్థ యొక్క పుస్తకాలను సింధీ భాషలో అనువదించి ఇస్లాం ధర్మానికి సేవలందించుచున్నది.

**మా ప్రచురణల వివరణ**

ప్రచురించబడినవి:

1. ద్వైత ఖండన -అద్వైత నిరూపణ(ఏకదైవారాధన) (సింధీ, పష్తూ, బెంగాలి, ఫ్రెంచి, పారశీకం, చైనా భాష, తెలుగు, ఇంగ్లీషు, ఉర్దు)

2. ఖురాన్ హదీస్ వెలుగులో ప్రవక్త విధానం (ఉర్దూ, ఆంగ్లం,తెలుగు)

3. పరిశుభ్రతా ఆదేశాలు (ఆంగ్లం, ఫ్రెంచి, ఉర్దూ)

4. నమాజ్ ఆదేశాలు (ఉర్దు, తెలుగు)

5. శవ ఖనన (జనాజా) ఆదేశాలు (ఉర్దు, తెలుగు, సింధీ)

6. దరూద్ శుభాలు (ఉర్దు, తెలుగు)

7. ప్రార్థనల (దుఆ) పుస్తకము (ఉర్దు, సింధీ, తెలుగు)

8. జకాత్ (విధి పన్ను) ఆదేశాలు (ఉర్దు, సింధీ ఆంగ్లం)

9. ఉపవాసాల ఆదేశాలు (ఉర్దూ, ఆంగ్లం, సింధి, తెలుగు)

10. హజ్-ఉమ్రా ఆదేశాలు (ఉర్దు, ఆంగ్లం,తెలుగు)

11. సమాధి సంగతులు (ఉర్దు, తెలుగు)

ప్రచురించబడ నున్నవి:

1. నమాజ్ ఆదేశాలు (ఆంగ్లం)

2. ఖుర్ఆన్ హదీసుల వెలుగులో ప్రవక్తవిధానం (తమిళం, హింది, సింధి)

3. ఖియామత్ ఆదేశాలు (తెలుగు,ఆంగ్లం,సింధీ)

4. స్వర్గం-నరకం విశేషాలు (తెలుగు, ఆంగ్లం, హింది)

5. ఏకదైవారాధన (హింది, తమిళం)

6. ధర్మ యుద్ధం - ఆదేశాలు

ఇవేగాక వేరే వివిధ అంశాలైన-వివాహం-విడాకుల ఆదేశాలు, వారసత్వ హక్కుల ఆదేశాలు, వర్తక వివరాల ఆదేశాలు, నేరాలకు శిక్షల ఆదేశాలు, పరిపాలనా తీర్మానాల ఆదేశాలు, సద్వర్తనల ఆదేశాలు, సజ్జనుల ప్రశంసల వివరాలు మొదలగునవి కూడా-అల్లాహ్ దయ తలిస్తే- ప్రచురింపబడతాయి. అల్లాహ్ అనుగ్రహం వల్ల, దైవ ప్రవక్తగారి ప్రవచనాలను ప్రచారం చేయటం, వాటిని కాపాడటం, విరోధుల దాడి నుండి వాటిని రక్షించటం మొదలగు లక్ష్యాలతో మేము చేయు కృషి ఇస్లాం సేవలో ఒక ప్రముఖ భాగం మరియు ప్రయోజనకారి కాగలదని ఆశిస్తున్నాం. మా ప్రయత్నాలు అల్లాహ్ అనుగ్రహంపైనే ఆధారపడి ఉన్నాయి. మేము అల్లాహ్‌నే నమ్ముకున్నాము మరియు మా మనసు ఆయన పట్లనే లగ్నమై ఉన్నది.

గతంలో ద్వైతఖండన-అద్వైతనిరూపణ అనేపేరు గల పుస్తకం ప్రస్తుతం 'ఏకదైవారాధన' అనే పేరుతో ద్వితీయ ముద్రణకోసం ముద్రణాలయానికి వెళ్తున్నందుకు మాకెంతో ఆనందంగా ఉంది.

ఇట్లు
హదీస్ పబ్లికేషన్స్

بسم الله الرحمن الرحيم

# ءَأَرْبَابٌ مُتَفَرِّقُونَ خَيْرٌ أَمِ اللَّهُ الْوَاحِدُ الْقَهَّارُ (۱۲ : ۳۹)

**అనేక మంది అశక్తులైన చిల్లర, కల్పిత దేవీ దేవతలను పూజించటం మంచిదా? లేక అతిశక్తివంతుడు మరియు ఏకైక దేవుడైన అల్లాహ్‌ను పూజించటం మంచిదా?**

**(సూరయె యూసుఫ్: 39)**

# تعالوا إلي كلمة سواء بيننا وبينكم

ఓ ప్రజలారా! మేము మరియు మీరూ-మనమందరం కలిసి మన పరస్పర అంగీకార యోగ్యమైన విషయాలను విశ్వసించుటకై ముందుకు రండి.

- ఓ ఇస్రాయీలు సంతతి వారా! ఓ యూదులారా! ప్రవక్త ఉజైరు దైవకుమారుడని మీరు విశ్వసిస్తున్నారు కదా! అంతేకాక అతను మరణించాడని కూడా మీరు నమ్ముతున్నారు. అయితే సత్యదేవుడైన అల్లాహ్ నిత్యజీవి మరియు సర్వలోక నిర్వాహకుడని తెలుసు కదా! మా ప్రశ్న యేమిటంటే ఉజైరు వాస్తవంగా దైవ కుమారుడైతే తండ్రి శక్తులు, గుణాలు కుమారునిలో యెందుకు లేవు? ఉజైరు ఎందుకు మరణించెను. మరణించువాడు దైవ కుమారుడు కాగలడా?
- ఓ క్రైస్తవులారా! ఏసుక్రీస్తు దైవకుమారుడని మీరు విశ్వసిస్తున్నారు కదా! అంతేకాక ఆయనకు సిలువ వేయబడిందని కూడా మీరు నమ్ముతున్నారు. అయితే సత్యదేవుడైన అల్లాహ్ అత్యంత శక్తివంతుడు మరియు సర్వాధికారియని తెలుసుకదా! ఇక మా ప్రశ్న యేమిటంటే ఏసుక్రీస్తు వాస్తవంగా దైవకుమారుడైతే తండ్రి విశేషణాలు కుమారునిలో యెందుకు లేవు? అత్యంత బలహీన, నిస్సహాయ స్థితిలో సిలువ వేయబడిన యేసుక్రీస్తు దైవకుమారుడు కాగలడా?
- ఓ హిందువులారా! ఈ లోకంలో ముప్పై మూడు కోట్ల దేవుళ్ళున్నారని మీరు విశ్వసిస్తున్నారు కదా! అంతేకాక ప్రతి వ్యక్తికీ, ఒక స్వంత దేవుడుంటాడని, ఆ దేవుడే అతని కష్టాలు దూరం చేసి, అవసరాలు తీరుస్తాడని నమ్ముతున్నారు. ఇక మీ నమ్మకం ప్రకారం స్వంత దేవుడు తప్ప మిగతా దేవుళ్ళందరూ అసమర్థులని వ్యక్తమవుతోంది. ఇక మా ప్రశ్న యేమిటంటే అంత మందీ అసమర్థులైనపుడు వారిని పోలిన, వారి తోటి దేవుడు సమర్థుడెలా కాగలడు?
- ఓ బుద్ధ మతస్థులారా! గౌతమ బుద్ధుడు విశ్వ సత్యాన్వేషణ కొరకు అసంఖ్యాక సంవత్సరాలు అడవుల్లో, ఎడారుల్లో తిరుగుతూ గడిపినాడని మీరు విశ్వసిస్తున్నారు కదా! ఇక మా ప్రశ్న యేమిటంటే విశ్వసత్యాన్వేషణ కొరకు దీర్ఘకాలం వరకు దిమ్మరిగా తిరిగిన వ్యక్తి స్వయంగా విశ్వసత్యంగా యెలా రూపొందినాడు?
- ఓ పరిశుద్ధ ఇమాములను విశ్వసించువారా!ఓ షియా మతస్థులారా! సర్వలోకాల అణువణువూ మీ ఇమాము ఆజ్ఞలకు తలవంచుతుందని మీరు విశ్వసిస్తున్నారు కదా! అంతేకాక అబూబకర్, ఉమర్ మొదలగు సజ్జనులు మీ ప్రియతమ వ్యక్తులపై దౌర్జన్యం చేశారని వాదిస్తున్నారు కదా! ఇక మా ప్రశ్న యేమిటంటే సర్వలోక పాలకులకు కూడా కష్ట దు:ఖాలు కలుగుతాయా? అయితే స్వయంగా కష్ట దు:ఖాలకు లోనయ్యే వ్యక్తులు సర్వలోకాధికారులెలా కాగలరు?

- ఓ వలీలను, పీర్లను, గోరీలను విశ్వసించు వారా! అలీ హజ్వేరీ ధనాగారములు ప్రసాదిస్తారని, ఖాజా మొయినుద్దీన్ చిష్తీ భయంకర తుఫానుల బారి నుండి రక్షిస్తారని, ఇమాం బరీ దురదృష్టాన్ని అదృష్టంగా మారుస్తారని, అబ్దుల్ ఖాదర్ జీలానీ కష్ట దు:ఖాల బారి నుండి విముక్తి కలిగించునని, సుల్తాన్ బాహూ సంతానం ప్రసాదించునని మీరు విశ్వసిస్తున్నారు కదా! ఇక మా ప్రశ్న యేమిటంటే పైన పేర్కొన్న వ్యక్తులు జన్మించక మునుపు, ఇహలోక వాసుల ధనాగారములు ప్రసాదించినది ఎవరు? భయంకర తుఫానుల బారి నుండి రక్షించినది యెవరు? దురదృష్టాన్ని అదృష్టంగా మార్చినది యెవరు? కష్ట దు:ఖాల బారి నుండి విముక్తి కలిగించువాడు ఎవరు? సంతానం ప్రసాదించువాడు ఎవరు?
- ఓ ప్రపంచ వాసులారా? శ్రద్ధ వహించి ఆలోచించండి! సత్య దేవుడైన అల్లాహ్ అవతరింపజేసిన బోధనల్లో పరస్పర వైరుధ్యం ఉండజాలదు. కానీ మీ విశ్వాస నమ్మకాల్లో గల పరస్పర వైరుధ్యం వల్ల అవి యదార్థాలు, వాస్తవాలు కావని స్పష్టమవుతుంది.

కావున ఈ పవిత్ర ప్రవచనాన్ని అంగీకరించండి.

1. ఈ పవిత్ర వచన బోధనల్లో ఏ విధమైన వైరుధ్యమూ ఉండదు.
2. ఈ ప్రవచనం మానవ జాతి ఆత్మకు సుఖభాగ్యాలు మరియు శరీరానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదిస్తుంది.
3. ఈ ప్రవచనం మానవ జాతికి గౌరవ మర్యాదలు మరియు జ్ఞానత్వం ప్రసాదిస్తుంది.
4. ఈ ప్రవచనం మానవ జాతికి శాంతి భద్రతలు, న్యాయధర్మాలు, స్వేచ్ఛానుభావం, ప్రేమ సోదర భావం: మొదలగు ఉత్తమ విలువలు ప్రసాదించే వాగ్దానం చేస్తుంది.
5. ఈ ప్రవచనం సర్వ మానవాళిని నరకాగ్ని బారి నుండి విముక్తి కలిగిస్తుంది. అంతేకాక మేమందరం ఆత్మల లోకంలో నున్నప్పుడు ఆ ప్రవచనాన్ని అంగీకరించి విశ్వసించాము.

అది ఒకే ఒక పదం:

**لا إله إلا الله**

**లా ఇలాహ ఇల్లల్లాహ్**

అనగా అల్లాహ్ ఒక్కడే అన్ని ఆరాధనలకు అర్హుడు. అల్లాహ్ తప్ప వేరే ఎవరూ, ఎటువంటి ఆరాధనకూ అర్హులు కాజాలరు.

# విషయ సూచిక


| క్రమసంఖ్య | | పుట |
|---|---|---|
| | అధ్యాయం | |
| 1. | తొలిపలుకులు | 11 |
| 2. | సంకల్ప ఆదేశాలు | 95 |
| 3. | అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం కలిగి ఉండటం | 97 |
| 4. | అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం- దాని ప్రాముఖ్యత | 104 |
| 5. | దివ్య ఖుర్ఆన్-అల్లాహ్ యొక్క అద్వితీయత | 108 |
| 6. | అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం-దాని వివరణ దాని రకాలు | 117 |
| 7. | అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడు. | 119 |
| 8. | అల్లాహ్ ఒక్కడే సర్వ విధాల ఆరాధనలకు, అన్ని రకాల పూజలకు అర్హుడని విశ్వసించటం. | 124 |
| 9. | అల్లాహ్ తన సద్గుణ విశేషణాల యందు అద్వితీయుడని విశ్వసించటం | 137 |
| 10. | దైవత్వంలో అల్లాహ్‌కు సాటి కల్పించటం-దాని రకాలు | 158 |
| 11. | దివ్య ఖుర్ఆన్ ద్వారా ద్వైత విశ్వాస ఖండన | 161 |
| 12. | ప్రవక్తగారి ప్రవచనాల ద్వారా ద్వైత విశ్వాస ఖండన | 172 |
| 13. | స్వల్ప ద్వైత వివరాలు | 179 |
| 14. | నిరాధార, కల్పిత వచనాలు | 185 |

# హదీసు వివరాల సంక్షిప్త బోధన

హదీస్ : ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి పలుకు లేదా ఆయన యెదుట ఆయన అనుమతి పొందిన పలుకు లేదా కార్యం.

**హదీసు ఐదు రకాలు**

1. మర్ఫూ 2. ముతవాతిర్ 3. మౌఖూఫ్ 4. మఖ్తూ 5. ఆహాద్

**1. మర్ఫూ** : ఏదైనా హదీసును ప్రవక్తగారి సహాబీ (అనుచరుడు) ప్రవక్తగారి పేరుతో సహా తెలిపితే అది మర్ఫూ అవుతుంది.

**2. ముతవాతిర్** : ఒక హదీస్ యొక్క ఉల్లేఖకుల సంఖ్య ప్రతికాలంలోనూ అత్యధికంగా ఉండి వారు అసత్యం పలుకలేనంత ఆధిక్యతలో ఉంటే ఆ హదీసు ముతవాతిర్ అవుతుంది.

**3. మౌఖూఫ్** : ఎవరైనా సహాబీ ప్రవక్తగారి ప్రస్తావన లేకుండానే ఏదైనా హదీసు తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది మౌఖూఫ్ అవుతుంది.

**4. మఖ్తూ** : ఎవరైనా తాబయీ ఈ (ప్రవక్తగారి) అనుచరుని శిష్యుడు) ప్రవక్త మరియు సహాబీను ప్రస్తావించకుండా ఏదైనా హదీస్ తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది "మఖ్తూ" అవుతుంది.

**5. ఆహాద్** : ఒక హదీసును పేర్కొనే వారి సంఖ్య ముతవాతిర్‌ను పేర్కొనే వారి సంఖ్య కంటే తక్కువగా ఉంటే అటువంటి హదీసులు ఆహాద్ అనబడతాయి.

**ఆహాద్ ఆరు రకాలు:** 1. మష్హూర్. 2. అజీజ్ 3. గరీబ్ 4. మఖ్బూల్ 5. గైర్ మఖ్బూల్, 6. జయీఫ్.

**గరీబ్** : ఒక హదీస్‌ను పేర్కొనే వారు ఏ కాలంలోనైనా ఒక్కరే ఉంటే అది గరీబ్ అనబడుతుంది.

**జయీఫ్** : ఏదైనా హదీస్ సహీహ్ మరియు హసన్ హదీసుల నియమాలకు తగనిదై ఉన్నా, హదీస్ పేర్కొనే వారి వరుసనుండి ఏ ఒక్కరైనా లోపించినా లేదా హదీస్ పేర్కొనే వారిలో ఎవరైనా నిందితుడు ఉన్నా అటువంటి హదీస్ జయీఫ్ (బలహీనమైనది) అనబడుతుంది.

**మౌజూ** : ఏదైనా హదీసును పేర్కొనేవాడు హదీసుల విషయంలో అసత్యం పలుకువాడని చూపించబడితే అతను పేర్కొనే వచనం హదీసె మౌజూ అనబడుతుంది.

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

# తొలి పలుకులు

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ وَالصَّلَاةُ وَالسَّلَامُ عَلٰى رَسُوْلِهِ الْاَمِيْنِ وَالْعَاقِبَةُ لِلْمُتَّقِيْنَ - اَمَّا بَعْدُ :

"సర్వస్తోత్రాలు సర్వలోక పాలకుడైన అల్లాహ్‌కే అంకితం. అనంత కరుణాశుభాలు

సత్య దైవప్రవక్తయైన ముహమ్మద్ (స.అ.సం) పై కురియుగాక!"

ప్రళయదినాన మానవుల విముక్తి రెండే రెండు విషయాలపై ఆధారపడి ఉంటుంది. అవి: 1. సత్య విశ్వాసం, 2. సత్కార్యాలు. సత్య విశ్వాసం అనగా అల్లాహ్ యందు విశ్వాసం కలిగి ఉండటం. అంతేకాక ప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) యొక్క సందేశము నందు, అంతిమ దినమునందు, దైవదూతలు మరియు దైవ గ్రంథముల యందు, విధి వ్రాత యందు సత్య విశ్వాసం కలిగి ఉండటం. ఈ సత్య విశ్వాసానికి మూలాధారం ఏక దైవారాధన. అనగా ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించటం.

అలాగే సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) యొక్క సదాచారాలకు అనుగుణంగా చేయబడే కార్యాలు సత్కార్యాలనబడతాయి. పరలోక విముక్తికై సత్కార్యాలు తప్పనిసరి. కానీ ఏక దైవోపాసన విశ్వాసం లేకపోతే పరలోక విముక్తి లభించదు.

ఎవరైనా వ్యక్తి ఏక దైవోపాసనా విశ్వాసం కలిగి ఉంటే, అతని సత్కార్యాల్లో ఏదన్నా లోపం ఉన్నాసరే అతను క్షమింపబడవచ్చు. కానీ విశ్వాసంలో యేవిధమైన లోపం ఉన్నాసరే, ఉదాహరణకు: దైవ తిరస్కారం, బహుదైవారాధన మొదలగు వినాశకాలుంటే, భూమ్యాకాశాలకు సమానంగా సత్కార్యాలున్నాసరే అవి ప్రళయదినాన మోక్షం కలిగించ జాలవు. ఈ యదార్థం దివ్య ఖుర్‌అన్‌లో ఈ విధంగా పేర్కొనబడింది.

﴿اِنَّ الَّذِيْنَ كَفَرُوْا وَ مَاتُوْا وَ هُمْ كُفَّارٌ فَلَنْ يُّقْبَلَ مِنْ اَحَدِهِمْ مِّلْءُ الْاَرْضِ ذَهَبًا وَّ لَوِ افْتَدٰى بِهٖ اُولٰٓئِكَ لَهُمْ عَذَابٌ اَلِيْمٌ وَّ مَا لَهُمْ مِّنْ نّٰصِرِيْنَ﴾ (۳:۹۱)

"వాస్తవమేమిటంటే సత్య ధర్మాన్ని తిరస్కరించి, తిరస్కార స్థితిలోనే మరణించిన వారు, ప్రళయదినాన శిక్ష నుండి తప్పించుకోవడానికి భూమికి సమానంగా బంగారం పరిహారంగా చెల్లించదలచుకున్నాసరే వారి నుండి స్వీకరింపబడదు. ఇక వారందరి కొరకు భయంకర శిక్ష తప్పదు. అంతేకాక వారిని రక్షించేవారు కూడా ఎవరూ ఉండరు."

(సూరె ఆలి ఇమ్రాన్ : 91)

అనగా వారి సత్కార్యాలన్నీ వృధా కావటమేకాక వారి అవిశ్వాసం వల్ల వారిని రక్షించేవారు, వారికొరకు సిఫారసు చేసేవారు ఎవరూ ఉండరు. అదే విధంగా దివ్యఖుర్‌ఆన్‌లో ప్రముఖ పవిత్ర దైవ ప్రవక్తలైన ఇబ్రాహీం, ఇస్‌హాఖ్, యాఖూబ్, నూహ్, దావూద్, సులైమాన్, అయ్యూబ్, యూసుఫ్, మూసా, హారూన్, జకరియ్యా, యహ్యా, ఇస్మాయీల్, ఈసా, యూనుస్, లూత్ మొదలగు వారి నామములు పేర్కొని అల్లాహ్ చివరిలో ఈ విధంగా హెచ్చరించెను.

وَلَوْ اَشْرَكُوْا لَحَبِطَ عَنْهُمْ مَا كَانُوْا يَعْمَلُوْنَ

"ఇంత పెద్ద ప్రముఖ దైవప్రవక్తలైనా వీరు బహుదైవారాధనకు పాల్పడితే వారి సత్కార్యాలన్నీ వృధా చేయబడతాయి."

(సూరయే అన్ ఆమ్: 88)

అల్లాహ్‌కు భాగస్వామ్యం కల్పించరాదని హెచ్చరించే ఈ దివ్య వాక్యాలను గమనించండి. అనువాదం: ఓ ప్రవక్త ముహమ్మద్! మీకు మరియు మీకంటే ముందు పంపబడిన ప్రవక్తలకు మేము తెలిపిన ముఖ్య సందేశమేమనగా:

لَئِنْ اَشْرَكْتَ لَيَحْبَطَنَّ عَمَلُكَ وَ لَتَكُوْنَنَّ مِنَ الْخَاسِرِيْنَ ۝ ﴿(٦٥:٣٩)

"నీవు అల్లాహ్‌కు భాగస్వామ్యం కల్పిస్తే నీ సత్కార్యాలన్నీ వృధా అవుతాయి, మరియు నీవు సర్వ నాశనం అవుతావు."

(సూరయే జుమర్: 65)

فَلَا تَدْعُ مَعَ اللهِ اِلٰهًا آخَرَ فَتَكُوْنَ مِنَ الْمُعَذَّبِيْنَ۝ ﴿(٢١٣:٢٦)

"అల్లాహ్‌తో పాటు వేరే ఎవరినీ ప్రార్థించవద్దు. లేదా, మరి భయంకర శిక్ష తప్పదు"

(సూరయే షుఅరా : 213)

اِنَّهُ مَنْ يُّشْرِكْ بِاللهِ فَقَدْ حَرَّمَ اللهُ عَلَيْهِ الْجَنَّةَ وَمَاوٰهُ النَّارُ ﴿(٧٢:٥)

"వాస్తవమేమిటంటే ఎవరైతే అల్లాహ్‌కు భాగస్వామ్యం కల్పిస్తారో వారికి స్వర్గం నిషిద్ధం. అంతేకాక నరకమే వారి అంతిమ నివాసం."

(సూరయే మాయిదా: 72)

اِنَّ اللهَ لَا يَغْفِرُ اَنْ يُّشْرَكَ بِهِ وَ يَغْفِرُ مَا دُوْنَ ذٰلِكَ لِمَنْ يَّشَآءُ ﴿ (١١٦:٤)

"అల్లాహ్‌కు సాటి కల్పించే ఘోర పాపాన్ని అల్లాహ్ ఏనాటికీ క్షమించడు. అది కాక వేరే యే పాపాన్నైనా క్షమించదలచుకుంటే క్షమిస్తాడు."

(సూరయే నిసా: 116)

అల్లాహ్‌కు సాటి కల్పించటం క్షమించరాని ఘోర పాపమని, అంతేకాక దాని వల్ల స్వర్గ ప్రవేశం కూడా నిషిద్ధమవుతుందని, పై వాక్యాల ద్వారా వ్యక్తమవుతుంది.

مَا كَانَ لِلنَّبِيِّ وَالَّذِينَ آمَنُوا أَنْ يَسْتَغْفِرُوا لِلْمُشْرِكِينَ وَلَوْ كَانُوا أُولِي قُرْبَىٰ مِنْ بَعْدِ مَا تَبَيَّنَ لَهُمْ أَنَّهُمْ أَصْحَابُ الْجَحِيمِ ﴾(۱۱۳:۹)

'బహు దైవారాధకులు స్వంత బంధువులైనాసరే వారి అంతిమ నివాసం నరకాగ్నియేనని తెలిసిన తర్వాత, దైవప్రవక్త మరియు ఆయన తోటి విశ్వాసులు బహుదైవారాధకుల కొరకు క్షమాపణ ప్రార్థనలు చేయరాదు.' (సూరయే తౌబా : 113)

ఈ వాక్యంలో బహుదైవారాధకుల మోక్షం కొరకు ప్రార్థన కూడా చేయరాదని స్పష్టం చేయబడింది. అల్లాహ్‌కు సాటి కల్పించరాదని హెచ్చరిస్తూ దైవప్రవక్త ముహమ్మద్(స) బోధించిన సూక్తులను గమనించండి:

- దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తన అనుచరుడైన ముఆజ్‌కు చేసిన ఉపదేశంలోని పది ముఖ్యాంశాల్లో మొట్ట మొదటిది ఏమనగా: నీవు చంపబడినా, కాల్చబడినా సరే భరించు, కానీ అల్లాహ్‌కు భాగస్వామ్యం కల్పించవద్దు. (అహ్మద్)
- మీరు ఏడు విధాల వినాశకారకాలకు అతిదూరంగా ఉండండి. అవి: అ- అల్లాహ్‌తో ఇతరులను కూడా దైవత్వంలో ఎంచటం, ఆ -గారడి చేయటం, ఇ-అకారణ హత్య, ఈ -అనాథల సొమ్ము తినటం, ఉ-వడ్డీ తినటం, ఊ-ధర్మ యుద్ధ సమయాన వెనుదిరిగి పారిపోవటం, ఋ-పతివ్రతలు మరియు సౌశీల్యవంతులైన ముస్లిం స్త్రీలపై అపనింద మోపటం. (ముస్లిం హదీస్ గ్రంథం)
- దైవ ప్రవక్త ముహమ్మద్ (స) ఈ విధంగా కూడా హెచ్చరించారు: మానవుడు ఎన్ని పాపాలు, దుష్కార్యాలు చేసినాసరే-ఆటంకం లేకపోతే-అల్లాహ్ అతన్ని క్షమించును. అనుచరులు ఆటంకం ఏమిటని ప్రశ్నించగా దైవప్రవక్త ఇలా బదులిచ్చారు: ఆటంకం అనగా ద్వైతం; అల్లాహ్‌తో పాటు ఇతరులను కూడా ప్రార్థించటం, పూజించటం.

పై పేర్కొన్న పవిత్ర వాక్యాలు మరియు ప్రవచనాల ద్వారా వ్యక్తమయ్యే దేమిటంటే బహుదైవారాధన చేయు వ్యక్తికి సర్వనాశనం తప్పదు. కొన్ని ముఖ్య

ఉదాహరణలు:

● ప్రళయదినాన ప్రముఖ దైవప్రవక్త అయిన ఇబ్రాహీం, తన తండ్రియైన ఆజరు కొరకు సిఫారసు చేస్తారు. కానీ అల్లాహ్ ఈ విధంగా జవాబిచ్చును. ధర్మ తిరస్కారులకు స్వర్గ ప్రవేశం నిషేధం. ఈ విధంగా దైవప్రవక్త ఇబ్రాహీం యొక్క సిఫారసు వాపసు చేయబడుతుంది.

● దైవ ప్రవక్తల నాయకుడైన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) యొక్క గొప్ప స్థానం మనందరికీ తెలుసు. అంతేకాక ఆయన పినతండ్రియైన అబూతాలిబ్ గురించి కూడా తెలుసు. ముహమ్మద్ (సఅసం) దైవ ప్రవక్తగా నియమింపబడిన తర్వాత ప్రతి కష్ట సమయాన, అబూతాలిబ్ ధైర్యసాహసాలతో ప్రవక్తకు తోడ్పడినారు. అంతేకాక శత్రువుల దుష్ట దౌర్జన్యాలను యెదుర్కొని, వారి జిత్తులను చిత్తుచేసి, ఉక్కుగోడవలె నిలబడి ప్రవక్తను రక్షించారు. అలాగే, అవిశ్వాసులైన శత్రువులు ముస్లింలను సంఘ బహిష్కారం చేసినపుడు మూడేళ్ళ కఠినకాలంలో ఆకలి దప్పికలతో గడుపుతూ, అబూతాలిబ్ దైవప్రవక్తకు సహాయ సహకారాలిచ్చారు. అదే విధంగా, అబూజహల్ అను ప్రాణశత్రువు దైవప్రవక్త ముహమ్మద్‌ను (స.అ.వ.స) చంపడానికి కుట్ర పన్నినపుడు అబూతాలిబ్ ధైర్యవంతులైన యువకులను సమకూర్చి, మక్కానగరంలోని పవిత్ర మస్జిద్ ఆవరణలో శత్రువైన అబూజహల్‌ను పిలిపించి, ఇక ముందు ముహమ్మద్ జోలికి వచ్చావంటే నీ అంతు చూస్తానని; బెదిరించి దైవప్రవక్తను కాపాడినారు. ఈ విధంగా అబూతాలిబ్ జీవితాంతం దైవప్రవక్త ముహమ్మద్‌కు సహాయం చేస్తూ గడిపారు. ఇంతటి అధిక ప్రేమాభిమానాలతో ఆదరించిన పినతండ్రి అబూతాలిబ్ మరణించినపుడు దైవప్రవక్త (స.అ.వ.స) అనంత దు:ఖానికి గురయ్యారు. కానీ ఇంతటి సమీప రక్తసంబంధం ఉన్నాసరే, ధార్మిక విషయాల్లో దైవప్రవక్తకు సహకరించినా సరే, అబూతాలిబ్ ఇస్లాం స్వీకరించలేదు కాబట్టి శాశ్వత నరక శిక్ష పొందవలసి వచ్చింది. (ముస్లిం గ్రంథం)

● ఒక వ్యక్తి దైవప్రవక్త సమక్షంలో ఇలా ప్రశ్నించాడు. ఓ దైవ ప్రవక్తా! అబ్దుల్లాహ్ బిన్ జద్‌ఆన్ అను వ్యక్తి బంధుత్వం కలపటం, అన్నదానం చేయటం మొదలగు సద్గుణాలు కలిగి ఉండేవాడు కదా! అయితే ఈ సత్కార్యాలు, ప్రళయదినాన అతనికి పనికొస్తాయా? దైవప్రవక్త (స.అ.వ.స) ఇలా జవాబిచ్చారు: పనికిరావు, ఎందుకంటే అతను తన జీవితంలో కనీసం ఒక్కసారి కూడా అల్లాహ్ సమక్షాన క్షమాపణ కోరలేదు. అనగా ఇస్లాం స్వీకరించలేదు, అల్లాహ్ యందు, అంతిమ దినమునందు విశ్వాసం కలిగి ఉండలేదు. కాబట్టి అతని సత్కార్యాలన్నీ వృధా అవుతాయి.

(ముస్లిం గ్రంథం)

ఇకపైన పేర్కొన్న వాస్తవాల వల్ల వ్యక్తమయ్యేదేమిటంటే ఏకదైవారాధనా

విశ్వాసమే లేకపోతే, ఎంత గొప్ప సత్కార్యాలైనాసరే, ప్రళయదినాన రవ్వంతైనా పనికిరావు.

## ఏక దైవారాధన ప్రాముఖ్యత:

ఏక దైవారాధనా విశ్వాసం వలన, ప్రళయదినాన విశ్వాసుల పాపాలన్నీ సమసిపోయి, దైవ సంతుష్టం ప్రాప్తమవుతుంది. సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ విధంగా ఉపదేశించారు: ఏ వ్యక్తియైనా సరే లాఇలాహ ఇల్లల్లాహ్ అను పవిత్ర పదము నందు విశ్వాసం కలిగి ఉండి, అనగా అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడని, అల్లాహ్ తప్ప వేరే యెవరూ ఆరాధనకర్హులు కాజాలరని విశ్వసించి, స్థిరంగా ఉండి, అదే విశ్వాస స్థితిలో మరణిస్తే, అతడు తప్పకుండా స్వర్గ ప్రవేశం పొందగలడు. అపుడు ఆయన అనుచరులిలా ప్రశ్నించారు: ఓ దైవ ప్రవక్తా! ఆ వ్యక్తి వ్యభిచారం, దొంగతనం చేసి ఉంటే? ఈ ప్రశ్నకు దైవప్రవక్త ఇలా జవాబిచ్చారు: ఆ వ్యక్తి వ్యభిచారం, దొంగతనం చేసి ఉన్నా సరే అతను తన ఏక దైవారాధనా విశ్వాసం వల్ల, చివరకు తప్పక స్వర్గ ప్రవేశం పొందగలడు (ముస్లిం గ్రంథం). అదే విధంగా ఒక హదీసె ఖుద్సీలో అల్లాహ్ ప్రవచనం ఈ విధంగా పేర్కొనబడింది: ఓ ఆదము కుమారుడా! నీవు భూమికి సమానంగా పాపాలు చేసినా సరే, బహు దైవారాధన చేయకుండా, నాకు సాటి కల్పించకుండా, నన్ను మాత్రమే ఆరాధించు స్థితిలో నా సమక్షానికి హాజరైతే, భూమికి సమానంగా నీకు క్షమాపణ ప్రసాదిస్తాను (తిర్మిజీ). తీర్పు దినాన అల్లాహ్ సమక్షంలో ఒక వ్యక్తి హాజరు చేయబడుతాడు. అతని కర్మ పత్రాల్లో తొంబై తొమ్మిది పత్రాలు పాపాలతో నిండి ఉంటాయి. అతడు తన దుష్కార్యాల వల్ల ఇక విముక్తి దొరకజాలదని, నిరాశ చెంది ఉంటాడు. అపుడు అల్లాహ్ ఈ విధంగా ప్రకటించును: ఈ రోజు ఎవరికైనా సరే అన్యాయం జరుగదు. నీవు చేసిన ప్రతి పుణ్య కార్యం మా దగ్గర భద్రంగా ఉంది. ఇక నీవు న్యాయ త్రాసు వద్దకు వెళ్ళు. ఇక ఆ వ్యక్తి యొక్క విచారణ ప్రారంభమవుతుంది. అతను చేసిన పాప కార్యాలన్నీ న్యాయ త్రాసు యొక్క ఒక పళ్లెంలో వేయబడతాయి. వేరొక పళ్లెంలో అతని ఒకే ఒక పుణ్య కార్యం వేయబడుతుంది. ఆ పుణ్యకార్యం అత్యంత భారమైనది. కాబట్టి దాని పళ్లెం అతిభారమై, క్రిందకి తూగుతుంది, మరియు రెండవ పళ్లెం అతి తేలికై పైకిలేచి పోతుంది. ఆ అత్యంత భారమైన పుణ్య కార్యం యేమిటో తెలుసా? అది ఈ పవిత్ర వచనం: 'అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహు' అనువాదం: అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడని, అల్లాహ్ తప్ప వేరే ఎవరూ ఆరాధనకర్హులు లేరని; ముహమ్మద్ అల్లాహ్ యొక్క దాసుడు మరియు సత్యప్రవక్తయని విశ్వసించి సాక్ష్యమిచ్చు చున్నాను (తిర్మిజీ). మరొక వృత్తాంతాన్ని

గమనించండి: ఒక రోజు ఒక వృద్ధుడు దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) సమక్షానికి వచ్చి ఇలా విన్నవించుకున్నాడు: నా జీవితమంతా పాప కార్యాల్లోనే గడిచింది. నేను చేయని పాపం లేదు. నా పాపాలను సర్వ సృష్టిరాశుల మధ్య పంచిపెడితే వాటి కీడు వల్ల సృష్టిరాశులన్నీ నాశనమవుతాయి. ఇక నా పాపాల క్షమాపణకు ఏదైనా దారి ఉందా? అప్పుడు దైవ ప్రవక్త ఇలా ప్రశ్నించారు: నీవు ఇస్లాం స్వీకరించావా? ఇది విని ఆ వ్యక్తి ఇలా పఠించాడు: 'అష్హదు అల్లాఇలాహ ఇల్లల్లాహు వ అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహు' అనువాదం: అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడని, అల్లాహ్ తప్ప వేరే యెవరూ ఆరాధనకర్హులు లేరని, ముహమ్మద్: (స.అ.వ.స) అల్లాహ్ యొక్క దాసుడు మరియు సత్య ప్రవక్తయని విశ్వసించి సాక్ష్యమిచ్చుచున్నాను. ఈ పవిత్ర పద పఠనం విని దైవప్రవక్త ఇలా తెలిపారు: ఇక నీవు వెళ్లవచ్చు, అల్లాహ్ నిన్ను క్షమించి, నీ దుష్కర్మలను సత్కర్మలుగా మార్చి వేయును. మరల ఆ వ్యక్తి ఇలా ప్రశ్నించాడు: ఏమిటీ! నా పాపాలు, అపరాధాలు అన్నీ సమసిపోతాయా? దైవ ప్రవక్త ఇలా పలికారు: అవును; నీవు చేసిన పాపాలు మరియు నేరాలన్నీ, నీ పశ్చాత్తాపం వల్ల సమసిపోతాయి. (ఇబ్నె కసీర్)

ఇక గమనించటమేమిటంటే దైవప్రవక్తగారి స్వంత పినతండ్రి అయిన అబూతాలిబ్ తన జీవితాంతం ధార్మిక విషయాల్లో దైవప్రవక్తకు తోడ్పడెను, కానీ అల్లాహ్ యొక్క ఏక దైవత్వమునందు విశ్వాసం కలిగి ఉండలేదు కాబట్టి శాశ్వత నరక శిక్ష పొంద వలసి వచ్చింది.

కానీ మరొక వైపు దైవప్రవక్తతో యేవిధమైన రక్తసంబంధము లేని ఒక అపరిచిత వ్యక్తి తన అసంఖ్యాక పాపకార్యాలు, దుష్టకార్యాలను మోసుకొని రాగా అల్లాహ్ యొక్క ఏకదైవత్వం యందు విశ్వాసం కలిగి ఉండటం వలన అతనికి స్వర్గ ప్రవేశము కాగలదని శుభసందేశం లభించింది. ఇక వ్యక్త మయ్యేదేమిటంటే ప్రళయదినాన సర్వమానవుల విముక్తి అల్లాహ్ యందు ఏక దైవత్వ విశ్వాసం కలిగి ఉండటం మీదనే ఆధారపడి ఉంటుంది. విశ్వాసం పవిత్ర ఖుర్ఆన్ మరియు పవిత్ర హదీసులకు అనుగుణంగా ఏకదైవత్వంపై ఆధారపడి ఉంటే సత్కార్యాలు సత్ఫలితాలనిస్తాయి, మరియు పాపాలు క్షమించబడతాయి. కానీ విశ్వాసం ఏక దైవారాధనకు విరుద్ధంగా, అల్లాహ్‌కు సాటి కల్పించే విధంగా ఉంటే భూమికి సమానమైన సత్కార్యాలు కూడా పనికి రావు.

1. ఏక దైవారాధనా విశ్వాసం యొక్క వివరణ:

అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడని, అల్లాహ్ తప్ప వేరే యెవరూ ఆరాధనకర్హులు లేరని, ఆయన తన వ్యక్తిత్వంలోనూ, గుణవిశేషణాల్లోనూ ఒక్కడేనని, అయనకెవరూ సాటి లేరని, విశ్వసించటం ఏక దైవారాధన అనబడుతుంది. ఏక దైవారాధన మూడు

రకాలు: 1- అల్లాహ్ ఒక్కడే వాస్తవ సృష్టికర్తయని, పాలకుడని, పోషకుడని, యజమాని యని విశ్వసించటం, 2-అల్లాహ్ ఒక్కడే అన్ని విధాల ఆరాధనలకు అర్హుడని, అల్లాహ్ తప్ప వేరే యెవరూ, యేవిధమైన ఆరాధనలకూ అర్హులు కారని విశ్వసిస్తూ, ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించటం అర్చించటం, 3- అల్లాహ్ తన గుణ విశేషణములందు సాటిలేని వాడని, అతని కెవరూ భాగస్వాములు ఉండజాలరని విశ్వసించటం.

### 1.1 అల్లాహ్ యొక్క ఏక దైవత్వాన్ని విశ్వసించటం:

అనగా అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడని, దైవత్వంలో ఆయనకెవరూ సాటి లేరని, దైవత్వం ఆయనకే అంకితమని, ఆయనకు భార్యాబిడ్డలు, తల్లిదండ్రులు ఉండరని, ఆయన యెవరినీ కనలేదని, ఆయన నెవరూ కనలేదని విశ్వాసం కలిగి ఉండటం.

అల్లాహ్‌కు సంతానం ఉంటుందనే దుష్ట విశ్వాసం కలిగి ఉండే యూదులు మరియు క్రైస్తవుల దుష్టవాదనను ఖండిస్తూ పవిత్ర ఖుర్‌ఆన్ ఈ విధంగా ప్రకటించింది:

﴿ وَقَالَتِ الْيَهُوْدُ عُزَيْرُ نِ ابْنُ اللهِ وَ قَالَتِ النَّصَارَى الْمَسِيْحُ ابْنُ اللهِ ذٰلِكَ قَوْلُهُمْ
بِأَفْوَاهِهِمْ يُضَاهِئُوْنَ قَوْلَ الَّذِيْنَ كَفَرُوْا مِنْ قَبْلُ قَاتَلَهُمُ اللهُ أَنّٰى يُؤْفَكُوْنَ ○

"ఉజైరు దైవకుమారుడని యూదులు పలుకుతుంటారు. యేసుక్రీస్తు దైవకుమారుడని క్రైస్తవులు పలుకుతుంటారు. కానీ ఇది యదార్థ రహితమైన బొంకు మాత్రమేగాని, వాస్తవం కాజాలదు. వారు మునుపటి ధర్మ తిరస్కారుల అడుగుజాడల్లో నడుస్తూ, వారు బొంకినట్లుగానే బొంకుతున్నారు. వారిపై అల్లాహ్ శాపాగ్ని కురియుగాక! వారు ఏ విధంగా మతి కోల్పోయినట్లుగా ప్రవర్తిస్తున్నారు."

(సూరయే తౌబా:30).

అదే విధంగా ఇస్లాంకు మునుపు అరబ్ జాతికి చెందిన బహుదైవారాధకులు దేవదూతలను ఆరాధిస్తూ, దేవదూతలు అల్లాహ్ యొక్క బిడ్డలని దుష్ట విశ్వాసం కలిగి ఉండేవారు. కానీ పవిత్ర ఖుర్‌ఆన్ ఆ మూఢ విశ్వాసాన్ని ఈ విధంగా ఖండించింది:

﴿ وَ جَعَلُوْا لِلّٰهِ شُرَكَاءَ الْجِنَّ وَ خَلَقَهُمْ وَ خَرَقُوْا لَهُ بَنِيْنَ وَ بَنَاتٍ بِغَيْرِ عِلْمٍ
سُبْحَانَهُ وَ تَعَالٰى عَمَّا يَصِفُوْنَ○ ﴾ (١٠٠:٦)

"బహుదైవారాధకులు జిన్నులను (భూతములను) అల్లాహ్‌కు భాగస్వాములుగా ఎంచుకున్నారు. యదార్థంగా ఆ జిన్నులను అల్లాహ్‌యే సృష్టించెను. అదే విధంగా బహుదైవారాధకులు తమ మూఢతనం, మూర్ఖత్వము మరియు అజ్ఞానం వలన అల్లాహ్‌కు కుమారులు, కుమార్తెలు ఉన్నారనే మూఢ నమ్మకాన్ని కల్పించుకున్నారు. అల్లాహ్ అతి పవిత్రుడు మరియు వారి నమ్మకాలకు అతీతుడు."

(సూరయే అన్ ఆమ్ : 100)

అలాగే దేవదూతలు, జిన్నులు-భూతములు, మానవులు అల్లాహ్ యందు సమ్మిళితమై ఉంటారని కొందరు బహుదైవారాధకుల విశ్వాసం. (ఇది మార్గభ్రష్టులైన సూఫీల విశ్వాసం. దీన్ని వారు 'హులూల్' అంటారు). అదే విధంగా సర్వలోక ప్రతివస్తువు నందు అల్లాహ్ సమ్మిళితమై ఉన్నాడని మరి కొందరు బహు దైవారాధకుల విశ్వాసం. ఇది కూడా మార్గ భ్రష్టులైన సూఫీల విశ్వాసమే. దీన్ని వారు వహ్‌దతుల్ వుజూద్ అంటారు. ఇటువంటి దుష్ట విశ్వాసాలను ఖండిస్తూ అల్లాహ్ ఈ విధంగా పేర్కొనెను.

وَجَعَلُوا لَهُ مِنْ عِبَادِهِ جُزْءًا إِنَّ الْإِنسَانَ لَكَفُورٌ مُّبِينٌ (١٥:٤٣)

"అల్లాహ్ యొక్క దైవత్వంలో, అతని దాసులకు భాగస్వామ్యం ఉందని బహు దైవారాధకులు మూఢంగా నమ్ముతుంటారు. కానీ ఇది యదార్థ రహితం. వాస్తవమేమిటంటే మానవుడు బహిరంగ కృతఘ్నుతకు పాల్పడుతున్నాడు."

(జుఖ్రుఫ్:15)

పైన పేర్కొన్న పవిత్రవాక్యాల వల్ల వ్యక్తమయ్యేదేమిటంటే అల్లాహ్‌కు, భార్యాబిడ్డలు, తల్లిదండ్రులు ఉండరు. ఆయన ఎవరి యందూ సమ్మిళితం కాలేదు. ఆయన యందు యెవరూ సమ్మిళితం కాలేదు. అల్లాహ్ ప్రకాశంతో యెవరూ సృష్టించబడలేదు. అలాగే ఏ సృష్టిరాశి కూడా ఆయన ప్రకాశం యొక్క భాగం కాదు. సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అరబ్ ప్రాంతానికి చెందిన బహు దైవారాధకులకు ఇస్లాం దైవ సందేశం వినిపించినపుడు వారిలా ప్రశ్నించారు- ఓ ముహమ్మద్! నీవు ఏ దేవుని ఆరాధన కొరకు మమ్ము బోధించుచున్నావో ఆ దేవుని కులం యేమిటి? వంశమేమిటి? ఆయన సృష్టి మూలమేమిటి? ఆయన ఏం తింటాడు, ఏమి త్రాగుతాడు? ఆయన ఎవరికి వారసుడు? ఆయనకు వారసుడెవరు?

ఇటువంటి ప్రశ్నలన్నిటికీ అల్లాహ్ ఈ విధంగా అతి సంక్షిప్త సంపూర్ణ విధంగా జవాబిచ్చెను.

قُلْ هُوَ اللهُ أَحَدٌ ۞ اللهُ الصَّمَدُ لَمْ يَلِدْ وَ لَمْ يُولَدْ وَلَمْ يَكُن لَّهُ كُفُوًا أَحَدٌ

(١١٢:١-٤)

> ఓ ముహమ్మద్ ప్రవక్తా! ఈ విధంగా ప్రకటించుము: "ఒకే ఒక సత్యదేవుడైన అల్లాహ్ ఒంటరివాడు. ఆయన ఇతరుల అక్కర లేనివాడు. ఆయన యెవరినీ కనలేదు. ఆయనను యెవరూ కనలేదు. ఆయనకు సరిసమానులు యెవరూ లేరు."
>
> (సూరెయే ఇఖ్లాస్)

ఇక మరొక విషయమేమిటంటే అల్లాహ్ తన మహోన్నత ఆసనంపై ఆసీనుడై ఉన్నాడు. కానీ ఆయన శక్తి, అధికార జ్ఞానాలు సర్వలోకాల యందు వ్యాపించి ఉన్నాయి. ఈ యదార్థం పవిత్ర ఖుర్ఆన్ మరియు పవిత్ర హదీసుల ద్వారా స్పష్టమవుతుంది. కానీ దీనికి విరుద్ధంగా అల్లాహ్‌కు సంతానం ఉందని, సృష్టిరాశులు అల్లాహ్ యొక్క భాగాలని, అల్లాహ్ ప్రతి సృష్టిరాశిలో సమ్మిళితమై ఉన్నాడని నమ్మటం మూఢత్వం మరియు బహుదైవారాధన అవుతుంది.

1.2 సర్వ ఆరాధనలను అల్లాహ్ కొరకు అంకితం చేయటం, ఆరాధనల యందు కల్పిత దేవుళ్ళకు భాగస్వామ్యం ఇవ్వకుండటం. ఆరాధన యొక్క అర్థం: అర్చించటం, పూజించటం. ఈ అర్థం ఈ క్రింది వాక్యం ద్వారా స్పష్టమవుతుంది.

لَاتَسْجُدُوْا لِلشَّمْسِ وَ لَا لِلْقَمَرِ وَاسْجُدُوْا لِلّٰهِ الَّذِيْ خَلَقَهُنَّ إِنْ كُنْتُمْ إِيَّاهُ تَعْبُدُوْنَ

> "ఓ ప్రజలారా! మీరు సూర్యునికి సాష్టాంగం చేయవద్దు, చంద్రునికి సాష్టాంగం చేయవద్దు. మీరు వాస్తవంగా అల్లాహ్‌నే ఆరాధించు వారైతే - సూర్య చంద్రాదులను సృష్టించిన అల్లాహ్‌కు మాత్రమే సాష్టాంగం చేయండి." (సూరయే హామీమ్ సజ్దా : 37)

ఆరాధన యొక్క మరొక అర్థం విధేయత, లోబడి ఉండటం. అజ్ఞానుకరణం; ఈ అర్థం ఈ క్రింది వాక్యం ద్వారా స్పష్టమవుతుంది.

﴿ أَلَمْ أَعْهَدْ إِلَيْكُمْ يَا بَنِيْ آدَمَ أَنْ لَا تَعْبُدُوا الشَّيْطَانَ إِنَّهُ لَكُمْ عَدُوٌّ مُبِيْنٌ ﴾

(٣٦:٦٠)

"ఓ ఆదం కుమారులారా! షైతాన్‌ను ఆరాధించవలదని-షైతానుకు లోబడ వద్దని, ఇంతకు మునుపే నేను మీకు హితవు చేయలేదా?" (సూరయే యాసీన్ : 60)

ఇక ఆరాధన యొక్క మొదటి అర్థం - అనగా అర్చన మరియు పూజ అను దాని ప్రకారం అన్ని విధాల ఆరాధనలు-నమాజ్, సాష్టాంగం, మ్రొక్కుబడి, దాన ధర్మాలు, పూజ ప్రార్థనలు, వేడుకలు, నమ్ముకోవటం, భక్తి వాత్సల్యాలు, మొదలగునవన్నీ అల్లాహ్ కొరకే అంకితం చేయాలి. ఆ ఆరాధనా ప్రార్థనల్లో వేరే యెవరినైనా చేరిస్తే అది బహు దైవారాధన మరియు మహాపాపం అవుతుంది.

ఆరాధన యొక్క రెండవ అర్థం - అనగా విధేయత, లోబడి ఉండటం అను దాని ప్రకారం మన మందరం ప్రతి విషయంలో అల్లాహ్ ఆజ్ఞల ప్రకారం ఆచరిస్తూ, ఆయన ఆదేశాలకే లోబడి విధేయులుగా ఉండాలి. కానీ దానికి విరుద్ధంగా అల్లాహ్ ఆజ్ఞలను ధిక్కరించి ఇతరులకు విధేయులు కావటం, ఇతరుల ఆజ్ఞలను పాటించటం, ఉదాహరణకు స్వయంగా తన మనోకాంక్షలకు బానిస కావటం. అలాగే తాత ముత్తాతల తప్పుడు విధానాలు, మత బోధకుల దురాచారాలు, రాజకీయ నాయకుల దుష్ట చట్టాలు, షైతానుల భ్రష్టమార్గాలు, ధర్మద్రోహుల పన్నాగాలు మొదలగు వాటికి విధేయులు కావటం, ఇది కూడా బహు దైవారాధనయే అనబడుతుంది.

కావున, అల్లాహ్‌ను విడిచి ఇతరులను అర్థించటం, అల్లాహ్ ఆజ్ఞలను ధిక్కరించి ఇతరులకు విధేయులు కావటం; ఈ రెండూ మహాపాపకార్యాలే అవుతాయి. దీని వివరణ కొరకు ఈ పవిత్ర వాక్యాన్ని గమనించండి:

أَرَأَيْتَ مَنِ اتَّخَذَ إِلٰهَهُ هَوَاهُ ﴾ (٢٥:٤٣)

"తన మనోకాంక్షలను దైవ సమానంగా ఎంచి పూజించే వ్యక్తి గురించి నీకు తెలుసా?"

(సూరయే ఫుర్ఖాన్: 43)

అనగా మనోకాంక్షలకు లోబడి వాటి విధేయతను పాటించటం బహు దైవారాధన అవుతుందని, పై వాక్యం ద్వారా స్పష్టమవుతుంది. అదే విధంగా ఈ వాక్యాన్ని కూడా గమనించండి: వాస్తవమేమిటంటే షైతానులు తమ నేస్తాలకు దుష్ట విధానములు నేర్పగా, ఆ దుర్మార్గులు మీతో జగడం చేస్తూ ఉంటారు.

وَإِنْ أَطَعْتُمُوهُمْ إِنَّكُمْ لَمُشْرِكُونَ (٦:١٢١)

"ఓ విశ్వాసు (ముస్లిం) లారా! జాగ్రత్త! మీరు వారి మాటలు విని

వారికి లోబడితే మీరు కూడా బహు దైవారాధకులుగా లెక్కింపబడుతారు."
(సూరె అన్ ఆం: 121)

అలాగే ఈ వాక్యాన్ని కూడా గమనించండి:

وَ مَنْ لَمْ يَحْكُمْ بِمَا أَنْزَلَ اللهُ فَأُولَئِكَ هُمُ الْكَافِرُوْنَ (٥:٤٤)

"ఎవరైతే అల్లాహ్ అవతరింపజేసిన ధర్మశాస్త్రం ప్రకారం తీర్పుమానం చేయరో వారే అసలు ధర్మతిరస్కారులు, అవిశ్వాసులు. "
(సూరయే మాయిదా : 44)

అదేవిధంగా "ఎవరైతే అల్లాహ్ అవతరింపజేసిన ధర్మశాస్త్రం ప్రకారం తీరుమానం చేయరో వారే అసలు దుర్మార్గులు మరియు దుష్టులని కూడా స్పష్టం చేయబడింది"

(సూరయే మాయిదా: 45,47)

ఇక ఆరాధన యొక్క ఈ రెండు అర్థాల ప్రకారం వ్యక్తమయ్యేదేమిటంటే అన్ని విధాల పూజలు, అర్చనలు, నమాజు, ఉపవాసం, హజ్, సాష్టాంగం, దాన ధర్మాలు, మొక్కుబడులు వేడుకోలు, విధేయత, బానిసత్వం, లోబడి ఉండటం, అజ్ఞానుకరణం; మొదలగు వాటన్నిటినీ ఒక్క అల్లాహ్ కొరకే అంకితం చేయాలి. అల్లాహ్ తప్ప వేరే యెవరికీ వాటియందు భాగస్వామ్యం కల్పించరాదు.

## 1.3 గుణ విశేషణముల యందు అల్లాహ్ యొక్క అద్వైతం:

అనగా దివ్య ఖుర్ఆన్ మరియు పవిత్ర హదీసులలో అల్లాహ్ కొరకు ఏయే గుణ విశేషణములు పేర్కొనబడినవో వాటిని నిరాకరించకుండా; వాటిని నమ్ముతూ, ఆ గుణ విశేషణాలయందు అల్లాహ్ సాటిలేనివాడని, వాటి యందు ఇతరులకు యెటువంటి భాగమూ లేదని విశ్వసించటం. అల్లాహ్ యొక్క గుణ విశేషణాలు అసంఖ్యాకం. వాటిని లెక్కించటమే కాక కనీసం అంచనావేయటం కూడా మనచేత కాజాలదు.

لَوْ كَانَ الْبَحْرُ مِدَادًا لِّكَلِمَاتِ رَبِّيْ لَنَفِدَ الْبَحْرُ قَبْلَ أَنْ تَنْفَدَ كَلِمَاتُ رَبِّيْ وَ
لَوْ جِئْنَا بِمِثْلِهِ مَدَدًا (١٨:١٠٩)

దివ్య ఖుర్ఆన్‌లో పేర్కొనబడిన ఈ వాస్తవాన్ని గమనించండి. "ఓ ప్రవ
ముహమ్మద్! ఈ విధంగా ప్రకటించుము: నా ప్రభువైన అల్లాహ్ యొ

పవిత్ర వచనములు వ్రాయుట కొరకు ప్రస్తుతం ఉన్న సముద్రాలే కాక వాటికి రెట్టింపు సముద్రాలు తెచ్చి వాటి నీళ్లను సిరాగా చేసి, దాంతో వ్రాయటం ప్రారంభిస్తే, సర్వ సముద్రాల నీళ్లన్నీ అంతమై పోతాయి కానీ, నా ప్రభువైన అల్లాహ్ యొక్క పవిత్ర వచనాలు సమాప్తం కాజాలవు". (సూరయే కహఫ్: 109)

أَنَّ مَا فِي الْأَرْضِ مِنْ شَجَرَةٍ أَقْلَامٌ وَالْبَحْرُ يَمُدُّهُ مِنْ بَعْدِهِ سَبْعَةُ أَبْحُرٍ مَّا كَلِمَاتُ اللهِ (٢٧:٣١)

ఇక ఈ వాక్యాన్ని కూడా గమనించండి: "భూమిలో ఉన్న వృక్షాలన్నిటినీ కలములుగాచేసి, ప్రస్తుతం ఉన్న సముద్రంతోపాటు మరి ఏడు మహాసముద్రాలు తెచ్చి, వాటి నీళ్ళను సిరాగాచేసి, దాంతో వ్రాయటం ప్రారంభిస్తే, సర్వ మహాసముద్రాల నీళ్లన్నీ అంతమైపోతాయి కానీ, అల్లాహ్ యొక్క పవిత్ర వచనాలు సమాప్తం కాజాలవు".

(సూరయే లుఖ్మాన్ : 27)

పై వాక్యాల్లో అల్లాహ్ యొక్క పవిత్ర గుణ విశేషణాలు ఎంతటి అసంఖ్యాకం మరియు అనంతమైనవి యంటే, భూమిలోని అన్ని వృక్షాలను కలములుగా తయారుజేసి, సర్వ మహాసముద్రాల నీటిని సిరాగా తయారుజేసి వ్రాయటం, ప్రారంభిస్తే, ఆ నీళ్లన్నీ అంతమైపోతాయిగానీ, అల్లాహ్ యొక్క గుణ విశేషణాలు యేనాటికి సమాప్తం కాజాలవు.

ప్రస్తుతం ఉదాహరణగా ఒకే ఒక విశేషణం గురించి తెలుసుకుందాం. దీని ఆధారంగా వేరే గుణ విశేషణాలు కూడా స్పష్టమవ్వటమే కాక దివ్య ఖుర్ఆన్ యొక్క సత్యపూరితం కావటం వ్యక్తం కాగలదు. అల్లాహ్ యొక్క ఒక ముఖ్య విశేషణం-వినటం-అనగా అల్లాహ్ సర్వత్రా, సర్వ విషయాలు వినువాడు. అల్లాహ్ యొక్క శ్రవణం-వినటం-కొద్దిరోజులు, కొద్ది నెలలు, కొద్ది సంవత్సరాలకు పరిమితం కాదు. ఆయన ప్రతిఘడియలో ఒకే సమయాన కోట్లాది మానవుల ప్రార్థనలు, విజ్ఞాపనలు, మొరలు, సంభాషణలు అన్నీ వినుచున్నాడు. ఇంతమంది అసంఖ్యాక దాసుల ప్రార్థనలు, మొరలు వినటం, వాటి కనుగుణంగా ప్రతి వ్యక్తి యొక్క అవసరానుసారం వివిధ తీర్మానాలు చేయటం, అల్లాహ్ కొరకు ఏ విధమైన కష్ట కార్యమూ కాజాలదు. అంతేకాక దీనివల్ల ఆయనకు రవ్వంతైనా అలసట రాదు. ఉదాహరణకు హజ్ ఆచరించు సమయాన అరఫాత్ మైదానంలో ప్రస్తుత కాలంలో సుమారు ఇరవై లక్షల మంది ముస్లింలు ఒకే సమయంలో అల్లాహ్‌ను ప్రార్థిస్తూ, దీనంగా వేడుకుంటూ

ఉంటారు. అల్లాహ్ వారందరి ప్రార్థనలు, మొరలు, వింటూ, వారి అవసరాలను తెలుసుకుంటూ, ప్రతి వ్యక్తి కొరకు, అతనికి తగిన విధంగా తీర్మానాలు చేసి వారి కోరికలు పూర్తి చేస్తూ వారి అక్కరలు తీరుస్తాడు. ఈ విషయంలో అల్లాహ్ చేత పొరపాటూ జరగదు. ఎవరిపైనా దౌర్జన్యమూ జరగదు. ఈ కార్యము ఆయనకు కష్టమూ కాదు, దానికై ఎక్కువ సమయమూ పట్టదు. అంతేకాక, ఒక్క అరఫాత్ మైదానంలోనే కాక, అదే సమయాన పూర్తి ప్రపంచంలోని కోట్లాది దాసుల పలుకులు ప్రార్థనలు, మొదలగునవన్నీ వింటూనే ఉంటాడు.

ఈ విషయం ఈ లోకంలో నివసించే మానవాళి వరకే పరిమితం కాదు. కోట్లాది సంఖ్యలో కల జిన్నులు కూడా అల్లాహ్‌ను ఆరాధిస్తూ, పూజిస్తూ, వేడుకుంటూ ఉంటారు. కాబట్టి అల్లాహ్ వారి మొరలను కూడా వింటూ వారి అక్కరలు తీరుస్తూ ఉంటాడు. ఈ మానవులు మరియు జిన్నులు కాక కోటానుకోట్ల సంఖ్యలోనున్న దైవ దూతలు కూడా నిరవధికంగా అల్లాహ్‌ను స్మరిస్తూ, స్తుతిస్తూ, పూజిస్తూ ఉంటారు. కాబట్టి అల్లాహ్ వారందరి స్మరణలు, స్తోత్రాలు కూడా వినుచున్నాడు.

మానవులు, జిన్నులు మరియు దైవ దూతలేకాక, భూమిపై నివసించే ఇతర కోట్లాది భూచర సృష్టిరాశుల పూజలు, స్తోత్రాలు, అలాగే నీటిలో నివసించే కోట్లాది జలచర సృష్టిరాశుల పూజలు, స్తోత్రాలు, అంతేకాక, గాలిలో ఎగురుతూ జీవించే కోట్లాది సృష్టిరాశుల పూజలు, స్తోత్రాలు మొదలగు వాటన్నిటినీ అల్లాహ్ వినుచున్నాడు.

పైన పేర్కొన్న జీవరాశులకే కాక వేరే ఇతర జడపదార్థములు, రాళ్లు, రప్పలు, వృక్షాలు, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, భూమ్యాకాశాలు, కొండలు, పర్వతాలు; అంతేకాక సర్వ లోకాల్లోని ప్రతి అణువణువు అల్లాహ్ స్తోత్రంలో నిమగ్నమై ఉంది. అల్లాహ్ వాటన్నిటి స్తోత్రాలూ వినుచున్నాడు. ఈ పవిత్ర వాక్యాన్ని గమనించండి:

تُسَبِّحُ لَهُ ٱلسَّمَٰوَٰتُ ٱلسَّبْعُ وَٱلْأَرْضُ وَمَن فِيهِنَّ ۚ وَإِن مِّن شَىْءٍ إِلَّا يُسَبِّحُ

بِحَمْدِهِۦ وَلَٰكِن لَّا تَفْقَهُونَ تَسْبِيحَهُمْ

"ఏడు ఆకాశాలు, భూమి మరియు వాటి యందు నివసించు సర్వజీవరాశులు; అంతేకాక సర్వాణువులు; అన్నీ అల్లాహ్‌ను స్తుతిస్తూ, ఆయన పవిత్రతను కొనియాడుతున్నాయి. కానీ ఓ మానవులారా! మీకు వాటి స్తోత్రం ఇంద్రియగోచరం కావటం లేదు. అనగా మీకు ఆ స్తోత్రం వినబడటం లేదు, కానరావటం లేదు."

(సూరయే బనీ ఇస్రాయీల్:44)

ఇక ఆలోచించవలసిన దేమిటంటే ఇంతటి అసంఖ్యాక కోట్లాది కోట్ల జీవరాశులు మరియు జడ పదార్థములు మొదలగు సర్వ సృష్టిరాశుల ప్రార్థనలు, మొరలు, స్తోత్రాలు, పిలుపులు; మొదలగు వాటన్నిటినీ అల్లాహ్ ఏక కాలంలో వినుచున్నాడు. ఈ వినటం వల్ల ఆయనకు రవ్వంతైనా అలసటరాదు. అంతేకాక దానివల్ల వేరే కార్యాల్లో ఎటువంటి ఏమరుపాటూ జరుగదు. మరియు సర్వలోక పరిపాలనా వ్యవస్థలో ఎటువంటి ఆటంకమూ రాదు.

(సమాధి ఆరాధకులకు గుణపాఠం: మానవుడు సజీవంగా ఉన్నప్పుడు ఒకేసారి ఇద్దరు వ్యక్తుల మాటలు వినటం కష్టమైనపుడు, మరణించి పూడ్చబడిన తర్వాత అతడు మహానుభావుడుగా మారిపోయి ఏకకాలంలో వేలాదిమంది పలుకులు, మొరలు వింటాడని భావించటం మూర్ఖత్వం కాకపోతే ఇంకేమిటి?).

ఇక వాస్తవమేమిటంటే అల్లాహ్ యొక్క ఉత్తమ విశేషణాల్లో ఒకటైన వినటం అనే విశేషణం గురించి పూర్తిగా అర్థం చేసుకోవటం మానవులకు అసాధ్యం. అంతేకాక వేరే వివిధ ఉత్తమ విశేషణాలు కూడా గలవు. ఉదాహరణకు; అల్లాహ్ సర్వలోక పాలకుడు, సృష్టికర్త, పాలకుడు, రూప శిల్పి, ప్రబలుడు, అతి ఘనుడు, సర్వం తెలిసినవాడు, సర్వజ్ఞాని, ఎరుక గలవాడు, అమిత దయామయుడు, అనుగ్రహించువాడు, అతి గొప్పవాడు, సర్వకార్యనిర్వాహకుడు, క్షమించువాడు, అనంత కరుణామయుడు, అతి పెద్దవాడు, అతి శక్తివంతుడు, మొరలాలకించువాడు, సర్వ రక్షకుడు, సర్వస్తోత్రాలకు అర్హుడు, పరుల అక్కరలేనివాడు, సర్వాధికారి, ప్రథముడు, శాశ్వితుడు, క్షమాపణలు స్వీకరించువాడు, కటాక్షించువాడు, నిశ్చింతగలవాడు, ప్రతాపవంతుడు, వైభవ గౌరవాలకు అర్హుడు; మొదలగునవే కాక మరిన్ని ఉత్తమ విశేషణాలను లెక్కించటం మానవ సాధ్యం కాజాలదు. కానీ గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే అల్లాహ్ యొక్క ఉత్తమ విశేషణాల్లో వేరే ఎవరికైనా భాగం కల్పించటం అతి ఘోర పాపమైన బహు దైవారాధన అవుతుంది.

2. అల్లాహ్ యొక్క ఏక దైవత్వం యందు విశ్వాసం కలిగి ఉండటం వల్ల లోకంలో శాంతి, మరియు మానవాళికి మేలు చేకూరుతుంది.

ఏక దైవారాధనా విశ్వాసాన్ని స్పష్టపర్చుటకై అల్లాహ్ పవిత్ర పదం గురించి ఈ ఉపమానం పేర్కొనెను:

أَلَمْ تَرَ كَيْفَ ضَرَبَ اللهُ مَثَلاً كَلِمَةً طَيِّبَةً كَشَجَرَةٍ طَيِّبَةٍ أَصْلُهَا ثَابِتٌ وَّ فَرْعُهَا
فِي السَّمَآءِ ٥ تُؤْتِيْ أُكُلَهَا كُلَّ حِيْنٍ بِإِذْنِ رَبِّهَا. (١٤:٢٤-٢٥)

"పవిత్ర పదమును గురించి అల్లాహ్ పేర్కొనిన ఉపమానం నీకు తెలుసా? పవిత్ర పదం ఒక శ్రేష్టమైన వృక్షం వంటిది. దాని వేరు భూమిలో స్థిరంగా ఉంటుంది. దాని శాఖలు అలా ఆకాశాన్ని తాకుతూ ఉంటాయి. ఇక ఆ వృక్షం తన ప్రభువైన అల్లాహ్ ఆజ్ఞానుసారం ఎల్లవేళలా శ్రేష్టమైన ఫలాలిస్తూ ఉంటుంది."

(సూరయే ఇబ్రహీం: 24-25)

పైన పేర్కొన్న పవిత్ర వాక్యం ఉపమానం వల్ల ఈ క్రింది విషయాలు వ్యక్తమవుతున్నాయి:

- ఆ వృక్షం యొక్క మూల వేరు ఎంత నిశ్చలంగా స్థిరంగా ఉందంటే, ఈ లోకంలో వివిధ సమయాల్లో సంభవించే ప్రపంచ తుఫానులు, సుడిగాలులు, భయంకర భూకంపాలు, మొదలగునవేవి ఆ శ్రేష్ఠ వృక్షాన్ని పెల్లగించనూ జాలవు. కదిలించనూ జాలవు.

- పవిత్ర పద వృక్షం సాటి లేకుండా అభివృద్ధి చెందుతుంది. పవిత్ర పదం ఒక సర్వలోక సత్యం. ప్రపంచ అణువణువు దాన్ని బలపరుస్తుంది. దాని అభివృద్ధి మార్గంలో ఏ విధమైన ఆటంకమూ రాజాలదు. కావున అది తన సహజానుసారం పెరుగుతూ ఆకాశం వరకు ఎదుగుతుంది. ఇదే యదార్థాన్ని దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధంగా వివరించారు: ఏ వ్యక్తి అయితే మనస్ఫూర్తిగా పవిత్ర పదమైన లా ఇలాహ ఇల్లల్లాహ్ పట్ల సత్య విశ్వాసం కలిగి ఉంటూ, పాపాలకు, నేరాలకు దూరంగా ఉండునో అతని కొరకు ఆకాశ ద్వారాలు తెరవబడుతాయి. మరియు నతడు దైవాసనం వైపుకు పయనిస్తూ ఉంటాడు. (తిర్మిజీ)

- పవిత్ర పద వృక్షం తన ఫలాలు మరియు ఫలితాల వల్ల ఎంత శ్రేష్ఠతరం మరియు మేలుతరంగా ఉంటుందంటే, దానికేనాడు క్షీణదశరాదు. దాని నిరంతర ప్రసాదం యేనాడూ అంతం కాజాలదు. అది ఏ నెలలో - ఏ మనసులో - నైతే స్థిరపడునో ఆ మనసుకు ఎల్లవేళలా శ్రేష్టమైన ఫలాలు ప్రసాదించును.

వాస్తవ మేమిటంటే అల్లాహ్ పట్ల ఏక దైవత్వ విశ్వాసం మానవుల వ్యక్తిగత, సామూహిక జీవితాల కొరకు అసంఖ్యాక సత్ఫలాలు, ప్రయోజనాలు సమకూర్చును. ఈ విశ్వాసం అల్లాహ్ సర్వమానవాళికి ప్రసాదించిన అనుగ్రహాలకు ప్రతిరూపం.

**2.1 ఇక అల్లాహ్ పట్ల ఏక దైవత్వ విశ్వాసం వల్ల లభించే కొన్ని శుభానుగ్రహాల గురించి తెలుసుకుందాం.**

● దృఢ నిశ్చయం, సంకల్పబలం, స్థిరత్వం, సత్యవిశ్వాసులు దుష్టశక్తులకు వ్యతిరేకంగా దృఢ నిశ్చయంతో, సంకల్ప బలంతో, స్థిరత్వంతో ఎదుర్కొంటూ ఎలా నిలబడినారో తెలుసుకుందాం: అ-ఇస్లాం ప్రారంభకాలంలో బిలాల్ (రజియల్లాహు అన్హు) ఉమయ్యా బిన్ ఖలఫ్ అను ఒక ధర్మ తిరస్కారునికి బానిసగా ఉండేవారు. బిలాల్ ఇస్లాం స్వీకరించినందుకు, ఆయన యజమాని ఆయనను మండుటెండలో మక్కాలోని తీవ్రంగా మండే రాళ్ళపై పడుకోబెట్టి ఆయన గుండెలపై అతి వేడిగానున్న బండరాళ్ళు వేసి దౌర్జన్యం చేస్తూ, ఇస్లాం ధర్మాన్ని విడనాడమని బలవంతం చేసేవాడు. అంతేకాక నీవు ఇస్లాం ధర్మం విడనాడకపోతే, నీవు చచ్చిపోయినా సరే ఈ శిక్ష నుండి విముక్తి దొరకదని బెదిరించేవాడు. కానీ అటువంటి బాధాకర స్థితిలో కూడా బిలాల్ అల్లాహ్ పట్ల గల విశ్వాస శక్తి వల్ల, ధైర్యం, మనస్థైర్యం కోల్పోకుండా, అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడని విశ్వసిస్తున్నానని బిగ్గరగా పలుకుతూ, సత్యధర్మంపై స్థిరత్వంగా నిలబడేవారు.

ఆ-ఇక మరొక వృత్తాంతం: ఖబ్బాబ్ అను వ్యక్తి ఉమ్మె అన్మారు ధర్మతిరస్కారిణికి బానిసగా ఉండేవారు. ఖబ్బాబ్ ఇస్లాం స్వీకరించినందుకు మండిపడి ఆయన యజమానురాలు, ఇస్లాం తిరస్కరింపజేయడానికై ఆయనను ఎర్రగా భగభగ మండే బొగ్గులపై పరుండబెట్టి, ఆయన లేవకుండా గుండెలపై బండరాళ్లు పెట్టించేది. కానీ ఇన్ని దౌర్జన్యాలకు గురైనాసరే, స్వీకరించిన సత్య ధర్మాన్ని విడనాడకుండా, ఖబ్బాబ్ ఇస్లాం ధర్మంపై స్థిరంగా నిలబడినారు.

ఇ-ఇంకొక వృత్తాంతం: సుమయ్యా అనునొక ముసలి బానిస వనిత ఇస్లాం స్వీకరించినపుడు, ఆమె చేత మత భ్రష్టత చేయించడానికై, వర్ణించనలవి కాని విధంగా దౌర్జన్యం చేయబడింది. ఆమె యజమాని ఆమెకు అతి బరువైన ఇనుప కవచాలు తొడిగించి, మండు టెండలో కాల్చుతూ, ముహమ్మద్ ప్రవక్త యొక్క ధర్మాన్ని విడనాడమని బలవంతం చేసేవాడు. అయినాసరే, ఆమె లెక్కచేయక ఇస్లాంపై స్థిరత్వంగా నిలబడింది. దీనివల్ల మండి పడి ఆమె యజమాని ఆమెను తన బల్లెంతో పొడిచి చంపివేశాడు. ఈ విధంగా ఆమెకు వీరమరణం లభించింది.

● ఈ -మరొక వృత్తాంతం: దైవ ప్రవక్తగారి అనుచరుల్లో ఒకతను. హబీబ్ బిన్ జైద్ రజియల్లాహు అన్హు ఒకసారి ప్రయాణంలో ఉండగా ముసైలమా అను దుర్మార్గుడు ఆయనను నిర్బంధించాడు. ఆ దుర్మార్గుడు తాను దైవప్రవక్తయని బొంకుతూ ప్రజలను మోసగించేవాడు. ఆ దుష్టుడు హబీబ్‌ను నిర్బంధించి తనను దైవప్రవక్తగా విశ్వసించమని బలవంతం చేశాడు. కానీ ఆయన సత్య ముస్లిం కాబట్టి ఆ బూటకపు ప్రవక్త మాటలను నమ్మక నిరాకరించారు. అప్పుడా కసాయి గుండె

దుర్మార్గుడు ఆయన శరీర అవయవాలను ఒక్కొక్కటిగా కోసి చిత్రహింసలకు గురిచేశాడు.

అంత జరిగినా సరే ఆయన ఇస్లాం ధర్మంపై స్థిరంగా నిలబడుతూ అమర వీర మరణం పొందినారు గానీ ధర్మ ద్రోహుల యెదుట తలవంచలేదు.

ఇస్లాం చరిత్రలోని ఈ కొన్ని సంఘటనలే ప్రస్తుతం పేర్కొనబడినవిగానీ, ఇస్లాం చరిత్ర యొక్క ప్రతి దశలోను ఇటువంటి సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇక పాఠకుల మనసుల్లో ఉదయించే ప్రశ్న యేమిటంటే పై సంఘటనల్లో పేర్కొనబడిన సత్య విశ్వాసులు, ముస్లింలు వర్ణించనలవిగాని బాధలకు, శిక్షలకు, చిత్రహింసలకు గురై కూడా, ఇస్లాం ధర్మంపై స్థిరంగా నిలబడినారు కదా? వారికి అంత గొప్ప సంకల్పం మరియు మనస్థైర్యం ఎలా ప్రాప్తమైంది? దీనికి జవాబు దివ్య ఖుర్ఆన్‌లో ఈ విధంగా ఇవ్వబడింది.

يُثَبِّتُ اللّٰهُ الَّذِيْنَ آمَنُوْا بِالْقَوْلِ الثَّابِتِ فِى الْحَيَاةِ الدُّنْيَا وَ فِى الْآخِرَةِ

"అల్లాహ్ సత్యవిశ్వాసులను, ముస్లింలను స్థిరపదం - పవిత్ర పదం ద్వారా ఇహలోకంలోనూ, పరలోకంలోనూ స్థిరపరచును."

(సూరె ఇబ్రాహీం -27)

ఇక అర్థమయ్యేదేమిటంటే అల్లాహ్ పట్ల ఏక దైవత్వ విశ్వాసం కలిగి ఉండటం వల్ల లభించే అనుగ్రహశక్తి యెటువంటిదంటే; దుష్ట విశ్వాసాల సుడిగాలులైనాసరే, దు:ఖ బాధల కైరటాలైనాసరే, దుర్మార్గ పాలకుల క్రౌర్యాలైనాసరే, దుష్టశక్తుల దౌర్జన్యాలైనాసరే, ఏమైనాసరే, సత్య విశ్వాసుల, ముస్లింల దృఢ నిశ్చలతను, స్థిరత్వాన్ని రవంతైనా చలింపజేయలేవు.

పై వాక్యంలో ఇహలోకంలోనేకాక, పరలోకంలో కూడా ఏకదైవోపాసకులకు-ముస్లింలకు స్థిరత్వం ప్రాప్తమవుతుందని శుభ సందేశమివ్వబడింది. అనగా సమాధిలో నున్నపుడు కూడా స్థిరత్వం లభిస్తుంది. దీని గురించి సత్య దైవప్రవక్త ముహమ్మద్ (స్వల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధంగా వివరించారు: మరణించిన విశ్వాసి-ముస్లిం వ్యక్తి సమాధిలో సజీవం చేయబడి కూర్చున్నప్పుడు, అతని విచారణ కొరకు దైవదూతలు వచ్చి ప్రశ్నించగా, అల్లాహ్ ప్రసాదించిన స్థిరత్వానుగ్రహం వల్ల, అతను ఇలా పలుకుతాడు. లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్రసూలుల్లాహ్. ఈ పవిత్ర పదం పఠించే అనుగ్రహం అల్లాహ్ ప్రసాదించిన స్థిరత్వ శక్తివల్లనే లభిస్తుంది. ఈ అనుగ్రహం అల్లాహ్ పట్ల ఏకదైవత్వ విశ్వాసం కలిగి ఉండే ముస్లింలకే ప్రాప్తమవుతుంది గానీ వేరే యెవరికీ లభించదు.

(బుఖారీ)

## 2.2 ఆత్మాభిమాన రక్షణ:

బహుదైవారాధన వల్ల మానవులు అనేక భ్రమలకు, భ్రాంతులకు, వెర్రి నమ్మకాలకు, మనోకల్పితాలకు గురవుతూ ఉంటారు. దేవతల భయం, ప్రకృతి శక్తుల భయం, భూత ప్రేతాల భయం, సజీవ నిర్జీవ మానవుల ఆస్థానాల భయం, దుర్మార్గ పాలకుల భయం; ఇటువంటి భయాలకు లోనవుతూ మానవుడు మతపరంగాను, వర్తనా పరంగాను అతిహీన దశకు చేరుకొని చివరకు తన మానవత్వాన్నే పోగొట్టుకుంటాడు. కానీ అల్లాహ్ పట్ల ఏక దైవత్వ విశ్వాసం కలిగి ఉంటే దానివల్ల వెర్రి నమ్మకాలు మరియు మనోకల్పిత భయాలన్నీ అంతమై మానవునికి మానసికంగాను, శారీరకంగాను, స్వచ్ఛత లభిస్తుంది. అంతేకాక దానివల్ల మానవునికి తన ఆత్మాభిమానం మరియు ఆత్మగౌరవం తెలుస్తుంది. అప్పుడతనికి అల్లాహ్ తెలిపిన ఈ వాస్తవాలు అర్థమవుతాయి. మేము మానవులకు అత్యంత గౌరవం ప్రసాదించాము (దివ్యఖుర్ఆన్). మేము మనిషిని అతి సుందర రూపంలో సృష్టించాము (దివ్య ఖుర్ఆన్). అంతేకాక ఈ మధుర విశ్వాసం మనిషిని ఆత్మగౌరవ శిఖరాన నిలబెడుతుంది.

## 2.3 సమభావం మరియు సామాజిక సమానత్వం:

అల్లాహ్ పట్ల ఏకదైవత్వ విశ్వాసం కలిగి ఉండటం వలన; అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడని, సర్వాన్ని సృష్టించిన సృష్టికర్తయని, వాస్తవ యజమానియని, ఆయనకెవరూ భాగస్వాములులేరని, ఆయనయే ఆదంను మట్టితో సృష్టించెనని, మిగతా మానవులందరినీ ఆదం నుండి సృష్టించెనని స్పష్టమై, ఆ భావన బలపడుతుంది. మనిషి తూర్పుకు చెందిన వాడైనా సరే, పశ్చిమానికి చెందిన వాడైనాసరే, అమెరికా వాడైనాసరే, ఆఫ్రికా వాడైనాసరే, తెల్లవాడైనాసరే, నల్లవాడైనాసరే, అరబ్ ప్రాంతీయుడైనా సరే, అరబ్బేతర ప్రాంతీయుడైనాసరే, అందరికీ ఒకే ఒక తండ్రి ఆదం, మానవులందరూ ఆయన బిడ్డలు. అందరి హక్కులూ సమానం, అందరి గౌరవ మర్యాదలూ సమానం. ఎవరైనాసరే వేరొకరిని బానిసగా, హీనంగా చూడరాదు. ఎవరైనాసరే మరొకనిపై దౌర్జన్యం చేయరాదు. ఎవరైనాసరే వేరొకని హక్కులను ఆక్రమించుకోరాదు. సర్వ మానవాళి ఒకే ఒక అంతస్థుకు చెందినవారు, కావున వారందరూ ఒకే ఒక దేవుణ్ణి ఆరాధించాలి, ఆ దేవుని ఆజ్ఞలకే లోబడి ఉండాలి, ఆ దేవునికే బానిసలై, విధేయులై ఉండాలి. ఏక దైవోపాసన యొక్క బోధన ఇస్లామీయ సమాజం నుండి జాతి, కుల భేదాలు, బానిసత్వం, దౌర్జన్యం, దుర్వినియోగం, హీన పర్చటం, అసహ్యించుకోవటం మొదలగు సంఘ దురాచారాలను రూపుమాపి వాటికి బదులుగా ప్రేమ వాత్సల్యాలు, నైర్మల్యం, సానుభూతి, శాంతిభద్రతలు సమభావం

మరియు సామాజిక సమానత్వం మొదలగు ఉత్తమ విలువలకు ముస్లిం సమాజంలో ఆచరణ రూప మిచ్చింది.

## 2.4 మానసిక శాంతి:

ఈ లోకంలో అతి పెద్ద బొంకు బహు దైవారాధన. స్వయంగా మానవుని వాస్తవికత మురియు చుట్టుప్రక్కల గల కోట్లాది స్పష్టమైన నిరద్శనాలు మరియు అధారాల ద్వారా బహుదైవారాధన ఖండింప బడుతుంది. అందుకనే బహుదైవారాధకుల అలోచనా రీతి మరియు కార్యాచరణలో భూమ్యాకాశాల వ్యత్యాసం కానవస్తుంది. బహుదైవారాధకుని మనసు ఎల్లవేళలా కలత చెందుతూ, కలవరపడుతూ, విక్షేపంగా, వికీర్ణంగా ఉంటుంది. అంతంకాని సందేహాలు, అనుమానాలు, నిరంతర సంకోచాలు, భంగపాటు, భగ్న హృదయం, మొదలగునవి అతన్ని కాటువేస్తూ ఉంటాయి. ఇదంతా బహుదైవారాధనలవల్ల జనించే దుష్ఫలితాలు. కావున బహుదైవారాధన ఒక బొంకు కంటే ఎక్కువేమీ కాదు.

మరొకవైపు అల్లాహ్ పట్ల ఏకదైవత్వ విశ్వాసం. ఈ విశ్వాసం విశ్వవ్యాప్తం, శాశ్వత యదార్థ సత్యం. స్వయంగా మానవ జీవితంలో గల కోట్లాది నిదర్శనాలు అల్లాహ్ యొక్క ఏక దైవత్వం గురించి సాక్ష్యమిస్తాయి. అంతేకాక సర్వలోకాల అణువణువు అల్లాహ్ యొక్క ఏక దైవత్వాన్ని నిరూపిస్తుంది.

ఏక దైవ విశ్వాసం మానవ సహజం. అనగా మానవుడు ఈ లోకంలో ఏక దైవ విశ్వాసస్థితిలోనే జన్మిస్తాడు. ఈ యదార్థం దివ్య ఖుర్‌ఆన్‌లో ఇలా పేర్కొనబడింది.

فَأَقِمْ وَجْهَكَ لِلدِّينِ حَنِيفًا فِطْرَةَ اللَّهِ الَّتِي فَطَرَ النَّاسَ عَلَيْهَا ﴾ (٣٠:٣٠)

"సత్యధర్మమైన ఇస్లాం కొరకు మనస్ఫూర్తిగా అంకితం కమ్ము. అదే అల్లాహ్ నిర్ణయించిన సహజ ధర్మం. మానవులందరూ ఈ ధర్మానువర్తనా స్థితిలోనే జన్మించారు. "

(సూరయే రూం:30)

కావున అల్లాహ్ పట్ల ఏకదైవత్వ విశ్వాసం కలిగి ఉండు వ్యక్తి తన ఆలోచనా సరళిలో, కార్యాచరణలో వైరుధ్యాలకు, సందేహాలకు ఏ నాటికీ గురికాడు. అతని మనోహృదయాలు కలతలకు, వ్యాకులతలకు దూరంగా ఉంటాయి. అతని జీవన స్థితులు, వ్యవహారాలు ఏ విధంగా ఉన్నాసరే, మనశ్శాంతి, స్థైర్యం, దృఢనిశ్చయం, వినయ విధేయతలు మొదలగునవన్నీ అతని యందు కానవస్తాయి.

సారాంశమేమిటంటే అల్లాహ్‌పట్ల ఏకదైవవిశ్వాసం కలిగి ఉండటం వల్ల లభించే శుభాలను, సత్ఫలాలను లెక్కించటం అసాధ్యం. అంతేకాక ప్రపంచంలోని సర్వ సత్కార్యాల సెలయేళ్లు ఏకదైవారాధనా ఊట నుండియే ప్రారంభమై ప్రవహిస్తాయి. **ఏక దైవారాధనా విశ్వాసం అల్లాహ్ తరపు నుండి సర్వమానవాళి మేలు కొరకు** ప్రసాదింపబడిన అతి గొప్ప అనుగ్రహం. దానివల్ల ప్రయోజనం పొందేవారే ఇహపర లోకాలకు అసలు కృతార్థులు. దాని ప్రయోజనాన్ని కోల్పోయిన వారే అసలు దురదృష్టవంతులు.

**3. బహు దైవోపాసన సర్వ మానవాళి కొరకు ఒక భయంకర శాపం వంటిది:**

ఏక దైవారాధనా విశ్వాసం అల్లాహ్ తరపు నుండి అవతరింపబడినది. అల్లాహ్ తన ప్రవక్తల ద్వారా ఏక దైవోపాసనా విశ్వాసాన్ని ప్రజలకు బోధింప జేసెను. ఏక దైవారాధనా విశ్వాస బోధనలు ఎటువంటి మార్పులు, చేర్పులు, హెచ్చుతగ్గులు లేకుండా తొలిదినం నుండి భద్రంగా ఒకే విధంగా ఉన్నాయి.

కానీ బహు దైవారాధనా నమ్మకం షైతాను ద్వారా బోధింపబడింది. ఆ దుర్మార్గుడే వివిధ కాలాల్లో, వివిధ ప్రాంతాల్లో, వివిధ జాతులకై ఆ మూఢ నమ్మకాన్ని వివిధ రూపాలుగా తయారు చేసి తన అనుచరుల ద్వారా దానిని ప్రచారం చేశాడు. ఈ విధంగా ఈ దుష్ట నమ్మకం వ్యాప్తి చెంది విగ్రహారాధన, ప్రతిమార్చన, సమాధి యారాధన, స్వీయారాధన ఇమాముల మత పెద్దల ఆరాధన, జాతి యారాధాన, వర్ణ తెగల ఆరాధన మొదలగు వివిధ రూపాలన్నీ అపవిత్ర వృక్షానికి చెందిన వివిధ శాఖలే. దానికి అసలు మూలం షైతాను నేర్పిన దుష్ట విశ్వాసాలు మరియు మూఢ నమ్మకాలే. దుష్ట షైతాను ఈ మూఢ నమ్మకాల ప్రచారం కొరకు ఒకసారి హిందూమతరూపం దాల్చాడు. మరొక్కపుడు బుద్ధమత రూపం దాల్చాడు. ఇంకొకసారి యూదు మత రూపం, మరొకసారి క్రైస్తవ మత రూపం దాల్చాడు. అలాగే ఒక చోట సోషలిజం పేరుతో, మరొక చోట కమ్యూనిజం పేరుతో, దుష్ట నమ్మక ప్రచారం చేశాడు. అదే విధంగా ఇస్లామీయ సోషలిజం పేరుతో, ప్రజాస్వామ్యవాదం పేరుతో, ఇస్లామీయ ప్రజాస్వామ్యం పేరుతో, సూఫీమతంపేరుతో, షియామతంపేరుతో, అనేక విధాలుగా బహు దైవారాధనా నమ్మకాన్ని ప్రచారం చేశాడు. ఇవన్నీ ప్రజలను భ్రష్టం చేయడానికై, దేవుని సత్య మార్గం నుండి మానవాళిని తప్పించడానికై షైతాను తన కుట్రల ద్వారా పన్నిన వల అనటంలో యెటువంటి సందేహమూ లేదు.

وَمَثَلُ كَلِمَةٍ خَبِيثَةٍ كَشَجَرَةٍ خَبِيثَةٍ نِ اجْتُثَّتْ مِنْ فَوْقِ الْاَرْضِ مَالَهَا مِنْ قَرَارٍ ○

"బహు దైవారాధన ఒక అపవిత్ర, నిరాధార వృక్షం వంటిదని ఉపమానం పేర్కొనబడింది. అపవిత్ర పదం- బహు దైవారాధన - ఒక అపవిత్ర

వృక్షం వంటిది. అది ఎటువంటి ఆధారమూ లేకుండా నేలపై నుండియే పెకలింపబడుతుంది''.

(సూరయే ఇబ్రాహీం:26).

**పై వాక్యం ద్వారా ఈ క్రింది యదార్థాలు వ్యక్తమవుతున్నాయి.**

1. సర్వలోకాల్లోని ఏ వస్తువైనా సరే బహు దైవారాధనా నమ్మకాన్ని బలపర్చదు. ఎందుకంటే ఆ దుష్టవృక్షానికి వేర్లూ ఉండవు, మరియు అది పెరగడానికి కావలసిన అనువుస్థితులూ ఉండవు.

2. దుష్ట శక్తుల సంరక్షణలో ఆ దుష్టవృక్షం నేలపై మొలకెత్తినాసరే, దాని వేర్లు పైపై పొరల వరకే ఉంటాయిగానీ, లోతు వరకు పోజాలవు. కావున పవిత్ర వృక్షం ఈ దుష్ట వృక్షాన్ని ఒక్క ఊపు ఊపితే చాలు, అది అతి తేలిగ్గా పెకలి క్రింద పడుతుంది. ఎందుకంటే దానికి ఆధార స్థిరత్వాలూ ఉండవు.

3. బహుదైవారాధన కూడా ఒక అపవిత్ర, దుష్ట వృక్షం వంటిది. కాబట్టి దాని పళ్లు, పూవులు కూడా దానివలెనే అపవిత్రంగా దుష్ట భూయిష్టంగా ఉంటాయి. అంతేకాక వాటి దుర్గంధం, విషప్రభావం మానవ సమాజంలో ప్రసరించి దాన్ని మలిన పరుస్తూ పాడు చేస్తుంది. ఇక అతి తేలిగ్గా అర్థమయ్యే విషయమేమిటంటే ఈ ప్రపంచంలో కానవచ్చే దుష్ట దుర్మార్గాల సర్వ రూపాలు. ఉదాహరణకు: హత్యలు, దుండగాలు, రక్తపాతాలు, ఉగ్రవాదాలు, వినాశకార్యాలు, గర్వాహంకారాలు, దొంగతనాలు, దోపిళ్లు, మోసం, నమ్మక ద్రోహం, సంక్షోభం, అల్లకల్లోలం సృష్టించటం; మొదలగు దుష్కార్యాలన్నిటికీ మూలం. ఈ అపవిత్ర దుష్టవృక్షం - అనగా బహు దైవారాధనా విశ్వాసం.

కాస్త శ్రద్ధగా గమనించండి. ఈ లోకంలో రాజకీయ, ధార్మిక, సామాజిక, ప్రభుత్వ, వ్యక్తిగత, మొదలగు రంగాల వ్యవహారాల్లో కానవచ్చే అనర్థాలకు, విచ్ఛిన్నాలకు మూలం ఈ అపవిత్ర దుష్ట వృక్షం-బహు దైవారాధన. కావున ఈ లోకంలో ఏదైనా సంస్కరణాత్మక, విప్లవాత్మక కృషి ఫలించాలంటే మొట్టమొదట అధిక శాతం ప్రజల్లో కానవచ్చే బహు దైవారాధనా విశ్వాసాన్ని దూరం చేసి, వారి విశ్వాసాలను సరిదిద్దటం తప్పనిసరి.

ఏదైనా రోగ నివారణకు వైద్యం చేయటానికి మునుపు ఆ రోగానికి అసలు కారణాలు, తొలి విషయాలు తెలుసుకోవటం తప్పనిసరి. కావున మన సమాజంలో వ్యాపించి ఉన్న బహుదైవారాధనా దుష్ట విశ్వాసాలకు అసలు కారణాలేమిటో రాబోవు పేజీల్లో తెలుసుకోగలరు.

### 4. ఇస్లామీయ విప్లవం - ఏకదైవారాధనా విశ్వాసం:

విప్లవం అనే పదంలో అసాధారణ ఆకర్షణ శక్తి ఉంటుంది. అందుకనే, ప్రపంచంలో ఎక్కడైనా సరే ఇస్లామీయ విప్లవం అనే నినాదం వినగానే ఇస్లాం, ధర్మ ప్రియ సేవకుల దృష్టి అటు వైపే తిరుగుతుంది. ఎందుకంటే దాన్ని ఆధారంగా చేసుకుని వివిధ ఇస్లామీయ దేశాల్లో వివిధ విప్లవాల పేరుతో వివిధ విశ్వాసాలు కలిగిన అనేకమత సంస్థలు, పక్షాలు తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. కావున ఏదైనా అకస్మాత్తు సంఘటన సంభవించటానికి మునుపు, దానికి గురి గావటానికి మునుపు; దివ్య ఖుర్‌అన్ మరియు పవిత్ర హదీసుల ఆధారంగా అసలు ఇస్లామీయ విప్లవమంటే యేమిటో, దానికి కావలసిన ప్రధాన విషయాలేమిటో తెలుసుకుందాం.

ముహమ్మద్ (స్వల్లల్లాహు అలైహి వ సల్లం) దైవప్రవక్తగా నియమింపబడిన తర్వాత పదమూడేళ్ళ వరకు పవిత్ర మక్కా నగరంలోనే నివాసమున్నారు. ఆ పూర్తికాలంలో అయన ప్రచారం ఒకే ఒక వాక్యంలో ఇమిడి ఉండేది. ఓ ప్రజలారా! లా ఇలాహ ఇల్లల్లాహ్ పలకండి, అనగా అల్లాహ్ తప్ప వేరే యెవరూ సత్య దేవుడు లేడని పలకండి, అపుడే మీరు మోక్షం పొందగలరు. అప్పుడు నమాజ్, ఉపవాసం, ధర్మదానం, హజ్ మొదలగు ఆరాధనల ఆదేశాలు, వివిధ జీవన సమస్యల వివరాలు తెలుపబడలేదు. అపుడు ఒకేఒక బోధన-ఏక దైవ విశ్వాస బోధన ప్రచారం కొరకు కృషిచేస్తూ ఇంటింటికీ, వీధి వీధికీ, వాడ వాడకూ తిరిగి బోధించేవారు.

ఒక రోజు దైవప్రవక్త ముహమ్మద్ (స్వల్లల్లాహు అలైహి వ సల్లం) పవిత్ర కాబా మస్జిద్ ప్రాంగణంలో నమాజ్ ఆచరిస్తుంటే ఉఖ్బా అను ధర్మ తిరస్కారి యైన శత్రువు దైవ ప్రవక్తగారి మెడకు ఒక గుడ్డ చుట్టి దాంతో గట్టిగా మెలివేయసాగాడు. ఇది చూసి ప్రవక్తగారి ప్రియ అనుచరుడైన అబూబకర్ (రజియల్లాహు అన్హు) పరుగు పరుగున వచ్చి, ఉఖ్బాను ప్రక్కకు త్రోసి ఇలా గద్దించారు: మీరు ఈయనను యెందుకు చంపదలచుకొంటున్నారు? అల్లాహ్ ఒక్కడే నా దేవుడని చెప్పిన నేరానికి ఈయన్ని చంపుతారా?

ఈ విధంగా దైవప్రవక్త గారి బోధన వల్ల ఏర్పడిన సంఘర్షణకు అసలు కారణం ఏక దైవ విశ్వాసమేనని స్పష్టమవుతుంది. అలాగే ఆనాటి అరబ్ బహుదైవారాధకులు దైవప్రవక్తగారితో సంధి చేసుకునే సంకల్పంతో ఇలా విన్నవించుకున్నారు. ఒక సంవత్సరం మేము మీ దేవుడిని పూజిస్తాం. మరొక సంవత్సరం మీరు మా దేవుళ్లను పూజించండి. కాని ఈ తప్పుడు కోరికను ఖండిస్తూ అల్లాహ్ ఈ విధంగా నొక్కి పలికెను.

﴿ قُلْ يَا أَيُّهَا الْكَافِرُوْنَ لاَ أَعْبُدُ مَا تَعْبُدُوْنَ وَ لاَ أَنْتُمْ عَابِدُوْنَ مَا أَعْبُدُ وَ لاَ أَنَا عَابِدٌ مَّا عَبَدْتُمْ وَ لاَ أَنْتُمْ عَابِدُوْنَ مَا أَعْبُدُ لَكُمْ دِيْنُكُمْ وَلِيَ دِيْنِ ﴾ (١٠٩:١-٦)

ఓ ప్రవక్త ముహమ్మద్! ఈ విధంగా ప్రకటించుము: ''ఓ ధర్మ తిరస్కారులారా! మీరు పూజించేవాటిని నేను పూజింపజాలను. నేను ఆరాధించే దేవుడిని మీరు ఆరాధించరు. మరియు-మీరు ఆరాధించేవాటిని నేను ఆరాధింపజాలను. మరియు-నేను ఆరాధించే దేవుడిని మీరు ఆరాధించరు. ఇక మీ మతం మీది-నా ధర్మం.నాది.'

(సూరయే - కాఫిరూన్ :1 -6).

కావున అరబ్ బహు దైవారాధకుల కోరిక మరియు దానిపై తీవ్రమైన తిరస్కారం, వీటివల్ల ఇరుపక్షాల్లో పరస్పర విభేదానికి అసలు కారణం ఏక దైవారాధనా విశ్వాసమేనని, ఏక దైవారాధనను విడిచిపెట్టే విషయంలో ఏ విధమైన సంధియైనా అంగీకార యోగ్యం కాజాలదని స్పష్టమవుతుంది.

అలాగే మరొక సందర్భాన ఆనాటి అరబ్ బహు దైవారాధకుల ప్రాతినిధ్యం వహిస్తూ కొందరు వచ్చి దైవప్రవక్తగారి పిన తండ్రియైన అబూతాలిబ్ వద్ద ఇలా విన్నవించుకున్నారు. తమరు తమ సోదరుని కుమారునికి కాస్త నచ్చ జెప్పండి, మమ్మల్ని మా మతం ప్రకారం ఆచరించ నిమ్మనండి అతన్ని అతని ధర్మం ప్రకారం ఆచరించ నిస్తాం. ఈ మాట విని దైవ ప్రవక్త ముహమ్మద్ (స్వల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధంగా పలికారు. నేను మీకొక విషయం తెలుపుతాను. ఆ విషయాన్ని మీరు అంగీకరించి, దాని ప్రకారం ఆచరిస్తే మీరు అరబ్ ప్రాంతాలన్నిటికీ చక్రవర్తులు కాగలరు, మరియు అరబ్బేతరులందరూ మీకు సేవకులు కాగలరు. అపుడు ధర్మ శత్రువైన అబూజహల్ ఇలా అన్నాడు: అయితే తొందరగా చెప్పు. ఒకటికాదు, ఇటువంటి పది విషయాలు చెప్పినా మేము వినటానికి సిద్ధంగా ఉన్నాం. అపుడు దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఇలా వివరించారు. మీరందరూ లా ఇలాహ ఇల్లల్లాహ్ అను పవిత్ర వాక్యం పఠించండి, ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధిస్తూ, వేరే చిల్లర దేవుళ్లందరినీ విడిచి పెట్టండి. అప్పుడు బహు దైవారాధకులు ఈ విధంగా చెబుతూ లేచి వెడలిపోయారు. ఓ ముహమ్మద్! దైవరూపాలన్నిటినీ విడిచి ఒకే ఒక దేవుడిని ఆరాధించాలా? ఏమిటో, నీ విషయం, నీ మాటలు వింతగా, విచిత్రంగా ఉన్నాయి.

ఇక ఆలోచించండి. దైవ ప్రవక్త గారికి - బహు దైవారాధకులకు మధ్య జరిగిన

సంభాషణలో ఏర్పడిన వివాదానికి అసలు కారణం. ఒకే ఒక అల్లాహ్‌ను మాత్రమే పూజించటం, మిగతా తప్పుడు దేవుళ్ళందరినీ తిరస్కరించటం. ఈ సత్య విశ్వాసాన్ని స్వీకరించటానికీ బహు దైవారాధకులు అంగీకరించలేదు. కాబట్టి పరస్పర విభేదం అంతం కాలేదు.

దైవ ప్రవక్త గారు మక్కా నగరంలో నున్నప్పుడు నమాజ్,ఉపవాసం, ధర్మదానం, హజ్, ధర్మ సమ్మతమైన ధర్మ నిషేధాలు, నేరాలకు శిక్షలు, కుటుంబ సమస్యల పరిష్కారాలు; మొదలగు వివిధ ఆదేశాలు అవతరింప బడలేదు, కానీ దైవప్రవక్త గారు మదీనా నగరంలో నున్నప్పుడు పైన పేర్కొన్న వివిధ వివరాల ఆదేశాలు అవతరింపబడినాయి గానీ ఇరుపక్షాల మధ్య ఏర్పడిన వివాదానికి కారణం ఏక దైవ విశ్వాస బోధనయే గాని, ఇతర ఆదేశాలు కాదు.

ఇస్లాం యొక్క సువర్ణ చరిత్రలో ముస్లింలకు-ధర్మ తిరస్కారులకు మధ్య జరిగిన మొదటి సంగ్రామం బదర్ యుద్ధం. ఆ యుద్ధ సమయాన దైవ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అల్లాహ్ సమక్షాన చేతులెత్తి ప్రార్థిస్తూ పలికిన పదాలను గమనించండి. 'ఓ అల్లాహ్! విశ్వాసుల ఈ చిన్న వర్గం ఈ రోజు అంతమైపోతే ఇక భవిష్యత్తులో ఈ భూమిపై నిన్ను ఆరాధించే వారెవ్వరూ ఉండరు. అనగా విశ్వాసుల - అవిశ్వాసుల మధ్య జరిగిన ఘోర సంగ్రామానికి కారణం ఏకదైవరాధనా విశ్వాస బోధనయే గాని వ్యక్తిగత ద్వేషాలు కావు.

అలాగే ముస్లింలకు - బహు దైవారాధకులకు మధ్య జరిగిన మరొక భయంకర సంగ్రామం ఉహద్. తర్వాత శత్రు నాయకుడైన అబూ సుఫ్యాన్, ఉహద్ పర్వతంపై నిలబడి అతి బిగ్గరగా ఇలా కేక వేశాడు: ఓ ముస్లింలారా! మీ యందు ముహమ్మద్ బ్రతికే ఉన్నాడా లేక చనిపోయాడా? దానికి ముస్లింలు జవాబివ్వనందుకు మళ్లీ ఇలా కేకవేశాడు. అబూబకర్ బ్రతికి ఉన్నాడా లేక చనిపోయాడా? అప్పుడు కూడా ముస్లింలు నిశ్శబ్దంగా ఉన్నందుకు మరల ఇలా కేక వేశాడు. ఉమర్ బ్రతికి ఉన్నాడా లేక చనిపోయాడా? దైవ ప్రవక్తగారి సలహా ప్రకారం ఆయన అనుచరులు కోపాన్ని దిగ మ్రింగుతూ శత్రువు అరుపులకు జవాబివ్వలేదు. అప్పుడా శత్రు నాయకుడు ఇలా అరిచాడు. చాలా సంతోషం, ఆ ముగ్గురూ చచ్చినందుకు పీడ వదిలింది. తర్వాత తమ పూజిత విగ్రహాల పేర్లు పలుకుతూ వాటికి ఈ విధంగా జయం పలకసాగాడు. హుబల్ విగ్రహానికి జయం కలుగుగాక! ఈ నినాదం విని దైవ ప్రవక్త గారు ఈ విధంగా జవాబివ్వమని తన అనుచరులకు తెలిపారు. అల్లాహ్ అందరికంటే ఉన్నతుడు, అల్లాహ్ అందరికంటే గొప్పవాడు. ఈ జవాబు విన్న శత్రువు మండిపడి ఇలా అరిచాడు: మా దగ్గర ఉజ్జాదేవత విగ్రహం ఉంది. మీ దగ్గర లేదు. ఈ అరుపు

విని, దైవ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధంగా జవాబివ్వమని అనుచరులకు తెలిపారు: అల్లాహ్ మమ్ములను సంరక్షించునుగానీ మీ సంరక్షణ కొరకెవరూ లేరు.

ఉహద్ సంగ్రామం అంతమైన తర్వాత ఇరుపక్షాల మధ్య జరిగిన సంభాషణ ద్వారా తెలిసే దేమిటంటే ఇస్లాం ధర్మ ప్రచార ప్రారంభంలో హేళనా తిరస్కారాల ద్వారా జరిగిన వ్యతిరేకతకు అసలు కారణం ఏక దైవ విశ్వాస బోధనయేగాని, వేరే విషయం కాదు. ఈ ఏక దైవ విశ్వాస బోధనను వ్యతిరేకించటం కోసమే ప్రారంభమైన ఆ వైరుధ్యం కాలక్రమేణా అతి దుర్మార్గ, దుష్ట భయంకర తుఫాను వలె రూపాంతరం చెందింది. అలాగే ఇరు పక్షాల మధ్య రేగిన యుద్ధాగ్నికి కారణం కూడా ఏక దైవారాధనయేగాని, వేరే యేమీ కాదు.

ఈ విధంగా వ్యతిరేకత, వైరుధ్యం, రక్తపూరిత సంగ్రామాలు మొదలగు వివిధ ఆటంకాలతో కూడిన దీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసిన తర్వాత చరిత్ర మలుపు తిరిగింది. హిజ్రీ శకం ఎనిమిది, రమజాన్ నెలలో, దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) విజయం సాధించి మక్కా నగరంలో ప్రవేశించారు. అనగా ఇరవై ఒక్క సంవత్సరాల నిరంతర కృషి మరియు సంఘర్షణల తర్వాత, దైవ ప్రవక్త ముహమ్మద్ గారికి ఇస్లామీయ విప్లవ శంకుస్థాపన చేసే అవకాశం దొరికింది. వాస్తవానికి ఈ మహోన్నత కార్యధర్మాన్ని నెరవేర్చటం కోసమే దైవ ప్రవక్త ముహమ్మద్ యొక్క నియామకం జరిగింది.

ఇక ఆలోచించదగిన విషయమేమిటంటే దైవ ప్రవక్త ముహమ్మద్ అధికార ప్రభుత్వాలు లభించగానే ఆయన ఎటువంటి మొహమాటమూ, సంకోచము లేకుండా నిర్వహించిన కార్యక్రమాలేమిటి? అవి ఈ క్రింద తెలుపబడుచున్నవి.

1 దైవ ప్రవక్త ముహమ్మద్ మక్కానగరంలోని పవిత్ర మస్జిద్‌లో ప్రవేశించి పవిత్ర కాబా గృహానికి నలుప్రక్కల మరియు పై కప్పుపై ఉంచబడిన మూడువందల అరవై విగ్రహాలను, మూర్తులను పడగొట్టి తొలగించారు.

2. పవిత్ర కాబా గృహంలో ఉంచబడిన దైవప్రవక్త ఇబ్రాహీం, మరియు దైవ ప్రవక్త ఇస్మాయీల్ యొక్క చిత్ర పటాలను తొలగింప జేశారు. అలాగే కొయ్యతో చేయబడిన పావురపు రూపాన్ని ముక్కలు ముక్కలుగా చేశారు.

3. ప్రియ అనుచరులైన బిలాల్‌ను పిలిచి, పవిత్ర కాబా గృహం యొక్క పై కప్పు పై ఎక్కి అల్లాహ్ యొక్క గొప్పతనం, అల్లాహ్ యొక్క ఏక దైవత్వం గురించి ఎలుగెత్తి చాటమని, అజాన్ పిలుపు ఇవ్వమని ఆదేశించారు. అనగా అంతటి ఎత్తైన స్థానం నుండి అల్లాహ్ యొక్క ఏక దైవత్వం గురించి ఎలుగెత్తి చాటించటం ద్వారా ఇరవై ఒక్క సంవత్సరాలకాలంలో ఇరుపక్షాల మధ్య జరిగిన వివాదాలు అంతమై న్యాయం తీర్మానం

జరిగి అల్లాహ్ యొక్క ఏక దైవత్వ విశ్వాస బోధనకు విజయం ప్రాప్తమైంది. అంతేకాక సర్వలోకాల అధికార పరిపాలనా హక్కు ఒక అల్లాహ్‌కు మా[illegible]మే ఉందని. సర్వ ఔన్నత్యాలు అల్లాహ్ ఒక్కడికే చెందుతాయని, వినయ విధేయ[illegible] ఒక అ[illegible]రకే అంకితం చేయాలని, అల్లాహ్ ఒక్కడే అన్ని ఆరాధనలకు, పూజలకు అర్హు[illegible]క్కరలు తీర్చువాడు, కష్టములు దూరం చేయువాడు అల్లాహ్ ఒక్కడేనని అల్లాహ్ యొక్క అధికార ఆధీనాల్లో యెవ్వరికైనా సతే యెవరైనా సరే దేవదూతలు, మానవులు, జిన్నులు, భూతాలు, ప్రవక్తలు, పుణ్యాత్ములు మొదలగువారు, లేక వేరే యెవరికి కూడా రవంతైనా సరే భాగస్వామ్యం లభింపజాలదని స్పష్టమైంది.

4. మక్కా నగర విజయోత్సవ సందర్భాన దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఈ విధంగా ప్రకటించారు. ఎవరైతే అల్లాహ్ యందు, మరియు అంతిమ దినము నందు విశ్వాసము కలిగి యుండునో అతడు తన గృహంలో విగ్రహాలు, ప్రతిమలు ఉంచరాదు. ఎవరి గృహంలోనైనా విగ్రహాలు, ప్రతిమలు ఉంటే అతడు వెంటనే స్వయంగా తన చేతులతో వాటిని విరగ్గొట్టి తొలగించాలి.

5. ముస్లింలు మక్కా నగర విజయం సాధించిన తర్వాత, అనేక అరబ్ జాతులు లోబడిపోయి ముస్లింల ప్రభుత్వాన్ని అంగీకరించాయి. ద్వీప కల్పమైన అరబ్ ప్రాంత నాయకత్వం దైవ ప్రవక్తకు హస్తగతమైంది. ఆయన ఒక రాజ్య పరిపాలకునిగా, ఆరాధనలు, వివాహ సదాచారాలు, ధర్మసమ్మత, ధర్మ నిషేధాలు, నేరాల శిక్షలు, పరిహారాలు మొదలగు వాటి ఆదేశ విధానాలు బోధించి ఆచరింపజేశారు. అంతేకాక, పూర్తి అరబ్ ప్రాంతంలో ఎక్కడైనాసరే బహు దైవారాధన విగ్రహారాధన, ప్రతిమార్చన మొదలగునవి ఉంటే వాటి కేంద్రాలను అంతం చేయమని అజ్ఞాపిస్తూ, ఈ కార్యనిర్వాహణకై తన అనుచరులను సాగనంపారు.

- ఖురైష్ జాతివారు, మరియు కనానా జాతివారు పూజిస్తూ ఉండే ఉజ్జా విగ్రహాన్ని విరగ్గొట్టి, దాని మందిరాన్ని కూల్చడానికై, దైవ ప్రవక్త తన అనుచరుడైన ఖాలిద్ బిన్ వలీద్‌ను, అతనితోపాటు ముగ్గురు సహాయకులను నఖ్లా అను ప్రాంతానికి సాగనంపారు.

- బనూ హుజైల్ జాతి వారి వద్ద గల సువా విగ్రహాన్ని విరగ్గొట్టి, దాని మందిరాన్ని కూల్చడానికై దైవప్రవక్త తన అనుచరుడైన అమ్ర్‌బిన్ ఆస్‌ను సాగనంపారు.

- అవుస్ జాతివారు, ఖజ్‌రజ్ జాతివారు, గస్సాన్ జాతివారు, మొదలగు వారి పూజితమైన మనాత్ విగ్రహాన్ని విరగ్గొట్టి, దాని మందిరాన్ని కూల్చడానికై, దైవ ప్రవక్త తన అనుచరుడైన సఅద్ బిన్ జైద్‌ను అతనికి తోడుగా ఇరవై మందిని, ఖదీద్ అనే ప్రాంతానికి సాగనంపారు.

- తై జాతి వారి వద్ద గల ఖలస్ విగ్రహాన్ని విరగ్గొట్టి దాని మందిరాన్ని కూల్చడానికై దైవ ప్రవక్త తన అనుచరుడైన అలీను, ఆయనకు తోడుగా నూట యాభై మందిని యమన్ ప్రాంతానికి సాగనంపారు.

- ఇస్లాం స్వీకరించడానికి తాయిఫ్ నగరం నుండి బనూ సఖీఫ్ జాతి వారు వచ్చినప్పుడు వారి ప్రాంతంలోగల లాత్ విగ్రహాన్ని విరగ్గొట్టి, దాని మందిరాన్ని కూల్చడానికై, దైవప్రవక్త ఆ నగరవాసులతోపాటు ఖాలిద్ బిన్ వలీద్‌ను, ఆయనకు సహాయంగా మరికొందరిని పంపించారు.

- పూర్తి అరబ్ ప్రాంతాల్లో ఈ మహాకార్యాలు నెరవేర్చటం కోసం అలీని సాగనంపుతూ దైవ ప్రవక్త ఇలా తెలిపారు: ఎక్కడైనా, ఏదైనా చిత్రపటం కానవస్తే దాన్ని చెరిపి వేయుము. ఎక్కడైనా ఏదైనా ఎత్తైన సమాధి కానవస్తే దాన్ని పగల గొట్టి నేలమట్టానికి సమానంగా జేయుము.

పైన పేర్కొన్న మహత్కార్యాల వల్ల తెలిసేదేమిటంటే దైవ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం), మక్కా నివాస సమయంలోనూ, మదీనా నివాస సమయంలోనూ తన సర్వ ప్రయత్నాలను ఏక దైవరాధనా విశ్వాస బోధనను స్థిరపర్చటం మరియు బహు దైవారాధనా విశ్వాసాన్ని నిర్మూలించటం. ఈ ధృఢ సంకల్పం నెరనేర్చటం కోసమే కేంద్రీకరించేవారు.

ఇక ఇస్లామీయ ఆరాధనలను గమనించండి: సర్వ ఆరాధనలకు అసలు ఆయువుపట్టు అల్లాహ్ పట్ల ఏక దైవత్వ విశ్వాసం కలిగి ఉండటమేనని స్పష్ట మవుతుంది. ప్రతిరోజు అయిదుసార్లు నమాజ్ ఆచరించుటకు మునుపు, అతి బిగ్గరగా, అజాన్ పిలుపు ద్వారా అల్లాహ్ యొక్క మహోన్నత గొప్పతనం మరియు అల్లాహ్ యొక్క, ఏకదైవత్వం గురించి చాటమని ఆదేశమివ్వబడింది. అలాగే వజూ చేసిన తర్వాత ఏక దైవవిశ్వాస పదం పఠిస్తే స్వర్గం లభిస్తుందని శుభ సందేశ మివ్వబడింది. అదే విధంగా నమాజ్ ప్రారంభంలో, మధ్యలో పలుమార్లు అల్లాహ్ యొక్క గొప్పతనాన్ని నిరూపించే పదాలు పఠింపబడుతాయి. నమాజ్ యొక్క ప్రతి రకాతులో సూరయే ఫాతిహా పఠించటం తప్పనిసరియని తెలుపబడింది. ఎందుకంటే దాని యందు అల్లాహ్ యొక్క ఏక దైవత్వ విశ్వాస బోధన ఇమిడి ఉంది. అంతేకాక రుకూ మరియు సజ్దాలో అల్లాహ్ యొక్క ఔన్నత్యం మరియు గొప్పతనం పలుసార్లు పేర్కొనాలని ఆదేశింపబడింది. నమాజ్ పూర్తి చేయుటకు మునుపు అత్తహియ్యాత్‌లో మనందరి శారీరక, పఠిత, దానరూప ఆరాధనలన్నీ అల్లాహ్‌కే అంకితం చేస్తున్నామని, ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించుచున్నామని నొక్కి చెప్పకతప్పదు. ఈ విధంగా నమాజ్ పూర్తిగా ప్రారంభం నుండి అంతం వరకు అల్లాహ్ యొక్క ఏక దైవత్వ విశ్వాస బోధనపైననే ఆధారపడి ఉంది.

ఏక దైవారాధనకు కేంద్రమైన పవిత్ర కాబా గృహం వద్ద ఆచరింపబడే హజ్ మరియు ఉమ్రా ఆరాధనలను గమనించండి. అక్కడ ప్రత్యేక వస్త్రాలు కట్టుకున్న తర్వాత ఏక దైవ విశ్వాస అంగీకారం మరియు బహుదైవారాధనను ఖండించటం మొదలగు విషయాలు గల ఈ పదాలను పఠించటం తప్పనిసరి. ఓ అల్లాహ్! నేను నీ సమక్షాన హాజరయ్యాను. నీకు భాగస్వాములెవరూ ఉండజాలరు, నేను నీ సమక్షాన హాజరయ్యాను. సర్వస్తోత్రాలు నీకే అంకితం. సర్వ భాగ్యాలు నీవు ప్రసాదించినవే. సర్వ లోకాధికారం నీ చేతిలోనే ఉంది. యెవరైనా సరే నీకు భాగస్వాములు కాజాలరు. ఈ విధంగా హజ్ ఆచరణ సమయాన వివిధ పవిత్ర ప్రాంతాల్లో అల్లాహ్‌ను స్తుతించటం, ప్రార్థించటం, స్మరించటం, మొదలగు సత్కార్యాలతో కూడిన పదాలను పఠించటం వల్లనే హజ్ యాత్ర పుణ్యప్రదం కాగలదని తెలుపబడింది. అనగా హజ్ యాత్ర ద్వారా ముస్లింల యందు అల్లాహ్ యొక్క ఏక దైవత్వ విశ్వాసం దృఢం చేయబడుతుంది.

అంతేకాక దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం), అడుగడుగునా, తన ప్రవర్తనల ద్వారా అల్లాహ్ పట్ల ఏక దైవత్వ విశ్వాసం కలిగి ఉండటాన్ని దృఢపరుస్తూ ఉండేవారు.

- ఈ క్రింద కొన్ని ఉదాహరణలను గమనించండి. ఒక వ్యక్తి మాటల మధ్యలో ఇలా అన్నాడు:ఓ దైవ ప్రవక్తా! అల్లాహ్ మరియు తమరు ఎలా తలచుకుంటే అలాగే జరుగుతుంది. అప్పుడు దైవ ప్రవక్త అతన్ని వారిస్తూ ఇలా తెలిపారు: ఏమిటీ! నన్ను అల్లాహ్‌కు భాగస్వామిగా ఎంచుతున్నావా? (ముస్నద్ అహ్మద్)

- ఒకసారి అనావృష్టి ఏర్పడినప్పుడు ఒక వ్యక్తి దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) వద్దకు వచ్చి వర్షం కొరకు ప్రార్థన చేయమని కోరుతూ ఇలా పలికాడు. మీ సమక్షాన అల్లాహ్, అల్లాహ్ సమక్షాన తమరు సిఫారసు చేయాలని మా విన్నపం. ఇది విన్న తర్వాత కోపంతో దైవప్రవక్త గారి ముఖ వర్ణం మారి పోయింది. అపుడాయన ఈ విధంగా వివరించారు: మనందరి దేవుడు మరియు ప్రభువైన అల్లాహ్ యెంతటి గొప్పవాడు మరియు అతీతుడంటే అతను ఇతరుల సమక్షాన సిఫారసు చేయడు. (అబూ దావూద్)

- మరొక సంఘటన: ఒక కపట వ్యక్తి తమను బాధపెడుతున్నాడని, అతని బాధ నుండి రక్షించమని కోరుకుంటూ కొందరు ముస్లింలు దైవప్రవక్తగారి సమక్షాన హాజరయ్యారు. అపుడు దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఇలా బోధించారు. నా వద్ద కాదు, అల్లాహ్ సమక్షాన రక్షణ కోరుకోండి. ఎందుకంటే అల్లాహ్ ఒక్కడే అసలు శిష్ట రక్షకుడు. (తబ్రానీ)

- మరొక వృత్తాంతం: హిజ్రీ శకం 10లో దైవ ప్రవక్తగారి సుపుత్రుడైన ఇబ్రాహీం తన పసితనంలో చనిపోయినపుడు, అదే రోజున సూర్య గ్రహణం ఏర్పడింది.

దైవప్రవక్తగారి పుత్రుని మరణం వల్లనే అలా జరిగిందని కొందరు భావించసాగారు. ఈ అపార్థాన్ని దూరం చేయడానికి దైవప్రవక్త ముహమ్మద్ ఈ విధంగా ప్రసంగించారు: సూర్యుడు మరియు చంద్రుడు అల్లాహ్ యొక్క సృష్టిరాశుల్లోని రెండు నిదర్శనాలు. వాటి గ్రహణానికి మానవుల జీవన్మరణాలతో సంబంధం లేదు. సూర్యచంద్ర గ్రహణాలు యేర్పడినపుడు, విడిపోయే వరకు అల్లాహ్‌ను ప్రార్థిస్తూ, నమాజ్ ఆచరిస్తూ ఉండండి (ముస్లిం). ఇక తెలిసేదేమిటంటే సర్వలోక కార్యనిర్వహణలో ప్రవక్తలు, సజ్జనులు ప్రభావం వేయగలరని, సర్వలోక కార్యనిర్వహణలో అల్లాహ్‌కు భాగస్వాములున్నారని భావించే బహు దైవారాధకుల మూఢ నమ్మకాలను దైవప్రవక్త ముహమ్మద్ తన ప్రసంగం ద్వారా ఖండించారు.

- అలాగే మరొకసారి దైవప్రవక్త ముహమ్మద్ తన అనుచరులకీవిధంగా హితవు చేశారు. మీరు నన్ను పొగడటంలో హద్దు మీరవద్దు, ఎందుకంటే క్రైస్తవులు కూడా ఏసుక్రీస్తు పొగడ్తలో హద్దు మీరి మార్గ భ్రష్టులయ్యారు. నేను అల్లాహ్ యొక్క దాసుడను మాత్రమే. కావున నా గురించి పలుకునపుడు నేను అల్లాహ్ యొక్క దాసుడను మరియు అల్లాహ్ యొక్క ప్రవక్తనని మాత్రమే పలకండి. (బుఖారీ, ముస్లిం)

ఇక దైవప్రవక్తగారి పవిత్ర జీవిత చరిత్రలోని అంతిమ దినాల గురించి తెలుసుకుందాం. దైవ ప్రవక్తగారు మరణ రోగంలో నున్నపుడు ముస్లింలకు చేసిన హితవులు మరువరానివి. మరణానికి ఐదు రోజుల మునుపు కొద్దిగా స్వస్థత కలిగినట్లుంటే ఆయన మస్జిద్‌లో ప్రవేశించి, ప్రసంగ వేదికపై ఎక్కి ఇలా ప్రసంగించారు: సర్వస్తోత్రాలు అల్లాహ్‌కే అంకితం, అల్లాహ్ శాపాగ్ని యూదులపై మరియు క్రైస్తవులపై కురియుగాక! ఎందుకంటే వారు తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా జేసుకున్నారు (బుఖారీ). తన అనారోగ్యస్థితిలోనూ దైవ ప్రవక్త తన అనుచర కూటమిని హెచ్చరిస్తూ, తన మరణం తర్వాత తన సమాధిని విగ్రహంగా చేసుకోవద్దని, తన సమాధిని ఆరాధించవద్దని, పూజించవద్దని హితవు చేశారు (ముఅత్తా మాలిక్). అలాగే దైవప్రవక్త మరణావస్థలో నున్నపుడు, తీవ్రబాధను భరిస్తూ, తన యెదుట గల గిన్నెలోని నీటితో ముఖం తుడుచుకుంటూ ఇలా పలుకసాగారు. లా ఇలాహ ఇల్లల్లాహ్ అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యులెవరూ లేరు. మరణ వేదన అతి కఠినంగా ఉంటుంది. ఇదే విధంగా పలుమార్లు పలుకుతూ చివరకు ఈ పదాలు పలుకుతూ అంతిమ శ్వాస విడిచారు. ఓ అల్లాహ్! నన్ను క్షమించుము. నన్ను కరుణించుము, నాకు నీ సమక్షాన ఉన్నత స్థానం ప్రసాదించుము. ఈ విధంగా మూడుసార్లు పలికి దైవ ప్రవక్త ముహమ్మద్ అల్లాహ్ సమక్షాన ఉన్నత స్థానానికి చేరుకున్నారు (బుఖారీ). ఈ విధంగా దైవ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి చివరి పలుకులు కూడా అల్లాహ్ పట్ల ఏక దైవత్వ విశ్వాసం గురించియే చాటుతున్నాయి.

దైవప్రవక్త ముహమ్మద్ జీవితంలోని పైన పేర్కొన్న వరుస క్రమ సంఘటనలు ఇస్లామీయ విప్లవం యొక్క అసలు ఉద్దేశాన్ని నిర్ణయిస్తాయి. వాస్తవమేమిటంటే దైవప్రవక్త

ముహమ్మద్ (స.అసం) సృష్టించినది ఒక విశ్వాస పూరిత మహావిప్లవం. దాని సత్ఫలితంగా మానవాళి యొక్క జీవన, సామాజిక, ధార్మిక, రాజకీయ, నాగరిక, నీతి నియమ మొదలగు వివిధ జీవిత రంగాల్లో స్వయంగా విప్లవం వచ్చింది. కావున అల్లాహ్ యొక్క ఏక దైవత్వం యందు విశ్వాసం యొక్క ఆధారంపై ఏర్పడే విప్లవమే ఇస్లామీయ విప్లవం కాగలదు. కానీ, ఈ విధంగా లేని విప్లవం సంస్కరణాత్మక, సామాజిక, కార్మిక, ప్రజాస్వామ్య, రాజకీయ విప్లవం కాగలదు గానీ ఇస్లామీయ విప్లవం మాత్రం కాజాలదు.

ప్రియ పాఠకులారా! బహు దైవారాధనను గురించిన కొన్ని ముఖ్యాంశాలు ఉపోద్ఘాతంలోనే పేర్కొన సంకల్పించాము, గానీ అతి విస్తారం కాకూడదని ఈ ప్రత్యేక అనుబంధంలో అవి చేర్చబడుచున్నవి.

ఆ ముఖ్యాంశాలు ఇవి:

1. బహు దైవారాధన గురించి కొన్ని ముఖ్య విషయాలు
2. బహు దైవారాధకుల వివాద ఆధారాలు, మరియు వాటి ఖండన
3. బహు దైవారాధనకు కారణాలు.

ఈ అంశ ప్రాముఖ్యతను బట్టి ఈ పుస్తక విషయాలు మూడు ముఖ్య భాగాల్లో విభజింపబడినవి.

1. అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడని విశ్వసించటం.
2. సర్వ ఆరాధనలను అల్లాహ్ ఒక్కనికే అంకితం చేయటం.
3. అల్లాహ్ తన గుణ విశేషణాల యందు ఏకైకుడని, వాటి యందు వేరే యెవరికీ భాగస్వామ్యం లేదని విశ్వసించటం.

ఈ పుస్తకంలో ప్రతి ధార్మిక సిద్ధాంతం తర్వాత నిదర్శనంగా దివ్య ఖుర్ఆన్ యొక్క వాక్యాలు మరియు పవిత్ర హదీసులు పేర్కొనబడినవి. ఈ విధంగా పాఠకులకు అతి సులభంగా విషయాలు అర్థం కాగలవని ఆశిస్తున్నాం.

దివ్య ఖుర్ఆన్ వాక్యాల అనువాదం సయ్యద్ అబుల్ అలా మౌదూదీ గారి వ్యాఖ్యానం తఫ్హీముల్ ఖుర్ఆన్ ఆధారంగా పేర్కొనబడింది. అలాగే హదీసుల వివరాలు విద్వాన్ ముహమ్మద్ నాసిరుద్దీన్ అల్బానీ గారి పరిశోధన ఆధారంగా పేర్కొనబడినవి. పొరపాటు కానవస్తే మాకు తెలియజేస్తే సరిచేసుకోగలము.

అంతేకాక హదీసులు స్వచ్ఛతాక్రమంగా పేర్కొనబడినవి. (గమనిక: తొలి పలుకులో కొన్ని చోట్ల వలీల గురించి తెలుపబడే కొన్ని అద్భుత కార్యాలు పేర్కొనబడినవి. కానీ పాఠకులు తప్పక తెలుసుకోవలసినదేమిటంటే ఆ అద్భుత కార్యాలు ఆ వలీల జీవిత

చరిత్రల పుస్తకాల్లో పేర్కొనబడినవి. కాబట్టి వాటితోపాటు ఆ పుస్తకాల పేర్లు కూడా తెలుపబడినవి. కానీ ఆ అద్భుతాలు నిజమో, అబద్ధమో మాకు తెలియదు. ఆ అద్భుతాలను పేర్కొన్న రచయితలే వాటి సత్యాసత్యాలకు అసలు బాధ్యులు. ఆ కల్పిత అద్భుతాలు ఇస్లామీయ బోధనలకు విరుద్ధంగా ఉన్నాయి. కాబట్టి, అవి నిరాధారమని, తప్పుడు విధంగా వారి గురించి పేర్కొన బడినవని మా అభిప్రాయం)

ఇక మా ప్రచురణా కార్యక్రమ ఉద్దేశాల సారాంశం గురించి క్లుప్తంగా ఈ క్రింద తెలుపబడుచున్నది.

1. ఇస్లామీయ ధర్మశాస్త్రంలో దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి సత్య స్వచ్ఛ ప్రవచనాల అసలు స్థానం స్పష్టం చేయటం.

2. దైవ ప్రవక్త ప్రవచనాలకు వ్యతిరేకంగా చేయబడిన దుష్టప్రచారాలను దుష్ట సందేహాలను దూరం చేయటం.

3. దివ్య ఖుర్‌ఆన్ మరియు పవిత్ర హదీసుల ఆధారంగా ఇస్లాం ధర్మ బోధనలను సామాన్య ప్రజల వరకు చేరవేయటం. పై ఉద్దేశాల పరిపూర్తి కొరకు చేయబడే మా ప్రయత్నాలు మా ప్రియ పాఠకులకు కూడా నచ్చుతాయని ఆశిస్తున్నాం. ఈ పుస్తకాన్ని పున: పరిశీలించడానికై తమ అమూల్య సమయాన్ని వెచ్చించిన ధార్మిక విద్యా వేత్తలకు మా ధన్యవాదాలు.

ఈ పుస్తక రచన పరిపూర్ణతపై అల్లాహ్ సమక్షాన కృతజ్ఞతా సాష్టాంగం చేయుచున్నాము. అల్లాహ్ యొక్క దయానుగ్రహం కటాక్షం, సహాయం లేకపోతే ఏ విధమైన సత్కార్యమూ ఏ సదుద్దేశాలు కార్యరూపం దాల్చలేవు.

ఓ అల్లాహ్! సత్కార్యాలను, సద్దుద్దేశాలను పరిపూర్ణ పరచువాడైన ఓ ప్రభువా! నీ ముఖ సౌందర్యగాంభీర్యాలను, నీ అనంత గొప్పతనాన్ని మహా ఔన్నత్యాన్ని, నీ అసంఖ్యాక గుణ విశేషణాలను మధ్యవర్తులుగా చేసి, మా ఈ చిరు ప్రయత్నాన్ని స్వీకరించమని నిన్ను ప్రార్థించుచున్నాము.

ఓ సర్వలోకాలకు దేవుడైన అల్లాహ్! మేము నీ సమక్షాన అతిహీనమైన, దోషులైన దాసులము. నీ కరుణాకృపలు భూమ్యాకాశాలకంటే యెక్కువ విశాలమైనవి. నీవు ఈ పుస్తకరచనా ప్రయత్నాన్ని స్వీకరించుము. దీన్ని మా కొరకు, మా తల్లిదండ్రుల కొరకు, మా కుటుంబీకుల కొరకు నిరంతర పుణ్యకారణంగా జేయుము. మమ్ములందరినీ క్షమించుము. మమ్ము జీవన్మరణ బాధల నుండి రక్షించుము. మా పట్ల కోపగించక, సంతుష్ట భాగ్యం ప్రసాదించుము, మమ్ములను దుష్టవిధి నుండి, దుష్టమరణం నుండి రక్షించుము. మమ్ములను అన్ని దిక్కుల నుండి కాపాడుము. ఇహపరలోకాలలో అవమాన పరాభవాలకు గురి కాకుండా మాకు శరణు ప్రసాదించుము. మా మరణ సమయాన

ఇస్లామీయ పవిత్ర పదం పఠించునట్లు అనుగ్రహించుము. సమాధిలో జరుగు విచారణ సమయాన మాకు స్థిరత్వం మరియు కృతార్థత ప్రసాదించుము. మమ్ము సమాధి శిక్షల నుండి, ప్రళయదిన భీభత్సం నుండి రక్షించుము. మాకు దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) యొక్క సిఫారసు ప్రసాదించుము. మమ్ము నరకాగ్ని బారినుండి కాపాడుము. మాకు స్వర్గంలో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) యొక్క సాంగత్యం ప్రసాదించుము. ఆమీన్.

﴿ وَآخِرُ دَعْوَانَا أَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ وَالصَّلاَةُ وَالسَّلاَمُ عَلى خَيْرِ خَلْقِه مُحَمَّدٍ وَ عَلى آلِهِ وَ صَحْبِه أَجْمَعِيْنَ ﴾

ఇక ఈ ఉపోద్ఘాతం సమాప్తం. సర్వ స్తోత్రాలు సత్యదేవుడైన అల్లాహ్‌కే అంకితం. అల్లాహ్ యొక్క కరుణాకృపలు, దయానుగ్రహాలు ప్రవక్త ముహమ్మద్‌పై, ఆయన సంతతిపై మరియు ఆయన అనుచరులపై కురియుగాక!

ఇట్లు,
ముహమ్మద్ ఇఖ్బాల్ కైలానీ
కింగ్ సఊద్ యూనివర్సిటీ
రియాధ్-సౌదీ అరేబియా.

# బహు దైవారాధన గురించి కొన్ని ముఖ్య చర్చనీయాంశాలు

ఏక దైవ విశ్వాసం గురించి వివరించునపుడు స్పష్టం చేయబడినదేమిటంటే అల్లాహ్‌తో పాటు ఇతరులకు కూడా దైవత్వంలో భాగమివ్వటం. అల్లాహ్‌తో పాటు ఇతరులను కూడా ఆరాధించటం, అల్లాహ్ యొక్క ప్రత్యేక గుణ విశేషణాల్లో ఇతరులకు కూడా భాగముందని నమ్మటం, మొదలగునవన్నీ బహుదైవారాధన పరిధిలోకే వస్తాయి. బహు దైవారాధన గురించి లోతుగా చర్చింపబోయినప్పుడు ఈ క్రింది చర్చనీయాంశాలను దృష్టి యందుంచుకోవటం తప్పనిసరి.

1. బహు దైవారాధకులు అల్లాహ్ ఉనికిని విశ్వసిస్తారు.

ఎ. బహు దైవారాధకులు ఏ కాలానికి, ఏ ప్రాంతానికి చెందిన వారైనాసరే అల్లాహ్ ఉనికిని నమ్ముతారు. ఆయనే అతి గొప్ప ప్రభువని కూడా అంగీకరిస్తారు. అంతేకాక సర్వలోకాల సృష్టికర్త, పాలకుడు, పోషకుడు, నిర్వాహకుడు అల్లాహ్ ఒక్కడేనని విశ్వసిస్తారు. దీనికి నిదర్శనం దివ్యఖుర్‌ఆన్‌లోని ఈ క్రింది వాక్యాన్ని గమనించండి.

قُلْ مَنْ يَرْزُقُكُمْ مِّنَ السَّمَآءِ وَالْاَرْضِ اَمَّنْ يَّمْلِكُ السَّمْعَ وَالْاَبْصَارَ وَمَنْ يُّخْرِجُ
الْحَيَّ مِنَ الْمَيِّتِ وَ يُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ وَمَنْ يُّدَبِّرُ الْاَمْرَ فَسَيَقُوْلُوْنَ اللّٰهُ

ఓ ముహమ్మద్! నీవు బహు దైవారాధకులను ఇలా ప్రశ్నించుము: "మీకు భూమ్యాకాశాల నుండి జీవనాధారం యెవరు ప్రసాదించుచున్నారు? మీ శ్రవణ శక్తి మరియు దృష్టి శక్తి యెవరి ఆధీనంలో ఉన్నాయి? నిర్జీవి నుండి జీవిని, జీవి నుండి నిర్జీవిని సృష్టించేవారు ఎవరు? సర్వలోక కార్యనిర్వహణ చేసేది యెవరు? ఈ ప్రశ్న విని అల్లాహ్ ఒక్కడే ఆ సర్వకార్యాలు చేయునని బహు దైవారాధకులు సమాధానమిస్తారు."

(సూరయే యూనుస్:31)

బి. ఇక ఈ వాక్యాన్ని కూడా గమనించండి.

فَاِذَا رَكِبُوْا فِى الْفُلْكِ دَعَوُا اللّٰهَ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ فَلَمَّا نَجّٰهُمْ اِلَى الْبَرِّ اِذَا هُمْ
يُشْرِكُوْنَ ٥ (٦٥:٢٩)

"బహు దైవారాధకులు పడవల్లో సముద్ర ప్రయాణం చేయునపుడు సముద్ర తరంగాల తీవ్రత వల్ల భయంకర సంక్షోభం ఏర్పడినపుడు తమ ప్రార్థనలను అల్లాహ్ కొరకు అంకితం చేస్తూ అల్లాహ్‌నే వేడుకుంటారు. కానీ అల్లాహ్ వీరిని కాపాడి తీరానికి చేర్చినపుడు మరల బహు దైవారాధనకు పాల్పడతారు."

(సూరయే అన్ కబూత్ : 65)

అనగా బహు దైవారాధకులు అల్లాహ్ ఉనికిని నమ్ముతూ, ఆయనే సర్వలోక కార్యనిర్వాహకుడని అంగీకరిస్తూ, కష్ట విమోచన కొరకు, అక్కరలు తీరుట కొరకు, ఆయన సమక్షాన్నే అసలు అభయస్థానమని విశ్వసించి ఆయననే ప్రార్థించేవారు.

## 2. చిల్లరదేవుళ్ల అధికారాలు స్వంతమైనవికావని, అల్లాహ్ సమక్షం నుండి ప్రసాదింపబడినవని బహుదైవారాధకుల నమ్మకం:

బహుదైవారాధకులు కష్ట విమోచన కొరకు, అక్కరలు తీరుట కొరకు చిల్లర కల్పిత దేవుళ్లను పూజించేవారే కానీ, ఆ చిల్లర దేవుళ్ల అధికారాలు స్వంతమైనవి కావని, అల్లాహ్ సమక్షం నుండి వారికివ్వబడినవని బహుదైవారాధకుల నమ్మకం. ఇస్లాంకు మునుపుగల బహుదైవారాధకుల ఈ పఠన ద్వారా ఇదే విషయం వ్యక్తమవుతుంది. ఓ అల్లాహ్! నీకు భాగస్వాము లెవరూ లేరు. కానీ ఒకే ఒక భాగస్వామి చిన్న దేవుడున్నాడు. కానీ ఆ చిన్న దేవునిపై అధికారం కలిగి ఉన్న నీవే అసలు పెద్ద దేవుడవు. (ముస్లిం)

వారీ విధంగా అల్లాహ్ గురించి అసలు పెద్ద దేవుడని విశ్వసించినా సరే వారు బహుదైవారాధకులేనన్న విషయంలో యెటువంటి సందేహమూ లేదు.

## 3. దివ్య ఖుర్ఆన్‌లో పలుమార్లు పేర్కొనబడిన అల్లాహ్‌ను విడిచి ఇతరులను పూజించటం అనే పదానికి వివరణార్థం యేమిటి?

ఎ. బహు దైవారాధకుల మూఢ నమ్మకాలు అనేకం. సృష్టిరాశుల్లోని ప్రతి అణువులో దేవుడున్నాడనేది కూడా ఒక మూఢనమ్మకమే, అలాగే సృష్టిరాశుల్లోని వివిధ వస్తువులు దేవుని శక్తి సామర్థ్యాలకు వివిధ రూపాలని భావించటం కూడా ఒక మూఢ నమ్మకమే. ఈ మూఢ నమ్మకాల స్వీకారం యెక్కువగా అతి ప్రాచీనమైన హిందూ మతంలో జరిగింది. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రం, అగ్ని, జలం, వాయువు, సర్పములు, ఏనుగులు, ఆవులు, కోతులు, రాళ్లు, రప్పలు, మొక్కలు, వృక్షాలు మొదలగునవన్నీ దైవశక్తికి రూపాలేనని, వాటిని పూజించటం సత్కార్యమని వారి మూఢ నమ్మకం. ఈ మూర్ఖ నమ్మకం ఆధారంగానే బహుదైవారాధకులు స్వయంగా తమ చేతులతో మనోకల్పిత శిలావిగ్రహాలు, ప్రతిమలు

చెక్కి, వాటినే ప్రార్థిస్తూ, కష్ట విమోచన మరియు అక్కరలు తీరుట కొరకు వాటినే వేడుకోవటం ప్రారంభించారు. మరి కొందరు బహు దైవారాధకులు కొన్ని రాళ్లను ఎన్నుకుని, వాటిని చెక్కకుండా సహజస్థితిలోనే ఉంచి, వాటిని కడిగి, పూలు తొడిగించి, వాటినే పూజిస్తూ ప్రార్థిస్తుంటారు. ఈ విధంగా చెక్కబడిన, చెక్కబడని విగ్రహాలు, ప్రతిమలు, మూర్తులు, శిలలు, రాళ్లు మొదలగునవన్నీ, అల్లాహ్ తప్ప పూజింపబడే కల్పిత ఆరాధ్యాలే అనబడతాయి.

బి. బహు దైవారాధకులు చేసే విగ్రహారాధనకు వేరొక కారణం కూడా కలదు. అదేమిటంటే సర్వమానవాళి యొక్క ప్రథమ పితయైన ప్రవక్త ఆదం యొక్క సంతతిలో ఒక పుణ్య పురుషుడు ఉండేవాడు. అతను మరణించినపుడు అతని అభిమానులు దుఃఖం పట్టలేక, ఏడుస్తూ అతని సమాధి వద్ద వెళ్లి కూర్చున్నారు. అప్పుడు జిన్నులకు, భూతాలకు ప్రథమ పితయైన ఇబ్లీస్ సైతాను, రాక్షసుడు వారి వద్దకు మానవ రూపంలో వచ్చి ఇలా కపట సలహా ఇచ్చాడు. మీరీ పుణ్య పురుషుని పేర యేదైనా స్మారక చిహ్నాం యెందుకు స్థాపించరు. దాని వల్ల అతను ఎల్లవేళలా మీకు కానవస్తూ మరుపురాని విధంగా ఉంటాడు. ఆ మూర్ఖ అభిమానులకు ఈ కపట సలహా నచ్చింది. ఇక ఇబ్లీసు కుట్ర ఫలించింది కాబట్టి, వాడు వెంటనే ఆ పుణ్య పురుషుని చిత్రపటం సంసిద్ధపరిచాడు. ఆ చిత్రపటాన్ని చూసి ఆ పుణ్యపురుషుని అభిమానులు, అతన్ని గుర్తు చేసుకుంటూ అతని సత్కార్యాల గురించి చర్చించేవారు. ఆ తర్వాత ఇబ్లీస్ మరొకసారి వారి వద్దకు వచ్చి ఇలా ఇంకొక కపట సలహా ఇచ్చాడు. మీరు ప్రతిసారీ కష్టపడి ఈ చిత్రపటం దగ్గరకు రావలసి వస్తుంది. దానికి బదులుగా నేను ప్రతి ఒక్కనికి ఒక్కొక్క చిత్రపటం దాని ప్రకారం తయారు చేసిస్తాను. ఈ విధంగా ప్రతి ఇంట్లో ఒక్కొక్క చిత్రపటం ఉంటుంది. ఈ విధంగా మీరు వేరే చోటకు వెళ్లే అవసరం ఉండదు. అభిమానులకు ఈ సలహా కూడా నచ్చింది కాబట్టి, ఇబ్లీస్ వారి కొరకు అనేక చిత్రపటాలు, విగ్రహాలు సంసిద్ధపర్చగా, వారు వాటిని తమ తమ ఇళ్లలో ఉంచుకున్నారు. ఆ అభిమానులు ఆ చిత్రపటాలను, ఆ విగ్రహాలను స్మృతి చిహ్నాలుగా మాత్రమే ఉంచుకున్నారు. కానీ వారి తర్వాతి సంతతివారు కాలక్రమేణా వాటిని పూజింపనారంభించారు. ఈ విధంగా మొట్టమొదటి విగ్రహం 'వద్' అను వ్యక్తి పేరుతో తయారు చేయబడింది. దీనితోటే ఈ ప్రపంచంలో మొట్టమొదట విగ్రహారాధన మరియు బహు దైవారాధన ప్రారంభమైంది. ఈ విగ్రహమేకాక, వేరే ఇతర పుణ్యపురుషుల పేర్లతో సువాఅ-యగూస్-యాఊఖ్-నస్ర్, మొదలగు విగ్రహాలు తయారు చేయబడి, వాటి పూజ ప్రారంభమైంది.

సి. ఇక వ్యక్తమయ్యేదేమిటంటే కొందరు బహు దైవారాధకులు మనో కల్పిత శిలా విగ్రహాలను దైవాలుగా తలంచి పూజిస్తే, మరి కొందరు తమ జాతికి చెందిన పుణ్య పురుషుల విగ్రహాలు ప్రతిమలు తయారు చేసి, వాటిని దైవాలుగా తలంచి పూజింపనారంభించారు. ప్రస్తుత కాలంలో కూడా బహు దైవారాధకవర్గాలు మనో కల్పిత

విగ్రహాలు చెక్కి వాటిని పూజించినట్టే, తమ జాతీయ సంఘ సంస్కర్తల విగ్రహాలు, ప్రతిమలు తయారు చేసి వాటిని కూడా పూజిస్తున్నారు. ఉదాహరణకు హిందువులు రాముడు, కౌసల్య, సీత, లక్ష్మణుడు, శివపార్వతులు, వినాయకుడు, కృష్ణుడు, యశోద, రాధ, మొదలగు పేర్లతో విగ్రహాలు చెక్కి పూజిస్తుంటారు. అలాగే బుద్ధ మతస్థులు గౌతమ బుద్ధుని విగ్రహం తయారు చేసి, జైన మతస్థులు మహావీరుని విగ్రహం తయారు చేసి, వాటిని ఆరాధిస్తూ, మ్రొక్కుకుంటూ, వేడుకుంటూ, కష్టవిమోచన మరియు అక్కరలు తీరుట కొరకు వాటిని పూజిస్తూ ఉంటారు. ఈ విధంగా మానవ చరిత్రలో గడిచిన సంస్కర్తల విగ్రహాలు తయారు చేయబడి వాటి పూజ ఆరంభమైంది. ఇవన్నీ అల్లాహ్‌ను విడిచి పూజింపబడే ఇతరములే కాబట్టి వాటి పూజ బహు దైవారాధన అవుతుంది.

గమనిక: హిందువుల్లో రెండు పెద్ద విభిన్న వర్గాలున్నాయి. 1. సనాతన ధర్మం 2. ఆర్య సమాజం. 1. సనాతన ధర్మంలో నాలుగు వేదాలు, ఆరు శాస్త్రాలు, పద్దెనిమిది పురాణాలు మరియు పద్దెనిమిది స్మృతులు మొదలగునవి పవిత్ర గ్రంథాలుగా పరిగణింపబడుతాయి. వాటి యందు ముప్పై మూడు కోట్ల దేవతలు, అవతారాల గురించి పేర్కొనబడింది. కానీ ఆర్య సమాజ వర్గం విగ్రహారాధన చేస్తూ కూడా, తమది అద్వైత మతమని వాదిస్తూ, నాలుగు వేదాలను మాత్రమే నమ్ముతూ, మిగతా గ్రంథాల్లో బహు దైవారాధన బోధింపబడింది కాబట్టి వాటిని నమ్మరు.

2. ఆర్య సమాజ బోధకుడైన రాజా రామమోహనరాయ్ (క్రీ.శ. 1774-క్రీ.శ.1833) అద్వైత కానుక అనే పేరుతో ఒక పుస్తకం రచించి, అందులో విగ్రహారాధనను ఖండిస్తూ, ఏక దైవారాధనా విశ్వాసాన్ని ప్రశంసించాడు.

డి. మరికొందరు బహు దైవారాధకులు తమకు ముందు గడిచిన పుణ్యపురుషుల సజ్జనుల విగ్రహాలు తయారు చేయటానికి బదులు, వారి సమాధులు, గోరీలు తయారు చేసి, వాటిని పూజింపనారంభించారు. దైవ ప్రవక్త నూహ్ అలైహిస్సలాం గారి కాలంలో గల బహు దైవారాధకులు వద్, సువాఅ, యగూస్, యఊఖ్ నస్ర్ మొదలగు విగ్రహాలతోపాటు లాత్, మనాత్, ఉజ్జా, మొదలగు ప్రతిమలను కూడా పూజించేవారు. ప్రముఖ విద్వాంసుడు మరియు వివరణ కర్తయైన ఇబ్నె కసీర్ లాత్ అను విగ్రహం యొక్క చరిత్ర ఇలా తెలిపారు. కొన్ని వేల సంవత్సరాల క్రితం లాత్ అనునొక పుణ్య పురుషుండేవాడు. అతను తన జీవిత కాలంలో హజ్ యాత్రికులకు ఆహార పదార్థాలు పంచి పెట్టేవాడు. అతని మరణం తర్వాత ప్రజలు అతని సమాధి వద్ద మఖాము వేయనారంభించారు. అటు తర్వాత కాలక్రమేణా అతని సమాధిని పూజింపనారంభించారు. కావున పుణ్యపురుషుల, సజ్జనుల సమాధులు, గోరీలు తయారు చేసి వాటి వద్ద మఖాము వేయటం, వాటి పేర మ్రొక్కుబడులు మ్రొక్కుకోవటం, కష్ట విమోచన మరియు అక్కరలు తీరుట కొరకు వాటిని పూజించటం మొదలగునవన్నీ బహు దైవారాధనా కార్యాలే కాబట్టి, ఆ సమాధులు మరియు గోరీలు కూడ అల్లాహ్‌కు విరుద్ధమైన తప్పుడు చిల్లర దేవుళ్లే అనబడుతాయి.

సారాంశమేమిటంటే ఈ క్రిందివన్నీ అల్లాహ్‌కు విరుద్ధమైన తప్పుడు, కల్పిత ఆరాధితాలే అనబడుతాయి.

1. దేవుని అవతారాలుగా, ప్రతిరూపాలుగా భావింపబడి పూజింపబడే అన్ని సజీవ నిర్జీవులు.
2. విగ్రహాలు మరియు ప్రతిమల రూపంలో చెక్కబడిన చరిత్ర ప్రసిద్ధి చెందిన ప్రముఖులు.
3. మరణించి, గోరీలు కట్టబడి, పూజింపబడే పుణ్య పురుషులు.

**4. ప్రాచీన అరబ్ బహు దైవారాధకుల ఆరాధనా విధానాలేమిటి?**

ప్రాచీన అరబ్ బహు దైవారాధకులు విగ్రహాలయాల్లో, తపశ్శాలల్లో తమ గడిచిన పుణ్యపురుషుల, సజ్జనుల విగ్రహాలు స్థాపించి వాటి యెదుట ఈ క్రింది ఆరాధనలు సలిపేవారు: మందిరాల్లో, మఠాల్లో పూజారులుగా, ముజావర్లుగా మకాం వేయటం, విగ్రహాల యెదుట శరణు వేడుకోవటం, బిగ్గరగా వాటిని సంబోధించటం, కష్ట విమోచన మరియు అక్కరలు తీరుట కొరకు వాటిని ప్రార్థించటం, అవి అల్లాహ్ సమక్షాన తమ కొరకు సిఫారసు చేస్తాయని మూఢంగా నమ్ముతూ వాటి వద్ద కోర్కెలు కోరటం, వాటి చుట్టూ ప్రదక్షిణ చేయటం, వాటి యెదుట వినయ విధేయతలు చూపటం, వాటికి సాష్టాంగ పడటం, వాటి పేర మొక్కుబడులు చేయటం, వాటి పేర జంతువులను బలివ్వటం మొదలగునవి.[1]

**5. తాము ముస్లింలని చెప్పుకునే అనేకమంది బహు దైవారాధనకు పాల్పడుతున్నారు!**

బహు దైవారాధనకు పాల్పడే వారిలో అనేకమంది, ప్రవక్త ముహమ్మద్ బోధించిన దైవ సందేశము నందు, అంతిమ తీర్పు దినము నందు విశ్వాసం కలిగి ఉండరు. ఉదాహరణకు ప్రాచీన అరబ్ వాసులు మరియు నేటి ముస్లిమేతరులు. వారందరు ధర్మ తిరస్కారులు మరియు బహు దైవారాధకులు అనబడతారు. కానీ అనేకులు ప్రవక్త ముహమ్మద్ (స.అ.సం.) బోధించిన దైవ సందేశమునందు అంతిమ తీర్పు దినము నందు విశ్వాసం కలిగి ఉండి కూడా బహు దైవారాధనకు పాల్పడుతూ ఉంటారు. ఈ వాస్తవం దివ్య ఖుర్‌ఆన్‌లో ఈ విధంగా పేర్కొనబడింది.

ﵟالَّذِينَ آمَنُوا وَلَمْ يَلْبِسُوا إِيمَانَهُمْ بِظُلْمٍ أُولَٰئِكَ لَهُمُ الْأَمْنُ وَهُمْ مُهْتَدُونَﵞ(٦:٨٢)

"ఎవరైతే విశ్వసించి, ఇస్లాం స్వీకరించి, తమ విశ్వాసాన్ని బహు దైవారాధనా దుర్మార్గంతో మలిన పర్చకుండా పరిశుద్ధంగా ఉంచుకుంటారో వారు ప్రళయ దినాన అతి సురక్షితంగా ఉంటారు. వారే అసలు సన్మార్గులు."

(సూరయే అన్‌ఆమ్ : 82)

1) రహీఖుల్ మఖ్‌తూమ్ 48-49 పేజీలు

ఈ పవిత్ర వాక్యాన్ని కూడా గమనించండి.

وَمَا يُؤْمِنُ أَكْثَرُهُمْ بِاللهِ إِلاَّ وَهُمْ مُشْرِكُوْنَ (١٠٦:١٢)

"అనేక మంది. అల్లాహ్‌యందు విశ్వాసం కలిగి ఉండి కూడా బహు దైవారాధనకు పాల్పడుతూ ఉంటారు."

(సూరయే యూసుఫ్ : 106)

అనగా అనేక మంది దైవ సందేశము నందు, అంతిమ తీర్పు దినమునందు విశ్వాసం కలిగి ఉండి కూడా బహు దైవారాధనకు పాల్పడుతూ ఉంటారు. ఇటువంటి వారు ధర్మ స్వీకార బహు దైవారాధకులు అనబడుతారు.

6. బహు దైవారాధన రకాలు :

బహు దైవారాధన రెండు రకాలు 1. ఘోరం 2. స్వల్పం

ఎ. ఘోర బహు దైవారాధన యనగా అల్లాహ్‌తోపాటు ఇతరులకు కూడా దైవత్వంలో భాగస్వామ్యం ఉందని, అల్లాహ్‌తో పాటు ఇతరులకు కూడా ఆరాధింపబడే హక్కుందని, అల్లాహ్ యొక్క ఉత్తమ విశేషణాల్లో ఇతరులకు కూడా భాగస్వామం ఉందని నమ్మటం. ఇవన్నీ ఘోర బహు దైవారాధన పరిధిలో వస్తాయి. ఘోర బహు దైవారాధనకు పాల్పడేవారు ఇస్లాం నుండి బహిష్కృతం కావటమే కాక శాశ్వత నరక నివాసమే వారికి ఫలితంగా లభిస్తుంది. దివ్య ఖుర్ఆన్‌లోని ఈ వాక్యాన్ని గమనించండి.

مَا كَانَ لِلْمُشْرِكِيْنَ أَنْ يَعْمُرُوْا مَسَاجِدَ اللهِ شَاهِدِيْنَ عَلَى أَنْفُسِهِمْ بِالْكُفْرِ أُولَئِكَ
حَبِطَتْ أَعْمَالُهُمْ وَ فِي النَّارِ هُمْ خَالِدُوْنَ ٥ (١٧:٩)

"బహు దైవారాధకులకు తాము ధర్మ తిరస్కారులని తెలుసు కాబట్టి అల్లాహ్ ఆరాధింపబడే పవిత్ర గృహాలైన మస్జిద్‌లను ఆరాధనా పూరితం చేసే హక్కు వారికి లేదు. వారి సర్వ కార్యాలు వృధా కావటమే కాక, వారు నరకాగ్ని శిక్షలో శాశ్వతంగా ఉంటారు.

(సూరయే తౌబా : 17)

బి. పైన పేర్కొన్న ఘోర బహు దైవారాధనతో పాటు కొన్ని ఇతర పాపకార్యాల గురించి కూడా బహు దైవారాధనయేనని పేర్కొనబడింది. ఉదాహరణకు సంకల్ప శుద్ధి లేకుండా కీర్తి ప్రతిష్టల కొరకు సత్కార్యాలు చేయటం, అల్లాహ్‌ను విడిచి ఇతరుల పేర ప్రమాణం మొదలగునవి. ఇటువంటి స్వల్ప బహు దైవారాధనా కార్యాలకు పాల్పడే వ్యక్తి ఘోర పాపాత్ముడవుతాడు. కానీ ఇస్లాం ధర్మం నుండి బహిష్కృతం కాడు. ఇటువంటి పాపాత్ములకు కూడా నరక శిక్షయే లభిస్తుంది. కానీ వారి పాపానికి సరిపడు శిక్ష పూర్తయిన తర్వాత, అల్లాహ్ వారికి విముక్తి ప్రసాదించును.

సి. బహు దైవారాధన యొక్క మరొక రకం అంతర్గత బహు దైవారాధన. దీని భావం స్వల్పమని కాదు. దాని అసలర్థం మానవ మనసులో దాగి ఉండే బహు దైవారాధనాస్థితి. ఇది ఘోరం కూడా కాగలదు, స్వల్పం కూడా కాగలదు. ఘోరానికి ఉదాహరణ కపటుల బహు దైవారాధన, స్వల్పానికుదారణ అసంకల్పశుద్ధి.

## బహు దైవారాధకుల ఆధారాలు- వాటి ఖండన

దివ్య ఖుర్‌ఆన్ పఠనం వల్ల తెలిసేదేమిటంటే బహు దైవారాధకులు తమ బహు దైవారాధనను నిరూపించడానికై మూడు రకాల ఆధారాలను పేర్కొనేవారు. ఇక వాటి వివరణ మరియు ఖండన గురించి తెలుసుకుందాం.

1. అల్లాహ్ ఒక్కడే మహాదేవుడు. అసలు ప్రభువు, యజమాని, పాలకుడు, పోషకుడని, నమ్ముతూ బహు దైవారాధకులు కష్ట సమయంలో విమోచన కొరకు ఆ ఒకే ఒక దేవుడినే వేడుకుంటూ ప్రార్థిస్తారు. కానీ వారి మూఢ నమ్మకమే వారిని భ్రష్ట పర్చింది. అదేమిటంటే సజ్జనులు, పుణ్య పురుషులు అల్లాహ్‌కు ప్రియ భక్తులు కాబట్టి అల్లాహ్ తన అధికారాల్లో కొన్ని వారికి కూడా ఇచ్చెను. కావున వారిని కూడా ప్రార్థించవచ్చు, వేడుకోవచ్చు, కష్ట విమోచన కలిగించమని అక్కరలు తీర్చుమని వారిని కోరవచ్చు, విధి వ్రాత యొక్క కీడు, మేలు వారి చేతిలోనే ఉంటాయి, దీనుల బాధితుల మొరలు వినే శక్తి వారి కుంటుంది. ఈ మూఢ నమ్మకాన్ని ఖండిస్తూ దివ్య ఖుర్‌ఆన్ ఇలా పేర్కొంటుంది.

وَاتَّخَذُوْا مِنْ دُوْنِ اللهِ آلِهَةً لَعَلَّهُمْ يُنْصَرُوْنَ (٣٦:٧٤)

"బహు దైవారాధకులు తమ ఆశ్రయం కొరకు అల్లాహ్‌ను విడిచి తప్పుడు దేవుళ్లను ఎంచుకున్నారు."

(సూరయే యాసీన్: 74)

ఈ మూఢనమ్మకాన్ని అధారం చేసుకుని ప్రాచీన అరబ్ బహు దైవారాధకులు తమ జాతిలో గడచిన సజ్జనుల, పుణ్య పురుషుల పేర విగ్రహాలు, ప్రతిమలు తయారు చేసుకుని పూజించేవారు. ఈ మూఢ నమ్మకం ఆధారంగానే హిందువులు, బౌద్ధమతస్థులు తమ తమ జాతుల్లో గడిచిన సత్పురుషుల పేర విగ్రహాలు, ప్రతిమలు తయారు చేసి ప్రార్థించటం కానవస్తుంది. ఈ మూఢ నమ్మకం ఆధారంగానే కొందరు ముస్లింలు మరణించిన సత్పురుషులను, వలీలను వేడుకుంటూ, పూజిస్తూ ప్రార్థిస్తూ ఉంటారు.

ముఖ్య గమనిక: మానవాధీనంలో గల విషయాల్లో ఎవరైనా సజీవ వ్యక్తిని సహాయం కోరటం బహు దైవారాధన కాజాలదు. కానీ మానవాధీనంలో లేని విషయాల్లో, అల్లాహ్‌ను విడిచి ఇతరులను సహాయం కోరటం బహు దైవారాధన అవుతుంది. ఉదాహరణకు ఏదైనా ఓడలో సముద్రయానం చేయునపుడు, ఆ ఓడ ప్రమాదంలో చిక్కుకుంటే, అందులోని ప్రయాణీకులు వైర్‌లెస్ పరికరాల ద్వారా సముద్ర తీరం వద్ద

రేవులోనున్న రక్షక దళాలకు సమాచారం అందించి రక్షణ కొరకు రమ్మని కోరటం, దానిపై రక్షక దళాలు హెలికాప్టర్ల ద్వారా ప్రమాద స్థలానికి చేరుకుని ప్రమాదంలో చిక్కుకుని ఉన్నవారిని రక్షించడానికి ప్రయత్నం చేయటం మానవాధీనంలో గల విషయం కాబట్టి, పై విధంగా రక్షణ కోరటం బహు దైవారాధన కాజాలదు. కానీ ఎవరైనా నీట మునిగే వ్యక్తి ఓ ఖాజా ముయినుద్దీన్ చిష్తీ! నా నావ తుఫానులో చిక్కుకుంది. నన్ను రక్షించుము అని కోరుకుంటే ఇది బహు దైవారాధన అవుతుంది. ఎందుకంటే దాని యాధారం మూఢ నమ్మకం. అనగా ఆ విధంగా రక్షణ కోరితే ఎప్పుడో శతాబ్దాల క్రితం మరణించిన ఖాజా ముయినుద్దీన్ చిష్తీ వేలాది కిలోమీటర్ల దూరం నుండి అతని పిలుపు వింటారని, అల్లాహ్ లాగానే ఆయన వద్ద కూడా శాశ్వత దీర్ఘ దూర శ్రవణ శక్తి ఉందని, పిలిచిన వారి పలుకులు విని వారి రక్షణ కొరకు చేరుకునే శక్తి ఆయనకుందని, అనగా అల్లాహ్ లాగానే ఆయన వద్ద కూడా మానవాధీనంలో లేని అతీత శక్తులు ఉన్నాయని, మూఢంగా నమ్మి ఆయనను పిలుచువాడు రక్షణ కోరతాడు కాబట్టి అతని ఈ చర్య బహు దైవారాధన అవుతుంది.

1. ప్రముఖ సూఫీయైన సయ్యద్ ఆలీ హజ్వేరీ తన రచనయైన కష్ఫుల్ మహ్జూబ్‌లో పేర్కొన్న ఈ బహు దైవారాధక పలుకులను గమనించండి. సర్వలోక కార్య నిర్వహణ అధికార ఆధీనాలు పాలనా కార్యకలాపాలు అన్నీ దైవ భక్తులకు, వలీలకు అప్పగించబడినవి. అనగా వారికి దైవత్వంలో భాగం ఇవ్వబడింది. కానీ యదార్థంలో ఇటువంటి మూఢ నమ్మకాలు గల వాడు ముస్లిం కాజాలడు.

2. అలాగే నిజాముద్దీన్ ఔలియా తన రచనయైన ఫవాయిదుల్ ఫువాద్‌లో, తన గురువైన నిజాముద్దీన్ అబుల్ ముఅయ్యిద్ గురించి వ్రాస్తూ పేర్కొన్న విషయాలను గమనించండి: నా మరణం తర్వాత ఎవరికైనా, ఏదైనా అవసరం వస్తే నా సమాధిని మూడు రోజుల వరకు సందర్శించాలి. ఆ అవసరం తీరకపోతే నాలుగవ రోజు కూడా సందర్శించాలి. అప్పుడు కూడా అతని అవసరం తీరక పోతే నా సమాధిని పగలగొట్టి నేలమట్టం చేసేయండి. ఈ విధంగా కొందరు దుర్మార్గులు ప్రజలను భ్రష్టపర్చి బహు దైవారాధనకు గురిచేశారు.

3. అహ్మద్ రజాఖాన్ పేర్కొన్న భ్రష్ట పూరిత మూఢ విషయాలను గమనించండి: వలీలు- గడచిన సత్పురుషులు మృతులను సజీవం చేసారు. అంధులకు దృష్టి, కుష్ఠు రోగులకు స్వస్థత ప్రసాదిస్తారు మరియు వారు ఒక్క అడుగులోనే పూర్తి ప్రపంచాన్ని చుట్టి రాగలరు.

4. మార్గ భ్రష్ట పర్చే పై పలుకులే కాక ఈ మూఢ, మూర్ఖ మాటలను కూడా గమనించండి: వలీలు, సత్పురుషులు తమ సమాధుల్లో శాశ్వత సజీవంగా ఉన్నారు. అంతేకాక వారి దృష్టి, శ్రవణ శక్తులు ఇప్పుడు మొదటి కంటే ఎక్కువ శక్తివంతంగా ఉంటాయి.

మరొక మార్గ భ్రష్ట కవి పారశీక భాషలో ఇలా కవిత వ్రాశాడు. వలీలకు దైవ ప్రసాదిత శక్తి ఎంత ఉంటుందంటే వారు ధనుస్సు నుండి వెలువడిన బాణాన్ని కూడా ఆపి, పట్టుకుని వెనుకకు మరల్చగలరు.

ఇంకొక మార్గ భ్రష్టుడు పంజాబీ భాషలో ఇలా కవిత వ్రాశాడు: దేవుని కలము వలీల చేతిలో ఉంటుంది. దైవాధికారం వారికుంది కాబట్టి, వారు ప్రజల విధివ్రాతలు, అదృష్ట దురదృష్టాలు తమ ఇష్ట ప్రకారం వ్రాయగలరు.

ఇటువంటి హద్దు మీరిన మూఢ నమ్మకాల వల్లనే అనేక మంది ముస్లింలు మార్గ భ్రష్టులై, అల్లాహ్‌ను విడిచి సమాధులను పూజిస్తూ బహు దైవారాధనా ఊబిలో చిక్కుకున్నారు.

షేఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీని పూజిస్తూ అహ్మద్ రజాఖాన్ పేర్కొన్న భ్రష్ట పలుకులను గమనించండి: అబ్దుల్‌ఖాదిర్! ఓ దయామయుడా! నీవు అడగకముందే అవసరం తీరుస్తావు. అనుగ్రహ కటాక్షాలు నీ చేతిలోనే ఉన్నాయి. నీవు అతి ఉత్తముడవు, ఉన్నతుడవు. మాపై దయ చూపుము. మా మొరలు ఆలకించుము. మా కోరికలు తీర్చుము.

ఇదే విధంగా మరొక భ్రష్ట కవి ఇలా వ్రాశాడు: ఓ అబ్దుల్ ఖాదిర్ జీలానీ! నన్ను రక్షించుము. నన్ను కాపాడుము. నన్ను కష్ట దు:ఖ బాధల బారి నుండి రక్షించి శరణునిమ్ము. మత సంబంధ ప్రాపంచిక సర్వ విషయాల్లో నాకు కృతార్థత ప్రసాదించుము.

అలాగే అహ్మద్ రజాఖాన్ గురించి ఒక మూఢాభిమాని ఈ విధంగా భ్రష్ట పలుకులు వ్రాశాడు. ఓ అహ్మద్ రజా! నన్ను నలువైపుల నుండి కష్టాలు చుట్టు ముట్టినాయి. నీవే నా కష్ట విమోచకుడవు. ఓ అహ్మద్ రజా! నేను చాపిన చేతులపై దయతలచి రక్షించుము. నీవే అక్కరలు తీర్చువాడవు.

ఇలాగే అలీ గురించి ఒక మార్గ భ్రష్ట కవి ఇలా వ్రాశాడు: అద్భుతాలకు ప్రతిరూపమైన అలీని ప్రార్థిస్తే ఆయన నీకు దు:ఖ విమోచన ప్రసాదించును. ఓ అలీ! తమరి గొప్పతనం వల్ల సర్వ కష్ట దు:ఖాలు సమసిపోతాయి.

పైన పేర్కొన్న విషయాలన్నీ ప్రముఖ ఇస్లాం విద్యావేత్త, ధర్మ యోధుడైన స్వర్గీయ ఎహ్సాన్ ఇలాహీ జహీర్ గారు తన సాటిలేని రచనయైన బరేల్వీ వర్గం అను పుస్తకంలో పేర్కొని ఆ మార్గ భ్రష్ట వర్గం యొక్క విష పూరిత కుట్రలను బహిరంగం చేసి, వారి దుష్ట నమ్మకాలను ఖండించి, వారి కుయుక్తులను చిత్తు చేసి, విజయం సాధించి, చివరకు వీరమరణం పొందారు.

పైన పేర్కొన్న దుష్ట విశ్వాసాలు మరియు మూఢ నమ్మకాల ఆధారంగా ఓ ముహమ్మద్! ఓ అలీ! ఓ హుసైన్! ఓ అబ్దుల్ ఖాదిర్ జీలానీ! మొదలగు విధాలుగా నినాదాలు చేసేవారు, బహు దైవారాధనలో మునిగి ఉన్నారనే విషయంలో యెటువంటి సందేహమూ లేదు.

సజ్జనులు మరియు వలీల గురించి వారి అభిమానులు, అనుచరులు ఏర్పరచుకున్న నమ్మకాలు, అభిప్రాయాలు, వారి కొరకు అంట గట్టబడిన అమిత అధికారాలు, ఆధీనాలు మొదలగు వాటిలో వాస్తవికత ఎంత ఉందో దివ్య ఖుర్ఆన్ మరియు పవిత్ర హదీసుల ఆధారంగా తెలుసుకుందాం.

మొట్ట మొదట దివ్య ఖుర్ఆన్ వాక్యాలను గమనించండి:

وَالَّذِينَ تَدْعُونَ مِنْ دُونِهِ مَا يَمْلِكُونَ مِنْ قِطْمِيرٍ (١٣:٣٥)

"ఓ బహు దైవారాధకులారా! అల్లాహ్‌ను విడిచి, ఎవరినైతే మీరు పూజిస్తున్నారో వారికి రవ్వంతైనా అధికారం లేదు"

(సూరయే ఫాతిర్ :13)

٢- قُلِ ادْعُوا الَّذِينَ زَعَمْتُمْ مِنْ دُونِ اللهِ لَا يَمْلِكُونَ مِثْقَالَ ذَرَّةٍ فِي السَّمٰوَاتِ وَلَا فِي الْأَرْضِ وَ مَا لَهُمْ فِيهِمَا مِنْ شِرْكٍ وَ مَا لَهُ مِنْهُمْ مِنْ ظَهِيرٍ ٥ (٢٢:٣٤)

"ఓ ముహమ్మద్! ఇలా ప్రకటించుము: ఓ బహు దైవారాధకులారా! అల్లాహ్‌ను విడిచి ఎవరినైతే మీరు దేవుళ్ళుగా ఎంచుకున్నారో, వారు మీ పిలుపులపై హాజరవుతారేమో పిలిచి చూడండి- వారెప్పటికీ హాజరు కాలేరు. ఎందుకంటే వారికి భూమ్యాకాశాల్లో రవ్వంతైనా అధికారం లేదు. అంతేకాక భూమ్యాకాశ పాలనలో వారికి రవ్వంతైనా భాగం లేదు. అంతేకాక వారిలో ఎవరైనా సరే అల్లాహ్‌కు సహకారులు కాజాలరు. అనగా వారికి అంత శక్తీ లేదు మరియు అల్లాహ్‌కు ఎవరి సహకారమూ అవసరం లేదు".

(సూరయే సబా:22)

٣- مَا لَهُمْ مِنْ دُونِهِ مِنْ وَلِيٍّ وَلَا يُشْرِكُ فِي حُكْمِهِ أَحَدًا ٥ (٢٦:١٨)

"సృష్టి రాశులకు అల్లాహ్ తప్ప వేరే యే రక్షకుడూ లేడు. అంతేకాక అల్లాహ్ సర్వలోక పాలనలో యెవరికీ భాగస్వామ్యం ఇవ్వడు."

(సూరయే కహఫ్0: 26)

ఇక పై వాక్యాల ద్వారా స్పష్టమయ్యేదేమిటి? అల్లాహ్ యొక్క సర్వలోక పరిపాలనాధికార యాజమాన్యంలో వేరే యెవరికీ యే విధమైన భాగమూ లేదు. మరియు ప్రజలు అల్లాహ్‌ను విడిచి వేరే యెవరినైతే పూజిస్తున్నారో వారికి రవ్వంతైనా అధికారం లేదు. అంతేకాక చిల్లర- తప్పుడు- దేవుళ్ళు యెవరైనా సరే అల్లాహ్‌కు సహకారులు కాజాలరు. అల్లాహ్‌కు యెవరి సహకారమూ అక్కర లేదు.

దైవ ప్రవక్తలు అల్లాహ్ సందేశం సర్వమానవాళికి అందజేయడానికై

నియమింపబడిన ప్రతినిధులు కాబట్టి వారి స్థానం అల్లాహ్ సమక్షాన అతి ఉన్నతంగా ఉంటుంది. అల్లాహ్ తన పవిత్ర గ్రంధమైన ఖుర్‌ఆన్‌లో అనేక ప్రవక్తల వృత్తాంతాలు పేర్కొనెను. దైవప్రవక్తలు ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలని తమతమ జాతులకు బోధించినప్పుడు ఆ బహు దైవారాధకులు మండిపడి ప్రవక్తలకు బద్ధవిరుద్ధులై ప్రతిచర్యలు ప్రారంభించారు. ఒక జాతి తన ప్రవక్తకు దేశబహిష్కరణ చేసింది. మరొక జాతి తన ప్రవక్తను నిర్బంధించింది. ఇంకొక జాతి తన ప్రవక్తను తీవ్ర బాధలకు గురిచేసింది. ఇంత జరిగినా ఆ ప్రవక్తలు ఓర్పు వహించి బాధలు సహించారే గానీ తమ జాతులకు వ్యతిరేకంగా ప్రతిచర్య చేయలేక పోయారు.

ఉదాహరణకు ప్రవక్త హూద్ తన జాతి వారికి అల్లాహ్ యొక్క ఏక దైవత్వ విశ్వాసం గురించి బోధించగా వారు నమ్మటానికి బదులు ఇలా సవాలు చేశారు.

فَأْتِنَا بِمَا تَعِدُنَا إِنْ كُنْتَ مِنَ الصَّادِقِينَ

"నీ మాట నిజమైతే నీవు హెచ్చరించే శిక్షను తీసుకు రమ్ము."

(సూరయే అఅరాఫ్:70)

ఇదంతా విని కూడా దైవప్రవక్త హూద్ ఈ విధంగా జవాబిచ్చి ఊరుకున్నారు.

فَانْتَظِرُوا إِنِّي مَعَكُمْ مِنَ الْمُنْتَظِرِينَ

"మీరందరూ వేచి చూడండి, నేను కూడా మీతో పాటు వేచి చూస్తాను."

(సూరయే అఅరాఫ్:71)

ఇటువంటి సవాలే ఇతర ప్రవక్తలు కూడా ఎదుర్కోవలసి వచ్చింది. ఈ సందర్భాన దైవప్రవక్త లూత్ వృత్తాంతం కాస్త వివరంగా తెలుసుకుందాం. ఆయన జాతి వారు స్వలింగ సంపర్క నీచకార్యానికి పాల్పడేవారు. ప్రవక్త లూత్ ఎంత వారించినా వారు పెడచెవిన పెట్టే వారు. ఆ దుర్మార్గుల ప్రవర్తన హద్దు మీరగా వారిని శిక్షించటానికై వచ్చిన దేవదూతలు అతి సుందర యువకుల రూపంలో ప్రవక్త లూత్ గారి ఇంట అతిథులుగా ప్రవేశించారు. కానీ తన జాతి యొక్క నీచ ప్రవర్తన తెలిసియున్న ప్రవక్త లూత్ తన అతిథులకు హాని జరుగునేమోనని కంగారు పడుతూ బాధపడసాగారు. ఇంతలో వారి జాతివారు దుస్సంకల్పంతో రానే వచ్చారు. అప్పుడు దైవప్రవక్త లూత్ వారిని వారిస్తూ ఇలా కోరుకున్నారు.

هَٰذَا يَوْمٌ عَصِيبٌ   فَاتَّقُوا اللَّهَ وَلَا تُخْزُونِ فِي ضَيْفِي أَلَيْسَ مِنْكُمْ رَجُلٌ رَشِيدٌ

هَٰؤُلَاءِ بَنَاتِي إِنْ كُنْتُمْ فَاعِلِينَ   لَوْ أَنَّ لِي بِكُمْ قُوَّةً أَوْ آوِي إِلَىٰ رُكْنٍ شَدِيدٍ

"ఈ రోజు అతి కఠినమైనదని అల్లాహ్ పట్ల భయభక్తులు పాటించి, నన్ను నా అతిథుల విషయంలో అవమాన పర్చవద్దు. మీ అందరిలో మంచి మనస్కుడు ఒక్కడు కూడా లేడా? ఈ విన్నపం కూడా పనికి రానందున ప్రవక్త లూత్ నిస్సహాయస్థితిలో ఇలా అన్నారు. మీకు అంతగా అవసరం ఉంటే నా కూతుళ్లను తీసుకు వెళ్లి వివాహం చేసుకోండి. కానీ ఆ దుర్మార్గులు అతి మూర్ఖంగా మొండితనంతో మితి మీరి ప్రవర్తించగా, ప్రవక్త లూత్ అతి దు:ఖంతో ఇలా పలికారు: ఆహా! నా దగ్గర బలం ఉంటే, అతి శక్తివంతమైన సహకారం నాకుంటే ఎంత బాగుండేది."

(సూరయే హూద్: 77,78-80)

ప్రవక్త లూత్ యొక్క వృత్తాంతంలోని పై సంఘటనలను గమనించండి! ప్రవక్త లూత్ పలుకుల్లో ఎటువంటి నిస్సహాయత, దు:ఖ విచారాలు కానవస్తున్నాయో చూడండి. దేవుని అధికారాలు తన చేతిలో ఉంచుకున్న వ్యక్తి తన అతిథులు చూస్తుండగా, శతృవుల యెదుట విన్నపాలు చేసుకుంటాడా! దైవాధికారాలు కలిగిన వ్యక్తి తన కూతుళ్లను తన చేతులతో పాపాత్ములకు అప్పగించునా?

ఇక దైవ ప్రవక్తల నాయకుడైన అంతిమ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) యొక్క పవిత్ర జీవిత చరిత్రను గమనించండి. దైవప్రవక్త పవిత్ర కాబా గృహ ప్రాంగణంలో నమాజ్ ఆచరిస్తూ సాష్టాంగ స్థితిలో నున్నపుడు ఒక బద్ధ శతృవైన ధర్మ తిరస్కారి ఒక కోయబడిన ఒంటె కడుపులోని జీర్ణకోశం ఎత్తుకొచ్చి ఆ మలిన భారం దైవప్రవక్త వీపుపై వేశాడు. దాని వల్ల దైవప్రవక్త గారికి తీవ్ర బాధ కలిగి లేవలేక పోయారు. అపుడు ఆయన పుత్రికయైన ఫాతిమా వచ్చి ఆ మలినాన్ని తొలగించి, తన తండ్రిని శుభ్రపర్చి లేపింది.

అలాగే మరొకసారి దైవప్రవక్త ముహమ్మద్ నమాజ్ ఆచరిస్తున్నప్పుడు ఉఖ్బా అను బద్ధ శతృవు వచ్చి ఒక గుడ్డను ప్రవక్తగారి మెడలో వేసి గట్టిగా నొక్కటం వల్ల దైవప్రవక్త గారికి శ్వాసపీల్చటం కష్టమైపోయింది. అప్పుడు ప్రవక్తగారి ప్రియానుచరుడు అబూబకర్ వచ్చి ఆ ధర్మ తిరస్కారిని ప్రక్కకు త్రోసి దైవప్రవక్తను రక్షించారు.

అలాగే దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తాయఫ్ నగర వాసులకు ఇస్లాం ధర్మ బోధన చేయు సంకల్పంతో వెళ్లినపుడు, ఆ నగర విగ్రహారాధకులు నిర్దయగా దైవప్రవక్త పై రాళ్లు రువ్వినపుడు ఆయన తీవ్రంగా గాయపడి ఆయన పాదరక్షలు రక్తంతో నిండి పోయాయి. అపుడాయన నగరం బయటకు వచ్చి ఒక తోటలో విశ్రాంతి తీసుకున్నారు. తాయిఫ్ నుండి బయటపడి తన జన్మ స్థలమైన మక్కా నగరంలో పున: ప్రవేశం చేయాలనుకుంటే ఆయనకు అనుమతి లభించక ముత్ఇం అనునొక విగ్రహారాధకుని జామీనుపై మక్కాలో మరల ప్రవేశించగలిగారు.

అంతేకాక ఆనాటి మక్కా నగర విగ్రహారాధకుల దౌర్జన్యాలు భరించలేక చివరకు

ఒక రాత్రి గాడాంధకారంలో తన గృహం విడిచి మదీన నగరానికి వలస పోవలసి వచ్చింది. అలాగే విశ్వాస-అవిశ్వాసుల మధ్య జరిగిన ఉహద్ సంగ్రామంలో ఒక విగ్రహారాధకుడు ఒక పెద్దరాయి విసిరి కొట్టగా దైవప్రవక్తగారు గాయపడి క్రింద పడటమేగాక ఆయన దంతం కూడా విరిగి పోయింది. అదే యుద్ధంలో మరొక దుష్టుడు తన కరవాలంతో దాడి చేయగా ప్రవక్తగారి శిరస్త్రాణంలోని ఇనుప తీగలు ఆయన ముఖంలో దిగబడగా, ఆయన అనుచరులు వాటిని తొలగించారు.

మరొక సారి ఆయన ధర్మపత్ని ఆయిషాపై కొందరు దుర్మార్గులు అపనింద మోపగా, యదార్థం తెలియక దైవప్రవక్త సుమారు నలభై రోజుల వరకు తీవ్రచింతకు గురైన తర్వాత, దైవ సమక్షం నుండి ధర్మపత్ని ఆయిషా యొక్క పాతివ్రత్య సందేశం పంపబడింది.

ఇంకొకసారి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పదిహేను వందల మంది ముస్లింలను తోడుగా తీసుకుని, ఉమ్రా చేయు సంకల్పంతో పవిత్ర మదీనా నగరం నుండి పవిత్ర మక్కా నగరానికి బయలు దేరగా, మార్గమధ్యంలో విగ్రహారాధకులు ఆటంకపర్చగా, ప్రవక్త గారు, ముస్లింలు ఆ సంవత్సరం ఉమ్రా యాత్ర చేయలేక పోయారు.

అలాగే ఒకటి రెండు సార్లు కొందరు అవిశ్వాసులు, దుస్సంకల్పంతో దైవప్రవక్త వద్దకు వచ్చి తాము తమ జాతివారు ఇస్లాం స్వీకరించగోరుతున్నామని బొంకి, మోసగించి, తమతోపాటు ఇస్లాం ధర్మ బోధకులను పంపమని కోరి, సుమారు ఎనభై మంది ప్రముఖ ముస్లిం విద్వాంసులను తోడు తీసుకుని బయలు దేరి, దారిలో ఆ పుణ్యపురుషులను చంపివేయగా, దైవ ప్రవక్త తీవ్ర దు:ఖానికి గురయ్యారు గానీ హంతకులను శిక్షించలేక పోయారు.

ఇక దైవప్రవక్తల జీవిత చరిత్రల్లోని పై సంఘటనలను గమనించండి- దైవ ప్రవక్తలు అల్లాహ్‌కు అత్యంత ప్రియతమ దాసులై కూడా దేవుడి అధికార ఆధీనాల ముందు వారు అశక్తులేనని స్పష్టమవుతుంది. ప్రముఖ ముస్లిం కవి అల్తాఫ్ హుసేన్ హాలీ ఇదే విషయాన్ని అతి సరిగా వర్ణించారు. సర్వలోక వాసులు అల్లాహ్ యెదుట అశక్తులే ప్రవక్తలు, పుణ్య పురుషులు అల్లాహ్ సమక్షాన అశక్తులే. ఎవరెంత గొప్ప వారైనా సరే అల్లాహ్ యెవరినీ లెక్కచేయడు.

కావున వలీలు మరియు సజ్జనుల గురించి అల్లబడిన కట్టుకథలు మరియు మూఢ నమ్మకాలు ఒక వైపు, మరొక వైపు దివ్య ఖుర్‌ఆన్ బోధనలు, ప్రవక్తల యదార్థ వృత్తాంతాలు మరియు సత్య విశ్వాసాలను పోల్చి చూడండి. ఇక తీర్మానం నిర్ణయం మీ చేతిలోనే ఉంది. దివ్య ఖుర్‌ఆన్ మరియు పవిత్ర హదీసుల్లో పేర్కొనబడిన సత్య వృత్తాంతాలు వాస్తవమా? లేక వలీలు, సజ్జనుల గురించి పేర్కొనబడిన కట్టు కథలు వాస్తవమా? నిష్పక్ష పాతంగా న్యాయం పలకండి. కావాలంటే సత్య విశ్వాసుల ఈ నిర్ణయం వినండి.

﴿ رَبَّنَا آمَنَّا بِمَا أَنزَلْتَ وَاتَّبَعْنَا الرَّسُولَ فَاكْتُبْنَا مَعَ الشَّاهِدِينَ ﴾

"ఓ మా ప్రభువైన అల్లాహ్! నీవు అవతరింప జేసిన సత్య గ్రంథ బోధనలను విశ్వసించుచున్నాము. నీవు నియమించిన ప్రవక్తను అనుసరించుచున్నాము. కావున మమ్ములను సత్య సాక్ష్యుల్లో పరిగణింపుము."

(సూరయే ఆలి ఇమ్రాన్:53)

## బహు దైవారాధకుల రెండవ ఆధారం- దాని ఖండన

కొందరు తమ మూఢ నమ్మకాల వల్ల వలీలు, పుణ్య పురుషులు ఉన్నత స్థానం పొంది అల్లాహ్‌కు ప్రియతములుగా ఉంటారు కాబట్టి అల్లాహ్ సమక్షాన యేదైనా విన్నపం చేయాలనుకుంటే ఆ వలీలను పుణ్య పురుషులను మధ్యవర్తులుగా నియమించుకోవటం తప్పని సరియని మూర్ఖంగా విశ్వసిస్తుంటారు. ప్రపంచ కార్యాల్లో సామాన్యుల విన్నపాలు ఉన్నతాధికారుల వరకు చేరాలంటే అతి సూటి విధానం పనికి రాదు. కావున మధ్యవర్తుల సిఫారసులు తప్పనిసరి కాబట్టి, దాసుల విన్నపాలు కూడా అల్లాహ్ సమక్షానికి చేరాలంటే, వలీలను, సజ్జనులను మధ్యవర్తులుగా సిఫారసు కర్తలుగా ఏర్పరచుకోవటం తప్పని సరియని మూఢంగా వాదిస్తూ, ప్రజలను మోసగిస్తూ మార్గ భ్రష్టం చేస్తూ ఉంటారు. ఈ భ్రష్టవాదుల గురించి దివ్య ఖుర్‌ఆన్‌లో ఇలా తెలుపబడింది:

﴿ وَالَّذِينَ اتَّخَذُوا مِنْ دُونِهِ أَوْلِيَاءَ مَا نَعْبُدُهُمْ إِلَّا لِيُقَرِّبُونَا إِلَى اللَّهِ زُلْفَى ﴾ (٣٩:٣)

"ఎవరైతే అల్లాహ్‌ను విడిచి ఇతరులను తమ సంరక్షకులుగా, కార్య నిర్వాహకులుగా ఏర్పరచుకున్నారో వారు ఇలా వాదిస్తుంటారు. ఈ మధ్య వర్తులు మాకు అల్లాహ్ యొక్క సామీప్యం ప్రసాదిస్తారని మేము వారిని ఆరాధించుచున్నాము."

(సూరయే జుమర్:3)

ఈ సందర్భాన షేఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ పలికారని తెలుపబడే ఈ తప్పుడు మాటలను గమనించండి: అల్లాహ్‌ను ప్రార్థించాలంటే నన్ను ఆధారంగా జేసుకుని ప్రార్థించుము. ఈ విధంగా నీ కోరికలు తీరగలవు. కష్టకాలంలో నన్ను ఆసరాగా జేసుకుని రక్షణ కోరుకో, నీకు రక్షణ లభిస్తుంది. విషమ పరిస్థితుల్లో నున్నపుడు నన్ను వేడుకో, నీకు విమోచన లభించును. నా మధ్య వర్తిత్వం ఆసరాగా జేసుకుని ప్రార్థిస్తేనే అక్కరలు తీరగలవు.

(షరీయత్ తరీఖత్: 396)

అందుకనే ఆయన అభిమానులు పైన పేర్కొన్న పనికి మాలిన మాటలను ఆధారంగా జేసుకుని ఇలా ప్రార్థిస్తుంటారు. ఓ అల్లాహ్! ఇరులోక విమోచకుడైన అబ్దుల్ ఖాదిర్ జీలానీ ఆసరాతో నా అక్కరలు తీర్చుము. ఈ మూఢ విశ్వాసాన్ని బలపరుస్తూ అహ్మద్ రజాఖాన్ బరేల్వీ తెలిపిన భ్రష్ట పలుకులను గమనించండి. గడిచిన

సత్పురుషులను ప్రార్థించటం, వేడుకోవటం, వారి అసరా కోరటం, మొదలగునవి సత్కార్యాలే కాబట్టి వాటిని నిరాకరించేవాడు మొండి వాదియే అవుతాడు.

(బరేల్వీ వర్గం : 110)

మధ్యవర్తిత్వాన్ని ఏర్పరచుకునే మూఢ విశ్వాసాన్ని బలపర్చటానికి అల్లబడిన ఈ కట్టు కథను గమనించండి. ఒకప్పుడు జునైద్ బగ్దాదీ అను సజ్జనుడు తన శిష్యునితోపాటు పయనించుచుండగా సముద్రం అడ్డువచ్చి, దాన్ని దాటవలసి వచ్చింది. అపుడు జునైద్ అల్లాహ్ పేరు స్మరిస్తూ సముద్రాన్ని దాటారు. కానీ శిష్యునికి మాత్రం నీవు అల్లాహ్ పేరు స్మరింపక నా పేరు మాత్రమే స్మరించి సముద్రాన్ని దాటమని బోధించారు. ఇంతలో షైతాను వచ్చి నీ గురువు అల్లాహ్ నామం స్మరిస్తే నీవు గురువు నామం స్మరిస్తావా? నీవు కూడా అల్లాహ్ నామమే స్మరించమని మనసులో శంక కలిగించాడు. అపుడా శిష్యుడు అల్లాహ్ నామం స్మరించగానే సముద్రంలో మునగసాగాడు. అపుడు గురువైన జునైద్‌ను పిలువగా ఆయనిలా అన్నారు. నీవు నా పేరు స్మరించుము, తేలిగ్గా దాటగలవు. సముద్రం దాటిన తర్వాత అసలు విషయమేమిటని శిష్యుడు ప్రశ్నించగా, గురువు ఇలా జవాబిచ్చాడు.

ఓ వెధవా! నీవు నీ గురువు వద్దకే చేరలేక పోయావు. అల్లాహ్ వద్దకు చేరాలని ఆశ పడుతున్నావా? (షరీయత్ తరీఖత్:228)

ఇవన్నీ ముస్లింల విశ్వాసాన్ని చెడగొట్టడానికి అల్లబడిన కట్టుకథలు కాబట్టి వాటికి దూరంగా ఉండాలి.

ఇక మన విన్నపాలు అల్లాహ్ సమక్షానికి చేరాలంటే వలీల మధ్యవర్తిత్వం అవసరముందో లేదో తెలియాలంటే, ఆ విధానం తప్పో ఒప్పో అర్థం కావాలంటే దివ్య ఖుర్ఆన్ మరియు పవిత్ర హదీసులను పఠించి వాటి వివరణ తెలుసుకోవటం తప్పనిసరి. మొదట ఈ పవిత్ర వాక్యాలను గమనించండి.

١- وَقَالَ رَبُّكُمُ ادْعُونِىْ اَسْتَجِبْ لَكُمْ (٤٠:٦٠)

1. మీ అందరి ప్రభువైన అల్లాహ్ ఈ విధంగా ప్రకటించెను. నా దాసులారా! మీరు సూటిగా నన్నే ప్రార్థించండి, పిలవండి. నేను మీ ప్రార్థనలు ఆలకించి మీ పిలుపులకు మారు పలుకుతాను.

٢- وَ إِذَا سَأَلَكَ عِبَادِىْ عَنِّىْ فَإِنِّىْ قَرِيْبٌ أُجِيْبُ دَعْوَةَ الدَّاعِ إِذَا دَعَانِ.

(సూరయే మూమిన్:60)

2. ఓ ముహమ్మద్! నా దాసులు నా గురించి నిన్ను ప్రశ్నిస్తే, నా ప్రకటన వారికి వినిపించుము. నేను అతి సమీపంగా ఉన్నాను. ఎవరైనా సరే, ఎప్పుడైనా సరే, నన్ను ప్రార్థించి పిలువగానే నేను వెంటనే ఆలకించి మారు పలుకుతాను.

(సూరయే బఖరా: 186)

إِنَّ رَبِّى قَرِيبٌ مُّجِيبٌ ۝ (١١:٦١)

3. అతి నిశ్చయంగా నా ప్రభువైన అల్లాహ్ అతి సమీపాన ఉన్నాడు. అంతేకాక ప్రార్థించి పిలిచేవారి పలుకులు విని, ఆలకించి వెంటనే మారు పలుకును.

(సూరయే హూద్:61)

పైన పేర్కొన్న వాక్యాల వల్ల స్పష్టమయ్యే విషయాలు:

1. అల్లాహ్ యొక్క సర్వ దాసులు సజ్జనులైనా, దుర్జనులైనా, పుణ్యాత్ములైనా, పాపాత్ములైనా, జ్ఞాన వంతులైనా, అజ్ఞానులైనా, గురువులైనా, శిష్యులైనా, ధనికులైనా, పేదలైనా, పురుషులైనా, స్త్రీలైనా, ఎవరైనా సరే, ఎప్పుడైనా సరే, ఎక్కడున్నా సరే అల్లాహ్‌ను మాత్రమే సూటిగా ప్రార్థించాలి. అల్లాహ్ స్వయంగా, సూటిగా అందరి విన్నపాలు, ప్రార్థనలు ఆలకించి, విని, మారు పలికి, స్వీకరించి, కష్టవిమోచన కలిగించి అక్కరలు తీర్చును.

2. అల్లాహ్ తన సర్వ దాసులకు అతి సమీపంగా ఉన్నాడు. అనగా ఆయన అత్యంత జ్ఞానవంతుడు, శక్తివంతుడు కాబట్టి సర్వ దాసుల సర్వస్థితులు ఆయనకు తెలుసు. కావున ప్రతి వ్యక్తీ సూటిగా అల్లాహ్‌నే ప్రార్థించాలి. వేడుకోవాలి, పిలవాలి, కష్ట దు:ఖాలు ఆయనకే చెప్పుకోవాలి, రాత్రుల గాఢాంధకారాల్లోనైనా సరే, పగటి వెలుగుల్లోనైనాసరే, ఒంటరి తనంలో నైనాసరే, బహిరంగంగా ప్రజల మధ్యనైనా సరే, స్థానికంగా ఉన్నా సరే, ప్రయాణంలో ఉన్నాసరే, అడవుల్లో ఉన్నాసరే, ఎడారుల్లో ఉన్నా సరే, సముద్రాల్లో ఉన్నా సరే, గగనాల్లో ఉన్నా సరే, ఎక్కడున్నా సరే, ఎప్పుడైనా సరే, సూటిగా తన ప్రియ దేవుడైన అల్లాహ్‌ను ప్రార్థించవచ్చు, పిలవవచ్చు, దు:ఖ బాధలు చెప్పు కోవచ్చు, స్థితిగతులు వినిపించవచ్చు. ఎందుకంటే అల్లాహ్ ప్రతి వ్యక్తికీ, అతని రక్త నాళం కంటే ఎక్కువ సమీపంగా నున్నాడు.

3. అల్లాహ్ తన దాసుల ప్రార్థనలు స్వయంగా ఆలకించి మారు పలుకును, దానికై మధ్య వర్తుల, సిఫారసుల అవసరం లేదు. ఇక ఆలోచించవలసిన దేమిటంటే ఒక పరిపాలకుడు ప్రజల విన్నపాలు స్వయంగా వినటం కోసం రేయింబవళ్లు తన ఆస్థానం తెరచి ఉంచి, స్వయంగా నిర్ణయాలు, తీర్మానాలు చేయడానికి సిద్ధంగా నున్నపుడు, ఆయన సమక్షంలో సూటిగా విన్నవించుకోకుండా, ఇటు అటు తిరుగుతూ మధ్య వర్తిత్వాలను వెతకటం అజ్ఞానం మరియు మూర్ఖత్వం కాకపోతే మరింకేమిటి?

అంతేకాక దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పఠించిన, నేర్పిన ప్రార్థనలను గమనించండి. దైవప్రవక్తగారు అల్లాహ్ సమక్షాన ప్రార్థించునపుడు ఏ ప్రార్థనలోనైనా సరే గడచిన ప్రవక్తలను మధ్యవర్తులుగా ఎంచుకున్నట్టు, ఏర్పరచుకున్నట్లు ఏదైనా ఆధారం లభిస్తుందా? అలాగే దైవప్రవక్త గారి మరణం తర్వాత ఆయన అనుచరులు తమ ప్రార్థనలో దైవప్రవక్తగారి మధ్య వర్తిత్వం కోరినట్లు ఏదైనా ఆధారం ఉందా? ఇటువంటి ఆధారం లేక అనుమతి యేదైనా ఉంటే ప్రియ అనుచరులు తమ అత్యుత్తమ

ప్రవక్తయైన ముహమ్మద్‌ను తమ ప్రార్థనల్లో మధ్యవర్తిగా తప్పకుండా ఏర్పరచుకునే వారు. పుణ్య పురుషులు కూడా చేసే అనుమతి లేని ఆ కార్యం ఇతర వ్యక్తులకు యే విధంగా ధర్మ సమ్మతం కాగలదు?

దాసుల విన్నపాలు అల్లాహ్ సమక్షానికి చేరటం కోసం మధ్యవర్తులు కావాలని వాదించే మూఢులు పేర్కొనే ప్రాపంచిక ఉదాహరణల గురించి గమనించండి- వాటిని దేవుని విషయంతో పోల్చటం ఎంత బుద్ధి తక్కువో అర్థమవుతుంది.

ప్రాపంచిక విషయాల్లో విన్నపాలు ఉన్నతాధికారి వరకు చేరాలంటే మధ్యవర్తుల అవసరం ఈ క్రింది కారణాల వల్ల కావలసి వస్తుంది.

1. ఉన్నతాధికారుల ద్వారాల వద్ద ద్వార పాలకులు ఎల్లవేళలా కాపలా ఉంటూ, విన్నవించుకొనగోరే వారిని ప్రవేశింపనివ్వరు. కానీ ఆ అధికారి యొక్క బంధువులు, నేస్తాలు తోడుగా ఉంటే ప్రవేశం వెంటనే లభిస్తుంది. ఆ విధంగా లేకపోతే మధ్యవర్తి అవసరం తప్పదు.

2. సంబంధిత ఉన్నతాధికారికి విన్నవించుకునేవారి వ్యక్తి గత విషయాలు, వ్యవహారాలు తెలియకపోతే, మధ్యవర్తి వచ్చి తెలియ జేస్తే కావలసిన విషయాలు తెలిపిన తర్వాత అతనికి నమ్మకం కుదిరి సహాయం చేయగలుగుతాడు.

3. ఎవరైనా ఉన్నతాధికారిలో కఠిన మనస్తత్వం, అన్యాయం, క్రౌర్యం, దౌర్జన్యం మొదలగు దుర్గుణాలుంటే, అతని దుర్గుణాలకు గురికాకుండా పనులు పూర్తి చేసుకోవాలనుకుంటే మధ్యవర్తి అవసరం తప్పనిసరి అవుతుంది.

4. అలాగే ఎవరైనా ఉన్నతాధికారి నుండి అక్రమ లాభాలు, ప్రయోజనాలు పొందాలనుకుంటే - ఉదాహరణకు లంచమివ్వటం, బంధు మిత్రుల ద్వారా ఒత్తిడి పెట్టటం- మొదలగు సంఘ విరుద్ధకార్యకలాపాలకు పాల్పడాలంటే కూడా మధ్యవర్తి అవసరం తప్పదు.

పైన పేర్కొన్న వివిధ స్థితుల్లోనే ప్రాపంచిక మధ్యవర్తుల అవసరం పడుతుంది. ఇక ఈ విషయాలను గుర్తుంచుకుని అల్లాహ్ గురించి ఆలోచించండి: అల్లాహ్ సమక్షాన కూడా ద్వార పాలకులు నిలబడి ఉన్నారా? సామాన్య ప్రజలు అల్లాహ్ సమక్షాన తమ సమస్యల గురించి విన్నవించు కోలేరా? అల్లాహ్ సమీప్యులకు నిత్యం అనుమతి ఉందా? ఈ ప్రాపంచిక అధికారుల వలెనే అల్లాహ్‌కు కూడా తన దాసుల విషయాలు తెలియవా? అల్లాహ్ ఇటువంటి అసమర్థుడా? తన దాసుల విషయాలు తెలుసుకోవాలంటే ఆయనకు మధ్యవర్తుల అవసరం తప్పదా? అల్లాహ్ చేత దౌర్జన్యం, అన్యాయం, క్రౌర్యం జరుగుతుందా? ప్రాపంచిక వ్యవహారాలు, కార్యాలయాల్లో లంచాలు, సిఫారసులు, మధ్యవర్తుల వత్తిడి ద్వారా అక్రమ ప్రయోజనాలు, దుర్వినియోగాలు జరుగునట్లు అల్లాహ్ సమక్షాన కూడా జరుగుతుందా? ఇక ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమివ్వండి? అల్లాహ్ సమక్షాన కూడా ఇలాగే జరుగుతుందా? అవును ఇలాగే జరుగుతుందని మీరు సమాధానమిస్తే, దివ్య ఖుర్‌ఆన్ మరియు పవిత్ర హదీసుల్లో అల్లాహ్ గురించి పేర్కొనబడిన

శుభనామాలను, సుందర విశేషణాలను అన్నిటినీ నిరాకరించండి. అంతేకాక, అల్లాహ్ దయామయుడు కాదని, కృపాశీలుడు కాదని, ప్రేమ రహితుడు, వినలేడని, చూడలేడని, శక్తిహీనుడని, జ్ఞానం లేని వాడని న్యాయం చేకూర్చలేని వాడనీ చెప్పండి! ఇలా చెప్పేవాడు విశ్వాస రహితుడు కాడా? అంతేకాక ఈ ప్రపంచంలో జరుగు అక్రమ, అన్యాయ, దౌర్జన్యం, అంధ పరిపాలన అల్లాహ్ సమక్షాన కూడా జరుగుతుందని చెప్పండి! కానీ వాస్తవంగా తప్పుడు విషయాలైన వీటిని మీరు నిజంగా తప్పేనని ఒప్పుకుంటే ఇక మధ్యవర్తులను ఎంచుకునే అవసరమేమిటి?

ఇంకా వివరణ కావాలంటే ఈ ఉపమానాన్ని గమనించండి! ఎవరైనా వ్యక్తి కష్టస్థితిలో నున్నపుడు, తన ఇంట్లోనే కూర్చుని, ఎక్కడో వంద కిలోమీటర్ల దూరానా కార్యాలయంలో కూర్చుని ఉన్న ఉన్నతాధికారికి తన కష్టం తెలుపుకోగలడా? కావున దాని కొరకు మధ్యవర్తుల అవసరం పడుతుంది. ఒకవేళ ఆ బాధితుని విన్నపం అధికారికి చేర్చబడినా, అతను తన స్వంత జ్ఞాన శక్తి ద్వారా ఆ బాధితుని విషయం యదార్థమో లేక వట్టి బూటకమో తెలుసుకోగలడా? మానవుని జ్ఞానశక్తి అతి స్వల్పం కాబట్టి యదార్థం తెలియడానికై నమ్మకస్థుల సమర్థన తప్పనిసరి. ఒకవేళ ఆ అధికారి తన తెలివి తేటల వల్ల స్వయంగానే యదార్థం తెలుసుకోగలడని ఒప్పుకున్నా, అతడు తన చోటనే ఉండి, వంద కిలోమీటర్ల దూరాన ఉన్న బాధితునికి విమోచన చేకూర్చగలడా? అతడు స్వయంగా చేయజాలడు. కాబట్టి అతడికి మధ్యవర్తుల అవసరం పడుతుంది, అలాగే బాధితుని విన్నపం అధికారి వరకు చేరాలన్నా మధ్యవర్తుల అవసరం పడుతుంది. ఈ యదార్థం దివ్య ఖుర్‌ఆన్‌లో ఇలా తెలుపబడింది.

ضَعُفَ الطَّالِبُ وَالْمَطْلُوبُ

"సహాయార్థకుడు, సహాయార్థితుడు ఇద్దరూ బలహీనులే."

(సూరయే హజ్: 73)

కానీ దీనికి అతి విరుద్ధమైన యదార్థమేమిటంటే అల్లాహ్ యొక్క గుణవిశేషణాలు అతి సంపూర్ణమైనవి. కావున ఏడు లోకాల క్రింద గల రాయి క్రింది నుండి మొర పెట్టుకునే చిన్న చీమపిలుపు కూడా అల్లాహ్ వినగలడు, మరియు దాని సర్వస్థితుల జ్ఞానం ఆయనకు ఉంటుంది. అంతేకాక కోట్లాది మైళ్ల దూరాన తన స్థానంలోనే ఉండి ఎటువంటి మధ్యవర్తుల, సహకారుల అవసరం లేకుండానే, దీనుల మొరలు విని విమోచన ప్రసాదించగలడు. ఇటువంటి సాటిలేని, అసామాన్య దైవ గుణ విశేషణాలను, శక్తి సామర్థ్యాలను, మానవుల విశేషణాలతో శక్తి సామర్థ్యాలతో సరిపోల్చటం సమ్మతమేనా? అతిహీనమైన ప్రాపంచిక ఉదాహరణలతో పోల్చటం భావ్యమేనా?

ఇక వాస్తవమేమిటంటే అల్లాహ్ గురించి ప్రాపంచిక పోలికలు, ఉదాహరణలు పేర్కొనటం షైతాను వంచనయేగాని మరింకేమీ కాజాలదు. అత్యంత శక్తి సామర్థ్యాల

అధికారాధీనాలకు ప్రభువైన అల్లాహ్ యొక్క మహోన్నత విషయాలను అత స్వల్ప, తాత్కాలిక అధికారాలు గల సామాన్య మానవుల విషయాలతో పోల్చటం, మహా ప్రభువైన అల్లాహ్‌ను మామూలు దాసులైన అధికారులతో పోల్చటం అల్లాహ్ పట్ల అవమానకర దుష్ట ప్రవర్తన కాకపోతే ఇంకేమిటి? ముస్లింలు ఇలా చేయరాదని అల్లాహ్ ఇలా హెచ్చరించెను.

فَلَا تَضْرِبُوا لِلّٰهِ الْاَمْثَالَ اِنَّ اللّٰهَ يَعْلَمُ وَ اَنْتُمْ لَا تَعْلَمُوْنَ

"అల్లాహ్ గురించి ఉదాహరణలు, పోలికలు పేర్కొనవద్దు. అల్లాహ్‌కు సర్వం తెలుసుగానీ మీకు తెలియదు."

(సూరయే నహల్: 74)

కావున వాస్తవమేమిటంటే పారలౌకిక విషయాల్లో మధ్యవర్తులను ఏర్పరచుకోవటం ఇస్లాం బోధనలకూ విరుద్ధమే, మానవ బుద్ధికీ వ్యతిరేకమే,

سُبْحَانَ اللّٰهِ وَ تَعَالٰى عَمَّا يُشْرِكُوْنَ

"అల్లాహ్ అతి పవిత్రుడు మరియు విశ్వాస రహితుల పోలికలకు అతీతుడు".

(సూరయే ఖసస్:68)

## బహుదైవారాధకుల మూడవ ఆధారం- దాని ఖండన

ఇక ఇతర బహు దైవారాధకుల మూఢ నమ్మకం చూడండి! వలీలకు, పుణ్యపురుషులకు అల్లాహ్ వద్ద ఉన్నత స్థానం ఉంటుంది. కాబట్టి, వారి మాటకు విలువ ఉంటుంది, కావున ఆ పుణ్యపురుషులను పూజించి సంతుష్ట పరిస్తే, వారు అల్లాహ్ సమక్షాన తమ అభిమానుల గురించి సిఫారసు చేస్తారట, ఇది ఆ మూర్ఖుల నమ్మకం. ఈ మూఢ నమ్మకాన్ని ఖండిస్తూ అల్లాహ్ ఈ విధంగా పేర్కొనెను: బహు దైవారాధకులు అల్లాహ్‌ను విడిచి, తమకు లాభనష్టాలు కలిగించలేని వాటిని పూజిస్తూ,

﴿ وَ يَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَضُرُّهُمْ وَ لَا يَنْفَعُهُمْ وَ يَقُوْلُوْنَ هٰؤُلَاءِ شُفَعَاؤُنَا عِنْدَ اللّٰهِ ﴾ (١٠:١٨)

"వీరు అల్లాహ్ సమక్షాన మా కొరకు సిఫారసు చేస్తారని మూఢంగా పలుకుతుంటారు."

(సూరయే యూనుస్:18)

పుణ్యపురుషుల్లో గణింపబడే ఒక వ్యక్తి ఖలీల్ బరకాతీ, మూఢ నమ్మకాలను ఖండించడానికి బదులు, సమర్థిస్తూ ఇలా పేర్కొన్నాడు. వలీలు, సజ్జనులు తమ అభిమానుల కొరకు తప్పక సిఫారసు చేస్తారు. వారు మరణించినపుడు, సమాధిలో విచారణ జరుగునపుడు, పునరుత్థాన సమయాన, కర్మ పత్రం లభించు సమయాన, తీర్పుదిన విచారణ జరుగు సమయాన, నరక వారధిని దాటునపుడు, ప్రతిక్షణం వారు తమ అభిమానులను, పూజకులను రక్షిస్తూ ఉంటారు. వారి చేత ఎన్నడూ ఏమరుపాటు జరగదు.

(బరేల్వీ వర్గం: 312)

సిఫారసు గురించి షేఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ పేరుతో అల్లబడిన ఈ కట్టు కథను గమనించండి. దానివల్ల బహు దైవారాధకుల మూఢ నమ్మకం వ్యక్తమవుతుంది. అబ్దుల్ ఖాదిర్ జీలానీ తాత్కాలిక జీవితం నుండి శాశ్వత జీవితంలో అడుగు పెట్టినపుడు జరిగిన సంఘటన స్వప్న రూపంలో తన అభిమానియైన ఒక పూజకునికి ఇలా తెలిపారట: ఆయన సమాధిలో విచారణ కర్తలైన ఇద్దరు దేవదూతలు మున్కిర్, నకీర్ వచ్చి " నీ దేవుడెవరని" ప్రశ్నిస్తే అబ్దుల్ ఖాదిర్ జీలానీ జవాబివ్వటానికి బదులు, వారిని గద్దిస్తూ ఇస్లాం బోధన ప్రకారం మొదట సలాము చేసి కరచాలనం చేయాలని పలికారట. అపుడు దేవదూతలు సిగ్గుపడి కరచాలనం చేయగా, అబ్దుల్ ఖాదిర్ జీలానీ వారి చేతులు గట్టిగా పట్టుకుని ఇలా చెప్పారట: అల్లాహ్ తన దాసుడైన ఆదంను సృష్టించ సంకల్పించినపుడు మీరు, అల్లాహ్ జ్ఞానం కంటే ఎక్కువ జ్ఞానం ఉందని భావిస్తూ మానవుడు భూమి పై సంక్షోభం జరిపి, రక్తపాతం చేయునని తప్పుడు మాటలు యెందుకు పలికారు? ఇక మీరు జవాబిస్తే గాని విడవను. ఈ అకస్మాత్తు సంఘటన వల్ల దేవదూతలు బిత్తరపోయి, పరస్పరం ఒకరి నొకరు చూసుకుంటూ, చేతులు విడిపించుకునే ప్రయత్నం చేశారు గానీ, అతి బలవంతుడైన శక్తివంతుడైన ఆ మహా వ్యక్తి యెదుట దైవ దూతల శక్తి యెంత? ఇక నిస్సహాయులైన దేవదూతలు ఆయన యెదుట వేడుకుంటూ ఓ ప్రభువా! ఈ మాట దేవదూతలు అందరూ కలిసి పలికారు కాబట్టి మమ్ములను విడిచి పెడితే వాళ్లను అడిగి వస్తాం అన్నారట! అప్పుడు అబ్దుల్ ఖాదిర్ జీలానీ ఒక దేవదూతను విడిచి పెట్టి, వేరే అతన్ని, అలాగే నిర్బంధించి ఉంచారట!

బంధ విముక్తుడైన దేవదూత ఇతర దేవదూతల వద్దకు వెళ్లి తనకు జరిగిన పరాభవం వినిపించగా వారందరూ నిరుత్తరులై ఊరుకున్నారు. అపుడు స్వయంగా అల్లాహ్ జోక్యం చేసుకుని ఇలా ఆజ్ఞాపించెను: మీరందరూ నోరు జారి పొరపాటు చేశారు కాబట్టి, నా ప్రియ నేస్తం సమక్షానికి వెళ్లి మీరు చేసిన పాపానికి నేరానికి క్షమాపణ వేడుకోండి. ఆయన క్షమించనంతవరకు మీకు మోక్షం లభింపజాలదు. అప్పుడు దేవదూతలు షేఖ్ జీలానీ సమక్షంలో హాజరై క్షమాపణ వేడుకున్నారట. అంతేకాక అల్లాహ్ కూడా వారి కొరకు సిఫారసు చేసెనట, అప్పుడు మహా విమోచన కర్తయైన జీలానీ ఇలా పలికెనట. ఓ మహా ప్రభువా! నీ దయ ద్వారా నా అభిమానులనందరినీ దేవదూతల ప్రశ్నా విచారణల బారి నుండి రక్షించి విముక్తి ప్రసాదించుము, నీవు అలా చేస్తేనే, నేను నీ దూతలకు బంధవిముక్తి ప్రసాదిస్తాను. అప్పుడు, అల్లాహ్ ఆ నిబంధనకు తలవంచి ఇలా పలికెనట. ఓ నా ప్రియ నేస్తమా! నీ కోరిక నెర వేరుస్తాను కానీ నా దూతలను విడిచి పెట్టు! అప్పుడు విజేతయైన షేక్ జీలానీ దయతలచి విడిచి పెట్టగా దైవదూతలు బంధ విముక్తులై తమ నివాసానికి వెడలి పోయారట.

(తోహ్ ఫతుల్ మజాలిస్, రియాజ్ అహ్మద్ గౌమర్, పేజీలు: 8,9,10,11)

పైన పేర్కొన్న మూఢ నమ్మకాలు కలిగిన కట్టు కథను గమనించండి.

సత్పురుషులకు సర్వాధికారాలుంటాయని, విముక్తి కోసం వారి సిఫారసు, మధ్యవర్తిత్వం తప్పని సరియని తెలపడానికి, కుట్ర రూపంలో ఆ కట్టు కథ అల్లబడింది. అలాగే సజ్జనులు ఎప్పుడైనా సరే, ఎవరి కోసమైనా సరే సిఫారసు చేసి, క్షమింపజేయగలరని, అల్లాహ్ వారి మాటను దాల్చలేడని, వలీల ఆజ్ఞ యెదుట అల్లాహ్ అశక్తుడని తెలపడానికే పై విధమైన మూర్ఖ, మూఢ, విశ్వాస రహిత కట్టు కథలు అల్లబడినవి.

కానీ వాటికి విరుద్ధంగా, దివ్య ఖుర్ఆన్ బోధనలను గమనిస్తే అసలు వాస్తవం స్పష్టమవుతుంది. సిఫారసు గురించి పేర్కొనబడిన ఈ క్రింది వాక్యాలను గమనించండి.

١ – مَنْ ذَالَّذِىْ يَشْفَعُ عِنْدَهُ إِلاَّ بِإِذْنِهِ (٢:٢٥٥)

"అల్లాహ్ సమక్షాన, అల్లాహ్ అనుమతి లేకుండా సిఫారసు చేసే ధైర్యం ఎవరికుంది?"

(సూరయే బఖరా:255)

٢– وَ لاَ يَشْفَعُوْنَ إِلاَّ لِمَنِ ارْتَضٰى (٢١:٢٨)

"అల్లాహ్ ఎవరి కొరకు సిఫారసు చేసే అనుమతి ప్రసాదించునో, వారి కొరకే సిఫారసు చేయువారు చేయగలరు."

(సూరయే అంబియా: 28)

٣– قُلْ لِلّٰهِ الشَّفَاعَةُ جَمِيْعًا (٣٩:٤٤)

"సిఫారసు యొక్క సర్వ హక్కులు అల్లాహ్ ఆధీనంలోనే ఉన్నాయి."

(సూరయే జుమర్:44)

కావున అల్లాహ్ సమక్షాన చేయబడే సిఫారసు కొరకు ఈక్రింది నిబంధనలున్నాయని పై వాక్యాల ద్వారా స్పష్టమవుతుంది.

1. అల్లాహ్ ఎవరికి అనుమతి నిచ్చునో అతడే సిఫారసు చేయగలడు.
2. అల్లాహ్ ఏ వ్యక్తి కొరకు సిఫారసు చేసే అనుమతినిచ్చునో అతని కొరకే సిఫారసు చేయవచ్చు.
3. సిఫారసు చేసే అనుమతి ఇవ్వకపోవటం, సిఫారసును అంగీకరించటం, త్రోసిపుచ్చటం, మొదలగునవన్నీ అల్లాహ్ ఆధీనంలో ఉంటాయి.

దివ్య ఖుర్ఆన్‌లో పేర్కొనబడిన పై షరతుల ఆధారంగా దైవప్రవక్తలు, పుణ్యపురుషులు, సజ్జనులు ఏ విధంగా అల్లాహ్ సమక్షాన అనుమతి తీసుకుని సిఫారసు చేస్తారో తెలుసుకోవడానికి ఈ క్రింద పేర్కొనబడే ప్రవక్త ప్రవచనాన్ని గమనించండి. ప్రళయ దినాన ప్రజలు దైవ ప్రవక్త ఆదం, దైవప్రవక్త నూహ్, దైవప్రవక్త ఇబ్రాహీం, దైవప్రవక్త మూసా, దైవప్రవక్త ఈసా, మొదలగు వారి వద్దకు వెళ్ళి తమ కొరకు అల్లాహ్ సమక్షాన సిఫారసు చేయమని కోరుకుంటారు కానీ, ఆ ప్రవక్తలు తాము సిఫారసు

చేయలేమని పలుకుతారు. అపుడు ప్రజలు దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు వచ్చి తమ కొరకు సిఫారసు చేయమని కోరుకుంటారు. అప్పుడు దైవ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అల్లాహ్ సమక్షాన హాజరై, సిఫారసు కొరకు అనుమతి కోరి, అల్లాహ్ అనుమతి ప్రసాదించగా అల్లాహ్ యెదుట సాష్టాంగ పడుతారు. అప్పుడు అల్లాహ్ ఈ విధంగా పలుకును. ఓ ముహమ్మద్! పైకి లెమ్ము! సిఫారసు చేయుము! తమరి సిఫారసు ఆమోదింపబడును. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ లేచి నిలబడి మొట్టమొదట అల్లాహ్‌ను స్తుతిస్తారు. ఆ తరువాత అల్లాహ్ అనుమతి ప్రకారం, నియమిత షరతుల మేరకు సిఫారసు చేస్తారు.

(బుఖారీ, ముస్లిం)

దివ్య ఖుర్‌ఆన్ మరియు పవిత్ర హదీసుల్లో సిఫారసు గురించి తెలుపబడిన నిబంధనలు షరతుల గురించి మరింకా నమ్మకం కుదరాలంటే దివ్య ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడిన దైవ ప్రవక్తల వృత్తాంతాలను గమనించండి. ఉదాహరణకు దైవప్రవక్త నూహ్‌గారి వృత్తాంతం తెలుసుకుందాం.

దైవ ప్రవక్త నూహ్ తన జీవితాంతం సుమారు తొమ్మిది వందల యాభై సంవత్సరాల వరకు, దైవ సందేశ బోధనా ప్రచారాలు చేస్తూ దైవ సందేశ విధి నెరవేర్చారు. కానీ ఆయన జాతి వారు అల్లాహ్ సందేశాన్ని తిరస్కరించి విగ్రహారాధనలో మునిగి ఉన్నందున అల్లాహ్ వారందరినీ శిక్షింప సంకల్పించెను. ఒక భయంకర తుఫాను ద్వారా పాపాత్ములందరినీ నీట ముంచి, నాశనం చేసి, శిక్షించి, సజ్జనులను రక్షించెను. కానీ ఆ భయంకర శిక్షకు గురైన వారిలో ప్రవక్త నూహ్ యొక్క కుమారుడైన 'యాం' కూడా ఉన్నాడు. ఎందుకంటే అతడు తండ్రి మాట పెడ చెవిన పెట్టి దుర్మార్గులతోనే కలసి ఉన్నాడు. ఈ విధంగా కన్న కొడుకు భయంకర శిక్షకు గురి కావటం చూసి ఆ వృద్ధ తండ్రి గుండె పిండినట్లైంది. ఆయన దు:ఖం పట్టలేక అల్లాహ్ సమక్షాన ఈ విధంగా సిఫారసు చేశారు.

إِنَّ ابْنِي مِنْ أَهْلِي وَإِنَّ وَعْدَكَ الْحَقُّ وَأَنْتَ أَحْكَمُ الْحَاكِمِينَ ۝

"ఓ అల్లాహ్! నా కొడుకు నా కుటుంబ వ్యక్తియేకదా! నీ వాగ్దానం సత్యపూరితం, అంతేకాక నీవు న్యాయ తీర్పునిచ్చు అతి గొప్ప వాడవు."

(సూరయే హూద్:45)

అప్పుడు దైవ సమక్షం నుండి ఈ జవాబు వచ్చింది.

فَلَا تَسْأَلْنِ مَا لَيْسَ لَكَ بِهِ عِلْمٌ إِنِّي أَعِظُكَ أَنْ تَكُونَ مِنَ الْجَاهِلِينَ

"ఓ నూహ్! తమకు తెలియని విషయాల్లో జోక్యం కలిగించుకుని, నన్ను ప్రశ్నించవద్దు, తమరు అజ్ఞానుల వలె ప్రవర్తించ వద్దు."

(సూరయే హూద్: 46)

అల్లాహ్ తరపు నుండి వచ్చిన ఈ హెచ్చరిక విని దైవప్రవక్త నూహ్ తన కుమారుని దు:ఖ విషయం మరచిపోయి ఇక తన స్వీయ క్షమాపణ విచారంలో మునిగి ఈ విధంగా విన్నవించుకున్నారు. "ఓ అల్లాహ్! ఓ నా ప్రభువా! నాకు తెలియని విషయాల్లో జోక్యం కలిగించుకోకుండా, అనవసర ప్రశ్నలు వేయకుండా ఉండుటకై నన్ను రక్షించి శరణు ప్రసాదించుము."

وَ إِلاَّ تَغْفِرْلِيْ وَ تَرْحَمْنِيْ أَكُـنْ مِّنَ الْخَاسِـرِيْنَ (١١:٤٧)

"ఓ అల్లాహ్! నీవు నన్ను క్షమించి, కరుణించకపోతే నాకు సర్వ నాశనం తప్పదు." (సూరయే హూద్:47)

ఈ విధంగా ఒక మహాప్రవక్త తన కుమారుని కొరకు చేసిన సిఫారసు అల్లాహ్ సమక్షాన త్రోసి పుచ్చబడింది. అంతేకాక ఆ ప్రవక్త కుమారుడు తన విగ్రహారాధన వల్ల దైవ శిక్షకు గురయ్యాడు.

ఇక ఇన్ని స్పష్ట బోధనలు తెలిసిన తర్వాత కూడా ఎవరైనా వ్యక్తి పీర్ల పేర, వలీల పేర మ్రొక్కుబడులు చేస్తూ, వారు తనకు విముక్తి ప్రసాదిస్తారని నమ్మటం వట్టి మూఢ మూర్ఖతనమేగాని, మరింకేమీ కాదు.

## బహు దైవారాధనకు కారణాలు

దుర్మార్గుడైన ఇబ్లీస్ రేయింబవళ్లు, వివిధ రీతుల ద్వారా, అపవిత్ర వృక్షమైన బహు దైవారాధనకు ప్రగతి నివ్వడానికై కృషి చేయటంలో నిమగ్నమై ఉన్నాడు. అంతేకాక అనేక మంది కపట వలీలు, మేక వన్నె పులులైన విద్యావేత్తలు గోముఖ వ్యాఘ్రాలైన రాజకీయ నాయకులు, తేనె పూసిన కత్తులైన మౌల్వీలు, మొదలగు వారు ఇబ్లీసు నెరవేర్చే దుష్టకార్యాలు మరియు భ్రష్టకరచర్యల్లో పాలుపంచుకుంటూ దైవశత్రువైన ఇబ్లీసుకు సహకారం అందిస్తున్నారు. కావున బహు దైవారాధన యొక్క అన్ని కారణాలను లెక్కించటం అంత సులభం కాదు. మా అభిప్రాయం ప్రకారం ఈ లోకంలో అతి వేగంగా వ్యాపిస్తున్న బహు దైవారాధనకు ముఖ్య కారణాలు ఇవి: 1. అజ్ఞానం 2. భ్రష్టకర పాఠశాలలు 3. సూఫీల మతం 4. దైవ లీనం, దైవావతారం; మొదలగు భ్రష్ట విశ్వాసాలు 5. అతి ప్రాచీనమైన హిందూమతం 6. పరిపాలక వర్గం.

ఇక పైన పేర్కొన్న కారణాల గురించి విడివిడిగా వివరంగా తెలుసుకుందాం:

1. అజ్ఞానం: దివ్య ఖుర్ఆన్ మరియు పవిత్ర హదీసుల సత్య బోధనలు తెలుసుకోకుండా, అజ్ఞానాంధకారాల్లో పడి ఉండటమే బహు దైవారాధన వ్యాప్తికి అతిపెద్ద కారణం. ఈ అజ్ఞానం వల్లనే మానవుడు తాత ముత్తాతల రీతులను, దురాచారాలను అంధంగా అనుకరిస్తూ వాటికి కట్టుబడి ఉంటాడు. ఈ అజ్ఞానం వల్లనే మానవుడు విశ్వాస బలహీనతకు గురవుతాడు. ఈ అజ్ఞానం వల్లనే మానవుడు పుణ్య పురుషుల అభిమానంలో హద్దు మీరి, వారికి దైవత్వం అంట గట్టి వారిని పూజింప నారంభిస్తాడు.

కొన్ని ఉదాహరణలు: అ- లాహోర్‌లో ధనిరాం రోడ్డు మీద ఎత్తైన ప్రదేశంలో నిలబడి ప్రజలు బాణాలు విసిరేవారు. దానివల్ల ఆ సమీపాన గల మందుల దుకాణానికి చాలా నష్టం కలుగు తున్నందున, బాగా ఆలోచించి ఒక తంత్రం పన్నాడు. అదేమిటంటే తన దుకాణం కోసం కట్టిన విసర్జన శాలపై షా అజీజుల్లాహ్ అను కల్పిత వ్యక్తి పేరుతో ఒక దర్గా తయారు చేశాడు. ఇదంతా రాత్రి అంధకారంలో జరిగింది. ఇక ఉదయం కాగానే ఆ బూటకపు దర్గా వద్ద వేలాది ప్రజలు గుమిగూడి దర్శనం చేసుకుని పూజింప నారంభించారు. నేడు కూడా ఆ బూటకపు దర్గా యొక్క ఆరాధన జరుగుతుంది.

ఆ. హకీం ఫైజ్ ఆలం సిద్దీఖీ తన పుస్తకమైన ముస్లింల వర్గ విభేదాల దుష్ఫలితాలలో దైవ ప్రమాణం చేస్తూ ఇలా వ్రాశారు. నేను అల్లాహ్ పేర ప్రమాణం చేస్తూ ఈ సంఘటన జరిగిందని వ్రాస్తున్నాను. ఒక రోజు నావద్దకు పీర్లను అతిగా అభిమానించి ఆరాధించే ఒక బంధువు వచ్చాడు. నేను మాటల మధ్యలో ఇలా అన్నాను. నీవు అభిమానించే పీరు వ్యభిచారం చేస్తుండగా తాము తమ కళ్లతో చూశామని నలుగురు వివేక వంతులైన, తెలివి, జ్ఞానం గల, పెద్ద మనుషులైన ముస్లింలు సాక్ష్యమిస్తే, ఇక నీవు ఆ పీరు గురించి ఏమంటావు? అతనిలా జవాబిచ్చాడు. ఇదేమీ గొప్ప రహస్యం కాదు, ఇది పీర్లకు ఫకీర్లకు మామూలే! అంతేకాక మరొక పీరు సారాయి త్రాగుతూ, మత్తు పానీయాల్లో మునిగి తేలుతూ ఎల్లప్పుడు నిషాలోనే ఉంటాడని చెబితే; బాబు! ఆ విషయాలు నాకర్థం కావు, వాళ్లు పీర్లు, పుణ్య పురుషులు, అంతే నాకు తెలుసు అని చెప్పి తప్పించుకున్నాడు.

ఇ. గుజ్రాన్ వాలా జిల్లాలోని కోట్లీ గ్రామంలో గల ఒక పీరు గురించిన ప్రత్యక్ష సాక్ష్యం గమనించండి- ఉదయం ఎనిమిది గంటలకు పీరు ప్రత్యక్షమయ్యాడు. ఆయనకు ఇటు నిటు అభిమానులు, ఆరాధకులైన స్త్రీ పురుషులు గుమిగూడారు. ఒకడు తలవంచుకుని, మరొకడు చేతులు కట్టుకుని, ఇంకొకడు పీరు కాళ్లు పిసుకుతూ, మరి కొందరు వెనుకనే నడుస్తూ అభిమానం ప్రదర్శించ సాగారు. ఆ పీరు శరీరంపై ఒక్క చిన్న గోచీ తప్ప వేరే ఇంకేమీ లేదు. కానీ నడుస్తూ నడుస్తూ ఆ పీరు మనసులో ఏమొచ్చిందో తెలియదు కానీ, ఆ చిన్న గోచీ కూడా పీక్కుని తన భుజాలపై వేసుకుని నడవసాగాడు. ఈ లజాహీనమైన దృశ్యం చూసి తోడు నడుస్తున్న స్త్రీలు సిగ్గుతో తల వంచుకున్నారు.కానీ అభిమానం అడ్డురావటం వల్ల హద్దుమీరిన లజ్జాహీనతను సహించారు.

(దావా పత్రిక: మార్చి, 1992, పేజీ:4)

ఇక ఇవి కొన్ని మామూలు విషయాలు మాత్రమే! ఈ బహిరంగ రహస్యాలు తెలిసిన వారికి ఇంత కంటే ఎక్కువ యదార్థాలు తెలుసు. ఈ విధంగా బుద్ధీ జ్ఞానాలను హతం చేసి, ఆలోచనా శక్తిని అంతం చేసుకుని, నీతిని, నాగరికతను పారద్రోలి, ఆత్మాభిమానాన్ని మర్యాద గౌరవాన్ని మట్టిలో కలిపి, విశ్వాసాన్ని బలి చేయటం, మొదలగునవన్నీ అజ్ఞానం వల్ల కాకపోతే మరింకెందువల్ల జరుగుతున్నాయి?

2. భ్రష్టకర పాఠశాలలు: ఏదైనా దేశం లేక జాతి యొక్క విశ్వాస దృక్పథాలను

సరి చేయటం లేక పాడు చేయటంలో పాఠశాలలు, విద్యాలయాలు కీలక పాత్ర వహిస్తాయి. కానీ దురదృష్టవశాత్తు మన పాఠశాలల్లో ఇస్లాం ధర్మ మూల బోధనయైన ఏక దైవారాధన గురించి యేమాత్రమూ బోధింపబడటంలేదు. ఇస్లాంధర్మం పేర స్థాపింపబడిన, ఉర్దూ జాతీయ భాషగా గల దేశాల్లో పాఠ్య పుస్తకాల్లో అలీ, ఫాతిమా, దాతా గంజ్ బఖష్, బాబా ఫరీద్ గంజ్ షకర్, సఖీ సర్వర్, సుల్తాన్ బాహూ, పీర్‌బాబా, బహావుద్దీన్ మొదలగు పీర్ల బాబాల కట్టుకథలు చేర్చబడి విద్యార్థులకు సమాధి యారాధన నేర్పబడుచున్నది. అలాగే ఫాతిమా గురించి వ్రాస్తూ పవిత్ర మదీనా నగరంలోని స్మశానంలో సమాధుల గోపురాలున్నాయని బూటకం వ్రాయబడింది. కానీ యదార్థమేమిటంటే పవిత్ర మదీన నగరంలోని స్మశానంలో గల సజ్జనుల సమాధులపై గోరీలు గోపురాలు కట్టటం మాట అటుంచి ఒక చిన్న ఇటుక ముక్క కూడా ఆ సమాధులపై ఉంచబడలేదు. కానీ పాఠ్య పుస్తకాల్లో మోసపూరిత ధోరణిలో గోరీలు, గోపురాల అనవసరపు ప్రస్తావన తెచ్చి విద్యార్థుల తేట మనసులు పాడు చేయబడుచున్నవి. ఈ విధంగా దుష్ట పన్నాగాల ద్వారా ఈ క్రింది మూఢ విషయాలు బోధింపబడుతున్నాయి.

అ. పుణ్యపురుషుల సమాధులపై గోరీలు, గోపురాలు నిర్మించి, వాటి వద్ద ఉత్సవాలు తీర్థాలు జరిపి, వాటిని సందర్శించటం పుణ్యకార్యం.

ఆ. సమాధి జాతర్లలో డప్పులు, మద్దెలు వాయించటం, పూలు అర్పించుకోవటం, ఫాతిహా చదవటం, సమాధివాసుల పేర రంగు రంగుల జెండాలు తయారుచేసి, వాటిని ఊరేగించటం పుణ్య పురుషుల గౌరవానికి నిదర్శనం.

ఇ. సమాధుల వద్దకు, స్మశానాల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేస్తే, అవి తప్పక ఆలకించ బడతాయి.

ఈ. మరణించిన పుణ్య పురుషుల సమాధుల వద్ద హాజరైతే, ఆ సమాధివాసులు శుభ భాగ్యాలు ప్రసాదిస్తారు.

ఈ పై పేర్కొన్నటువంటి దుష్ట నమ్మకాలు ప్రబలటం వల్లనే ముఖ్య పదవులపై ఆసీనమైన నాయకులు ఇస్లాం యొక్క మూల బోధనయైన ఏక దైవారాధనను స్మరించడానికి బదులు బహు దైవారాధన, విగ్రహారాధన, సమాధియారాధన మొదలగు దురాచారాలను వ్యాపింప జేయటంలో నిమగ్నమై ఉన్నారు.

ఇక ఇస్లాం పేరుతో స్థాపించబడిన పాకిస్తాన్‌లో గల దుష్ట, మూఢ నమ్మకాలను గమనించండి:

అ-మాజీ అధ్యక్షుడైన అయ్యూబ్ ఖాన్ బాబా లాల్‌షా అనునొక నగ్న పీరును ఆరాధించేవాడు. ఆ బాబా మర్రీ గామం యొక్క అడవుల్లో నివసిస్తూ తన భక్తులను తిడుతూ, రాళ్లతో కొడుతుండేవాడు. అంతేకాక అనేక మంది రాజకీయ, సైనిక నాయకులు కూడా ఆయనకు భక్తులుగా ఉండేవారు.

(జాతీయ మ్యాగజిన్, 28-2-1992)

ఆ- మన సమాజంలో న్యాయమూర్తికి గల గౌరవ స్థానం అందరికీ తెలుసు. అటువంటి వ్యక్తియైన జస్టిస్ ముహమ్మద్ ఇలియాస్ గుజరాత్‌లోని ఒక బాబా అయిన

సయ్యద్ కబీరుద్దీన్ గురించి వ్రాసిన దుష్ట విశ్వాస పూరిత విషయాలను గమనించండి. బాబా గారి సమాధి గోరీ నగరం మధ్యలో ఉంది. పూర్తి ఆసియా ఖండంలో అంత పెద్ద మహాత్ముడు లేడు. అనేక మంది భక్తులు తమ బిడ్డలను ఆ బాబా ఆస్థానానికి అంకితం చేస్తుంటారు. అదెలాగంటే ఎవరికైనా సంతానం లేకపోతే ఆయన గోరీ వద్దకు వెళ్లి ప్రార్థించి తన మొదటి బిడ్డను ఆయన పేర అంకితం చేస్తానని మొక్కుకుంటారు. ఇక మొదటి బిడ్డ పుట్టిన తర్వాత అతనికి 'బాబా గారి ఎలుక' అని పేరు పెట్టి, ఆ బాబా ఆస్థానానికి అర్పిస్తారు. ఆ సమాధికి చెందిన పూజారులు, సేవకులు ఆ పిల్లల సంరక్షణా కార్యాలు నెరవేరుస్తారు. ఆ తర్వాత పుట్టిన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. కానీ ఎవరైనా వ్యక్తి తన మొదటి బిడ్డను అర్పించకపోతే అతని పిల్లలందరూ అనారోగ్యంగా ఉంటారు. (నవాయే వఖ్త్: 26-3-1991) కానీ ఇదంతా మూఢ విశ్వాసం మరియు ఇస్లాంకు విరుద్ధం.

ఇ- జస్టిస్ ఉస్మాన్ అలీషా ఒక పెద్ద పదవిపై ఆసీనుడై కూడా ఇలా అజ్ఞానంగా పలికాడు. మా తాత కూడా ఒక పెద్ద పీరే, ఆయన గురించి ప్రసిద్ధి చెందినదేమిటంటే ఆయన ప్రాంతంలో ఎప్పుడైనా వర్షాలు కురియక అనావృష్టి ఏర్పడితే ప్రజలు ఆ మత్తిల్లిన పీరును పట్టుకుని వెళ్లి సముద్రంలో పారవేస్తే వర్షం కురిసేది. ఆయనను సముద్రంలో వేయగానే వర్షం ప్రారంభమయ్యేది. ఇప్పటికి కూడా ప్రజలు కుండలతో నీళ్లు తీసుకు వెళ్లి ఆయన సమాధిపై కుమ్మరిస్తూ ఉంటారు.

(ఉర్దూ డైజెస్ట్ సెప్టెంబర్:1991)

ఈ- ముజద్దిద్ అల్ఫ్ సానీ యొక్క సమాధి వద్ద జరిగే తీర్థంలో పాల్గొన్న ఒక నామమాత్రపు ముస్లిం నాయకుడు ఇలా మూఢంగా ఉపన్యసించాడు. మేము ముజద్దిద్ అల్ఫ్‌సానీ యొక్క భక్తులం. ఆయన సమాధి మా కొరకు పవిత్ర కాబా గృహానికి సమానం ( నవాయే వఖ్త్: 11-11-1991)

ఇక ఈ విధంగా పై నుండి క్రింది వరకు, ఉన్నత విద్యనభ్యసించి, ప్రమాణ పత్రాలు సంపాదించి, సత్య విశ్వాసానికి దూరమై, దురాచారాలకు, మూఢ నమ్మకాలకు గురికావటానికి ఒక పెద్ద కారణం మన పాఠశాలలే. వాటియందు ఏకదైవారాధనకు బదులు సమాధి ఆరాధన, పీర్ల ఆరాధన బోధింపబడుతుంది. ప్రజల మనసుల్లో ప్రకాశానికి బదులు అంధకారం నింపబడుతుంది.

ఈ విషయాలను దృష్టియందుంచుకుని, మార్గ భ్రష్ట పాఠశాలల గురించి ఇస్లామీయ విద్వాన్ ఇఖ్బాల్ ఈ అభిప్రాయం వ్యక్త పర్చారు. ఓ విద్యార్థీ! పాఠశాల పెద్దలు నీ నోరు మూసి గొంతు పిసుకుతుంటే నీవు ఇస్లాం సందేశాన్ని ఎలా ప్రకటించగలవు?

పైన పేర్కొన్న యదార్థాల ద్వారా స్పష్టమయ్యే దేమిటంటే సమాధి యారాధన, పీర్ల ఆరాధన మొదలగు పాప కార్యాలకు వారిలో అజ్ఞానులే కాక, ఉన్నత విద్య నభ్యసించి, ఉన్నత పదవులు వెలగ బెట్టే విద్యావంతులు కూడా ఉన్నారు. కావున ఆ దురాచారాలకు అజ్ఞానమేకాక, తప్పుడు పాఠశాలలు కూడా ఒక ముఖ్య కారణమే.

## 3. సూఫీ మతస్థుల భ్రష్ట ప్రచారం

సూఫీ మతం ఇస్లాం పేరుతో ఇస్లాంకు విరుద్ధంగా లేచిన ఒక భ్రష్ట మతం. ఈ మతస్థులు తమ మఠాలను ఆధారంగా జేసుకొని ఇస్లాం ధర్మ విశ్వాసాలకు, ఆరాధనలకు, సదాచారాలకు వ్యతిరేకంగా దుష్ట పోరాటంలో నిమగ్నమై ఉన్నారు. ఈ సూఫీల మఠాలు, సమాధులు, దర్బారులు, పీర్ల దివాణాలు మొదలగు వాటి వల్ల ఇస్లాం ధర్మానికి కలుగుతున్నంత అవమానం, నష్టం ముస్లిమేతరుల మందిరాలు, చర్చీలు, గురుద్వారాల వల్ల కూడా కలగటం లేదు. సజ్జనుల సమాధులపై గోపురాలు నిర్మించటం, వాటికి అలంకరణ, సింగారింపులు చేయటం, వాటివద్ద దీపాలు వెలిగించటం, పూలదండలు వేయటం, వాటిని కడగటం, వాటి వద్ద పూజారి వేషం ధరించి కూర్చోవటం, వాటి పేర మొక్కుబడులు చేయటం, వాటి వద్ద అన్న పానీయాలు పంచి పెట్టటం, పశువులను బలిచేయటం, సాష్టాంగాలు చేయటం, వాటి యెదుట తల వంచుకుని నిలబడటం, వాటిని ప్రార్థించటం, వాటి పేర తల వెంట్రుకలు పెంచటం, దారాలు వేలాడ గట్టటం, వాటి పేరెత్తి నినాదాలు చేయటం, కష్ట బాధల్లో వాటిని పిలవటం, సమాధులకు ప్రదక్షణలు చేయటం, అక్కడ పశు బలి చేసి వెంట్రుకలు తీయించటం, సమాధి గోడలను చుంబించటం, అక్కడి మట్టివల్ల స్వస్థత లభిస్తుందని నమ్మటం సమాధి వరకు చెప్పులు లేకుండా నడుస్తూ, మరల వాటికి వీపు చూపకుండా వెనుకకు తిరిగి రావటం, మొదలగు పాప కార్యాలన్నీ ప్రతి సమాధి వద్ద జరుగుతున్నాయి. అంతేకాక ప్రజలను మోసగించి డబ్బు గుంజటానికై ప్రతి సమాధి కొరకు యేదైనా ఒక బూటకపు ప్రత్యేక అద్భుత శక్తి అంటగట్ట బడింది. ఉదాహరణకు కొన్ని సూఫీ మఠాల వద్ద స్వర్గ ద్వారాల పేర బూటకపు తలుపులు నిర్మించి మోసం జరుగుతుంది. అక్కడ మకాము వేసే ముజావిర్లు గద్దియ వారసులు, సజ్జాదా నషీనులు మొదలగు దొంగ వెధవలు, ప్రజలను మూర్ఖులుగా జేసి, డబ్బులతో జేబులు నింపుకుని స్వర్గ ప్రవేశ అనుమతి పత్రాలు పంచి పెడుతూ బూటకం ఆడుతుంటారు. ఈ బూటకానికి మోసపోయి చిన్న ఉద్యోగి నుండి పెద్ద పెద్ద ఉన్నత అధికారుల వరకు, వివిధ వ్యక్తులు ఆ మఠాల వద్దకు వెళ్ళి, తమ సొమ్ములు వృధా చేసి బూటకపు పత్రాలు ఖరీదు చేస్తుంటారు. కొన్ని మఠాల వద్ద హజ్ యాత్ర వలెనే ఆరాధనలు చేయబడుతాయి. సమాధుల ప్రదక్షణ,పశు బలి, వెంట్రుకలు తీయించటం మొదలగు కార్యాలు చేయబడుతుంటాయి. అక్కడ పవిత్ర జం జం జలం పేరుతో మోసపు జలం తయారు చేయబడి పంచబడుతుంది. కొన్ని మఠాల వద్ద శిశువుల, పసి పిల్లల బలి జరుగుతుంది. మరి కొన్ని మఠాల్లో సేవ చేయటం కోసం కన్యలు, యువతులు అంకితం చేయ బడుతుంటారు. అంతేకాక అనేక మఠాల్లో సంతానం కలగని స్త్రీలు వచ్చి నవరాత్రులు గడపుతుంటారు. అనగా సంతానం లేని స్త్రీలు మఠాలకు వెళ్ళి, సమాధుల పేర మొక్కుబడులు చేస్తూ, అక్కడి పూజారుల సేవ చేస్తూ ఆ మఠాల్లో తొమ్మిది రాత్రులు

గడుపుతుంటారు. అంతేకాక ఈ విధంగా చేస్తే ఆ సమాధివాసి తమకు సంతానం ప్రసాదించునని కూడా భావిస్తుంటారు. మరింత ఆశ్చర్యకర విషయమేమిటంటే ఈ మఠాల్లో గంజాయి. హిరాయిన్, చరసు, సారాయి మొదలగు మత్తు పదార్థాల వ్యాపారం జోరుగా సాగుతుంది. ఇంకా ఆశ్చర్యకర విషయమేమిటంటే అనేక మఠాలు జారత్వానికి, వ్యభిచారానికి, కామాతురానికి, కేంద్రాలుగా ప్రసిద్ధి చెందాయి. ఈ విధంగా సమాధుల వద్ద, మఠాల్లో జరిగే పాపకార్యాలు లోక విదితమే. ఉదాహరణకు ఖబరే అను దిన పత్రికలో 15-10-1992 తేదీన ప్రచురితమైన వార్త. భావల్‌పూర్ జిల్లాలో గల ఖాజా ముహకముద్దీన్ మీరాయూ సమాధి వద్ద జరిగే వార్షిక ఉరుసును చూడటానికి వచ్చిన భావల్‌పూర్ విశ్వవిద్యాలయానికి చెందిన ఇద్దరు విద్యార్థినులను బలాత్కారంగా ఎత్తుకుని పోయి మానభంగం చేసి పట్టుబడింది ఎవరోకాదు. స్వయంగా ఆ సమాధి పూజారి యొక్క కొడుకులే. అంతేకాక స్వయంగా ఆ పూజారి కూడా మత్తు పదార్థాల దొంగ వ్యాపారం చేస్తూ పట్టుబడ్డాడు. మరొక ఆశ్చర్యకర విషయమేమిటంటే ఈ మఠాలు, సమాధిస్థానాలు ఇవన్నీ నేరస్థులకు, హంతకులకు అతి భద్రమైన రక్షణాలయాలుగా పని చేస్తున్నాయి. ఈ మఠాల గద్దియ వారసులు, ముజావిర్లు, సమాధి పూజారుల గదుల్లో జరిగే సిగ్గు మాలిన కార్యాల గాథలు వింటే ఒల్లు జలధరిస్తుంది. అంతేకాక ఈ సూఫీల మఠాల మరియు సమాధి స్థానాల వద్ద జరిగే వార్షిక ఉరుసుల్లో స్త్రీ పురుషుల బహిరంగ సమ్మేళనం, కామాన్ని రగిలించే, బహు దైవారాధన గురించి ప్రోత్సహించే పాటలు, గానాలు, డప్పులు, వాయిద్యాలు, జోకుల రూపం దాల్చిన యువతీ యువకుల గంతులు, దుముకులు, నగ్న, అర్థ నగ్న స్త్రీల నాట్యాలు, ఆటకత్తెల నృత్యాలు మొదలగు సిగ్గు మాలిన దుష్కార్యాలన్నీ కానవస్తాయి. సూఫీ మతంలో గల ఈ భోగ పరాయణం, స్త్రీ లోలత్వం, పోకిరితనం మొదలగు దురలవాట్ల ప్రచారం కొరకే ప్రతి వీధిలో, ప్రతివాడలో, ప్రతి గ్రామంలో, ప్రతి నగరంలో క్రొత్త క్రొత్త సమాధి స్థానాలు నిర్మించ బడుతున్నాయి. (గమనిక: ఖవ్వాలీలు- అనగా ధర్మం, మతం పేరు పెట్టి పాడబడే పాటలు, కొందరు మూర్ఖుల భ్రష్టుల అభిప్రాయమేమిటంటే ఈ ఖవ్వాలీల ద్వారా ఇస్లాం ధర్మం యొక్క ప్రచారం అతి సులభంగా, వేగంగా జరుగుతుందట. కానీ యదార్థం దీనికి పూర్తిగా భిన్నం, మరియు వ్యతిరేకం. మొట్ట మొదటి విషయ మేమిటంటే ఆ విధానం ఇస్లాం ధర్మానికి విరుద్ధం. రెండవ దేమిటంటే వాటిలో ఇస్లాంకు వ్యతిరేక ప్రచారం, బహు దైవారాధనా బోధన, కామాతుర ప్రేరేపణ మొదలగు దుర్బోధనలే ఉంటాయి. మూడవదేమిటంటే వాటివల్ల ఇస్లాం ప్రచారం మాట అటుంచి, దానికి బదులుగా ఇస్లాంకు విరుద్ధంగా అపార్థాలు, అనర్థాలు, అపోహలు జనిస్తాయి. కావున ఈ ఖవ్వాలీల విధానం ఇస్లాం ధర్మంలో నిషేధం మరియు మహా పాప కార్యంగా పరిగణింపబడుతుంది.

ఇక సూఫీ మతస్థుల దుర్మార్గం కూడా చూడండి. పంజాబ్ రాష్ట్రంలో రహీం యార్ ఖాన్ జిల్లాలో ఆ దుర్మార్గులు పురావస్తు పరిశోధకుల కంటే ఎక్కువ కపట

నైపుణ్యం చూపిస్తూ పద్నాలుగు శతాబ్దాల తర్వాత ఇప్పుడు రాంజే ఖాన్ పట్నంలో రహదారి ప్రక్కన దైవప్రవక్త గారి అనుచరుని సమాధి దొరికిందని బొంకుతూ, ఒక కల్పిత సమాధి గోపురం నిర్మించి దానిపై ప్రవక్తగారి అనుచరుని పేరు వ్రాసి బోర్డు తగిలించి, ప్రజల డబ్బు గుంజే సమాధి పూజారుల దొంగ వ్యాపారం ప్రారంభించారు. ( ఏతిసాం: 18-5-1990)

ఈ దుర్మార్గ సూఫీ మతస్థులు కొద్ది సంవత్సరాల నుండి ప్రజలను ఎక్కువగా మోసగించడానికి పన్నాగాలు పన్ని తమ సంస్థానాలను ఎక్కువ ప్రసిద్ధి పర్చడానికై తాము జరిపే ఉరుసు దురాచారాలకు దైవప్రవక్త ముహమ్మద్(స) గారి ఉరుసుయని పేరుపెట్టటం ప్రారంభించారు. ఇస్లాం పేరిట చేయబడే ఈ దొంగ వ్యాపారంపై దు:ఖాన్ని వ్యక్త పరుస్తూ విద్వాన్ ఇఖ్బాల్ ఇలా పలికారు: సమాధి రాళ్ళతో వ్యాపారం చేసి పుణ్యపురుషులని చెప్పబడే ఈ దుర్మార్గులు అవకాశం దొరికితే విగ్రహాల రాళ్ళు కూడా అమ్ముతారు. అంతేకాక భ్రష్ట సూఫీ మతస్థుల చరిత్రలో తెలుపబడే చిత్ర విచిత్ర కథను గమనించండి. సుమారు నాలుగు శతాబ్దాల క్రితం లాహోర్‌లో షేక్ హుసైన్ అనునొక సూఫీ మతస్థుడుండేవాడు. అతడు మాధవలాల్ అనునొక బ్రాహ్మణ యువకుని మోహించేవాడు. ఇక సూఫీ మత పెద్దలను పూజించే సూఫీ మతస్థులు ఆ ఇద్దరి పేర సమాధులు గోపురాలు నిర్మించి ప్రతీ సంవత్సరము జమాదిస్సానీ నెలలో ఎనిమిదవ తేదీన ఆ ఇద్దరి పేర అతి ఆడంబరంగా ఉరుసు జరుపుతుంటారు. లాహోర్‌లో షాలీమార్ బాగ్ ప్రక్కనున్న ఆ సమాధుల వద్ద జరిగే జాతరను దీపాల జాతర అని కూడా అంటారు. ఇక ఆ సమాధి వద్ద ఏమి వ్రాసి ఉందో చూడండి. ప్రకాశ పూరిత, శుభమంగళ కేంద్రమైన అంద చందాల మోహక మోహితులైన, దైవ ప్రియులైన మాధవ ఖాద్రీ గారి సమాధి సంస్థానం. ఈ విధంగా భ్రష్ట సూఫీలు చేసే దుష్కార్యాలను మించిన దుర్మార్గం ఇంకేముంటుంది?

ఈ వివిధ సమాధులు, గోపురాలు సూఫీల మఠాలు జాతరల కొరకే నిర్మింపబడతాయి. ఇటువంటి పాప కేంద్రాలు ప్రతి ప్రాంతంలో వ్యాపించి ఉన్నాయి. వాటిని గమనిస్తే సూఫీ మతస్థుల దొంగ వ్యాపారం యెంత విస్తారంగా జరుగుతుందో అర్థమవుతుంది. ఈ విధంగా ఇబ్లీస్- షైతాను తన పన్నాగాల ద్వారా అసంఖ్యాక ప్రజలను మార్గ భ్రష్టం చేశాడు.

సరి క్రొత్త పరిశోధన ప్రకారం ఇస్లాం పేరుతో చేయబడే ఉరుసులు- దుష్ట జాతరల సంఖ్య సంవత్సరంలో సుమారు ఆరు వందల యాభై వరకు చేరుకుంది. ఇవి క్యాలెండర్లలో ఉన్నవి మాత్రమే, ఇక క్యాలెండర్లలో లేనివి ఎన్నున్నాయో తెలియదు. ఇలా నామ మాత్రపు ముస్లింలు ఇస్లాం పేరిట ద్వైవారాధన, సమాధి ఆరాధన, దురాచారాలు చేస్తూ దేవుని కోపాన్ని, శాపాగ్నిని ఆహ్వానిస్తున్నారు.

ఇక ఆ ఉరుసుల దుష్ట జాతరల పట్టికను చూడండి.

| సంఖ్య | అరబీ ఉరుసు | | ఇంగ్లీష్ ఉరుసు | | సంస్కృత ఉరుసు | |
|---|---|---|---|---|---|---|
| | నెల | సంఖ్య | నెల | సంఖ్య | నెల | సంఖ్య |
| 1 | ముహర్రం | 41 | జనవరి | 8 | చైత్రం | 25 |
| 2 | సఫర్ | 42 | ఫిబ్రవరి | 2 | వైశాఖం | 5 |
| 3 | రబీఉల్ అవ్వల్ | 40 | మార్చి | 15 | జ్యేష్ఠం | 17 |
| 4 | రబీ ఉస్సానీ | 18 | ఏప్రిల్ | 7 | ఆషాడం | 22 |
| 5 | జుమాదిల్ఊలా | 24 | మే | 11 | శ్రావణం | 4 |
| 6 | జుమాదిస్సాని | 50 | జూన్ | 11 | భాద్రపదం | 2 |
| 7 | రజబ్ | 40 | జూలై | 5 | అశ్వయుజం | 9 |
| 8 | షాబాన్ | 60 | ఆగస్ట్ | 3 | కార్తీకం | 8 |
| 9 | రమజాన్ | 39 | సెప్టెంబర్ | 6 | మార్గశిరం | 6 |
| 10 | షవ్వాల్ | 21 | అక్టోబర్ | 7 | పుష్యం | 3 |
| 11 | జుల్ఖాదా | 22 | నవంబర్ | 9 | మాఘం | 3 |
| 12 | జుల్ హిజ్జా | 38 | డిసెంబర్ | 4 | ఫాల్గుణం | 3 |
| | | 439 | | 88 | | 107 |

ఈ విధంగా ప్రసిద్ధ ఉరుసుల (దుష్ట జాతరల) మొత్తం సంఖ్య సుమారు (634)★ అవుతుంది.

ఈ ఉరుసుల గురించి చెప్పదగిన విషయమేమిటంటే ఇవి పవిత్ర రమజాన్ నెలలో కూడా జరుగుతాయి. అనగా ఇస్లామీయ ఆరాధనల్లో ఒక ముఖ్యమైనదియైన రమజాన్ ఉపవాసాన్ని త్రోసి పుచ్చి భ్రష్ట ప్రజలు దుష్ట ఉరుసుల్లో పాల్గొని ఆడంబరంగా జరుపుతారు. ఇటు ప్రక్క ఈ నిర్లక్ష్యం చూస్తూ అటు ప్రక్క దైవప్రవక్త ముహమ్మద్ (స్వల్లల్లాహు అలైహి వ సల్లం) యొక్క ప్రవచనాన్ని గమనించండి. ఎవరైతే రమజాన్ నెల ఉపవాసాలను అనవసరంగా కావాలని విడిచి పెట్టునో అతడు ఒక్క రోజుకు పరిహారంగా తన జీవితాంతం ఉపవాసం పాటించినా సరే ఆ లోపం పూర్తి కాజాలదు. అంతేకాక దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) యొక్క ఈ హెచ్చరికను కూడా గమనించండి. ఉపవాస విధి పాటించని వారి శిక్ష యేమిటంటే వారు నరకంలో తల క్రిందులుగా వ్రేలాడ గట్టబడి ఉంటారు. అంతేకాక, వారి నోటి దవడలు చీల్చబడి రక్తం ప్రవహిస్తూ ఉంటుంది. (ఇబ్నె ఖుజైమా) ఇస్లాంలో ఉపవాసానికి ఇంత ప్రాముఖ్యత ఉండి కూడా ఉరుసుల వంటి దురాచారాలు పాటించే ధర్మ రహితులు నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూనే ఉంటారు. ఉదాహరణకు భారత దేశానికి చెందిన ప్రసిద్ధ సూఫీ బూ అలీ ఖలందర్

★ ఉరుసుల విషయంలో మనోళ్లు కూడా తక్కువేం తినలేదు. మన భారతదేశంలో దర్గాలు, ఉరుసులు వారికంటే ఒకరెట్టు ఎక్కువగానే ఉన్నాయి.

యొక్క ఉరుసు రమజాన్ నెల పదమూడవ తేదీన పానిపట్టు నగరంలో ప్రతియేటా జరుగుతుంది.

అంతేకాక ఈ సూఫీ మతస్థుల మనసుల్లో ఇస్లామీయ అరాధనల గురించి రవంతైనా గౌరవం ఉండదు. ఇస్లాం ధర్మం ప్రకారం సంకల్ప సంబంధం అల్లాహ్ తప్ప వేరే యెవరితోనూ ఉండదు. కాని సూఫీ మతంలో ఆరాధన చేయువారు తమ మతాచార్యుని కోసం సంకల్పం చేయటం తప్పనిసరి. అలాగే పవిత్ర హజ్ యాత్ర గురించి సూఫీల దురభిప్రాయమేమిటంటే సూఫీ మతాచార్యుని సందర్శించటం హజ్‌యాత్రకంటే గొప్ప పుణ్యకార్యమట! సూఫీ మతస్థులు ఇస్లామీయ పుణ్యక్షేత్రాలను, ఆరాధనలను త్రోసి పుచ్చి, తమ మత కేంద్రాలైన సూఫీ మఠాలను, సమాధులను, దర్బారులను, ఆస్థానాలను, యే విధంగా హద్దు మీరి గౌరవిస్తారో తెలియాలంటే ఆ సూఫీలపై, సమాధులపై వ్రాసి ఉన్న లేఖనాలను చదవండి. ఉదాహరణకు:

ఓ సూఫీగారూ! స్వర్గం కంటే మీ సమాధి గొప్పది; ఓ సూఫీ ఆచారిగారూ! మీ సమాధి మక్కా నగరం కంటే పవిత్రం; తమరు పై నుండి ఆచారిగా ఉన్నారు గానీ అసలు యదార్థమేమిటంటే మీరే అసలు దేవుడు, మీరే అసలు అల్లాహ్.

బాబా ఫరీద్ గంజ్ షకర్ సమాధిపై అతను దైవప్రవక్తల నాయకుడని వ్రాసి ఉంది. అలావుద్దీన్ సాబిరీ సమాధిపై అతడు పుణ్య పురుషుల చక్రవర్తి సర్వలోక రక్షకుడు, సర్వ లోకాలకు శరణు నిచ్చువాడని వ్రాసి ఉంది. అలాగే లాల్ హుసైన్ సమాధిపై ఇస్లాం మరియు ముస్లింలను కాపాడి రక్షించు వాడని వ్రాసి ఉంది. సయ్యద్ అలీ హుజ్వేరీ సమాధిపై వ్రాయబడిన ఈ పదాలు ఉరుసుల్లో పుణ్యపదాలవలే పఠింపబడుతుంటాయి: ఖజానాల దాత, సర్వలోక పరమాత్ముడు దేవుని ప్రతిరూపుడు.

యదార్థమేమిటంటే ఇవన్నీ వట్టి దుష్ట వచనాలు, మరియునవి ఇస్లామీయ సత్య విశ్వాసాలకు బద్ధవిరుద్ధం. ఇక ఆలోచించండి! ఇస్లాం ధర్మ విశ్వాసాలను ఆరాధనలను త్రోసి పుచ్చి సూఫీ మఠాలకు, పీరులకు, ఆచార్యులకు, ఉరుసులకు, హద్దుమీరిన లేని పోని గౌరవం అంటగట్టే ఈ సూఫీ మతస్థులు సాగించేది ఇస్లాంకు వ్యతిరేక పోరాటం కాకపోతే మరింకేమిటి? ప్రముఖ ముస్లిం కవి విద్వాన్ ఇఖ్బాల్ తన కవితల్లో ఇబ్లీసు-సైతాను యొక్క సమాలోచనా సభ గురించి వర్ణిస్తూ ఇబ్లీసు ముస్లింలను ఇస్లాంకు వ్యతిరేకంగా యేవిధంగా పురికొల్పునో వ్రాస్తూ ఆ శత్రువు సూఫీ మతాన్ని యే విధంగా వాడుకుంటున్నాడో వివరించారు. సైతానుల నాయకుడు ఇలా ఆదేశిస్తున్నాడు. ఓ సైతానులారా! సూఫీ మతం ద్వారా ముస్లింలను భ్రష్టం చేస్తూ ఉండండి. కావున ఈ సూఫీల మతం కూడా ఇబ్లీసు యొక్క ఆయుధమే.

మరొక విదిత విషయమేమిటంటే ఆ సూఫీల మఠాల పేర, సమాధుల పేర లెక్కలేనన్ని ఆస్తులు, జాగీరులు వ్రాయబడి ఉన్నాయి. ఈ విధంగా వారు దొంగ వ్యాపారం చేస్తూ ప్రజల సొమ్ములను దోచుకుంటూ, పేదల కడుపు కొడుతున్నారు. ఇస్లాం ధర్మ ప్రచారానికి మొట్ట మొదటి అటంకం ఈ సూఫీ మతమే! అయితే, ఇస్లాం పేర కృషి చేస్తే, విప్లవాలు లేవదీసే వ్యక్తులు ఈ అడ్డురాయిని తొలగించడానికి యెప్పుడైనా కృషి చేశారా?

## 4. ధర్మ విరుద్ధ విశ్వాసాలు:

ముస్లింలను భ్రష్ట పర్చి ఇస్లాం నుండి దూరం చేయడానికై ఇస్లాం శతృవులు, సూఫీలు వివిధ మూఢ విశ్వాసాల ద్వారా ముస్లింలను మోసగించారు. ఉదాహరణకు: వహ్దతుల్ వుజూద్, వహ్దతుష్ షహూద్, హులూల్ మొదలగు మూఢ విశ్వాసాలు. ఇక ఈ మూఢనమ్మకాల వివరణ తెలుసుకుందాం! కొందరి అభిప్రాయమేమిటంటే మానవుడు అతిగా ఆరాధనలు, అభ్యాసాలు చేసి ఎంతటి గొప్ప స్థానానికి చేరుకుంటాడంటే అతనికి లోకంలోని ప్రతివస్తువులో దేవుడు కానవస్తాడు. లేకపోతే ప్రతి వస్తువు దేవుని భాగం వలె కానవస్తుంది. సూఫీల పరి భాషలో ఈ మూఢ నమ్మకాన్ని వహ్దతుల్ వుజూద్ అంటారు. ఇక మానవుడు ఇంకా ఎక్కువగా ఆరాధనలు, అభ్యాసాలు చేసి మరింత ఉన్నత స్థానం పొంది దేవునిలో లీనమైపోతాడట, అనగా దేవుడు, మానవుడు ఒక్కటై పోతారట! ఈ మూఢ నమ్మకాన్ని వహ్దతుష్ షహూద్ అంటారు. ఆ తర్వాత మానవుడు మరింకా ఎక్కువగా ఆరాధనలు, అభ్యాసాలు చేసి ప్రగతి చెందగా అతని మనసు దర్పణం వలె నిర్మలమై మరింత మహోన్నత స్థానం పొందగా, స్వయంగా దేవుడే అతని యందు లీనమై పోతాడట! ఈ మూఢ నమ్మకాన్ని హులూల్ అంటారు.

పై విషయాలను గమనిస్తే అవి అతి భయంకర భ్రష్ట మూఢ నమ్మకాలకు దారి తీస్తాయని, మానవుడు కూడా దేవుని శరీరం యొక్క ఒక భాగమే నన్న దుష్ట విశ్వాసం ఏర్పడుతుందని స్పష్టమవుతుంది. ఈ దుష్ట నమ్మకం ఈ లోకంలో ప్రతి కాలంలో ఉండేది. పైన పేర్కొన్న మూడు రకాల మూఢ నమ్మకాల వల్లనే హిందూ మతంలో అవతార విశ్వాసం, బౌద్ధ మతంలో నిర్వాణ విశ్వాసం, జైన మతంలో విగ్రహారాధన, మొదలగు మూఢ విశ్వాసాలు జనించాయి. దాని అధారంగానే యూదులు ప్రవక్త ఉజైరును దైవ కుమారుడని నమ్మి, క్రైస్తవులు యేసు క్రీస్తును దైవ కుమారుడని నమ్మి మార్గ భ్రష్టులయ్యారు. అంతేకాక ఇస్లాం ధర్మాన్ని అవమాన పర్చే షియా మతం మరియు సూఫీ మతం, ఈ రెండు కూడా పైన పేర్కొన్న మూఢ విశ్వాసాల పైననే అధారపడి ఉన్నాయి.

గమనిక: పైన పేర్కొన్న మూఢ నమ్మకాల ద్వారా అనేక మంది ముస్లింలను మార్గ భ్రష్టం చేసిన వ్యక్తి అబ్దుల్లాహ్ బిన్ సబా అను దుర్మార్గ యూదుడు. ఈ దుష్టుడు తన జాతి వారికి దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) జీవిత కాలంలో పరాభవం జరిగింది కాబట్టి ప్రతీకారం తీర్చుకోవటం కోసం కుట్ర పన్ని కపటియై, ముస్లింల వేషం దాల్చాడు. ఆ తర్వాత ప్రవక్త శిష్యుడైన అలీ దేవుని అవతారమని దుష్ట విశ్వాస ప్రచారం చేసి, అనేక మంది ప్రజలను భ్రష్టం చేసి తన వైపు తిప్పుకున్నాడు. అంతేకాక ప్రవక్త గారి ప్రముఖ శిష్యుల గురించి అపోహలు కలిగించి, సందేహాలు సృష్టించి ముస్లింల మనసుల్లో ద్వేషాగ్ని రగిలించాడు. ఆ కపటి కుట్రవల్లనే ప్రవక్త ప్రముఖ శిష్యుడైన ఉస్మాన్ వీర మరణం

పొందారు. అతని కుట్రల వల్లనే ముస్లింల మధ్య అంతర్యుద్ధాలు జరిగి, రక్తం నదులుగా ప్రవహించి, వేలాది మంది హతమయ్యారు. ఈ కాలవ్యవధిలో దుష్టుడైన అబ్దుల్లాహ్ బిన్ సబా మరియు అతని సహచరులు అలీ గారికి తోడ్పడేవారు. అటు తర్వాత ఆ కపటులు అలీ పట్ల కపట ప్రేమాభిమానాలు వ్యక్తపరుస్తూ అలీ దేవుని అవతారమని, విమోచనకర్తయని, సర్వాంతర్యామియని, సర్వలోక రక్షకుడని, వివిధ దుష్ట విశ్వాసాల ప్రచారం చేస్తూ, నమ్మకం కుదిర్చేందుకు వివిధ కట్టు కథలు కూడా అల్లారు. ఉదాహరణకు ఒక కట్టుకథ ఉహద్ సంగ్రామంలో దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గాయపడినపుడు దైవదూత జిబ్రయీల్ వచ్చి ఓముహమ్మద్! అలీగారిని ప్రార్థించుము అన్నారట, అపుడు ప్రవక్త గారు అలీని ప్రార్థించగా ఆయన ప్రత్యక్షమై శత్రువులందరినీ హత మార్చి, ముస్లింలను కాపాడినారట. ఇది కపటులల్లిన కట్టుకథయేకాక, ఇస్లాం విశ్వాసాలకు బద్ధ విరుద్ధం.

ఇక సూఫీలు యేవిధంగా హద్దుమీరుతూ తాము దేవుళ్లమని వాదిస్తుంటారో తెలుసు కుందాం. ఈరాన్ దేశానికి చెందిన సూఫీయైన హుసైన్ బిన్ మన్సూర్ బిన్ హల్లాజ్ అనునతడు బహిరంగంగా తాను దేవుడని బొంకగా, అనేక మంది అజ్ఞానులేకాక, వలీలుగా ఎంచబడే అలీ హజ్వేరీ, షేఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ, ఖాజా నిజాముద్దీన్ ఔలియా మొదలగు వారు కూడా అతని బొంకును బలపర్చారు. భ్రష్ట బరేల్వీ వర్గ సంస్థాపకుడైన అహ్మద్ రజాఖాన్ కూడా ఇటువంటి బొంకులను బలపరుస్తూ, సూఫీలు తాము దేవుళ్లని వాదించటంలో తప్పులేదని, అది యదార్థమని, అందులో సందేహం లేదని అతి మూఢంగా పేర్కొన్నాడు. (అహ్కామె షరీఅత్:93)

అలాగే మరొక సూఫీ బాయజీద్ బాస్తామీ ఇలా బొంకే వాడు: నేనే దేవుడను, నేనే పవిత్రుడను. నేనే అందరి కంటే గొప్పవాడను.

ఈ విధంగా దుష్ట విశ్వాసాలు గల కపటులు తాము దేవుళ్లని అతి తేలిగ్గా బొంకుతూ, ఆ విధంగా బొంకే ప్రతి కపట వాదనను బలపరుస్తూ ఉంటారు. అందుకనే ఈ సూఫీ మతస్థులు దైవ ప్రవక్తను, తమ సూఫీ మతాచార్యులను దేవుని అవతారాలని నమ్ముతుంటారు. ఉదాహరణకు వారి దుష్టనమ్మకాలతో నిండిన కవితలను చూడండి.

1. దేవుని ప్రవక్త వలె కనబడుతున్నాడు. దాసుడే దేవుని వలె కనబడుతున్నాడు.
2. దాసుడు దేవుని ఆరాధిస్తూ స్వయంగా దేవుడై పోతాడు.
3. దేవుడే ప్రవక్త అవతారంలో లోకానికి దిగి వచ్చాడు.
4. మహోన్నతాసనంపై ఆసీనుడై యున్న దేవుడు ప్రవక్త రూపంలో మదీనా నగరంలో ప్రత్యక్షమయ్యాడు.
5. నిన్ను ఆరాధిస్తూ నేను దేవుడిగా మారిపోయాను. ఇక ఆ దేవుడే దాసుడుగా మారిపోయాడు.
6. పీర్లు, సూఫీలు స్వయంగా దేవుని అవతారాలు.

7. చూడండి బుద్ధిహీనులను, తమ పేరును. ఆచారిని ముందు పెట్టుకుని, వేరే దేవుని కోసం వెతుకుతున్నారు.
8. అల్లాహ్ భారత దేశంలో ఖాజా గరీబ్ నవాజ్ రూపంలో దిగి వచ్చాడు.
9. భ్రష్ట బరేల్వీ వర్గ సంస్థాపకుడు అహ్మద్ రజాఖాన్ ఇలా వ్రాశాడు: అల్లాహ్ సంపూర్తిగా ప్రవక్త ముహమ్మద్ (సఅసం) యందు లీనమై, ఆయన అవతారంలో వచ్చినట్లే, ప్రవక్త కూడా సంపూర్తిగా షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ యందు లీనమై, ఆయన అవతారంలో ప్రత్యక్షమయ్యారు.

(ఫతావా అఫ్రికా:101)

కానీ యదార్ధమేమిటంటే పైన పేర్కొన్న బొంకులన్నీ వట్టి మూఢ విశ్వాసాలేకాక, ఇస్లాం ధర్మానికి బద్ధ విరుద్ధమైనవి. ప్రాచీన, ప్రస్తుత సూఫీ మతస్థులు పైన పేర్కొన్న మూఢ విశ్వాసాలను నిజమని నిరూపించడానికి కృషి చేసి విఫలమయ్యారు. కానీ ఇస్లాం బోధనల ఆధారంతో పాటు ఆధునిక విజ్ఞాన శాస్త్రం ఆధారంగా చూస్తూ ఉంటే పైన పేర్కొన్న వక్ర నమ్మకాలను నిజమని అంగీకరించటానికి స్థిమిత బుద్ధి ఎన్నటికీ సిద్ధం కాజాలదు. అంతేకాక క్రైస్తవుల వక్ర నమ్మకమైన త్రిదైవ మూఢ నమ్మకం కూడా ధర్మ బోధనలకు, మానవ బుద్ధికి ఈ రెండింటికీ వ్యతిరేకం. అలాగే సూఫీల వక్ర నమ్మకమైన దేవుడు మానవుడులో- మానవుడు దేవునిలో లీనం కావటం ధర్మానికి, బుద్ధికి వ్యతిరేకం. సూఫీల మూఢనమ్మకం యొక్క అర్థమేమిటంటే దేవుడే మానవుడు, మానవుడే దేవుడు. కానీ ఈ మూర్ఖ వాదాన్ని నమ్మితే, దాన్ని వమ్ముచేసే అనేక ప్రశ్నలు ఉదయిస్తాయి. ఉదాహరణకు దేవుడే మానవుడు- మానవుడే దేవుడు అనే నమ్మకం నిజమైతే ఇక ఆరాధకుడెవరు? ఆరాధితుడెవరు? పూజకుడెవరు? పూజ్యుడెవరు? సృష్టికర్త యెవరు- సృష్టరాశి యెవరు? బాధితుడెవరు- విమోచన కర్త యెవరు? మరణించువాడెవరు- మరణింపజేయువాడెవరు? జీవించేవాడుయెవరు-జీవింపజేయువాడెవరు? పాపాలు చేసేవాడెవరు- పాపాలు క్షమించేవాడు యెవరు? తీర్పు దినాన విచారణ జరిపేది యెవరు- సమాధానమిచ్చేది యెవరు? విచారణ తర్వాత సత్ఫల దుష్ఫలాలు ఇవ్వబడిన తర్వాత స్వర్గానికి- లేదా- నరకానికి వెళ్ళేదియెవరు- పంపేది యెవరు? అంతేకాక అవతార నిర్వాణ లీన, త్రిదైవ; నమ్మకాలను అంగీకరిస్తే మానవుడు, మానవ జీవిత లక్ష్యం, తీర్పు దినం మొదలగు ధార్మిక యదార్థాలన్నీ అర్థరహితంగా, పనికి మాలినవిగా కానవచ్చి, సత్యధర్మం పునాదులతో సహా కూలిపోతుంది. ఆ మూర్ఖవాదం ముస్లింల వద్ద అంగీకార యోగ్యం కాగలిగితే, యూదుల,క్రైస్తవుల మూఢ విశ్వాసమైన దేవునికి సంతానం ఉందనే విషయం అంగీకార యోగ్యం యెందుకు కాజాలదు? అలాగే విగ్రహారాధకుల మూఢ విశ్వాసమైన మానవుడు దేవుని భాగమనే విషయం అంగీకారయోగ్యం యెందుకు కాజాలదు? పూర్తిగా సూఫీల విశ్వాసం కలిగి ఉన్న విగ్రహారాధకుల విగ్రహారాధన అంగీకారయోగ్యం యెందుకు కాజాలదు?

ఇక సారాంశమేమిటంటే పైన పేర్కొన్నటువంటి మూఢ నమ్మకాలు ఇస్లాం ధర్మానికి, బుద్ధికి వ్యతిరేకం, కావున వాటికి ఇస్లాం ధర్మంలో యెటువంటి స్థానమూ లేదు. అంతేకాక ఆ నమ్మకాలను నిజమని భావించేవాడు ఇస్లాం ధర్మం నుండి బహిష్కరింపబడి ధర్మతిరస్కారుల్లో పరిగణింపబడుతాడు.

యదార్థమేమిటంటే మానవుడు దేవుని శరీర భాగమని, మానవుడు దేవుని యందు లీనమవుతాడని, దేవుడు మానవుని యందు లీనమవుతాడని, విశ్వసించటం మహాపాపం, బహుదైవారాధన మరియు విగ్రహారాధన అవుతుంది. అటువంటి మూఢ నమ్మకాలు కలిగి ఉండే వారిపై దేవుని కోపాగ్ని, శాపాగ్ని కురుస్తుంది. క్రైస్తవులు భ్రష్టులై ఏసు క్రీస్తు దేవుని కుమారుడని పలుకుతున్నందుకు అల్లాహ్ తీవ్రంగా కోపం వ్యక్తం చేస్తూ ఈ విధంగా స్పష్టపర్చెను.

﴿ لَقَدْ كَفَرَ الَّذِينَ قَالُوا إِنَّ اللَّهَ هُوَ الْمَسِيحُ ابْنُ مَرْيَمَ قُلْ فَمَنْ يَمْلِكُ مِنَ اللَّهِ شَيْئًا إِنْ أَرَادَ أَنْ يُهْلِكَ الْمَسِيحَ ابْنَ مَرْيَمَ وَأُمَّهُ وَمَنْ فِي الْأَرْضِ جَمِيعًا وَلِلَّهِ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا يَخْلُقُ مَا يَشَاءُ وَاللَّهُ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴾ (١٧:٥)

"మర్యం కుమారుడైన ఏసుక్రీస్తును ఎవరైతే దేవుడని నమ్మతారో వారు నిశ్చయంగా ధర్మ తిరస్కారులు. ఓ ముహమ్మద్ (సఅసం) ప్రవక్తా! ఇలా ప్రకటించుము. సత్యదేవుడైన, ప్రభువైన అల్లాహ్ ఒక వేళ యేసుక్రీస్తును, అతని తల్లిని మరియు సర్వ భూవాశులను సర్వనాశనం చేయదలచుకుంటే, వారిని అల్లాహ్ తప్ప వేరే యెవరైనా రక్షించే అధికారం కలిగి ఉన్నారా? సర్వ వస్తువులు అల్లాహ్ ఆధీనంలోనే ఉన్నాయి. అల్లాహ్ తాను తలచుకున్న ప్రతి వస్తువును సృష్టించును. అల్లాహ్ ప్రతికార్యం చేయగల శక్తివంతుడు."

(సూరయే మాయిదా: 17)

మానవుడు దేవుని భాగమని, దేవుని కుమారుడని నమ్మే భ్రష్టులను తీవ్రంగా మందలిస్తూ అల్లాహ్ తన గ్రంథంలో ఇలా వ్యక్తపర్చెను.

﴿ وَقَالُوا اتَّخَذَ الرَّحْمَنُ وَلَدًا ۝ لَقَدْ جِئْتُمْ شَيْئًا إِدًّا ۝ تَكَادُ السَّمَاوَاتُ يَتَفَطَّرْنَ مِنْهُ وَتَنْشَقُّ الْأَرْضُ وَتَخِرُّ الْجِبَالُ هَدًّا ۝ أَنْ دَعَوْا لِلرَّحْمَنِ وَلَدًا ۝ ﴾

(١٩:٨٨ تا ٩١)

"అమిత దయామయుడైన అల్లాహ్‌కు సంతానం ఉందని భ్రష్టులు వాదిస్తుంటారు. ఓ భ్రష్టులారా! మీ వాదన అతి మూఢం, అతి మూర్ఖం. అల్లాహ్‌కు సంతానం ఉందని వాదించే భ్రష్టుల మూఢ పలుకుల వల్ల

అల్లాహ్‌కు యెంత తీవ్రంగా కోపం వస్తుందంటే, దానికి ఫలితంగా అల్లాహ్ శక్తి వల్ల ఆకాశాలు ముక్కలై, భూమి బ్రద్ధలై, పర్వతాలు కూల్చివేయబడతాయి."

(సూరయే మర్యం: 88-91)

అనగా మానవుడు దేవుని భాగమని, దేవుని కుమారుడని పలకటం వల్ల సత్య దేవుడైన అల్లాహ్‌కు తీవ్రమైన కోపం వస్తుంది. ఎందుకంటే దానివల్ల ఆ మానవునిలో కూడా దైవత్వం మరియు దైవ విశేషణాలున్నాయని నమ్మవలసి వస్తుంది. అనగా అల్లాహ్‌తో పాటు ఆ మానవుడు కూడా విమోచనకర్తయని,సర్వలోక రక్షకుడని, సర్వాంతర్యామియని, సర్వాధికారాల యాజమానియని నమ్మవలసి వస్తుంది. కానీ ఈ విషయం ఇస్లాం ధర్మానికి విరుద్ధం కాబట్టి, అది బహుదైవారాధనయే అవుతుంది. అలాగే మానవునికి దైవత్వంలో భాగం ఉందని భావిస్తే అతని యెదుట ఆరాధనలు, పూజలు ప్రార్థనలు చేయవలసి వస్తుంది. ఈ విధంగా పై మూఢ నమ్మకం అనేక భయంకర ఘోర పాపాలకు ద్వారమైన బహు దైవారాధనకు దారి తీస్తుంది. ఆ నమ్మకం బహుదైవారాధనా విశ్వాసమే కాబట్టి, అంతటి పాపకార్యం గురించి హెచ్చరిస్తూ, మందలిస్తూ,కోపతాపాలు వ్యక్తం చేస్తూ దానివల్ల ఆకాశాలు తునకలై, భూమి బద్దలై, పర్వతాలు ముక్కలు చేయబడతాయని అల్లాహ్ స్పష్టపర్చెను.

పైన పేర్కొన్న మానవ దైవ సంగమం ఇస్లాం ధర్మానికి బద్ధ విరుద్ధమేకాక, దానివల్ల అసంఖ్యాక మానవులు సూఫీల కుట్రల్లో, పీరుల, ఆచార్యుల వలల్లో చిక్కుకున్నారు. అంతేకాక ఈ మానవ దైవ సంగమ విశ్వాసం వల్ల ఇస్లాం ధర్మ బోధనలకు ఎటువంటి పోటు తగులుతుందో చూడండి.

1. దైవ సందేశం- దైవ ప్రవక్తలు: సూఫీల మూఢనమ్మకం ప్రకారం వలీల స్థానం దైవప్రవక్తల కంటే ఉన్నతమైనదట! సూఫీయైన ఇబ్నె అరబీ ఇలా పలికాడు. దైవ ప్రవక్తల కంటే వలీలు అతి గొప్పవారు. బాబా యజీద్ బస్తామీ ఇలా అన్నాడు: నేను సముద్రంలో మునక వేశాను గానీ దైవప్రవక్తలింకా తీరం వద్దనే నిలబడి చూస్తున్నారు. అంతేకాక తీర్పుదినాన నా పతాకం దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) పతాకం కంటే ఎక్కువ ఎత్తుగా ఉంటుంది. నిజాముద్దీన్ ఔలియా ఇలా చెప్పాడు. సూఫీల వాక్కు దైవప్రవక్త వాక్కు వంటిది. సూఫీ షీరాజీ పలికిన మాటలు- నీ గురువైన సూఫీ నీవు నమాజు చేయుటకు పరచు వస్త్రాన్ని సారాయిలో ముంచి ఉపయోగించమని చెబితే నీవు తప్పక అలాగే చేయాలి. ఎందుకంటే సూఫీల ప్రగతిస్థానాలు అతనికి బాగా తెలిసి ఉంటాయి. (షరీయత్- తరీఖత్- పేజీలు: 88, 118, 120, 144, 152). ఈ విధంగా సూఫీలు, పీరులు, దుష్ట ఆచార్యులు దోష పూరిత పలుకులు చెప్పి, భ్రష్టులై, భ్రష్టపర్చి ఎలా తిరస్కారానికి గురయ్యారో చూడండి.

గమనిక: సూఫీల వలెనే షియా మతస్థులు కూడా ప్రవక్త స్థానం కంటే వలీల, ఇమాముల

స్థానం గొప్పదని నమ్ముతారు. సూఫీ మతస్థులు మరియు షియా మతస్థుల మూల విశ్వాసాల్లో ఏ విధమైన వ్యత్యాసమూ లేదు. ఈ రెండు మతస్థుల వారూ అలీనే పూజిస్తారు. ప్రవక్త కంటే వలీల స్థానం గొప్పదని భావిస్తారు. షియా మతస్థులు తమ ఇమాముల గురించి సర్వలోకాధికారులని నమ్మినట్లే సూఫీ మతస్థులు కూడా తమ వలీల గురించి సర్వ లోకాధికారులని నమ్ముతారు.

1. దివ్య ఖుర్ఆన్ మరియు పవిత్ర హదీసులు: ఇస్లాం ధర్మ బోధనలు దివ్య ఖుర్ఆన్ మరియు పవిత్ర హదీసులపై ఆధారపడి ఉన్నాయి. కానీ సూఫీ మతస్థులు వాటి గురించి ఎంతటి నీచ అభిప్రాయం కలిగి ఉన్నారో చూడండి: సూఫీ అఫీపుద్దీన్ తుల్మసానీ చెప్పినది: దివ్య ఖుర్ఆన్ ఏక దైవారాధన గురించి కాదు, పూర్తిగా బహు దైవారాధన, విగ్రహారాధన చేయమని బోధిస్తుంది. ఖుర్ఆన్ బోధనల ప్రకారం ఆచరించువాడు ఏక దైవారాధనా ఉన్నత స్థానానికి చేరుకోజాలడు.

(ఇమాం ఇబ్నె తైమియా, కోకన్ ఉమరీ: పేజి: 321)

2. పవిత్ర హదీసులను గురించి ఎగతాళి చేస్తూ బాయజీద్ బస్తామీ చెప్పిన మాటలు: మీకు ధార్మిక విద్య బోధించిన గురువులు చనిపోయారు. కానీ నేను నిత్యజీవి నుండి సూటిగా విద్య నభ్యసించాను. అనగా నా మనసు దేవుని సమక్షం నుండి విద్య పొందుతుంది. మీకు విద్య నేర్పిన గురువు యెవరని ప్రశ్నిస్తే చనిపోయాడని మీరు జవాబిస్తారు. అంటే మీది మృతుల విద్య అయితే నాది సజీవుల స్వీయార్జిత విద్య. చూడండి! ఈ సూఫీ ఖుర్ఆన్ మరియు హదీసులను ఎగతాళి చేస్తూ తాను దేవుని సమక్షం నుండి సూటిగా విద్య పొందానని బొంకుతూ ఎలా మోసం చేస్తున్నాడో గమనించండి. ఇటువంటి మూర్ఖవాదుల గురించి హెచ్చరిస్తూ ధార్మిక విద్యావేత్తలు తెలిపిన దేమిటంటే అటువంటి వాదుల అసలు సంకల్పం యేమిటంటే వారికి దైవప్రవక్త సందేశం అవసరం లేదు, కావున ఇటువంటి మూర్ఖ వాదులను ధర్మ తిరస్కారులనటంలో యెటువంటి సందేహమూ లేదు.

**(ఇబ్నుల్ జౌజీ- తల్బీసె ఇబ్లీస్: పనేజి- 374)**

3. ఆరాధనలు- అభ్యాసాలు- తపస్సులు: సూఫీ మతస్థులు ఇస్లామీయారాధనలను గౌరవించటానికి బదులు హీనంగా భావిస్తూ, నిర్లక్ష్యంగా చూస్తారని ఇదివరకే తెలుపబడింది. అంతేకాక సూఫీ మతస్థులు ఇస్లాం ధర్మానికి విరుద్ధమైన అనేక ఆరాధనలు, అభ్యాసాలు, తపస్సులు మొదలగు వాటిని కల్పించుకుని, వాటికి అనంత గౌరవం అంట గట్టి ఆచరిస్తూ ఉంటారు. ఇక కొన్ని ఉదాహరణలను చూడండి.

అ-అబ్దుల్ ఖాదిర్ జీలానీ ప్రతి రాత్రి ఇషా నమాజు తర్వాత ఒంటికాలుపై నిలబడి దివ్య ఖుర్ఆన్ పఠిస్తూ ఫజర్ నమాజు మునుపు పూర్తి చేసేవారట. (షరీయత్- తరీఖత్: 491) ఆయన చెప్పిన మాటలు:- నేను పాతికేళ్ల వరకు ఇరాఖ్‌లోని అడవుల్లో ఒంటరిగా తిరుగుతూ గడిపాను. ఒక సంవత్సరం వరకు గడ్డి ఆకులు, పారవేసిన వస్తువులు తింటూ,

ఒక్క చుక్కైనా నీరు త్రాగకుండా గడిపాను. తర్వాత ఒక యేడాదంతా నీరు కూడా త్రాగుతూ గడిపాను. ఆ తర్వాత ఒక సంవత్సరం వరకు నీరు మాత్రమే త్రాగుతూ గడిపాను. అటు తర్వాత ఒక సంవత్సరమంతా అన్న పానీయాలు, నిద్రా విశ్రాంతులు, యేమీ లేకుండా గడిపాను.

(గౌసుల్ సఖ్లైన్: 83, షరీయత్- తరీఖత్:431)

ఆ- సూఫీయైన బాయజీద్ బస్తామీ సిరియాలోని అడవుల్లో అభ్యాస ప్రయత్నాలు చేస్తూ మూడేళ్లు గడిపారు. ఆ తర్వాత హజ్ యాత్ర కొరకు బయలుదేరి, ప్రతి అడుగున రెండు రకాతులు నఫిల్ నమాజ్ ఆచరిస్తూ పన్నెండేళ్ల తర్వాత పవిత్ర మక్కా నగరానికి చేరుకున్నారు.

(సూఫీయా నఖ్షెబందీ: 89 షరీయత్: 431)

ఇ- సూఫీ మొయినుద్దీన్ చిష్తీ అజ్మీరీ చాలా సాధనల్లో నిమగ్నమై ఉండేవారు. ఆయన డెబ్బై సంవత్సరాల వరకు రాత్రిళ్లలో పూర్తిగా నిద్ర పోలేదు.

( చిష్తీ సూఫీల చరిత్ర: 155: షరీయత్- తరీఖత్: 491)

ఈ- సూఫీ ఫరీద్ గంజ్ షకర్ నలభై రోజుల వరకు ఒక బావిలో కూర్చుని గడిపి తపస్సాధన చేసెనట.

(చిష్తీ సూఫీల చరిత్ర: 178, షరీయత్- తరీఖత్: 340)

ఉ- సూఫీ జునైద్ బగ్దాదీ పూర్తిగా ముప్పై ఏళ్ళ వరకు ఇషా నమాజు తర్వాత ఒంటికాలిపై నిలబడి దైవ ధ్యానం చేసెనట.

(నఖష్బంద్ సూఫీలు: 89, షరీయత్- తరీఖత్: 491)

ఊ- సూఫీ ఖాజా ముహమ్మద్ చిష్తీ తన గృహంలో అతి లోతైన బావి త్రవ్వించి అందులో తల క్రిందులుగా వ్రేలాడి, దైవ ధ్యానం చేస్తూ దీర్ఘకాలం గడిపెనట.

(వలీల చరత్ర: 46, షరీయత్- తరీఖత్: 431)

ఎ- సూఫీ ముల్లా షా ఖాద్రి ఇలా చెప్పెనట: మేము జీవితాంతం వివాహం చేసుకోకుండా, నిద్రపోకుండా గడిపాము. కాబట్టి మాకు స్ఖలనమూ కాలేదు. సంభోగం వల్ల స్నానం చేసే అవసరమూ రాలేదు.

( వలీల ఉద్యానవనం: 57, షరీయత్- తరీఖత్: 271)

ఆశ్చర్యకర విషయమేమిటంటే సూఫీ మత ఆరాధనలు, అభ్యాసాలు, సాధనలు ఇస్లాం ధర్మానికి ఎంత దూరంగా ఉన్నాయో, అవి హిందూ మతానికి అంతే సమీపంగా ఉన్నాయి. అంతేకాక సూఫీ మతం మరియు హిందూమతం మధ్య గల నమ్మలేనంత పోలిక, సమానత్వం ఇక ముందు రాబోయే పేజీలు చదివితే అతి తేలికగా అర్థం కాగలదు.

4. పుణ్య-పాపాలు: సూఫీ మత మూఢ విశ్వాసమైన మానవ దైవ సంగమం ప్రకారం మానవునికి స్వయంగా ఎటువంటి ఉనికీ లేదు. కాబట్టి, లోకంలోని సర్వ వస్తువుల్లో దైవత్వం ఉంది. కాబట్టి మానవునికి ఏ విధమైన స్వీయాధికారం లేకుండా దైవాజ్ఞ ప్రకారం తన ప్రమేయం లేకుండానే ఆచరిస్తాడు.

పైన పేర్కొన్న భయంకర మూఢ విశ్వాసం మానవునికి ఏ విధమైన స్వీయ సంకల్పమూ, అధికారమూ లేదు అను దాని వల్ల సూఫీ మతస్థుల దృష్టిలో పుణ్యం, పాపం, మంచి చెడు, విధేయత, అవిధేయత, సత్ఫలితం, దుష్ఫలితం మొదలగు వాటి పట్ల విశ్వాసమే అంతరించి పోయింది. అందుకనే అనేక సూఫీ మత గురువులు స్వర్గ నరకాల గురించి అత్యంత ఎగతాళి మరియు హేళన వ్యక్త పర్చారు.

ఉదాహరణకు: నిజాముద్దీన్ ఔలియా తన రచనయైన ఫవాయిదుల్ ఫువాద్‌లో తన గురువైన మారూఫ్ కర్ఖీ గురించి వ్రాసిన విషయం తీర్పుదినాన మారూఫ్ కర్ఖీని స్వర్గంలో వెళ్లమంటే, నేనే నీ స్వర్గం కోసం ఆరాధన చేయలేదు అనునట, అపుడు దైవదూతలు వచ్చి కాంతి సంకెళ్లతో బంధించి అతన్ని స్వర్గానికి లాక్కుని వెళతారట.

(షరీయత్- తరీఖత్: 500)

మరొక ఉదాహరణ: ప్రముఖ సూఫీ స్త్రీ యైన రాబియా బస్రీ ఒక రోజు కుడి చేతిలో నీటి పాత్ర, ఎడమ చేతిలో నిప్పు కణిక పట్టుకుని ఇలా అనెనట: ఇది స్వర్గం, ఇది నరకం. ఇక నేను స్వర్గాన్ని నరకంపై వేస్తున్నా! ఈ విధంగా స్వర్గమూ ఉండదు, నరకమూ ఉండదు, కావున ప్రజలు స్వర్గం పట్ల ఆశలేకుండా, నరకం గురించి భయం లేకుండా సంకల్ప శుద్ధితో అల్లాహ్‌ను ఆరాధించాలి. సూఫీల ఈ పలుకులు తమ మనస్సుల్లో గల ధర్మ తిరస్కారాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

5. సూఫీల బూటక అద్భుతాలు: సూఫీల మూఢ విశ్వాసమైన దైవ మానవ సంగమం అను దాని ప్రకారం మానవుడు దైవాధికారాలను వినియోగించుకుంటూ ప్రవర్తిస్తాడు కావున సూఫీలు సజీవులను నిర్జీవులుగా చేయటం, నిర్జీవులను సజీవులుగా చేయటం, గాలిలో ఎగరటం, అదృష్ట దురదృష్టాలను మార్చటం, మొదలగు మహత్కార్యాలు చేయగలరని సూఫీ మత విశ్వాసం. ఇక కొన్ని కట్టుకథలు చూడండి.

1. ఒకసారి షేఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ కోడి మాంసం కూర తిని, ఆ కోడి ఎముకలను ఒక చోట పేర్చి, వాటిపై తన చేతిని ఉంచి నీవు సజీవంగా లేచి నిలబడుమనగానే ఆ కోడి సజీవంగా మారి నిలబడిందట!

(గౌస్ చరిత్ర: 191, షరీయత్- తరీఖత్: 411)

2. మరొకసారి అబ్దుల్ ఖాదిర్ జీలానీ ఒక గాయకుని సమాధి వద్ద నిలబడి ఓ మృత గాయకుడా! నా ఆజ్ఞ ప్రకారం సజీవంగా లేచి రమ్మని పలుకగా, అతడు సమాధి తెరచుకుని, సజీవుడై గానం చేస్తూ లేచి వచ్చాడట

(తఫ్రిహుల్ ఖాతిర్: 19; షరీయత్- తరీఖత్-418)

3. ఖాజా అబూ ఇస్హాఖ్ చిష్తీ ఏదైనా దూర ప్రయాణ సంకల్పం చేసుకున్నపుడు రెండు వందల మందిని ఒక చోట చేర్చి వారి మధ్య నిలబడి కళ్లు మూసుకుని తెరచేంతలో గమ్యానికి చేరుకునే వారట.

(చిష్తీ సూఫీల చరిత్ర: రచన: జకరియ్యా: పేజి: 192; షరీయత్-తరీఖత్: 418)

4. సయ్యద్ మౌదూద్ చిష్తీ మరణం తొంబై యేడు సంవత్సరాల వయస్సులో సంభవించింది.అపుడు మరణించిన ప్రాచీన సూఫీలు లేచి వచ్చి జనాజా నమాజ్ ఆచరించారట, ఆ తర్వాత ఇతరులు ఆచరించారట, ఆ తర్వాత శవ పేటిక స్వయంగా లేచి ఎగరసాగిందట! ఈ అద్భుతాన్ని చూసి అనేక మంది ఇస్లాం స్వీకరించారట! (చిష్తీ సూఫీల చరిత్ర: పుట: 160; రచన: జకరియ్యా: షరీయత్: తరీఖత్: 74)

5. ఖాజా ఉస్మాన్ హారూనీ అను సూఫీ వజూ చేసి, రెండు రకాతులు నమాజ్ ఆచరించి ఒక పసి పిల్ల వాడిని తీసుకుని మండుతున్న అగ్నిలో ప్రవేశించి రెండు గంటలు వరకు అందులోనే గడిపిన తర్వాత కూడా ఆ అగ్ని ఏ విధమైన హాని కలిగించలేదట! ఈ అద్భుతాన్ని చూసిన అనేక మంది అగ్ని ఆరాధకులు వెంటనే ఇస్లాం స్వీకరించారట! (చిష్తీ సూఫీల చరిత్ర: రచన: జకరియా: పేజి: 124; షరీయత్- తరీఖత్: 375)

6. ఒక రోజు ఒక స్త్రీ ఒక సూఫీయైన ఖాజా ఫరీదుద్దీన్ గంజ్ వద్దకు వచ్చి రాజు నా అమాయక పుత్రుని నిర్బంధించి, అనవసరంగా ఉరి తీసెనని,న్యాయం చేకూర్చమని వేడుకుంటే, ఆ సూఫీ ఆ బాలుని మృతదేహం వద్ద నిలబడి ఓ దేవా! ఈ బాలుడు నిర్దోషియైతే ఇతన్ని పునర్జీవింప జేయుమని ప్రార్థించగా, ఆ బాలుడు సజీవుడై లేచి నిలబడి ఆ సూఫీతో పాటు నడవసాగటం చూసి, ఈ అద్భుత కార్యం వల్ల ప్రభావితులై వేయి మంది హిందువులు ఇస్లాం స్వీకరించారట!

(వలీల రహస్యాలు: 111, 112; షరీయత్- తరీఖత్: 376)

7. ఒక సారొక వ్యక్తి షేఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ వద్దకు వచ్చి నాకు కొడుకు కావాలని కోరుకొనగా, ఆయన ప్రార్థించగా, అతనికి కూతురు పుట్టిందట! అతడు వచ్చి ఆ విషయం తెలుపగా, ఆయన నీవు ఇంటికి వెళ్లి జరిగే అద్భుతాన్ని కళ్లారా చూసుకొమ్మని చెప్పెనట! అతడు తిరిగి వెళ్లి, ఆడ పిల్ల మగ పిల్ల వాడుగా మారిపోయి ఉండటం స్వయంగా చూసుకున్నాడట!

(సఫీనతుల్ ఔలియా: 17, షరీయత్- తరీఖత్: 299)

8. ప్రముఖ సూఫీయైన అబ్దుల్ ఖాదిర్ జీలానీ ఒకప్పుడు మదీనా నగరం నుండి బగ్దాదు నగరానికి నగ్న పాదాలతో నడచి వెళ్లుచుండగా దారిలో ఒక దోపిడి దొంగ ఎదురై దోచుకుందామనుకున్నాడు. కానీ ఆయన ప్రముఖ సూఫీయని తెలిసిన తర్వాత ఆయన కాళ్లపై బడి ఓ ప్రభువా! అల్లాహ్ కోసం ఏదైనా ప్రసాదించండి. అని వేడుకున్నాడట! ఆయన దయతలచి దైవ సమక్షానికి అభిముఖం కాగా ఈ విధంగా దైవవాణి వినబడిందట: ఈ దొంగను సరిదిద్దటమేకాదు, ఇతన్ని అతి గొప్ప మహానుభావునిగా తయారు చేయుము! అపుడాయన అతని వైపు ఒకే ఒక శక్తి పూరిత దృష్టి సారించగా అతడు వెంటనే అతి గొప్ప మహానుభావుడైపోయాడట!

(గౌస్ జీవిత చరిత్ర: 640: షరీయత్- తరీకత్: 173)

9. మియా ఇస్మాయీల్ లాహోరీ అను సూఫీ ఒక నాటి ఉదయం నమాజ్ ఆచరించి

వెనుక నున్న వారిపై శక్తి పూరిత దృష్టి సారించగా, దాని ప్రభావం వల్ల వెంటనే కుడి వైపు వారు ఖుర్‌ఆన్ కంఠస్థం చేసిన వారిగాను, ఎడమ వైపువారు ఖుర్‌ఆన్ పఠించిన వారిగాను మారిపోయారట! (వలీల ఉద్యానవనం: 176, షరీయత్- తరీఖత్: 304)

10. ఖాజా ఫరీదుద్దీన్ గంజ్‌షకర్ తన శిష్యుడైన ఖాజా అలావుద్దీన్ సాబిర్‌కలెరీని కలేర్‌కు పంపెనట. ఒక రోజు ఆ శిష్యుడు మస్జిద్‌లో ప్రవేశించి నమాజ్ ఆచరింపజేయు వ్యక్తి చోటిలో కూర్చున్నాడట, ప్రజలు వారించినా వినకుండా, తాను మహాత్ముడని చెప్పుకున్నాడట! కానీ ప్రజలతన్ని ఆ ప్రత్యేక చోటు నుండి తొలగించారట! ఈ విధంగా అతనికి మస్జిద్‌లో నమాజ్ ఆచరించే అవకాశం దొరకలేదట! అప్పుడతను మస్జిద్‌ను సంబోధించి ఇలా పలికాడట! ఈ ప్రజలు సాష్టాంగం చేస్తున్నట్లే నీవు కూడా సాష్టాంగం చేయుము! ఈ ఆజ్ఞ వినగానే ఆ మస్జిద్ పై కప్పు మరియు గోడలతో సహా కూలి పోగా అందులోగల వారందరూ హతమయ్యారట! ( ఔలియాల ఉద్యానవనం: 70; షరీయత్- తరీఖత్: 196)

6. కపటం- అంతరార్థ బూటకం: సూఫీల విశ్వాసాలు, ఆరాధనలు ఇస్లాం ధర్మానికి బద్ధవిరుద్ధం కాబట్టి, ఈ యదార్థాన్ని దాచి ప్రజలను మోసగించడానికై సూఫీలు అంతరార్థ బూటకాన్ని వినియోగించు కుంటుంటారు. అనగా వారి అభిప్రాయం ప్రకారం ఖుర్‌ఆన్ మరియు హదీసుల పదాలకు రెండు వేర్వేరు అర్థాలుంటాయట; మొదటిది బహిర్గతార్థం, రెండవది అంతరార్థం. అనగా పై అర్థం పొరవంటిదైతె అంతరార్థం సారం వంటిదట, బహిర్గతార్థం కంటే అంతరార్థం గొప్పదట! పై అర్థం అందరికీ తెలుసునేమోగానీ అసలు అర్థం సూఫీలకు మాత్రమే తెలుస్తుందట. సూఫీలు యోగాల ద్వారా, దైవ ప్రేరణ ద్వారా, దర్శనం ద్వారా, మనో దృష్టి ద్వారా, లేక వలీల దయానుగ్రహాల ద్వారా ఆ విషయాలను తెలుసుకుంటారట!

ఈ విధంగా సూఫీలు కుట్రలు పన్ని, తమ ఇష్టమొచ్చినట్టు, ప్రవర్తిస్తూ, ఇస్లాం బోధనలకు తప్పుడర్థాలు తీశారు. ఉదాహరణకు ఈ క్రింది వాక్యాన్ని చూడండి.

وَاعْبُدْ رَبَّكَ حَتّٰى يَأْتِيَكَ الْيَقِيْنُ (۱۵:۹۹)

> "మరణం అతి నిశ్చయం, అది సంభవించు వరకు నీవు నీ ప్రభువును ఆరాధించుము."
>
> (సూరయే హిజ్ర్: 99)

ఇదే అసలు అనువాదం. కానీ భ్రష్టులైన సూఫీలు తెలిపిన పెడర్థం చూడండి: నీవు నమ్మకం కలిగే వరకు దేవుని ప్రార్థించుము! అనగా నీకు నమ్మకం కుదిరిన తర్వాత, నీవు దేవుడిని అర్థం చేసుకున్న తర్వాత ఇక దేవుని ఆరాధించే అవసరం లేదు. అందుకనే సూఫీలు ఇస్లామీయ ఆరాధనలు పాటించరు.

ఇక మరొక వాక్యాన్ని గమనించండి: وَقَضٰى رَبُّكَ اَلَّا تَعْبُدُوْا اِلَّا اِيَّاهُ

"నీ ప్రభువు ఆజ్ఞ యేమనగా నీవు అల్లాహ్‌ను విడిచి వేరే యెవరినీ ఆరాధించవద్దు." (సూరయే బనీ ఇస్రాయీల్: 23)

కానీ సూఫీలు తీసిన పెడర్థం చూడండి. నీవు ఎవరిని పూజించినా సరే అల్లాహ్‌నే పూజించినట్లవుతుంది. అనగా మనం ఎవరైనా మానవుడిని, సమాధిని, విగ్రహాన్ని, ప్రతిమను, దేన్ని పూజించినా సరే అల్లాహ్‌ను పూజించినట్లే అవుతుందట! ఇంకొక ఉదాహరణ: ఏక దైవారాధనా పదమైన లా ఇలాహ ఇల్లల్లాహ్ అంటే అల్లాహ్ తప్ప వేరే యెవరూ ఆరాధన కర్హులు కాజాలరని అర్థం. కానీ సూఫీలు తీసిన తప్పుడర్థాన్ని చూడండి. ఈ లోకంలో అల్లాహ్ తప్ప వేరేయేమీ లేదట! అనగా సర్వ సృష్టిరాశులు అల్లాహ్ శరీరం నుండి వెలువడినట్లన్నమాట! ఆ విధంగా సూఫీలు ఇస్లాం బోధనలకు తప్పుడర్థాలు తీసి ఇస్లాం ధర్మాన్ని కూల్చి వేయడానికి సర్వ విధాలా కృషి చేశారు.

ఈ అంతరార్థ పద బూటకంతో సూఫీలు ఇస్లాం ధర్మ విశ్వాసాలకు, ఆదేశాలకు తప్పుడర్థాలు తీసారు. అంతేకాక మైకం, లాహిరి, అనుభూతి, మదం, పారవశ్యం తదేక ధ్యానం, మత్తు, జాగృతి, మొదలగు పనికి మాలిన కల్పిత పదాలు అల్లుకుని, వాటి ఆధారంగా ధార్మిక బోధనలను తల క్రిందులు చేస్తూ పాపాలను పుణ్యాలుగా, పుణ్యాలను పాపాలుగా మార్చి వేశారు. అంతేకాక సత్య విశ్వాసమంటే దేవుని మోహించి కామం కలిగి ఉండటమని చెప్పి, ఆ మోహకామాలు జనించటానికి తగిన సాధనాలు తప్పనిసరి కాట్టి గానాలు, సంగీతాలు, నృత్యాలు, మత్తుస్థితి, మైకం, నృత్యగానాలు తిలకించటం, మోహాన్ని, కామాన్ని రగిలించే, మత్తు పదార్థాల గురించి ప్రోత్సహించే కవితలు వింటూ మనోవిలాసం పొందటం, ఇవి తప్పని సరియని పలికి, ఆ పాపకార్యాలను ధర్మ కార్యాలుగా మార్చి ప్రజలను మార్గ భ్రష్టులుగా చేశారు. దీనికి ఉదాహరణగా షేఖ్ హుసైన్ లాహోరీ అను సూఫీ ఒక బ్రాహ్మణ యువకుని మోహించటం పాఠకులకు విదితమే. ఆ సూఫీ గురించి సూఫీల ఖజానా అనే పుస్తకంలో ఇలా తెలుపబడింది. అతను బహలూల్ అను పెద్ద సూఫీకి శిష్యుడు. అతడు ముప్పైఆరేళ్ల వరకు నిర్మానుష్య ప్రాంతంలో తపస్సు చేస్తూ గడిపెను. ఆ తర్వాత రాత్రుల్లో దాతా గంజ్‌బక్ష్ సమాధిని ఆరాధిస్తూ గడిపెను. అటు పిమ్మట అతను పిచ్చి వేషం వేసుకుని కంటి రెప్పల కనుబొమ్మల వెంట్రుకలు తీయించి, చేతిలో సారాయి పాత్ర పట్టుకుని, నృత్యగానాలు చేస్తూ, ధర్మ నిబంధనలతో, నిర్బంధాలతో, క్రమాలతో ఎటువంటి సంబంధమూ లేకుండా తిరిగేవాడు.

ఇదే సూఫీలు వాడే పదమైన అంతరార్థ బూటక పదం యొక్క రహస్యం. ఈ విధంగా సూఫీలు తమ మనోకాంక్షలకు దాసులై ఇస్లాం ధర్మ విశ్వాసాలను, సత్ ప్రవర్తనలను ధ్వంసం చేయడానికి సర్వ విధాలా దుష్టయత్నాలు చేశారు. ఇంత జరిగినా, అనేక మంది భ్రష్టులైన నామమాత్రపు ముస్లింలు సూఫీలు ముస్లింలని, విశ్వాసులని, పుణ్యపురుషులని భావిస్తుంటారు. ప్రియ పాఠకులారా! గమనించండి! దుర్మార్గులైన

సూఫీలు కల్పించిన దైవ మానవ సంగమ బూటక విశ్వాసం వల్ల అసంఖ్యాక ముస్లింలు ధర్మతిరస్కారానికి, నాస్తికతకు, బహుదైవారాధనకు మరియు వివిధ దురాచారాలకు యేవిధంగా గురయ్యారో చూడండి.

5. భారత దేశంలో అతి ప్రాచీనమైన హిందూ మతం: క్రీస్తుకు సుమారు పదిహేను వందల సంవత్సరాలు పూర్వం ఆర్య జాతులు మధ్య ఆసియా నుండి వలస వచ్చి, సింధు కనుమల్లోని హారప్పా, మొహంజోదారో మొదలగు ప్రాంతాల్లో నివాసమేర్పరచుకున్నారు. ఈ ప్రాంతాలు భారత ఉప ఖండంలో నాగరికతకు ప్రసిద్ధ కేంద్రాలుగా పరిగణింపబడేవి. హిందువుల మొట్టమొదటి పవిత్ర గ్రంథమైన ఋగ్వేదాన్ని ఆర్య జాతిలోని తత్త్వవేత్తలే వ్రాశారు. అందులో వారి దేవీ దేవతల ఔన్నత్యాన్ని తెలిపే గీతాలు చేర్చబడినాయి. హిందూ ధర్మం ఈ విధంగా ప్రారంభమైంది. కావున మూడు వేల అయిదు వందల సంవత్సరాల నుండి, భారత దేశంలో గల నాగరికత, సాంఘిక జీవితం, వివిధ మతాలు, హిందూ మతం వల్ల ప్రభావితం అవుతూ వచ్చాయి.

హిందూ మతం వలెనే, బౌద్ధ జైన మతాలు కూడా అతి ప్రాచీనమైనవే. బౌద్ధ మత స్థాపకుడైన గౌతమ బుద్ధుడు 72 సంవత్సరాల వయస్సులో మరణించెను. అనగా హిందూ, బౌద్ధ మతాలు క్రీస్తు పూర్వం అయిదు శతాబ్దాల నుండి భారత ఖండంలోని నాగరికతా సంస్కృతులను, సంఘ జీవనాన్ని, మతాలను ప్రభావితం చేస్తూ వచ్చాయి.

హిందూ, బౌద్ధ, జైన, ఈ మూడు మతాలూ దైవ మానవ ఐక్యత, అవతారాలు, మొదలగు విషయాలను నమ్ముతాయి, బౌద్ధ మతస్థులు గౌతమ బుద్ధుని గురించి దేవుని అవతారమని నమ్ముతూ అతని విగ్రహాలు, ప్రతిమలు తయారు చేసి వాటిని పూజిస్తుంటారు.

జైన మతస్థులు మహావీరుని విగ్రహాన్నే కాక దేవుని శక్తికి నిదర్శనాలైన సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, రాళ్లు, వృక్షాలు, సముద్రాలు, నదులు, అగ్ని, వాయువు మొదలగు వాటిని కూడా పూజిస్తుంటారు.

హిందూ మతస్థులు, తమ జాతికి చెందిన మహా వ్యక్తుల- స్త్రీల, పురుషుల- విగ్రహాలనే కాక దేవుని శక్తికి నిదర్శనాలైన వివిధ వస్తువులను కూడా పూజిస్తుంటారు. అంతేకాక హిందూమత గ్రంథాల్లో ఈ క్రింది వాటిని కూడా పూజించాలని బోధింపబడింది. గోవు- గోవు వల్ల లభించే వెన్న, మీగడలు, పాలు, నెయ్యి, మూత్రం, పేడ- ఎద్దు, అగ్ని, రావి చెట్టు, ఏనుగు, సింహం, నాగుపాము, ఎలుక, పంది, కోతి మొదలగునవి. వీటి ప్రతిమలు విగ్రహాలు తయారు చేయబడి మందిరాల్లో ఉంచబడి పూజింపబడుతుంటాయి. అంతేకాక స్త్రీ పురుషుల మర్మాంగాలు కూడా పూజింపబడుతాయి. ఉదాహరణకు శివుని పూజ జరగాలంటే అతని మర్మాంగాన్ని- శివలింగాన్ని- పూజించటం తప్పనిసరి. అలాగే శక్తిదేవి (పార్వతి) పూజ జరగాలంటే ఆమె మర్మాంగాన్ని పూజించటం తప్పని సరి.

. కొద్ది రోజుల క్రితం హిందూమత పెద్దలు చెప్పుల పూజ చేసి చూపిస్తూ, ఇక ముందు చెప్పులను కూడా పూజించాలని బోధించారు. భారత ఖండంలో విగ్రహాలను ఆరాధించే ప్రాచీన మతాలైన హిందూ, బౌద్ధ, జైన మతాలను గురించి క్లుప్తంగా తెలుసుకున్న తర్వాత ఇక హిందూ మత బోధలను గురించి కాస్త వివరంగా తెలుసుకుందాం. దానివల్ల భారత్, పాకిస్తాన్ దేశాల్లో ఇస్లాం ధర్మం పేరిట జరిగే అనేక దురాచారాలకు ఇస్లాం ధర్మంతో సంబంధం లేదని, యదార్థానికవి హిందూ మతాచారాలని, కానీ అనేకమంది ముస్లింలు తమ అజ్ఞానం వల్ల వాటిని ఇస్లాం ధర్మ బోధనలని భావిస్తూ ఆచరిస్తున్నారని స్పష్టమవుతుంది.

అ- హిందూ మత ఆరాధనా అభ్యాసాల విధానాలు: హిందూ మత బోధనల ప్రకారం మోక్షం కావాలంటే హిందువులు అతి దూర అడవులకు, కొండల గుహలకు వెళ్లి, వాటియందు నివసిస్తూ, వివిధ దేహాభ్యాసాల ద్వారా శరీరాన్ని హింసలకు గురి చేయాలి. ఎండలో, చలిలో, వర్షంలో, ఇసుక నేలపై నగ్న శరీరంతో గడపటం అంతటి గొప్ప పుణ్యకార్యమని వారి విశ్వాసం. ఈ విధంగా వారు తమ శరీరాలను హింసలకు గురిచేసుకుంటూ, మండే నిప్పులపై పొరలుతూ, మండుటెండలో నగ్నంగా కూర్చుంటూ, ముళ్లపై పడుకుంటూ, వృక్షాల శాఖలపై దీర్ఘకాలం వరకు వ్రేలాడుతూ, చేతులను కదలిక లేకుండా ఉంచి, లేక దీర్ఘ కాలం చేతులు పైకెత్తి ఉంచి వాటిని పనికి రాని విధంగా చేసుకోవటం, మొదలగు స్వీయ శరీర హింసలు అభ్యాసాల యోగాల పేరుతో ప్రారంభించారు. ఈ వివిధ దేహాభ్యాసాలతో పాటు ఆధ్యాత్మిక, మానసిక యోగాలు కూడా మోక్షం కొరకు తప్పనిసరియని భావించారు. ఈ విధంగా జనవాసానికి దూరంగా, గుడిసెల్లో, కుటీరాల్లో నివసిస్తూ, తమ గురువును అనుసరిస్తూ గడప నారంభించారు. వారిలో కొందరు భిక్షం కోరుతూ లోక సంచారం చేస్తుంటారు. ఇలా నగ్నంగా, లేక గోచీలు కట్టుకుని, బూడిద రంగుతో, మురికిగా అడవుల్లో, ఎడారుల్లో, కొండలపై సంచారం చేసే సాధువులు అనేక మంది భారతదేశంలో కానవస్తారు. అంతేకాక హిందూ సమాజంలో సామాన్యంగా ఇటువంటి సాధువుల పూజ జరుగుతూ ఉంటుంది. ( అర్థశాస్త్రం: 99)

అలాగే ఆధ్యాత్మిక శక్తి మరియు మనో ఆధీనం మొదలగు వాటి ప్రాప్తికై యోగాసనం అనునొక ప్రత్యేక విధానం కనిపెట్టబడింది. దీన్ని హిందూ, బౌద్ధ, జైన మతస్థులందరూ ఆచరిస్తుంటారు. ఈ విధానంలో యోగులు తమ శ్వాసను యేవిధంగా ఆపుకుంటారంటే వారిని చూస్తే చనిపోయారేమోనన్న అనుమానం కలుగుతుంది. హృదయ స్పందనకు వాళ్లు చలించరు. చలికాల వేసవికాలాలు వాళ్లను ప్రభావితం చేయజాలవు. దీర్ఘకాల నిరాహారం వల్ల కూడా వారు మరణించరు.

అర్థశాస్త్ర విలేఖరి పైన పేర్కొన్న యోగాసనం గురించి తన అభిప్రాయం వ్యక్త పరుస్తూ ఇలా వ్రాశారు: ఈ యోగాసనాలు పశ్చిమ దేశాలకు చెందిన జంతుశాస్త్రవేత్తలను ఆశ్చర్యపరుస్తాయేమోగాని సూఫీలకు ఆశ్చర్యకరం కాజాలవు. ఎందుకంటే సూఫీ

మతస్థులు,సూఫీ గురువులు దైవ మానవ ఐక్యం, గురు శిష్య సంయోగం మొదలగు వాటి పేర మంత్రాలు పఠిస్తూ, యోగాసనాలుచేస్తూ, తాము సాధువులకు యేమాత్రమూ తీసిపోమని నిరూపిస్తూంటారు. (అర్థ శాస్త్రం: 129)

యోగాసనంలో కానవచ్చే కొన్ని భయంకర దృశ్యాలను గమనించండి. సాధువులు, యోగులు భగ భగ మండే నిప్పులపై నగ్న పాదాలతో నడిచి, పాదాలు కాలకుండా తిరిగి వస్తారు. అతి పదునైన కత్తి తీసుకుని ఒక చెంపలో పొడుచుకుని రెండవ చెంప నుండి తీస్తారు. ముక్కులో, పెదవుల్లో కత్తి పొడుచుకుని గంటల తరబడి నిలిచి ఉంటారు. ముళ్లపై, మేకులపై పడుకుంటారు. అనేక రోజుల వరకు రెండు కాళ్లపై, లేక ఒంటి కాలిపై, నిర్విరామంగా నిలబడి ఉంటారు. రోజుల తరబడి తల క్రిందులుగా వ్రేలాడుతూ ఉంటారు. జీవితాంతం చలికి, వేడిమికి చలించకుండా నగ్నంగా గుడుపుతారు. జీవితాంతం సన్యాసం పుచ్చుకుని, బ్రహ్మచారి వలె, లేక భార్యా బిడ్డలను విడిచి ఎత్తైన కొండల గుహల్లో జ్ఞాన ధ్యానాలు చేస్తూ గడుపుతారు.

హిందూ, బౌద్ధ మతాల్లో మంత్ర తంత్రాలు మరియు గారడీ విధానాల ద్వారా కూడా పూజలు జరుగుతుంటాయి. ఈ విధంగా చేసే వారు తాంత్రికులనబడతారు. వీళ్లు మాయా మంత్రమైన పద్మినీ ఓం అను యోగాసనంలో పూజలు పాటించటం మోక్షం కొరకు తప్పనిసరియని నమ్ముతారు. వివిధ వర్గాలకు చెందిన సాధువులు గారడీ మరియు వివిధ నీచ కార్యాల ద్వారా యోగ నైపుణ్యత కొరకు కృషి చేసేవారని ప్రాచీన వేద గ్రంథాల ద్వారా తెలుస్తుంది. ఈ వర్గం వారు అతి త్వరగా స్పృహ పోగొట్టే సారాయి త్రాగటం, మాంసం, చేపలు తినటం, అతిగా లైంగిక కార్యాలు చేయటం, మలిన పదార్థాలను తినటం, మతాచారం పేరుతో నరహత్య చేయటం మొదలగు నీచ, పాప కార్యాలను పుణ్య కార్యాలని నమ్ముతుంటారు. (అర్థశాస్త్రం: 117)

ఆ- హిందూ మహాత్ముల అసాధారణ శక్తులు: కొందరు ముస్లింల నమ్మకం ప్రకారం వలీలు, ఫకీరులు, సూఫీలు, దర్వేషులు అసాధారణ శక్తులు కలిగి ఉంటారని భావింప బడినట్లే, హిందువులు కూడా తమ మతానికి చెందిన ఋషులు, మునులు, మహాత్ములు, అవతార పురుషులు, సాధువులు, సన్యాసులు, యోగులు, శాస్త్రులు, చతుర్వేదులు మొదలగువారు అసాధారణ శక్తులు కలిగి ఉంటారని నమ్ముతుంటారు. హిందువుల పుణ్య గ్రంథాలు తెలిపేదేమిటంటే ఆ మహాత్ములు భూత వర్తమాన భవిష్యత్కాలాల జ్ఞానం తెలుసుకుంటారట, సూటిగా స్వర్గానికి పరుగెడుతూ వెళతారట, దేవతల దర్బారులో వారికి గౌరవ మర్యాదలు లభిస్తాయట, వాళ్లు తమ మంత్ర శక్తి ద్వారా పర్వతాలను యెత్తి సముద్రాల్లో పారవేస్తారట, ఒకేఒక దృష్టిలో శత్రువులను కాల్చి భస్మం చేయగలరట, సర్వ పంటలను నాశనం చేయగలరట, వారిని సంతుష్టపరిస్తే ప్రజలను రక్షిస్తారట, ధన సమృద్ధి చేస్తారట, అనావృష్టి రాకుండా చేస్తారట, శత్రువులు దాడి చేయకుండా చూస్తారట. (అర్థశాస్త్రం: 99,100)

మునులు ఎంతటి మహాత్ములంటే నగ్నంగా ఉండి దుస్తులను తొడగటానికి బదులు గాలినే తొడుగుతారట, నిశ్శబ్దమే వారికి ఆహారమట, వాళ్లు గాలిలో ఎగరగలరు. పక్షుల కంటే ఎక్కువ ఎత్తు వరకు వెళ్లగలరట, సర్వ మానవుల మనోసంకల్పాలను తెలుసుకుంటారట, ఎందుకంటే వాళ్లు మద్యం త్రాగినారట, ఇతరులకది విషంతో సమానమట, శివుని కుమారుడైన వినాయకుని గురించి హిందువుల నమ్మక మేమిటంటే అతను ఏ కష్టాన్నైనా నివారించునట. ఏ కష్టాన్నైనా కలిగించునట! అందుకనే యుక్త వయస్కుడైన ప్రతి వ్యక్తికీ మొట్టమొదట వినాయక పూజ నేర్పబడుతుంది.

(సియాసత్ దిన పత్రిక: 20-9-1991)

ఇ. హిందూ మహాత్ముల అద్భుత కార్యాలు: హిందువుల పుణ్య గ్రంధాల్లో తమ మతానికి చెందిన మహాత్ముల అనేక అద్భుత కార్యాలు పేర్కొనబడినవి. ప్రస్తుతం కొన్ని ఉదాహరణలను గమనించండి.

హిందూ మత గ్రంధమైన రామాయణంలో రామ రావణుల అతి దీర్ఘ కథ తెలుపబడింది. ఆ కథ సారాంశమేమిటంటే రాముడు తన భార్యయైన సీతతో కలిసి అడవి వాసం చేయుచుండగా లంక దేశానికి రాజైన రావణుడు వచ్చి సీతను ఎత్తుకు పోయాడు. అపుడు రాముడు కోతులకు రాజైన హనుమంతుని సహకారంతో భయంకర పోరాటం జరిపి, రావణుని సంహరించి, తన భార్యను తిరిగి తెచ్చుకున్నాడు. కానీ పుణ్య నిబంధనల ప్రకారం ఆమెను వేరు పర్చాడు. సీత ఈ దు:ఖాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకోడానికై అగ్నిలో దూకింది. కానీ అగ్ని దేవత వచ్చి, ఆమెను కాల్చవద్దని అగ్నిని ఆజ్ఞా పించగా ఆమె అతి సురక్షితంగా అగ్ని గుండం నుండి బయటకు వచ్చింది. ఈ విధంగా ఆమె తన శీలాన్ని, పాతి వ్రత్యాన్ని నిరూపించుకుంది.

(అర్ధశాస్త్రం: 101,102)

2. ఒకనాడొక బుద్ధ భిక్షువు ఒకే ఒక రాత్రిలో ఒక బండ రాయి నుండి వేలాది శాఖలు గల మామిడి వృక్షాన్ని సృష్టించాడట! (ఒక వింత: ఇటువైపు ఈ వింతైతే మరొక వైపు జరిగిన సంఘటన చూడండి. హైదరాబాదు నగరంలోని హుస్సైన్ సాగర్ సరస్సులో ఒక చిన్న ఓడలో ఉంచబడిన గౌతమ బుద్ధుని విగ్రహం జారి నీటిలో మునిగి పోయింది. దాని బరువు 450 టన్నులు. మే నెల, తొమ్మిదవ తేదీన బుద్ధ పౌర్ణిమ సందర్భంగా ఆ విగ్రహాన్ని స్థాపించి, శంకు స్థాపన చేయాలని నిర్ణయించబడింది. పూర్తి ప్రపంచంలో అది అతి పెద్ద విగ్రహం. ఆ విగ్రహం ఇతరులను రక్షించటం మాట అటుంచి, స్వయంగా ఆ విగ్రహాన్ని కాపాడ దలచుకున్న పది మంది వ్యక్తులు నీట మునిగి మరణించగా ఆరుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.)

బహుదైవారాధకులు, విగ్రహారాధకులు- హిందువులైనా సరే, బౌద్ధ మతస్థులైనా సరే, నామ మాత్రపు ముస్లింలైనా సరే, వారి గతి ఇంతే. ఇక అల్లాహ్ వాక్కు వినండి.

لَآ إِلَـٰهَ إِلَّا هُوَ ۖ فَأَنَّىٰ تُؤْفَكُونَ

"అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యులెవరూ లేరు. కానీ మీరు మతి లేకుండా ఎక్కడ తిరుగుతున్నారు?"

(సూరయే ఫాతిర్:3)

3. ప్రేమ దేవతయైన కాముడు, అతని భార్య రతి, అతని నేస్తాలు మరియు వసంత దేవుడు మొదలగు వారందరూ పరస్పరం ఆటలాడుకొను సమయాన కామ దేవత శివునిపై పూలబాణాల వర్షం కురిపించగా, శివుడు తన మూడవ నేత్రం తెరిచి చూడగా ఆ బాణాలన్నీ భస్మం అయ్యాయట. కానీ అతనికి రూపం లేదు కాబట్టి ఏవిధమైన హానీ కలగలేదట?

(అర్ధశాస్త్రం: 90)

4. హిందువులకు పూజ్యుడైన వినాయకుడి తండ్రియైన శివుడి కథ: పార్వతీ దేవి స్నానం చేయు సమయాన భర్త శివుడు స్నానగదిలో ప్రవేశించి అల్లరి చేయకుండా అరికట్టడానికై ఒక మానవ బొమ్మ తయారు చేసి, ప్రాణం పోసి, స్నానగది తలుపు వద్ద కాపలా కోసం నిలబెట్టిందట! శివుడు అలవాటు ప్రకారం పార్వతిని అల్లరి పెట్టడానికి స్నానగది వైపు వెళ్లగా, అక్కడ కాపలాకాస్తున్న చిన్న అందమైన పిల్ల వాడిని చూసి ఆశ్చర్యం పడినాడట! శివుడు స్నానగదిలో వెళ్లదలచుకొంటే ఆ పిల్లవాడు అడ్డుపడినాడట! దానిపై శివునికి కోపం వచ్చి తన త్రిశూలంతో అతని తల నరికివేశాడట. ఈ హత్య పార్వతిని తీవ్రంగా దు:ఖపర్చగా శివుడు ఎవరి తలైనా నరికి తీసుకు రమ్మని సేవకులను పంపెనట! వాళ్లు బయటకు రాగా మొట్టమొదట ఒక ఏనుగు కనబడినందున, దాని తల నరికి, తీసుకు వచ్చి ఇవ్వగా శివుడు దాన్ని పిల్లవాడి దేహానికి అతికించి ప్రాణం పోయగా, పార్వతి అతని పునర్జీవితం పై అతిగా ఆనందం పొందిందట!

(సియాసత్ దిన పత్రిక: 20-9-1991)

ఈ విధంగా గల హిందూ మత బోధనల గురించి తెలుసుకున్న తర్వాత, తాము ముస్లింలని చెప్పుకునే సూఫీలు హిందూ మత విశ్వాసాలను బోధనలను యే విధంగా స్వీకరించారో ఆలోచించటం కష్టం కాదు. దైవమానవ సమైక్య విశ్వాసం హిందువుల్లోనూ, సూఫీ మతంలోనూ ఉంది. హిందూమత, సూఫీ మతాల్లో ఆరాధనా అభ్యాసాలు ఒకే విధంగా ఉంటాయి. ఆ రెండు మతాల మహాత్ముల గురించి అద్భుత శక్తులున్నాయని ఒకే విధమైన విశ్వాసం ఉంచబడుతుంది. ఈ రెండు మతాల అనుచరుల్లో పేర్ల తేడాయే తప్ప, విశ్వాసాలు ఒకటే. హిందూ, సూఫీ మతాల విశ్వాసాలు ఒకే తీరుగలవి కాబట్టి అనేక హిందువులు సూఫీ పేర్లను అనుసరించటం, అనేక సూఫీలు సాధువులను, జోగులను అనుసరించటం కానవస్తుంది. ఈ కలయిక వల్లనే, తాము ముస్లింలని చెప్పుకునే అనేక మంది, స్వచ్ఛమైన ఇస్లామీయ బోధనా విశ్వాసాల ప్రకారం ఆచరించడానికి బదులు, హిందూ మత బోధనా విశ్వాసాల ప్రకారం ఆచరిస్తున్నారు.

(గమనిక: ఇక మరింత వివరణకై కొందరు ద్వంద్వ మతస్థుల ఉదాహరణలు తెలుసుకుందాం! హాఫిజ్ గులాం ఖాదిర్ అను సూఫీ అత్యంత పుణ్య పురుషుడట, సూఫీ మతస్థులు, హిందువులు, సిక్కులు, క్రైస్తవులు, అందరూ అతని సమాధిని పూజిస్తారట! అతని అభిమానులందరు పుణ్య పురుషులేనట! (షరీఅత్- తరీఖత్: 477). ఇస్మాయిలీ షియా మతానికి చెందిన షంసుద్దీన్ కాశ్మీరుకు వెళ్లెనట. తన కపటత్వం ద్వారా అచ్చటి ప్రాంతీయులను మోసగించెనట! ఒక రోజు హిందువులు దసరా పండుగ జరుపుకుంటూ నాట్యం చేస్తుండగా ఆ సూఫీ కూడా గర్భనాట్యం చేస్తూ అసంఖ్యాక గర్భగీతాలు పాడెనట! అలాగే ఒక షియా సూఫీ భారతదేశానికి వచ్చి సాహుదేవుడని హిందూ మత సంబంధ పేరు పెట్టుకుని విష్ణువు యొక్క పదవ అవతారం అలీ రూపంలో వచ్చిందని ప్రచారం చేశాడట, అంతేకాక అతని హిందూ శిష్యులు ముహమ్మద్ ప్రవక్త మరియు అలీగారి పేర భజనలు, స్తోత్రాలు పాడేవారట).

6. పరిపాలక వర్గ సహకారం:- భారత ఖండంలోని ముస్లింలలో బహుదైవారాధన, మతం పేర కల్పిత దురాచారాలు ప్రాచుర్యం పొందటానికి కారణాలు పేర్కొంటూ కొందరు భంగపడుతూ తెలిపిన దేమిటంటే హిజ్రీ 93 వ సంవత్సరంలో ముహమ్మద్ బిన్ ఖాసిం సింధ్ ప్రాంతంపై విజయం సాధించినపుడు ఇస్లాం ధర్మం ప్రారంభమై సుమారు ఒక శతాబ్దం గడిచిపోయింది. అంతేకాక, విజయం సాధించిన ముస్లిం వీరులు అతి స్వల్ప కాలంలోనే స్వదేశానికి వెడలి పోయారు. కాబట్టి ఇస్లాం ధర్మం యొక్క స్వచ్ఛ బోధనల ప్రాచుర్యం జరగ లేదట! అంతేకాక భారత ఖండంలో ఇస్లాం ధర్మ ప్రచారం అతి పరిమితంగా జరిగింది కాబట్టి ముస్లింల అధిక సంఖ్య హిందూ మత విశ్వాసాలు కలిగి ఉందట.

కానీ చరిత్ర పరంగా చూస్తే పై విషయాల గురించి పేర్కొన్న కారణాలు యదార్థం కాదని తెలుస్తుంది. ఇక వాస్తవ మేమిటంటే హిజ్రీ 15వ సంవత్సరంలోనే దైవ ప్రవక్త గారి అనుచరుల ఆగమనం వల్ల భారత భూమి పునీతమైంది. ఉమర్ (రజియల్లాహు అన్హు) మరియు ఉస్మాన్ (రజియల్లాహు అన్హు) గారి పరిపాలనా కాలంలోనే ఇస్లామీయ సామ్రాజ్యం అత్యంత వ్యాప్తి చెందగా సిరియా, ఈజిప్టు, ఇరాన్, యమన్, తుర్కిస్తాన్, సమర్ఖంద్, బుఖారా, టర్కీ, ఆఫ్రికా, భారత దేశంలోని మలబారు, సురాం ద్వీపం, మాల్ ద్వీపం, గుజరాతు, సింధు, మొదలగు ప్రాంతాలన్నీ ఇస్లామీయ సామ్రాజ్యానికి లోబడినాయి. భారత భూమిని పునీతం చేసిన పుణ్య పురుషుల్లో ఇరవై అయిదు మంది ప్రవక్తానుచరులు, ఇరవై యేడు మంది అనుచరానుచరులు, పదిహేను మంది వారి అనుచరులు గలరని చరిత్ర ఆధారాల ద్వారా స్పష్టమవుతుంది. అనగా ఇస్లాం ధర్మ ప్రారంభ దశలోనే ఇస్లాం ధర్మ స్వచ్ఛ బోధనలు భారత ఖండంలో ప్రాచుర్యం పొందినాయి. భారత దేశంలో హిందూ మతం అతి ప్రాచీన కాలం నుండి ప్రబలమై ఉన్నప్పటికీ, పుణ్య పురుషులైన ముస్లింల నిర్విరామ కృషి వల్ల ఇస్లాం ధర్మ స్వచ్ఛ బోధనలు ప్రాచుర్యం పొందుతూ వచ్చాయి.

ఇక చారిత్రక యదార్థాల వల్ల స్పష్టమయ్యేదేమిటంటే సత్య విశ్వాసులైన ముస్లిం మహా పురుషులు పరిపాలించినంత వరకు ఇస్లాం సామ్రాజ్య ప్రాబల్యం పెరిగింది. ఉదాహరణకు ముహమ్మద్ బిన్ ఖాసిం, అతని తర్వాత సుల్తాన్ సబగ్తగీన్, సుల్తాన్ ముహమ్మద్ గజ్‌నవి, సుల్తాన్ షహబుద్దీన్ ముహమ్మద్ ఘోరీ మొదలగు వారి పరిపాలనా కాలం (క్రీ.శ. 986 నుండి క్రీ.శ 1175 వరకు గల కాలం) లో ఇస్లాం ధర్మం భారత ఖండంలో ఒక బలిష్ఠమైన రాజకీయ, సామాజిక శక్తిగా తన స్థానం ఏర్పరచుకుంది. కానీ దానికి విరుద్ధంగా నామ మాత్రపు ముస్లింలైన భ్రష్ట అధర్మ అవిశ్వాస పాలకులు పరిపాలనలో వచ్చి, ఇస్లాం ధర్మానికి తీవ్ర నష్ట పరాభవాలు కలిగించారు. దానికి స్పష్ట ఉదాహరణ అక్బర్ చక్రవర్తి పరిపాలనా కాలం. అతడు ముస్లింల పవిత్ర పదాలను మార్చి వేసి, వాటిలో వేరే తప్పుడు పదాలు చేర్చి భ్రష్ట ప్రచారం చేశాడు. ఉదాహరణకు అక్బర్ చక్రవర్తి దేవుని ప్రతినిధి అనే మాటను ముస్లింలు పవిత్ర పదంగా నమ్మి పఠించాలని ప్రభుత్వశాసనం జారీచేశాడు. ప్రజలు దర్బారుల్లో తనకు సాష్టాంగం చేయాలని ఆజ్ఞాపించాడు. దైవ సందేశమైన దివ్య ఖుర్‌ఆన్, ప్రవక్త ముహమ్మద్ గారి దైవ సందేశం, అంతిమ దినం, స్వర్గ నరకాలు మొదలగు ఇస్లామీయ విశ్వాస విషయాల గురించి ప్రజలు ఎగతాళి చేస్తూ, నమాజ్, ఉపవాసం, హజ్ మొదలగు ఇస్లామీయ ఆరాధనలను ఆక్షేపించసాగారు. అక్బర్ ఆదేశాల ప్రకారం జూదం, వడ్డీ, మద్యపానం మొదలగు పాపకార్యాలు సమ్మతం చేయబడినాయి. పంది ఒక పవిత్ర పశువుగా నిర్ణయించబడింది. హిందువులను సంతుష్ట పర్చడానికై గోవు మాంసం నిషేధించబడింది. దీపావళి, దసరా, రాఖీ, పున్నమి, శివరాత్రి మొదలగు పండగలు హిందువుల ఆచారం ప్రకారం ప్రభుత్వ పర్యవేక్షణలో జరగటం ప్రారంభమైంది.

ఇక ఇండియా- పాకిస్తాన్ విడి పోయిన తర్వాతి స్థితిని గమనిద్దాం! బహు దైవారాధన, కల్పిత దురాచారాలు, భ్రష్టత మొదలగు వాటిని విస్తారం చేయాలన్నా, అంతం చేయాలన్నా పరిపాలకులే చేయగలరు. ఉదాహరణకు పాకిస్తాన్ దేశం సుమారు యాభై ఏళ్ల క్రితం ఇస్లాం ధర్మం పేర స్థాపించబడింది. కానీ, ఇప్పటికి కూడా ఇస్లాం ధర్మ బోధనల ప్రకారం రవంతైనా ఆచరణ జరగటం లేదు. ఈ భ్రష్టతకు కారణ అజ్ఞానమే ఐతే, అజ్ఞాన నివారణ పరిపాలకుల బాధ్యత కాదా? దానికి కారణం విద్యావిధానమైతే, విద్యా విధానాన్ని సరి చేయటం పరిపాలకుల విధి కాదా? దానికి కారణం సూఫీ మతమైతే, సూఫీ మత గురువులను సన్మార్గానికి తెచ్చి ముస్లింలుగా చేయటం పరిపాలకుల కర్తవ్యం కాదా? ఇంకా విచారకరమైన విషయమేమిటంటే ఇస్లాం ధర్మ బోధనల ప్రకారం ఆచరింపచేయటం మాట అటుంచి, స్వయంగా పరిపాలకులే ఇస్లాం ధర్మ బోధనలను వ్యతిరేకిస్తున్నారు. ఇస్లామీయ ఆదేశాల్లో దౌర్జన్యం ఉందని దుష్టప్రచారం చేయటం, నేరస్థులకు గల శిక్షా విధానాన్ని తప్పు పట్టటం, ఇస్లామీయ ఆరాధన గురించి హేళన చేయటం, వడ్డీ విధానాన్ని పరిరక్షించటం, కుటుంబ నియంత్రణ పేరుతో దౌర్జన్యం చేయటం, ఆటకత్తెలను,

గాయకులను, భోగం స్త్రీలను ప్రోత్సహించటం, సంవత్సరాది, స్వాతంత్ర్య దినం వేడుకల పేరుతో మద్యపానాన్ని, వ్యభిచారాన్ని సులభం చేయటం, ఇవన్నీ పాకిస్తాన్ పరిపాలకులు చేసే ఘనకార్యాలే. ఇస్లాం ధర్మ సేవ పేర ఇస్లాం ధర్మాన్ని నిర్మూలించడానికి పరిపాలకులు చేసే ఒక ఘన కార్యం. సూఫీ మతాన్ని, సూఫీ ఆచార్యులను అభిమానించటం, ఆరాధించటం, ఆ మతాన్ని పరిరక్షించటం. ఈ మార్గ భ్రష్ట పరిపాలకుల అభిప్రాయమేమిటంటే గడచిన ముస్లిం మహానుభావుల సమాధులపై అందమైన గోపురాలు నిర్మించటం, వాటి వద్ద ముజావిర్లను (పూజారులను) కూర్చో బెట్టటం, జాతీయ దినాల సందర్భాన వాటి వద్దకు వెళ్లి, వందనం చేసి, పూల దుప్పట్లు పర్చటం. ఫాతిహాలు, ఖుర్‌ఆన్ ఖానీలు చేయటం, మొదలగునవి చేస్తే ఇస్లాం ధర్మ సేవ చేసినట్లేనట! కానీ యదార్ధానికిది ఇస్లాం సేవ కాదు ఇస్లాంకు విరుద్ధ పోరాటం.

ముహమ్మద్ అలీ జిన్నా సమాధి పరిరక్షణ కొరకు ఒక ప్రత్యేక కమిటీ ఉంది. ఆ కమిటీ ఉద్యోగులకు ప్రభుత్వం నుండి జీతం లభిస్తుంది. అంతేకాక ఆ సమాధికి చుట్టూ ఒక చదరపుమైలు వైశాల్యం వరకు ఏ విధమైన నిర్మాణమూ జరగకూడదని శాసనం చేయబడింది. అనగా ఒక వైపు ప్రజల సొమ్ము వృధా కావటంతో పాటు మరొక వైపు ఆ సమాధికి కాబా గృహం కంటే ఎక్కువ గౌరవం ఇవ్వబడుతుంది.

1975 లో ఈరాన్ చక్రవర్తి పాకిస్తాన్‌లో నున్న అలీ హజ్వేరీ సమాధి కోసం ఒక స్వర్ణద్వారం కానుకగా పంపగా పాకిస్తాన్ ప్రధాన మంత్రి స్వయంగా తన చేతులతో ఆ ద్వారాన్ని స్థాపించాడు. 1989లో ఒక సమాధిని అందంగా అలంకరించటం కోసం ప్రభుత్వం 68 లక్షల రూపాయలు ఖర్చు చేసింది. 1991లో సయ్యద్ అలీ హజ్వేరీ ఉరుసు ప్రారంభోత్సవ సందర్భాన పంజాబ్ ముఖ్య మంత్రి ఆ సమాధి కొరకు నలభై మన్నుల గులాబి నీరు విరాళంగా ఇచ్చి, దానితో సమాధికి స్నానం చేయించాడు. అలాగే దాతా గంజ్ షకర్ సమాధి వద్ద జరుగు ఉరుసు సందర్భాన పాకిస్తాన్ ప్రధాని స్వయంగా వెళ్లి సమాధిపై పూల దుప్పటి పరచి, ఫాతిహా చేసి, పాల ప్రసాద కార్యాన్ని ప్రారంభించెను. అంతేకాక అతను ఉజ్బకిస్తాన్ వెళ్లి ఇమాం బుఖారీ సమాధిపై గోరీలు, గోపురాలు నిర్మించడానికి సుమారు ఒక కోటి రూపాయలు విరాళంగా ఇచ్చాడు.

ఇక మీరే చెప్పండి! ఇవన్నీ చేయటం ఇస్లాం సేవ అనబడుతుందా? కాదు, యదార్థానికిదంతా ఇస్లాం ధర్మాన్ని మట్టు బెట్టే ప్రయత్నమే అనబడుతుంది. ఈ విధంగా పరిపాలకులే బహు దైవారాధనకు పాల్పడుతుంటే ఇక ప్రజలు ప్రతి వీధీ, ప్రతి వాడలో గోరీలు నిర్మించి, రేయింబవళ్లు వాటిని పూజించటం కాక ఇంకేమి చేస్తారు? యధా రాజా తధా ప్రజా అనే సామెత తప్పకాదు. ఇక ప్రస్తుతం ఈ లోకం ఏక దైవారాధకులైన వీర యోధుల కోసం ఎదురు చూస్తుంది.

## ఇక మన కర్తవ్యమేమిటి?

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا قُوا أَنفُسَكُمْ وَ أَهْلِيكُمْ نَارًا

ఇంతకు మునుపు తెలిపినట్లే మానవ సమాజంలోని సర్వ దుష్కార్యాలకు అసలు మూలం బహు దైవా‌రాధన. ఈ బహు దైవారాధనా విషం సమాజంలో ఎంత వేగంగా వ్యాపిస్తుందో అంతకంటే వేగంగా ప్రజలు వినాశానికి సమీపమవుతున్నారు. ఇటువంటి భయంకర స్థితిలో సత్య విశ్వాసం కలిగిన ఏక దైవారాధకుల కర్తవ్యమేమిటంటే వారు వ్యక్తి గతంగా, సామూహికంగా నడుం కట్టి బహు దైవారాధనకు విరుద్ధంగా అవిరామ పోరాటం జరపాలి. సత్య విశ్వాసియైన ప్రతి ముస్లిం వ్యక్తిగతంగా తన కుటుంబీకుల గురించి శ్రద్ధ వహించి వారి సంస్కరణ కొరకు కృషి చేయాలి. (సూరయే తహ్రీం-6) ఆ తర్వాత తన బంధు మిత్రులను సరిదిద్దాలి. అంతేకాక ప్రతి గృహానికి, వీధికి, వాడకు, ఊరికి, నగరానికి, వెళ్ళి అల్లాహ్ పట్ల ఏక దైవత్వ విశ్వాసం కలిగి ఉండాలని బోధిస్తూ, ఇస్లాం ధర్మ బోధనల స్వీకారం కొరకు ఆహ్వానించాలి. మరియు బహు దైవారాధన యొక్క దుష్ఫలితాల గురించి ప్రజలను హెచ్చరించాలి. అలాగే సామూహిక కృషి యేమిటంటే ఎక్కడైనా ముస్లిం కూటమి ఏకదైవారాధనా విశ్వాస ఆధారంగా ఇస్లాం ధర్మ విజయం కోసం కృషి చేస్తూ ఉంటే, దానికి సహాయ సహకారాలందించాలి. అంతేకాక ఎవరైనా వ్యక్తి ఈ సత్కార్య కృషి చేస్తూఉంటే అతనికి సహకారం అందించాలి. అలాగే ఏదైనా పత్రిక, ప్రచురణ ఇస్లాం ధర్మ సత్య సేవ చేస్తూఉంటే, దానికి తగిన సహకారం అందించాలి కానీ బహు దైవారాధన జరగటం కళ్లారా, చూసి కూడా చూడనట్లు ఉండటం దైవ కోపాగ్నిని, దైవ శిక్షను ఆహ్వానించినట్లే అవుతుంది. ఈ సందర్భాన దైవ ప్రవక్త ముహమ్మద్ (స్వల్లల్లాహు అలైహి వ సల్లం) గారి హెచ్చరికను గమనించండి. ప్రజలు తమ యెదుట దుష్కార్యాలు జరగటం చూసి వాటి నివారణ కొరకు కృషి చేయకపోతే అల్లాహ్ వారందరినీ భయంకర శిక్షకు గురి చేయును. (ఇబ్నె మాజా, తిర్మిజీ హదీసు) అలాగే ప్రవక్త గారి మరొక హెచ్చరిక వినండి: ఓ ప్రజలారా! మహా ప్రభువైన అల్లాహ్ పేర ప్రమాణం చేసి చెబుతున్నాను! వినండి! మీరు తప్పకుండా సత్కార్య బోధన, దుష్కార్య నివారణ చేయాలి. లేకపోతే అల్లాహ్ మీ అందరిపై తన భయంకర శిక్ష కురిపించును. అపుడు మీరు అల్లాహ్‌ను ప్రార్థించినా, మీ ప్రార్థనలు ఆలకించబడవు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుంటే ఏం లాభం? (తిర్మిజీ హదీస్)

కాస్త గమనించండి! మామూలు దుష్కార్యాల నివారణ చేయకపోతేనే దైవ శిక్ష సంభవించునని హెచ్చరింపబడింది. అయితే బహుదైవారాధన, అల్లాహ్‌ను విడిచి- లేక- అల్లాహ్‌తో పాటు ఇతరులను కూడా ఆరాధించటం మొదలగు ఘోర పాపకార్యాల నివారణ చేయకపోతే దైవశిక్ష యెందుకు సంభవించదు? దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి ఈ ఉపదేశం వినలేదా? ఏ వ్యక్తియైనా సరే, అతని యెదుట ఏదైనా దుష్కార్యం

జరుగుతుంటే తన చేతితో- హస్త బలంతో నివారించే శక్తి ఉంటే హస్తబలంతో నివారించాలి; అంతటి శక్తి లేకపోతే కనీసం తన నోటితో హితోపదేశం చేసి నివారించాలి; అంతటి శక్తీ లేకపోతే కనీసం తన మనస్సుతో నివారించాలి- అనగా మనస్సులో ఆ దుష్కార్యం పట్ల ఆ దుష్కార్యం చేయువాని పట్ల అసహ్యం కలిగి ఉండాలి. ఇందులో మొదటి విషయం సంపూర్ణ విశ్వాసానికి నిదర్శనం. రెండవది కొద్దిగా తక్కువ విశ్వాసానికి నిదర్శనం. మూడవది అతి బలహీన విశ్వాసానికి నిదర్శనం. (ముస్లిం గ్రంథం).

ఓ సత్య విశ్వాసులైన ముస్లింలారా! అల్లాహ్ కోపాగ్నికి, శిక్షకు గురికాకుండా భద్రపడండి. ఎటువంటి స్థితిలోనైనా సరే బహు దైవారాధనకు వ్యతిరేకంగా ధర్మ యుద్ధం చేయటానికి సిద్ధంగా ఉండండి. అల్లాహ్ యొక్క ధర్మమైన ఇస్లాం కొరకు ప్రాణాలు అర్పించగలిగితే, అంతటి త్యాగంచేసి ప్రాణాలు అర్పించండి. ఆర్థిక సహాయం చేయగలిగితే అదైనా చేయండి. నోటితో హితవుచేసే ధైర్యం ఉంటే, ఆ కార్యం తప్పక చేయండి, రచనల ద్వారా సేవ చేయగలిగితే, దాని గురించి వెనుకాడ వద్దు, తుదిపలుకుగా పవిత్ర ఖుర్ఆన్ లోని ఈ వాక్యాన్ని గమనించండి.

**اِنْفِرُوْا خِفَافًا وَّ ثِقَالاً وَّ جَاهِدُوْا بِاَمْوَالِكُمْ وَ اَنْفُسِكُمْ فِىْ سَبِيْلِ اللهِ ذَالِكُمْ خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ۝ ﴾ (٩:٤١)**

"ఓ ముస్లింలారా! మీ వద్ద యుద్ధ సామగ్రి ఉన్నాసరే, లేకపోయినా సరే, అల్లాహ్ మార్గంలో బయలు దేరండి. అంతేకాక మీ ధనం వెచ్చించి, మీ ప్రాణాలు అర్పిస్తూ అల్లాహ్ మార్గంలో, అల్లాహ్ ధర్మమైన ఇస్లాం విజయం కొరకు ధర్మ పోరాటం సాగించండి. మీకు యదార్థం తెలిస్తే ఇదే మీ కొరకు అత్యంత మేలుకరమని అర్థమవుతుంది."
(సూరయే తౌబా: 41)

# اَلـنّـيَّـــةُ
# 2. సంకల్ప ఆదేశాలు

**ధార్మిక అంశం 1:** సర్వ కార్యాల పుణ్య ఫలాలు సంకల్పంపై ఆధారపడి ఉంటాయి.

عَنْ عُمَرَ بْنَ الْخَطَّابِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ **إِنَّمَا الْأَعْمَالُ بِالنِّيَّاتِ وَإِنَّمَا لِكُلِّ امْرِئٍ مَا نَوَى فَمَنْ كَانَتْ هِجْرَتُهُ إِلَى دُنْيَا يُصِيبُهَا أَوْ إِلَى امْرَأَةٍ يَنْكِحُهَا فَهِجْرَتُهُ إِلَى مَا هَاجَرَ إِلَيْهِ** رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.సం.) ఈ విధంగా ప్రసంగిస్తుండగా నేను విన్నాను. సర్వ కార్యాలు సంకల్పంపైననే ఆధారపడి ఉంటాయి. ప్రతి వ్యక్తికీ అతని సంకల్పం ప్రకారమే ఫలం లభిస్తుంది. ఎవరైతే ప్రపంచ ప్రయోజనాల కోసం లేదా ఎవరైనా స్త్రీని వివాహం చేసుకోవటం కోసం వలస వెళ్ళునో అతని కోరిక అంత వరకే పూర్తి కావచ్చు గానీ పుణ్యం మాత్రం లభించదు. (బుఖారీ గ్రంథం)[1]

عَنْ اَبِي عُبَيْدَةَ بْنِ مُحَمَّدِ بْنِ عَمَّارِ بْنِ يَاسِرٍ عَنْ اَبِيهِ قَالَ أَخَذَ الْمُشْرِكُون عَمَّارَ بْنَ يَاسِرٍ فَلَمْ يَتْرُكُوهُ حَتَّى سَبَّ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ وَ ذَكَرَ آلِهَتَهُمْ بِخَيْرٍ ثُمَّ تَرَكُوهُ فَلَمَّا اَتَى رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ **مَا وَرَآءكَ قَالَ شَرٌّ يَا رَسُولَ اللّٰهِ مَا تَرَكْتُ حَتَّى نِلْتُ مِنْكَ وَ ذَكَرْتُ آلِهَتَهُمْ بِخَيْرٍ قَالَ كَيْفَ تَجِدُ قَلْبَكَ قَالَ مُطْمَئِنًا بِالْإِيمَانِ قَالَ اِنْ عَادُوْا فَعُدْ** رَوَاهُ الْبَيْهَقِيُّ (٢)

అనువాదం: అబూ ఉబైదా బిన్ ముహమ్మద్ బిన్ అమ్మార్ బిన్ యాసిర్ తన తండ్రి గారి గురించి ఇలా తెలిపారు. ఒకసారి బహు దైవారాధకులు అమ్మార్ బిన్ యాసిర్‌ను నిర్బంధించారు. ఆయనను శిక్షిస్తూ, దైవప్రవక్త గారిని తిట్టి, విగ్రహాలను పొగిడితే విడిచి పెడతామని ఆశ పెట్టారు. ఈ విధంగా విడుదలై ఆయన దైవప్రవక్త గారి వద్దకు రాగా దైవప్రవక్త ఇలా అడిగారు: ఏమిటి సంగతి? అపుడు అమ్మార్ ఇలా జవాబిచ్చారు. ఓ దైవప్రవక్తా! చాలా ఘోరం జరిగిపోయింది, వాళ్లు నన్ను నిర్బంధించి, తమరిని తిట్టనంతవరకు, వారి విగ్రహాలను పొగడనంత వరకు విడిచేది లేదని భయపెట్టి శిక్షిస్తే నిస్సహాయస్థితిలో అలా చేయవలసి వచ్చింది. ఇది విని దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం)

---
1 కితాబు బద్‌యిల్ వహీయి ఇలా రసూలిల్లాహ్

ఇలా ప్రశ్నించారు. ఆ సమయాన నీ మనోస్థితి ఎలా ఉంది? ఈ ప్రశ్నపై అమ్మార్ ఇలా జవాబిచ్చారు. అపుడు నా మనసు నిండు విశ్వాసంతో ఉంది. అపుడు ప్రవక్త ఇలా అన్నారు: ఇటువంటి నిస్సహాయ స్థితి ఎప్పుడైనా ఏర్పడితే నీవు ఈ విధంగా ప్రవర్తిస్తే ఏ దోషమూ లేదు. అనగా మనసులో విశ్వాసం కలిగి ఉండి ప్రాణ రక్షణకై, శతృవుల కీడు నుండి రక్షించుకోవడానికై నోటితో ఏవైనా తప్పుడు మాటలు పలికితే దాని వల్ల పాపం కలగదు. (బైహఖీ)[1]

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِي اللَّهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّ اللَّهَ لَا يَنْظُرُ إِلَى صُوَرِكُمْ وَأَمْوَالِكُمْ وَلَكِنْ يَنْظُرُ إِلَى قُلُوبِكُمْ وَأَعْمَالِكُمْ رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: అబూహురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవప్రవక్త మహమ్మద్ (సఅసం) ఈ విధంగా హితవు చేశారు: అల్లాహ్ మీ ముఖాలను, మీ సొమ్ములను చూడడు. అనగా వాటిని చూసే అవసరం లేదు. కానీ అల్లాహ్ మీ మనసులను మీ కార్యాలను తప్పక చూస్తాడు. అనగా వాటి ప్రకారమే ఫలితం ఉంటుంది. (ముస్లిం గ్రంథం)[2]

عَنْ أَبِي الدَّرْدَاءِ رَضِي اللَّهُ عَنْهُ يَبْلُغُ بِهِ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ مَنْ أَتَى فِرَاشَهُ وَهُوَ يَنْوِي أَنْ يَقُومَ يُصَلِّي مِنَ اللَّيْلِ فَغَلَبَتْهُ عَيْنَاهُ حَتَّى أَصْبَحَ كُتِبَ لَهُ مَا نَوَى وَكَانَ نَوْمُهُ صَدَقَةً عَلَيْهِ مِنْ رَبِّهِ عَزَّ وَجَلَّ رَوَاهُ النَّسَائِيُّ (٢)

అనువాదం: అబూదర్దా (రజియల్లాహు అన్హు) ఇలా పేర్కొన్నారు. దైవ ప్రవక్త మహమ్మద్ (సఅసం) ఇలా పలికారు: ఏ వ్యక్తియైనా సరే తహజ్జుద్ నమాజు ఆచరిస్తానని సంకల్పించుకుని, ఆ తర్వాత రాత్రి లేవలేక పోయి ఆ నమాజు ఆచరించక పోయినాసరే, అతనికి సంకల్పం ప్రకారం నమాజ్ ఆచరించినంత పుణ్యం లభిస్తుంది. అంతేకాక అతని నిద్ర అల్లాహ్ తరపు నుండి ఒక కానుకగా పరిగణింపబడుతుంది. (నసాయి గ్రంథం)[3]

1 కితాబుల్ ముర్తద్
2. కితాబుల్ బిర్రి వస్సిలహ్
3. అల్‌బానీగారి సహీహ్‌సుననె నసాయి మొదటి భాగం, 1686వ హదీసు

# فَضْلُ التَّوْحِيْدِ

# 3. అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం ఉండటం

**ధార్మిక అంశం 2 : అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం కలిగి ఉండటం ఇస్లాం ధర్మం యొక్క మొట్టమొదటి మూలాంశం.**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللَّهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ بَعَثَ مُعَاذًا رَضِيَ اللَّهُ عَنْهُ إِلَى الْيَمَنِ فَقَالَ ادْعُهُمْ إِلَى شَهَادَةِ أَنْ لَا إِلَهَ إِلَّا اللَّهُ وَأَنِّي رَسُولُ اللَّهِ فَإِنْ هُمْ أَطَاعُوا لِذَلِكَ فَأَعْلِمْهُمْ أَنَّ اللَّهَ قَدِ افْتَرَضَ عَلَيْهِمْ خَمْسَ صَلَوَاتٍ فِي كُلِّ يَوْمٍ وَلَيْلَةٍ فَإِنْ هُمْ أَطَاعُوا لِذَلِكَ فَأَعْلِمْهُمْ أَنَّ اللَّهَ افْتَرَضَ عَلَيْهِمْ صَدَقَةً فِي أَمْوَالِهِمْ تُؤْخَذُ مِنْ أَغْنِيَائِهِمْ وَتُرَدُّ عَلَى فُقَرَائِهِمْ رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: ఇబ్నె అబ్బాస్ (రజియల్లాహు అన్హు) ఇలా ఉల్లేఖించారు; సత్య దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) తన అనుచరుడైన ముఆజ్‌ను యమన్ ప్రాంతానికి పాలక ప్రతినిధిగా నియమించి పంపుతూ ఇలా ఉపదేశించారు: నీవు (అక్కడకు) వెళ్లి, అచ్చటి వారికి మొట్టమొదట ఇస్లాం ధర్మం యొక్క మొదటి మూలాంశమైన అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడని, ఆయన తప్ప వేరే యెవరూ దేవుడు కాజాలడని, ముహమ్మద్ (సఅసం) అల్లాహ్ యొక్క సత్యప్రవక్తయని విశ్వసించటం తప్పని సరియని బోధించుము. వాళ్లు ఈ విషయాన్ని గ్రహించి, అంగీకరించి, విశ్వసించిన తర్వాత ఇస్లాం ధర్మం యొక్క రెండవ మూలాంశం నమాజ్ గురించి బోధించుము. అనగా ప్రతి రోజు అయిదు పూట్ల నమాజ్ ఆచరణను అల్లాహ్ విధి గావించెనని తెలుపుము. వాళ్లు దానికి అంగీకరించి ఆచరణ ప్రారంభించిన తర్వాత అల్లాహ్ వారిపై ధర్మ దానాన్ని విధి చేసెనని, ఆ దానం సొమ్ము అక్కడి ధనవంతుల నుండి తీసుకొనబడి అక్కడి పేద వారికి ఇవ్వబడుతుందని వారికి తెలుపుము. (బుఖారీ గ్రంథం)[1]

**ధార్మిక అంశం 3 :ఎవరైనా ధర్మ తిరస్కారి ఇస్లాం స్వీకరిస్తూ అల్లాహ్ యొక్క ఏక దైవత్వాన్ని, ముహమ్మద్ (స.అ.సం) యొక్క సందేశాన్ని విశ్వసిస్తే, అతన్ని హత్య చేయటం నిషేధం.**

1 కితాబుజ్జకాత్

عَنْ أُسَامَةَ بْنِ زَيْدٍ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ بَعَثَنَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فِي سَرِيَّةٍ فَصَبَّحْنَا الْحُرَقَاتِ مِنْ جُهَيْنَةَ فَأَدْرَكْتُ رَجُلًا فَقَالَ لَا إِلَهَ إِلَّا اللَّهُ فَطَعَنْتُهُ فَوَقَعَ فِي نَفْسِي مِنْ ذَلِكَ فَذَكَرْتُهُ لِلنَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَقَالَ لَا إِلَهَ إِلَّا اللَّهُ وَقَتَلْتَهُ قَالَ قُلْتُ يَا رَسُولَ اللَّهِ إِنَّمَا قَالَهَا خَوْفًا مِنَ السِّلَاحِ قَالَ أَفَلَا شَقَقْتَ عَنْ قَلْبِهِ حَتَّى تَعْلَمَ أَقَالَهَا أَمْ لَا فَمَا زَالَ يُكَرِّرُهَا عَلَيَّ حَتَّى تَمَنَّيْتُ أَنِّي أَسْلَمْتُ يَوْمَئِذٍ رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: ఉసామా బిన్ జైద్ ఇలా పేర్కొన్నారు: దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) ఒకప్పుడు మమ్ములను ఒక శతృ గ్రామానికి పంపించారు. అపుడు మేము జుహైనా తెగ వద్దకు వెళ్లుచుండగా యుద్ధం ప్రారంభం కావటానికి మునుపు ఒక వ్యక్తి కానవచ్చాడు. అతడు తాను ఇస్లాం స్వీకరించానని తెలపడానికి విశ్వాస పదం లా ఇలాహ ఇల్లల్లాహ్ పఠించాడు. అయినప్పటికీ నేనతన్ని చంపివేశాను. ఆ తర్వాత నేను చేసింది తప్పో, ఒప్పో అర్థం కాక, సందేహం వచ్చి దైవప్రవక్త గారిని ప్రశ్నించాను. అపుడు దైవప్రవక్త ఇలా నిలదీశారు: ఏమిటి? ఇతడు ఇస్లాం విశ్వాస పదమైన లా ఇలాహ ఇల్లల్లాహ్ పఠించిన తర్వాత కూడా అతన్ని చంపి వేశావా? అపుడు నేనిలా అన్నాను: ఓ దైవప్రవక్తా! అతడు సత్య మనస్సుతో ఇస్లాం స్వీకరించక తన ప్రాణ రక్షణకై నోటితో మాత్రం ఇస్లామీయ విశ్వాస పదం పఠించాడు. నా మాట విని దైవప్రవక్త ఇలా అన్నారు: అతడు సత్య మనస్సుతో ఇస్లాం స్వీకరించాడో లేక ప్రాణ రక్షణకై నోటితో మాత్రమే పలికాడో తెలియడానికి నీవు అతని గుండె చీల్చి చూశావా? ఈ విధంగా దైవప్రవక్త పలుకుచుండగా, నేను చేసిన తప్పుపై అమితంగా పశ్చాత్తాపం కలిగి, నేను అదే రోజు ఇస్లాం స్వీకరించి ఉంటే ఎంత బాగుండేది అని ఆలోచించాను. (ముస్లిం గ్రంథం)[1]

**ధార్మిక అంశం 4: ఇస్లామీయ పవిత్ర పదమైన లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ పట్ల విశ్వాసం కలిగి ఉంటే సర్వపాపాలు సమసిపోతాయి.**

عَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ أَتَيْتُ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ وَهُوَ نَائِمٌ عَلَيْهِ ثَوْبٌ أَبْيَضُ ثُمَّ أَتَيْتُهُ فَإِذَا هُوَ نَائِمٌ ثُمَّ أَتَيْتُهُ وَقَدِ اسْتَيْقَظَ فَجَلَسْتُ إِلَيْهِ فَقَالَ مَا مِنْ عَبْدٍ قَالَ لَا إِلَهَ إِلَّا اللَّهُ ثُمَّ مَاتَ عَلَى ذَلِكَ إِلَّا دَخَلَ الْجَنَّةَ قُلْتُ وَإِنْ زَنَى وَإِنْ سَرَقَ قَالَ وَإِنْ زَنَى وَإِنْ سَرَقَ قُلْتُ وَإِنْ زَنَى وَإِنْ سَرَقَ قَالَ وَإِنْ زَنَى وَإِنْ سَرَقَ ثَلَاثًا ثُمَّ قَالَ فِي الرَّابِعَةِ عَلَى رَغْمِ أَنْفِ أَبِي ذَرٍّ قَالَ فَخَرَجَ أَبُو ذَرٍّ وَهُوَ يَقُولُ وَإِنْ رَغِمَ أَنْفُ أَبِي ذَرٍّ رَوَاهُ مُسْلِمٌ (٢)

---

1 కితాబుల్ ఈమాన్

అనువాదం: అబూజర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ఒకరోజు నేను దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) గారి సమక్షానికి వచ్చాను. కానీ అపుడాయన నిద్రలో ఉన్నారు. ఆ సమయాన ఆయన తెల్లని దుస్తులు ధరించి ఉన్నారు. నేను మరలిపోయి, రెండవ సారి రాగా అపుడు కూడా ఆయన నిద్రలోనే ఉండెను. మూడవసారి రాగా అపుడు నిద్ర నుండి లేచి ఉన్నారు. నేను ఆయన వద్ద కూర్చున్న తర్వాత ఆయనిలా బోధించారు: ఏ వ్యక్తియైనా సరే ఇస్లామీయ విశ్వాసమైన అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడెవరూ లేడనే విషయాన్ని అంగీకరిస్తే మరియు ఇదే విశ్వాసంపై స్థిరంగా ఉండి మరణిస్తే, అతను తప్పక స్వర్గానికి అర్హుడవుతాడు. అపుడు నేనిలా ప్రశ్నించాను. అతను వ్యభిచారం, దొంగతనం చేసి ఉంటే? అపుడు దైవప్రవక్త ఇలా అన్నారు: అతడు వ్యభిచారం, దొంగతనం చేసి ఉన్నా సరే. మరల నేనిలా అన్నాను: అతడు వ్యభిచారం, దొంగతనం చేసి ఉన్నా కూడా పరవాలేదా? మరల ప్రవక్త ఇలా అన్నారు: అతడు వ్యభిచారం, దొంగతనం చేసి ఉన్నా కూడా పరవాలేదు. ఈ విధంగా మూడుసార్లు పలికి నాలుగవసారి ఇలా అన్నారు: ఈ విషయం అబూజర్‌కు నచ్చినాసరే, నచ్చకపోయినాసరే! ఇక అబూజర్ కూడా ఈ పదాలనే పలుకుతూ వెడలిపోయారు. (ముస్లిం గ్రంథం)[1]

عَنْ عَبْدَ اللّهِ بْنَ عَمْرِو بْنِ الْعَاصِ قَالَ سَمِعْتُ رَسُولَ اللّهِ صَلَّى اللّهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: إِنَّ اللّهَ سَيُخَلِّصُ رَجُلًا مِنْ أُمَّتِي عَلَى رُءُوسِ الْخَلَائِقِ يَوْمَ الْقِيَامَةِ فَيَنْشُرُ عَلَيْهِ تِسْعَةً وَتِسْعِينَ سِجِلًّا كُلُّ سِجِلٍّ مِثْلُ مَدِّ الْبَصَرِ ثُمَّ يَقُولُ: أَتُنْكِرُ مِنْ هَذَا شَيْئًا ؟ أَظَلَمَكَ كَتَبَتِي الْحَافِظُونَ فَيَقُولُ لَا يَا رَبِّ فَيَقُولُ أَفَلَكَ عُذْرٌ ؟ فَيَقُولُ لَا يَا رَبِّ فَيَقُولُ بَلَى ، إِنَّ لَكَ عِنْدَنَا حَسَنَةً ، فَإِنَّهُ لَا ظُلْمَ عَلَيْكَ الْيَوْمَ فَتَخْرُجُ بِطَاقَةٌ فِيهَا: أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللّهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ فَيَقُولُ: احْضُرْ وَزْنَكَ فَيَقُولُ يَا رَبِّ مَا هَذِهِ الْبِطَاقَةُ مَعَ هَذِهِ السِّجِلَّاتِ؟ فَقَالَ: إِنَّكَ لَا تُظْلَمُ قَالَ: فَتُوضَعُ السِّجِلَّاتُ فِي كَفَّةٍ ، وَالْبِطَاقَةُ فِي كَفَّةٍ فَطَاشَتِ السِّجِلَّاتُ ، وَثَقُلَتِ الْبِطَاقَةُ فَلَا يَثْقُلُ مَعَ اسْمِ اللّهِ شَيْءٌ رَوَاهُ التِّرْمَذِيُّ (١) (صَحِيح)

అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ ఆస్ ఇలా పేర్కొన్నారు: ఒకసారి దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) ఈ విధంగా ప్రసంగించారు: ప్రళయదినాన సర్వ సృష్టిరాశులు అల్లాహ్ సమక్షాన హాజరవుతారు. వారందరిలో ఒక వ్యక్తి విచారణ ఇలా జరుగుతుంది. మొట్టమొదట అతని పాప కార్యాలతో నిండిన తొంభైతొమ్మిది కర్మ పుస్తకాలు అతని ఎదుట ఉంచబడతాయి. ప్రతి పుస్తకం దృష్టి ఆనేంత పరిమాణంలో ఉంటుంది. అపుడు అల్లాహ్

1. కితాబుల్ ఈమాన్

ఇలా ప్రశ్నించును. వీటిలో ఏదైనా కార్యం నీవు చేయనిది ఉందని చెప్పి నిరాకరించగలవా? నేను నియమించిన కర్మపత్రాలు వ్రాసే దైవదూతలు ఏదైనా దౌర్జన్యం చేశారా? అతనిలా అంటాడు. ఓ అల్లాహ్! అటువంటిదేమీ జరగలేదు. అల్లాహ్ మరల ఇలా ప్రశ్నించును: ఇక ఏమైనా విన్నవించుకునే అభిప్రాయం ఉందా? అతనిలా అంటాడు: ఓ నా ప్రభువా! అటువంటిదేమీ లేదు. అపుడు అల్లాహ్ ఇలా పలుకును: ఇక విను, నీవు చేసిన ఒక గొప్ప పుణ్యకార్యం మా వద్ద భద్రంగా ఉంది. నేడు నీకు రవ్వంతైనా అన్యాయం జరగదు. ఇక అతని పుణ్యకార్యం వ్రాయబడి ఉన్న చిన్న పత్రం చూపబడుతుంది. అందులో అతను పఠించి విశ్వసించిన ఈ వాక్యం వ్రాయబడి ఉంటుంది: అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహు. అనగా అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడని, అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యులెవరూ లేరని, ముహమ్మద్ అల్లాహ్ యొక్క దాసుడు మరియు అల్లాహ్ యొక్క ప్రవక్తయని నేను విశ్వసించి సాక్ష్యమిచ్చుచున్నాను. ఆ తర్వాత అల్లాహ్ ఆ వ్యక్తినిలా ఆహ్వానించును: ఇటు వచ్చి నీ కర్మల త్రాసు ఎటువైపు మొగ్గుతుందో చూసుకో! అపుడా వ్యక్తి ఇలా అంటాడు: ఓ నా ప్రభువా! పాప కార్యాలతో నిండి ఉన్న కర్మ పత్రాల ముందు ఈ చిన్న పత్రం విలువ ఎంత? ఇది విని అల్లాహ్ ఇలా పలుకును: నీకు అన్యాయం జరగదు. ఇక న్యాయ త్రాసు యొక్క ఒక పళ్లెంలో పాపాలతో నిండి ఉన్న కర్మ పత్రాలు ఉంచబడతాయి. రెండవ పళ్లెంలో పవిత్ర పదం గల చిన్న పత్రం ఉంచబడుతుంది. ఈ విధంగా పుణ్య పాపాలను తూచగా పవిత్ర పదం గల పళ్లెం పుణ్య ప్రభావం వల్ల భారమై క్రిందికి రాగా, పాపాలు గల పళ్లెం అతి తేలికై పైకి లేచి పోతుంది. ఎందుకంటే అల్లాహ్ నామానికి ప్రతిగా దేనికీ విలువ ఉండదు.

(తిర్మిజీ గ్రంధం)[1]

عَنْ أَنَسُ بْنُ مَالِكٍ رَضِي اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ قَالَ اللّٰهُ تَبَارَكَ وَتَعَالَى يَا ابْنَ آدَمَ إِنَّكَ مَا دَعَوْتَنِي وَرَجَوْتَنِي غَفَرْتُ لَكَ عَلَى مَا كَانَ فِيكَ وَلَا أُبَالِي يَا ابْنَ آدَمَ لَوْ بَلَغَتْ ذُنُوبُكَ عَنَانَ السَّمَاءِ ثُمَّ اسْتَغْفَرْتَنِي غَفَرْتُ لَكَ وَلَا أُبَالِي يَا ابْنَ آدَمَ إِنَّكَ لَوْ أَتَيْتَنِي بِقُرَابِ الْأَرْضِ خَطَايَا ثُمَّ لَقِيتَنِي لَا تُشْرِكُ بِي شَيْئًا لَأَتَيْتُكَ بِقُرَابِهَا مَغْفِرَةً رَوَاهُ التِّرْمِذِيُّ (١) (حَسَنْ)

అనువాదం: అనస్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) ఇలా పలికారు: సత్యదేవుడైన అల్లాహ్ ఈ విధంగా హితవు చేసెను. ఓ ఆదం కుమారుడా! ఓ మానవుడా! నీవు నాపై నమ్మకం ఉంచి నన్ను ప్రార్థిస్తే నేను ఏ విషయాన్నీ జోక్యం చేయకుండా నీ సర్వ పాపాలను క్షమిస్తాను. ఓ మానవుడా! నీ పాపాలు ఆకాశాన్నంటుకున్నా సరే, నీవు నా సమక్షాన క్షమాపణ వేడుకుంటే నిన్ను

1 అల్బాని గారి సహీహ్ సుననె తిర్మిజీ రెండో సంపుటి 2127 వ హదీసు

క్షమిస్తాను. ఓ మానవుడా! నీవు ఈ భూమికి సమానంగా పాపాలు చేసినా సరే నా దైవత్వంలో యెవరికీ భాగస్వామ్యం కల్పించకుండా, సత్య విశ్వాసంతో నా వద్దకు వస్తే నేను భూమికి సమానంగా క్షమాపణ ప్రసాదిస్తాను. (తిర్మిజీ గ్రంథం)[1]

**ధార్మిక అంశం 5: ఎవరైతే సంకల్ప శుద్ధితో అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం కలిగి ఉంటారో వారి కొరకు దైవప్రవక్త గారు సిఫారసు చేస్తారు.**

**عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ أَسْعَدُ النَّاسِ بِشَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ مَنْ قَالَ لَا إِلَهَ إِلَّا اللّٰهُ خَالِصًا مِنْ قَلْبِهِ أَوْ نَفْسِهِ رَوَاهُ الْبُخَارِيُّ (٢)**

అనువాదం: అబూహురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) ఈ విధంగా పేర్కొన్నారు: ఎవరైతే సంకల్ప శుద్ధితో నిజ విశ్వాసంతో లా ఇలాహ ఇల్లల్లాహ్ పవిత్ర పదాన్ని పఠిస్తారో, వారందరికీ, ప్రళయదినాన నా సిఫారసు తప్పక ప్రాప్తమవుతుంది. (బుఖారీ గ్రంథం)[2].

**عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ لِكُلِّ نَبِيٍّ دَعْوَةٌ مُسْتَجَابَةٌ فَتَعَجَّلَ كُلُّ نَبِيٍّ دَعْوَتَهُ وَإِنِّي اخْتَبَأْتُ دَعْوَتِي شَفَاعَةً لِأُمَّتِي يَوْمَ الْقِيَامَةِ فَهِيَ نَائِلَةٌ إِنْ شَاءَ اللّٰهُ مَنْ مَاتَ مِنْ أُمَّتِي لَا يُشْرِكُ بِاللّٰهِ شَيْئًا رَوَاهُ مُسْلِمٌ (١)**

అనువాదం: అబూహురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్యదైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా పేర్కొన్నారు: ఆలకింపబడి స్వీకరింపబడే ఒక్కొక్క ప్రార్థన ప్రతీ ప్రవక్తకు అనుగ్రహింపబడింది. ప్రతి ప్రవక్తా తన ప్రార్థనను ఈ లోకంలోనే ఉపయోగించుకొనెను. కానీ నేను నా అనుచర కూటమి యొక్క సిఫారసు కొరకు నా ప్రార్థనను భద్రంగా ఉంచుకున్నాను. నా అనుచర కూటమిలో ఎవరైతే బహుదైవారాధనకు దూరంగా ఉంటారో వారందరికీ, ప్రళయదినాన అల్లాహ్ అనుమతిస్తే నా సిఫారసు వల్ల ప్రయోజనం ప్రాప్తమవుతుంది. (ముస్లిం గ్రంథం) 3

**ధార్మిక అంశం 6: అల్లాహ్ పట్ల ఏక దైవత్వ విశ్వాసం కలిగి అదే విశ్వాసంపై మరణించు వ్యక్తి తప్పక స్వర్గానికి అర్హుడవుతాడు.**

**عَنْ عُثْمَانَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ مَاتَ يَعْلَمُ أَنَّهُ لَا إِلَهَ إِلَّا اللّٰهُ دَخَلَ الْجَنَّةَ رَوَاهُ مُسْلِمٌ (٢)**

అనువాదం: ఉస్మాన్ (రజియ ల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.సం.) ఇలా బోధించారు. అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడని విశ్వసిస్తూ, ఆ విశ్వాసం కలిగి ఉండి మరణించు ప్రతీ వ్యక్తీ తప్పక స్వర్గంలో ప్రవేశించును. (ముస్లిం గ్రంథం)[4]

1. అల్‌బానిగారి సహీహ్ సునన్ తిర్మిజీ రెండోసంపుటి 2805 వ హదీసు. 2. కితాబుల్ ఇల్మ్. 3. కితాబుల్ ఈమాన్ 4. కితాబుల్ ఈమాన్

ధార్మిక అంశం 7 :అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం కలిగి ఉండు వారికి అల్లాహ్ యొక్క మహోన్నతాసనం క్రింద స్థానం లభిస్తుంది.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ مَا قَالَ عَبْدٌ لَا إِلَهَ إِلَّا اللّٰهُ قَطُّ مُخْلِصًا إِلَّا فُتِحَتْ لَهُ أَبْوَابُ السَّمَاءِ حَتَّى تُفْضِيَ إِلَى الْعَرْشِ مَا اجْتَنَبَ الْكَبَائِرَ رَوَاهُ التِّرْمِذِيُّ (٣) (صَحِيح)

అనువాదం: అబూహురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ఏ వ్యక్తియైనా సరే సంకల్ప శుద్ధితో సత్య విశ్వాసం కలిగి లా ఇలాహ ఇల్లల్లాహ్ అను పవిత్ర పదాన్ని పఠించి, పాపకార్యాలకు దూరంగా ఉంటే అతని కొరకు ఆకాశ ద్వారాలు తెరవబడి అతను అల్లాహ్ యొక్క మహోన్నతాసనం క్రింద స్థానం పొందగలడు. (తిర్మిజీ గ్రంథం హసన్)[1]

ధార్మిక ఆదేశం. 8: ఏ వ్యక్తియైనా సరే సంకల్ప శుద్ధితో అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం కలిగి ఉంటే అతని కొరకు నరక ప్రవేశం నిషేధమవుతుంది.

عَنْ أَنَسُ بْنُ مَالِكٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ نَبِيَّ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ وَمُعَاذُ بْنُ جَبَلٍ رَدِيفُهُ عَلَى الرَّحْلِ قَالَ يَا مُعَاذُ! قَالَ لَبَّيْكَ رَسُولَ اللّٰهِ وَسَعْدَيْكَ، قَالَ يَا مُعَاذُ! قَالَ لَبَّيْكَ رَسُولَ اللّٰهِ وَسَعْدَيْكَ، قَالَ يَا مُعَاذُ! قَالَ لَبَّيْكَ رَسُولَ اللّٰهِ وَسَعْدَيْكَ، قَالَ مَا مِنْ عَبْدٍ يَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللّٰهُ وَأَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ إِلَّا حَرَّمَهُ اللّٰهُ عَلَى النَّارِ قَالَ يَا رَسُولَ اللّٰهِ أَفَلَا أُخْبِرُ بِهَا النَّاسَ فَيَسْتَبْشِرُوا قَالَ إِذًا يَتَّكِلُوا فَأَخْبَرَ بِهَا مُعَاذٌ عِنْدَ مَوْتِهِ تَأَثُّمًا رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: అనస్ బిన్ మాలిక్ (రజియల్లాహు అన్హు ) ఇలా తెలిపారు: ఒకసారి సత్యదైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) తన అనుచరుడైన ముఆజ్‌ను తన వెనుక కూర్చోబెట్టుకుని వెళుతూ ఇలా పలికారు: ఓ ముఆజ్! అతను ఇలా జవాబిచ్చారు: ఓ దైవప్రవక్తా! ఆజ్ఞాపించండి, తమరి సేవకుడను, సిద్ధంగా ఉన్నాను. మరల దైవప్రవక్త ఇలా పిలిచారు. ఓ ముఆజ్! అతను మరల ఇలా జవాబిచ్చారు: ఓ దైవప్రవక్తా! ఆజ్ఞాపించండి, తమరి సేవకుడను, సిద్ధంగా ఉన్నాను. మూడవసారి కూడా ప్రవక్త ఇలా పిలిచారు: ఓ ముఆజ్! ఈసారి కూడా అతను అలాగే జవాబిచ్చారు: ఓ దైవప్రవక్తా! ఆజ్ఞాపించండి, తమరి సేవకుడను, సిద్ధంగా ఉన్నాను. అపుడు దైవప్రవక్త ఇలా బోధించారు: అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడని, ఆయన

1) అల్‌బానిగారి సహీహ్ సుననె తిర్మిజీ మూడో సంపుటి 2839వ హదీసు

తప్ప వేరే యెవరూ పూజింపబడుటకు అర్హులు కాజాలరనీ, ముహమ్మద్ (సఅసం) అల్లాహ్ యొక్క దాసుడు మరియు సత్య ప్రవక్తయని ఎవరైతే విశ్వసించునో వారికై నరక ప్రవేశం నిషేధింపబడును. అప్పుడు ముఆజ్ ఇలా అడిగారు: నేను వెళ్ళి ఈ శుభ సందేశాన్ని ప్రజలకు వినిపిస్తే వారికి అమితానందం కలుగును కదా! అప్పుడు దైవప్రవక్త ఇలా అన్నారు: ఈ విషయం ప్రజలకు తెలిస్తే ఒక్క విశ్వాసం మాత్రమే సరిపోతుందని భావించి సత్కార్యాల గురించి నిర్లక్ష్యం చేస్తారేమోనని అనుమానంగా ఉంది. ముఆజ్ ఈ విషయాన్ని తన జీవితాంతం రహస్యంగా ఉంచి, దాన్ని బహిరంగ పర్చకపోతే పాపం కలుగునేమోనని భయపడి తన మరణ సమయాన ఈ విషయాన్ని వ్యక్తపర్చారు.

(ముస్లిం గ్రంధం)[1]

**ధార్మిక అంశం 9:** అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల సంకల్ప శుద్ధితో విశ్వాసం కలిగి ఉండు ప్రతి వ్యక్తికీ స్వర్గ ప్రవేశం తప్పక ప్రాప్తమవుతుంది.

**عَنْ أَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ مَاتَ وَهُوَ يَشْهَدُ أَنْ لَا إِلَٰهَ إِلَّا اللّٰهُ وَأَنَّ مُحَمَّدًا رَسُولُ اللّٰهِ صَادِقًا مِنْ قَلْبِهِ دَخَلَ الْجَنَّةَ** رَوَاهُ أَحْمَدُ

అనువాదం: అనస్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా ప్రవచించినారు: అల్లాహ్ తప్ప వేరే ఎవరూ దేవుడు కాజాలడు. మరియు ముహమ్మద్ అల్లాహ్ యొక్క సత్యప్రవక్త అను యదార్థ విశ్వాసాన్ని సత్య మనస్సుతో అంగీకరించి, దానిపై స్థిరంగా ఉండి, అదే స్థితిలో మరణించు ప్రతి వ్యక్తికీ స్వర్గ ప్రవేశం తప్పక ప్రాప్తమగును.

(ముస్నద్ అహ్మద్ : సత్య ప్రవచనాలు- అల్బానీ, సంపుటం:5, పేజి: 348)[2]

ముఖ్య గమనిక: అల్లాహ్ యొక్క అద్వితీయత పట్ల విశ్వాసం ఉంచు వారికి లభించే పుణ్య ఫలాలు, ప్రయోజనాలు, స్వర్గ ప్రవేశ శుభ సందేశాలు మొదలగునవి పైన పేర్కొన్న ప్రవచనాల ద్వారా తెలుపబడినవి, కానీ అద్వైత విశ్వాసులు తమ ఇష్టం వచ్చినట్లు చేసుకున్నా సరే పాపాలకు శిక్ష పొందకుండానే స్వర్గంలో చేరుకుంటారని అపార్థం చేసుకోరాదు. ఇకపై ప్రవచనాల అర్థం యేమిటంటే అద్వైత విశ్వాసులు ఏవైనా పాపాలు చేస్తే వాటికి ఫలితంగా నరక శిక్ష పొంది, ఆ తర్వాత స్వర్గంలో ప్రవేశించి, అందులో శాశ్వతంగా ఉంటారు. కానీ ద్వైత విశ్వాసులు - బహు దైవారాధకులు శాశ్వతంగా నరకంలోనే ఉంటారు.

1) కితాబుల్ ఈమాన్

2) అల్‌బానీగారి సిల్‌సిలతుల్ అహాదీసుస్సహీహా 347.

# أَهَمِيَّةُ التَّوْحِيْدِ

# 4. అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం- దాని ప్రాముఖ్యత

ధార్మిక అంశం 10: అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం ఉంచని వారికి నరక శిక్ష తప్పదు.

عَنْ عَبْدِاللّٰه بْنِ مَسْعُوْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ مَاتَ يَجْعَلُ لِلّٰهِ نِدًّا أُدْخِلَ النَّارَ رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు. సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా బోధించారు: ఏ వ్యక్తియైనా ద్వైత విశ్వాసం కలిగి ఉండి అనగా అల్లాహ్‌కు సాటి కల్పించు విశ్వాసం కలిగి ఉండి మరణిస్తే, అతనికి నరక ప్రవేశం తప్పదు. (బుఖారీ గ్రంథం)[1]

عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللّٰهِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ مَنْ لَقِيَ اللّٰهَ لَا يُشْرِكُ بِهِ شَيْئًا دَخَلَ الْجَنَّةَ وَمَنْ لَقِيَهُ يُشْرِكُ بِهِ دَخَلَ النَّارَ رَوَاهُ مُسْلِمٌ (٢)

అనువాదం: జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) ఈ విధంగా బోధించారు: ఏ వ్యక్తియైనా సరే అల్లాహ్‌కు సాటి కల్పించకుండా, అల్లాహ్ పట్ల ఏక దైవత్వ విశ్వాసం కలిగి ఉండి మరణిస్తే అతనికి స్వర్గ ప్రవేశం ప్రాప్తమవుతుంది. ఏ వ్యక్తియైనా సరే అల్లాహ్‌కు సాటి కల్పిస్తూ ద్వైత విశ్వాసం కలిగి ఉండి మరణిస్తే అతనికి నరకమే శాశ్వత నివాసం. (ముస్లిం గ్రంథం)[2]

ధార్మిక అంశం 11: అల్లాహ్ యొక్క ఏక దైవత్వాన్ని యెవరైతే నిరాకరిస్తారో వారికి దైవ ప్రవక్తల బంధుత్వం కూడ పనికి రాదు.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ أَهْوَنُ أَهْلِ النَّارِ عَذَابًا أَبُو طَالِبٍ وَهُوَ مُنْتَعِلٌ بِنَعْلَيْنِ يَغْلِي مِنْهُمَا دِمَاغُهُ رَوَاهُ مُسْلِمٌ (١)

1) కితాబుల్ ఈమాన్ 2) కితాబుల్ ఈమాన్

అనువాదం: అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా బోధించారు: నరకాగ్నిలో స్వల్పమైన శిక్ష అబూతాలిబ్‌కు (ప్రవక్తగారి పినతండ్రికి) విధింపబడుతుంది. అదేమిటంటే అతని కాళ్లకు పాదరక్షలవలె అగ్ని తొడిగింపబడుతుంది. దానివల్ల అతని మెదడు ఉడుకుతూ ఉంటుంది. (ముస్లిం గ్రంథం)[1]

(గమనిక: దీనికి సంబంధించిన మరొక ప్రవచనం ప్రవక్తగారికి సాటి కల్పించటం నిషేధం అను అంశంలో ధార్మిక ఆదేశం: 97 యొక్క ఆధారంలో చూడగలరు)

**ధార్మిక అంశం 12:** ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స.) బోధించారు: ఎవరైనా మిమ్మల్ని చంపివేస్తామని, లేదా సజీవంగా కాల్చివేస్తామని బెదిరించినాసరే, చావడానికి సిద్ధంగా ఉండాలి గానీ, అల్లాహ్‌కు సాటి కల్పించకూడదు.

عَنْ مُعَاذٍ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ أَوْصَانِي رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ بِعَشْرِ كَلِمَاتٍ قَالَ: لَا تُشْرِكْ بِاللَّهِ شَيْئًا وَإِنْ قُتِلْتَ وَحُرِّقْتَ وَلَا تَعُقَّنَّ وَالِدَيْكَ وَإِنْ أَمَرَاكَ أَنْ تَخْرُجَ مِنْ أَهْلِكَ وَمَالِكَ وَلَا تَتْرُكَنَّ صَلَاةً مَكْتُوبَةً مُتَعَمِّدًا فَإِنَّ مَنْ تَرَكَ صَلَاةً مَكْتُوبَةً مُتَعَمِّدًا فَقَدْ بَرِئَتْ مِنْهُ ذِمَّةُ اللَّهِ وَلَا تَشْرَبَنَّ خَمْرًا فَإِنَّهُ رَأْسُ كُلِّ فَاحِشَةٍ وَإِيَّاكَ وَالْمَعْصِيَةَ فَإِنَّ بِالْمَعْصِيَةِ حَلَّ سَخَطُ اللَّهِ عَزَّ وَجَلَّ وَإِيَّاكَ وَالْفِرَارَ مِنَ الزَّحْفِ وَإِنْ هَلَكَ النَّاسُ وَإِذَا أَصَابَ النَّاسَ مُوتَانٌ وَأَنْتَ فِيهِمْ فَاثْبُتْ وَأَنْفِقْ عَلَى عِيَالِكَ مِنْ طَوْلِكَ وَلَا تَرْفَعْ عَنْهُمْ عَصَاكَ أَدَبًا وَأَخِفْهُمْ فِي اللَّهِ رَوَاهُ أَحْمَدُ (٢)

అనువాదం: ముఆజ్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స.) నాకు పది ముఖ్య విషయాలు బోధించారు:

1. ఎవరైనా నిన్ను నిర్బంధించి, బెదిరిస్తూ అల్లాహ్‌కు సాటి కల్పించమని బలవంతం చేసినా సరే, ఈ విధంగా నిన్ను చంపినా, కాల్చివేసినా సరే వీర మరణం పొందుగానీ అల్లాహ్‌కు సాటి కల్పించవద్దు.
2. తల్లిదండ్రుల మాటను ధిక్కరించకు; నీ ఇంటిని, ఆస్తిని విడిచి వెళ్లి పొమ్మని చెప్పినాసరే వారి మాటను ధిక్కరించకు.
3. ఎప్పుడైనా సరే, విధియైన నమాజ్ ఆరాధనను అనవసరంగా విడవకు. ఏ వ్యక్తియైనా సరే, విధియైన ఆరాధనను అనవసరంగా విడిచితే అల్లాహ్‌తో అతని సంబంధం తెగిపోతుంది.

1) కితాబుల్ ఈమాన్

4. సారాయి త్రాగకు, ఎందుకంటే మద్యపానం సర్వ దుష్కార్యాలకు దారి తీస్తుంది.
5. పాపకార్యాలకు, అతి దూరంగా ఉండుము. పాపకార్యాల వల్ల అల్లాహ్ యొక్క కోపాగ్ని కురుస్తుంది.
6. శతృవులకు విరుద్ధంగా ధర్మ యుద్ధం చేయు సమయాన నీ తోటి వారు అంతమైనా సరే నీవు మాత్రం స్థిరంగా నిలబడి పోరాడుతూ ఉండు. నీవు యుద్ధ భూమికి వెన్ను చూపకు.
7. నీవు నివసిస్తున్న ఏ ప్రాంతంలోనైనాసరే ఏదైనా భయంకర వ్యాధి సంభవించి ప్రజలు అసంఖ్యాకంగా మరణిస్తూ ఉన్నా సరే నీవు ఆ ప్రాంతాన్ని విడిచి వెళ్లకు.
8. నీ భార్యా పిల్లల కొరకు నీ శక్తి ప్రకారం ధనం వెచ్చించుము.
9. నీ భార్యా పిల్లలకు క్రమశిక్షణ, బుద్ధి నేర్పడానికి కఠినంగా ప్రవర్తించవలసి వస్తే దానికై వెనుకాడవద్దు.
10: అంతేకాక అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి ఉండాలని వారికి బోధించుము.

(తబరానీ, అహ్మద్ గ్రంథం)[1]

**ధార్మిక అంశం13 : అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం ఉంచనివారు ఎన్ని సత్కార్యాలు చేసినా సరే, అవి నిష్ప్రయోజనమేగాని వాటి వల్ల పుణ్య ఫలాలేమి లభించవు.**

**عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ قُلْتُ يَا رَسُولَ اللّٰهِ ابْنُ جُدْعَانَ كَانَ فِي الْجَاهِلِيَّةِ يَصِلُ الرَّحِمَ وَيُطْعِمُ الْمِسْكِينَ فَهَلْ ذَاكَ نَافِعُهُ قَالَ لَا يَنْفَعُهُ إِنَّهُ لَمْ يَقُلْ يَوْمًا رَبِّ اغْفِرْ لِي خَطِيئَتِي يَوْمَ الدِّينِ رَوَاهُ مُسْلِمٌ** (١)

అనువాదం: ప్రవక్తగారి సతీమణియైన ఆయిషా (రజియల్లాహు అన్హా) ఇలా తెలిపారు: ఒక రోజు నేను ప్రవక్తగారిని ఇలా ప్రశ్నించాను: ఓ దైవప్రవక్తా! అజ్ఞాన కాలంలో అతి సత్పురుషునిగా ప్రసిద్ధిగాంచిన ఇబ్ను జదాన్ అను వ్యక్తి బంధుత్వాన్ని కలుపుతూ, పేదలకు భోజనం పెట్టేవాడు కదా! అయితే ఈ సత్కార్యాలు ప్రళయదినాన అతనికి ప్రయోజనాన్నిస్తాయా లేదా? దైవప్రవక్త ఇలా జవాబిచ్చారు: వాటివల్ల అతనికి ఏ ప్రయోజనమూ ఉండదు. ఎందుకంటే అతడు కనీసం ఒక్క రోజైనా సరే ఓ నా ప్రభువా! ప్రళయదినాన నా పాపాలను క్షమించుము అని ప్రార్థించలేదు.

(ముస్లిం గ్రంథం)[2]

**ధార్మిక అంశం 14:** ఏ వ్యక్తియైనా సరే అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం లేకుండా మరణిస్తే, ఆ అవిశ్వాసి యొక్క మోక్షం కొరకు ముస్లింలు

---

1) అల్‌బానిగారి సహీహ్ తర్‌గీబ్ వత్తర్‌హీబ్ 2) కితాబుల్ ఈమాన్

ప్రార్థనలు చేసినా, అతని పుణ్యం కొరకు సత్కార్యాలు చేసినా సరే వాటివల్ల ఏ విధమైన ప్రయోజనమూ ఉండదు.

عَنْ عَبْدِاللّٰه بْنِ عَمْرٍو أَنَّ الْعَاصَ ابْنَ وَائِلٍ نَذَرَ فِي الْجَاهِلِيَّةِ أَنْ يَنْحَرَ مِائَةَ بَدَنَةٍ وَأَنَّ هِشَامَ بْنَ الْعَاصِ نَحَرَ حِصَّتَهُ خَمْسِينَ بَدَنَةً وَأَنَّ عَمْرواً سَأَلَ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ عَنْ ذَلِكَ فَقَالَ **أَمَّا أَبُوكَ فَلَوْ كَانَ أَقَرَّ بِالتَّوْحِيدِ فَصُمْتَ وَتَصَدَّقْتَ عَنْهُ نَفَعَهُ ذَلِكَ** رَوَاهُ أَحْمَدُ (٢)

అనువాదం: అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: అజ్ఞానకాలంలో ఆస్ అనువ్యక్తి తాను వంద ఒంటెలు కోస్తానని మ్రొక్కుకున్నాడు. కాని ఈ మ్రొక్కుబడి పూర్తి చేయక మునుపే అతను చనిపోయాడు. ఇక అతని కుమారుల్లో ఒకడైన హిషాం తన తరపున యాభై ఒంటెలు కోసి తన బాధ్యతగా గల సగభాగం పూర్తి చేశాడు. కాని మరొక కుమారుడైన అమ్ర్ దైవప్రవక్తగారి సమక్షానికి వచ్చి సలహా అడిగితే దైవప్రవక్త ఇలా బోధించారు: నీ తండ్రి అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం కలిగి ఉండినట్లైతే, అనగా ఇస్లాం ధర్మాన్ని స్వీకరించి ఉండినట్లైతే, ఆ తర్వాత నీవు నీ తండ్రి పుణ్యం కొరకు ఏమైనా సత్కార్యాలు, దానధర్మాలు చేస్తే అతనికి పుణ్యం లభించగలిగేది. (ముస్నద్ అహ్మద్ గ్రంథం)[1]

**ధార్మిక అంశం15:** ఎవరైనా సరే అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం కలిగి ఉండటాన్ని నిరాకరిస్తే వారికి వ్యతిరేకంగా ధర్మ యుద్ధం జరపటం ఇస్లామీయ ప్రభుత్వం యొక్క కర్తవ్యం.

**عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنْ رَسُولِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ أُمِرْتُ أَنْ أُقَاتِلَ النَّاسَ حَتَّى يَشْهَدُوا أَنْ لَا إِلَهَ إِلَّا اللّٰهُ وَيُؤْمِنُوا بِي وَبِمَا جِئْتُ بِهِ فَإِذَا فَعَلُوا ذَلِكَ عَصَمُوا مِنِّي دِمَاءَهُمْ وَأَمْوَالَهُمْ إِلَّا بِحَقِّهَا وَحِسَابُهُمْ عَلَى اللّٰهِ** رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: అబూహురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స.) ఈ విధంగా హెచ్చరించారు: అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడని, నేను సత్యప్రవక్తనని, నా ద్వారా లోకానికి ప్రసాదింపబడిన సందేశం సత్య సందేశమని ఎవరైతే విశ్వసించక, ధిక్కరిస్తారో వారికి వ్యతిరేకంగా ధర్మయుద్ధం చేయవలెనని నాకు ఆజ్ఞ ఇవ్వబడింది. కానీ వారు పై విషయాలను విశ్వసిస్తే వారి ప్రాణాలు మరియు సొమ్ములు భద్రంగా ఉండగలవు. కానీ యెవరైనా ఘోర నేరానికి పాల్పడి మరణశిక్షకు గురైతే, ఇది వారి స్వయంకృతం. వారి అంతిమ విచారణ అల్లాహ్ సమక్షాన జరుగును. (ముస్లిం గ్రంథం)[2]

(గమనిక: ఎవరైనా ముస్లిమేతరుడు ఇస్లామీయ రాజ్యంలో ఇస్లామీయ ఆదేశాలకు తల ఒగ్గి జీవించదలచుకుంటే వారికి తగిన అనుమతి ఇవ్వవచ్చు.)

---

1) ముంతఖల్ అఖ్బార్ 2) కితాబుల్ ఈమాన్

# اَلتَّوْحِيْدُ فِىْ ضَوْءِ الْقُرْآنِ

# 5. దివ్య ఖుర్ఆన్-అల్లాహ్ యొక్క అద్వితీయత

**ధార్మిక అంశం16 :** అల్లాహ్ తన ఏక దైవత్వం, అద్వితీయత గురించి స్వయంగా సాక్ష్యమిచ్చి ప్రకటించెను.

**شَهِدَ اللهُ أَنَّهُ لَآ إِلٰهَ إِلَّا هُوَ وَ الْمَلَآئِكَةُ وَ أُولُوالْعِلْمِ قَآئِمًا بِالْقِسْطِ لَآ إِلٰهَ إِلَّا هُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ○ (۱۸:۳)**

అనువాదం: "అల్లాహ్ స్వయంగా సాక్ష్యమిచ్చి ప్రకటించినదేమనగా అల్లాహ్ తప్ప వేరే యెవరూ దేవుడు కాజాలడు. అంతేకాక అల్లాహ్ యొక్క అద్వితీయత గురించి దైవదూతలు మరియు జ్ఞానవంతులు కూడా సాక్ష్యమిచ్చుచున్నారు. ఈ విషయం సన్మార్గంపై ఆధారపడి ఉంది. అతి నిశ్చయమేమిటంటే అల్లాహ్ తప్ప వేరే పూజ్యులెవరూ లేరు. అల్లాహ్ ఎదురులేని వాడు, సర్వజ్ఞాని, అతి గొప్ప వివేకం గలవాడు"

(సూరె ఆలి ఇమ్రాన్: 18)

**ధార్మిక అంశం17:** అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడని, కావున ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలని, పూజించాలని దివ్య ఖుర్ఆన్ గ్రంథం బోధించు చున్నది.

**إِلٰهُكُمْ إِلٰهٌ وَّاحِدٌ لَآ إِلٰهَ إِلَّا هُوَالرَّحْمٰنُ الرَّحِيْمُ ○ (۱۶۳:۲)**

అనువాదం: "మీ దేవుడు ఒకే ఒకడు. ఆయన తప్ప వేరే ఆరాధ్యులెవరూ లేరు. ఆయన అమిత దయామయుడు, అనంత కరుణామయుడు."

(సూరయె బఖరా: 163)

**وَلَا تَدْعُ مَعَ اللهِ إِلٰهًا آخَرَ لَآ إِلٰهَ إِلَّا هُوَ كُلُّ شَيْءٍ هَالِكٌ إِلَّا وَجْهَهُ لَهُ الْحُكْمُ وَ إِلَيْهِ تُرْجَعُوْنَ ○ (۸۸:۲۸)**

అనువాదం: "సత్యదేవుడైన అల్లాహ్‌ను మాత్రమే పూజించుము, గానీ వేరే యెవరనీ దైవంగా నియమించుకోవద్దు, పూజించవద్దు. అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యులెవరూ లేరు. సర్వ సృష్టిరాశులకు మరణం, వినాశం ఉంటుంది, కానీ అల్లాహ్ ఒక్కడే నిత్య జీవి. సర్వాధికారాలు అతని చేతిలోనే ఉన్నాయి. మరియు మీరందరూ చివరకు అతని వద్దకే మరలి వెళ్ళక తప్పదు."

(సూరయే ఖసస్ : 88)

لَآ إِلٰهَ إِلاَّ هُوَ يُحْيِىْ وَ يُمِيْتُ رَبُّكُمْ وَ رَبُّ أَبَـآءِكُمُ الْاَوَّلِيْـنَo (٨:٤٤)

అనువాదం : "అల్లాహ్ తప్ప వేరే పూజ్యులెవరూ లేరు. ఆయనే జీవితం ప్రసాదించెను మరియు ఆయనే మృత్యువుకు గురిచేయును. అల్లాహ్ ఒక్కడే మీకందరికీ దేవుడు, మీ తాత ముత్తాతలందరికీ దేవుడు."

(సూరయే దుఖాన్:8)

**ధార్మిక అంశం18: దైవప్రవక్తలందరూ తమ తమ జాతులకు మొట్టమొదట అల్లాహ్ యొక్క ఏక దైవత్వాన్ని విశ్వసించమని బోధించారు.**

1. దైవప్రవక్త నూహ్ (అలైహిస్సలాం) :

لَقَدْ أَرْسَلْنَا نُوْحًا إِلَى قَوْمِهٖ فَقَالَ يَا قَوْمِ اعْبُدُوا اللهَ مَا لَكُمْ مِّنْ إِلٰهٍ غَيْرُهٗ إِنِّىْ أَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ عَظِيْمٍ o (٧:٥٩)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా పేర్కొనెను. "అతి నిశ్చయంగా మేము నూహ్‌ను అతని జాతి వారి సంస్కరణ కొరకు ప్రవక్తగా నియమించి పంపినాము. ప్రవక్త నూహ్ ఈ విధంగా ప్రకటించెను. ఓ నా జాతి వారలారా! ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించండి! మీ కొరకు ఆయన తప్ప వేరే ఆరాధ్యులెవరూ లేరు. నామాట వినకపోతే మహా ప్రళయ దినాన మీరు భయంకర శిక్షకు గురవుతారేమోనని భయంగా ఉంది."

(సూరయే ఆరాఫ్:59)

2. దైవప్రవక్త హూద్ (అలైహిస్సలాం):

وَ إِلٰى عَادٍ أَخَاهُمْ هُوْدًا قَالَ يَا قَوْمِ اعْبُدُوا اللهَ مَالَكُمْ مِّنْ إِلٰهٍ غَيْرُهٗ أَفَلاَ تَتَّقُوْنَ o (٧:٦٥)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా పేర్కొనెను "ఆద్ జాతి వద్దకు మేము వారి సోదరుడు హూద్‌ను పంపాము. అతను ఇలా అనెను: సోదరులారా! అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక దేవుడు లేడు. అలాంటప్పుడు మీరు తప్పుడు నడతను వదలుకోలేరా?"

(సూరయే ఆరాఫ్:65)

3. దైవ ప్రవక్త సాలిహ్ (అలైహిస్సలాం) :

وَ إِلٰى ثَمُوْدَ أَخَاهُمْ صَالِحًا قَالَ يَا قَوْمِ اعْبُدُوا اللهَ مَالَكُمْ مِّنْ إِلٰهٍ غَيْرُهٗ ، قَدْ جَآءَتْكُمْ بَيِّنَةٌ مِّنْ رَّبِّكُمْ هٰذِهٖ نَاقَةُ اللهِ لَكُمْ آيَةً فَذَرُوْهَا تَأْكُلْ فِىْ أَرْضِ اللهِ وَ لاَ تَمَسُّوْهَا بِسُوْءٍ فَيَأْخُذَكُمْ عَذَابٌ أَلِيْمٌ o (٧:٧٣)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా పేర్కొనెను: "సమూదు జాతి వద్దకు మేము వారి సోదరుడు సాలిహ్‌ను పంపాము. అతను ఇలా అనెను: నా జాతి సోదరులారా! అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక దేవుడు లేడు. మీ వద్దకు మీ ప్రభువు యొక్క స్పష్టమైన ప్రమాణం వచ్చింది. అల్లాహ్ యొక్క ఈ ఆడ ఒంటె మీ కొరకు ఒక సూచన వంటిది. కనుక దానిని విడిచి పెట్టండి. అల్లాహ్ భూమిపై అది స్వేచ్ఛగా మేస్తూ తిరగటానికి విడిచి పెట్టండి. దురుద్దేశ్యంతో దాన్ని ముట్టుకోకండి. అలా చేస్తే మిమ్మల్ని వ్యధాభరితమైన శిక్ష పట్టుకుంటుంది.

(సూరయె ఆరాఫ్ : 73)

4. దైవ ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) :

**وَ إِبْرَاهِيمَ إِذْ قَالَ لِقَوْمِهِ اعْبُدُوا اللّٰهَ وَ اتَّقُوهُ ذَالِكُمْ خَيْرٌ لَّكُمْ إِنْ كُنْتُمْ تَعْلَمُونَ ۝ إِنَّمَا تَعْبُدُونَ مِنْ دُونِ اللّٰهِ أَوْثَانًا وَّ تَخْلُقُونَ إِفْكًا ، إِنَّ الَّذِينَ تَعْبُدُونَ مِنْ دُونِ اللّٰهِ لَا يَمْلِكُونَ لَكُمْ رِزْقًا فَابْتَغُوا عِنْدَ اللّٰهِ الرِّزْقَ وَ اعْبُدُوهُ وَ اشْكُرُوا لَهُ إِلَيْهِ تُرْجَعُونَ ۝ (۲۹:۱۶_۱۷)**

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా పేర్కొనెను: "మా ప్రవక్త ఇబ్రాహీం వృత్తాంత మేమనగా, ఆయన తన జాతి వారికి ఇలా బోధించెను: ఓ నా జాతి వారలారా! అల్లాహ్‌ను ఆరాధించండి, మరియు ఆయన పట్ల భయభక్తులు కలిగి ఉండండి. ఈ విషయమే మీ కొరకు శుభప్రదం కాగలదు. దీన్ని మీరర్ధం చేసుకుంటే మీకే మంచిది. వాస్తవమేమిటంటే మీరు అల్లాహ్‌ను విడిచి కల్పిత దేవుళ్లను పూజిస్తూ, వట్టి బూటకాలను సృష్టిస్తున్నారు. ఇక వాస్తవమేమిటంటే మీరు అల్లాహ్‌ను విడిచి మీరు ఎవరిని పూజిస్తున్నారో వారి వద్ద మీకు జీవనాధారం ప్రసాదించే శక్తి రవంతైనా లేదు. కావున జీవనాధారం కొరకు అల్లాహ్‌నే ప్రార్థించండి. అల్లాహ్‌నే ఆరాధించండి. అల్లాహ్ పట్ల కృతజ్ఞతగా వ్యవహరించండి. చివరకు మీరందరూ అల్లాహ్ వద్దకే మరలి వెళ్లక తప్పదు."

(సూరయే అన్కబూత్ :16,17)

5. దైవ ప్రవక్త యూసుఫ్ (అలైహిస్సలాం) :

**مَا تَعْبُدُونَ مِنْ دُونِهِ إِلَّا أَسْمَاءً سَمَّيْتُمُوهَا أَنْتُمْ وَ آبَاؤُكُمْ مَّا أَنْزَلَ اللّٰهُ بِهَا مِنْ سُلْطَانٍ ، إِنِ الْحُكْمُ إِلَّا لِلّٰهِ ، أَمَرَ أَلَّا تَعْبُدُوا إِلَّا إِيَّاهُ ذَالِكَ الدِّينُ الْقَيِّمُ وَ لٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ۝ (۱۲:۴۰)**

అనువాదం: ప్రవక్త యూసుఫ్ యొక్క ప్రసంగం దివ్య ఖుర్‌ఆన్‌లో ఈ విధంగా పేర్కొనబడింది. "అల్లాహ్‌ను విడిచి మీరు వేటిని

పూజిస్తున్నారో అవన్నీ మీరు మరియు మీ తాత ముత్తాతలు కల్పించుకున్న కొన్ని పేర్లు మాత్రమేగాని వాస్తవం కాదు. అంతేకాక వాటి నిరూపణ కొరకు అల్లాహ్ సమక్షం నుండి యేవిధమైన ఆధారమూ రాలేదు. సర్వాధికారం అల్లాహ్ చేతిలోనే ఉంది. అల్లాహ్ ఆజ్ఞ యేమనగా మీరు ఆయనను విడిచి వేరే యెవరినీ పూజించవద్దు. ఇదే ధర్మ సన్మార్గం. కానీ అనేక మంది ప్రజలు ఈ యదార్థాన్ని గ్రహించటం లేదు."

(సూరయే యూసుఫ్: 40)

6. దైవప్రవక్త ఈసా (అలైహిస్సలాం) :

إِنَّ اللهَ هُوَ رَبِّىْ وَ رَبُّكُمْ فَاعْبُدُوْهُ ، هٰذَا صِرَاطٌ مُّسْتَقِيْمٌ ○ (٤٣:٦٤)

అనువాదం: ప్రవక్త ఈసా యొక్క ప్రకటన దివ్య ఖుర్ఆన్‌లో ఈ విధంగా పేర్కొనబడింది: "అతి నిశ్చయంగా అల్లాహ్ ఒక్కడే నా ప్రభువు, మీ కందరికీ ప్రభువు. కావున మీరందరూ అల్లాహ్‌నే పూజించండి. ఇదే సరియైన సన్మార్గం.

(సూరయే జుఖ్రుఫ్: 64)

7. దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) :

قُلْ إِنَّمَآ أَنَا مُنْذِرٌ وَّ مَا مِنْ إِلٰهٍ إِلاَّ اللهُ الْوَاحِدُ الْقَهَّارُ ○ رَبُّ السَّمٰوٰتِ وَالْأَرْضِ وَ مَا بَيْنَهُمَا الْعَزِيْزُ الْغَفَّارُ ○ (٣٨:٦٥_٦٦)

అనువాదం: అల్లాహ్ తన ప్రవక్తయైన ముహమ్మద్‌ను ఈ విధంగా ఆజ్ఞాపించెను. "ఓ ప్రవక్తా! ఈ విధంగా ప్రకటించుము ఓ ప్రజలారా! మిమ్ములను హెచ్చరించటమే నా కర్తవ్యం: అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యులెవరూ లేరు. అల్లాహ్ ఒకే ఒక సత్యదేవుడు, మహాశక్తిమంతుడు. భూమ్యాకాశాలకు మరియు వాటి మధ్య నున్న సర్వ వస్తువులకు ఆయనే ప్రభువు. ఆయన ఎదురులేని వాడు, క్షమాగుణం గల అతి గొప్పవాడు".

(సూరయే స్వాద్ : 65-66)

8. దైవ ప్రవక్తలందరూ బోధించిన ఏక విధ బోధన: అల్లాహ్ యొక్క ఏక దైవత్వాన్ని విశ్వసించటం.

وَ مَآ أَرْسَلْنَا مِنْ قَبْلِكَ مِنْ رَّسُوْلٍ إِلاَّ نُوْحِىْ إِلَيْهِ أَنَّهُ لَا إِلٰهَ إِلاَّ أَنَا فَاعْبُدُوْنِ

(٢١:٢٥)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా పేర్కొనెను. "ఓ ముహమ్మద్! మీ కంటే ముందు, మేము పంపిన ప్రవక్తలకు ప్రసాదించిన దైవవాణి బోధన యేమిటంటే నేను తప్ప వేరే పూజ్యులెవరూ లేరు, కాబట్టి మీరందరూ నన్నే పూజించాలి."

(సూరయే అంబియా:25)

**ధార్మిక అంశం19: అల్లాహ్‌ను విడిచి తనను పూజించమని, లేదా వేరే యెవరినైనా పూజించమని ఏ ప్రవక్త కూడా బోధించలేదు.**

**مَا كَانَ لِبَشَرٍ أَنْ يُؤْتِيَهُ اللهُ الْكِتَابَ وَ الْحُكْمَ وَ النُّبُوَّةَ ثُمَّ يَقُولَ لِلنَّاسِ كُونُوا عِبَادًا لِّي مِنْ دُونِ اللهِ وَلٰكِنْ كُونُوا رَبَّانِيِّينَ بِمَا كُنْتُمْ تُعَلِّمُونَ الْكِتَابَ وَ بِمَا كُنْتُمْ تَدْرُسُونَ۝ (۳:۷۹)**

అనువాదం: దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఈ విధంగా పేర్కొనెను: "ఏ వ్యక్తియైనా సరే అల్లాహ్ అతనికి తన గ్రంథం, తన సందేశం ప్రసాదించి తన ప్రవక్తగా నియమించిన తర్వాత అల్లాహ్‌ను విడిచి నన్ను పూజించండి అని పలికే హక్కు అతనికి ఉండజాలదు. కానీ ప్రవక్తలందరూ ఏక రీతిలో ప్రజలకు బోధించిన దేమనగా, ఓ ప్రజలారా! మీరు దైవగ్రంథాన్ని పఠిస్తూ, ఇతరులకు కూడ బోధిస్తున్నారు కదా. ఇక మీరు ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించు భక్తులు కండి."

(సూరయే ఆలి ఇమ్రాన్ : 79)

**ధార్మిక అంశం20: అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం కలిగి ఉండటం మానవ నైజంలోనే ఇమిడి ఉంది.**

**فَأَقِمْ وَجْهَكَ لِلدِّينِ حَنِيفًا فِطْرَتَ اللهِ الَّتِي فَطَرَ النَّاسَ عَلَيْهَا لَا تَبْدِيلَ لِخَلْقِ اللهِ ذَالِكَ الدِّينُ الْقَيِّمُ وَلٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ۝ (۳۰:۳۰)**

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా పేర్కొనెను: "ఓ ప్రవక్తా! సర్వ మార్గాలు విడిచి, సత్య ధర్మమైన ఇస్లాం కొరకు అంకితమై స్థిరముగా నుండుము. అల్లాహ్ సర్వ మానవులను ఇదే నైజం, స్వభావం కలిగి ఉండునట్లుగా సృష్టించెను. అల్లాహ్ సృష్టిలో

మార్పు చేర్పులుండవు. ఇదే సన్మార్గ సత్య ధర్మం. కానీ అనేక మంది ప్రజలు వాస్తవాన్ని గ్రహించటం లేదు."

(సూరయే రూం :30)

**ధార్మిక అంశం21: అల్లాహ్ యొక్క ఏక దైవత్వాన్ని నమ్మటం వల్లనే ఇహపర లోకాల్లో శాంతి భద్రతలు లభిస్తాయి.**

**اَلَّذِيْنَ آمَنُوْا وَ لَمْ يَلْبِسُوْا اِيْمَانَهُمْ بِظُلْمٍ اُولٰٓئِكَ لَهُمُ الْأَمْنُ وَ هُمْ مُهْتَدُوْنَ ٥**

అనువాదం: దివ్య ఖుర్‌ఆన్‌లో ఈ విధంగా తెలుపబడింది: "ఎవరైనా సరే అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడని విశ్వసించి, దాన్ని బహు దైవారాధన వంటి దౌర్జన్యంతో మలినం చేయకుండా ఉంటే, వారికి సుఖశాంతులు లభిస్తాయి. మరియు వారే అసలు సన్మార్గులు."

(సూరయే అన్‌ఆం :82)

**ధార్మిక అంశం 22: అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడని విశ్వసించు వారు స్వర్గంలో శాశ్వతంగా ఉంటారు.**

**وَ الَّذِيْنَ آمَنُوْا وَ عَمِلُوا الصّٰلِحَاتِ سَنُدْخِلُهُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهَارُ خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا وَعْدَ اللّٰهِ حَقًّا وَمَنْ اَصْدَقُ مِنَ اللّٰهِ قِيْلًا ٥ (٤:١٢٢)**

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా శుభ సందేశమిచ్చెను: "ఎవరైనా సరే సత్య విశ్వాసాన్ని స్వీకరించి సత్కార్యాలు చేస్తే, మేము వారికి స్వర్గ ప్రవేశం ప్రసాదిస్తాము. ఆ స్వర్గాల క్రింద సెలయేళ్లు ప్రవహిస్తూ ఉంటాయి. వారు ఆ స్వర్గాల్లో శాశ్వతంగా ఉంటారు. ఇది అల్లాహ్ యొక్క సత్య వాగ్దానం. అల్లాహ్‌ను మించిన సత్యవంతులు ఎవరు కాగలరు?"

(సూరయే నిసా : 122)

**ధార్మిక అంశం23: అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడని విశ్వసించడానికై దివ్య ఖుర్‌ఆన్ సర్వ మానవాళిని బహిరంగంగా ఆహ్వానిస్తుంది.**

**قُلْ اَرَاَيْتُمْ اِنْ اَخَذَ اللّٰهُ سَمْعَكُمْ وَ اَبْصَارَكُمْ وَ خَتَمَ عَلٰى قُلُوْبِكُمْ مَنْ اِلٰهٌ غَيْرُ اللّٰهِ يَاْتِيْكُمْ بِهٖ اُنْظُرْ كَيْفَ نُصَرِّفُ الْاٰيٰتِ ثُمَّ هُمْ يَصْدِفُوْنَ ٥ (٦:٤٦)**

అనువాదం: ఓ ప్రవక్తా! ఇలా ప్రకటించుము: "ఓ ప్రజలారా! మీరు తప్పక ఆలోచించవలసిన విషయమేమిటంటే అల్లాహ్ ఓ శ్రవణశక్తినీ, దృష్టిని పోగొట్టి మిమ్ములను చెవిటి వారుగా, అంధులుగా జేసి, మీ హృదయాలపై సీలు వేసి పనికిరాని విధంగా చేస్తే, అల్లాహ్ కాక వేరే యే దేవుడైనా వచ్చి నశించిన మీ శక్తులను తిరిగి మీకు ప్రసాదించగలడా? ఓ ప్రవక్తా! చూడండి. నిదర్శనాలు ఎంత వివరంగా స్పష్ట పర్చినా వీళ్లు, మాట వినక, పెడ ముఖం పెట్టుకుని వెళ్లి పోతున్నారు."

(సూరయే అన్ ఆం: 46)

قُلْ أَرَأَيْتُمْ إِنْ جَعَلَ اللهُ عَلَيْكُمُ اللَّيْلَ سَرْمَدًا إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ مَنْ إِلَٰهٌ غَيْرُ اللهِ يَأْتِيكُمْ بِضِيَاءٍ أَفَلَا تَسْمَعُونَ ٥ قُلْ أَرَأَيْتُمْ إِنْ جَعَلَ اللهُ عَلَيْكُمُ النَّهَارَ سَرْمَدًا إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ مَنْ إِلَٰهٌ غَيْرُ اللهِ يَأْتِيكُمْ بِلَيْلٍ تَسْكُنُونَ فِيهِ أَفَلَا تُبْصِرُونَ ٥

(٢٨:٧١_٧٢)

అనువాదం: ఓ ప్రవక్తా! ఇలా ప్రకటించుము: "ఓ ప్రజలారా! మీరు తప్పక ఆలోచించవలసిన విషయమేమిటంటే అల్లాహ్ మీకు శిక్షగా ప్రళయదినం వరకు అంధకారమైన రాత్రిని శాశ్వత పర్చి వెలుగు లేకుండా చేస్తే, అల్లాహ్ కాక వేరే ఏ దేవుడైనా వచ్చి మీ కొరకు కాంతిని సృష్టించగలడా? మీకీ వాస్తవాలు వినరావటం లేదా! అలాగే మీరు ఆలోచించవలసిన మరొక విషయమేమిటంటే అల్లాహ్ మీకు శాశ్వతంగా ప్రళయదినం వరకు మీకు విశ్రాంతి లభించకుండా పగటి వెలుగును శాశ్వత పర్చి రాత్రి లేకుండా చేస్తే, అల్లాహ్ కాక వేరే యే దేవుడైనా వచ్చి మీ విశ్రాంతి కొరకు రాత్రిని సృష్టించ గలడా? మీకీ వాస్తవాలు కాన రావటం లేదా?"

(సూరయే ఖసస్ : 71-72)

أَفَرَأَيْتُمُ الْمَاءَ الَّذِي تَشْرَبُونَ ٥ أَأَنْتُمْ أَنْزَلْتُمُوهُ مِنَ الْمُزْنِ أَمْ نَحْنُ الْمُنْزِلُونَ ٥ لَوْ نَشَاءُ جَعَلْنَاهُ أُجَاجًا فَلَوْلَا تَشْكُرُونَ ٥ (٥٦:٦٨_٧٠)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా ప్రశ్నించెను: "మీరు త్రాగే నీటి గురించి ఎప్పుడైనా ఆలోచించారా? ఆ నీటిని మేఘాల నుండి మీరే కురిపించారా లేక మేము కురిపించుచున్నామా? మేము తలచుకుంటే ఆ నీటిని ఒక్క క్షణంలోనే అతి ఉప్పగా మార్చి వేయగలం. కానీ మీరు మా ఉపకార స్మరణం చేయరెందుకు?"

(సూరయే వాఖిఅహ్:68-70)

أَفَرَأَيْتُمْ مَّا تُمْنُوْنَ ۝ أَ أَنْتُمْ تَخْلُقُوْنَهٗ أَمْ نَحْنُ الْخَالِقُوْنَ ، نَحْنُ قَدَّرْنَا بَيْنَكُمُ
الْمَوْتَ وَ مَا نَحْنُ بِمَسْبُوْقِيْنَ ۝ عَلٰى أَنْ نُّبَدِّلَ أَمْثَالَكُمْ وَ نُنْشِئَكُمْ فِيْ مَا لَا
تَعْلَمُوْنَ ۝ وَلَقَدْ عَلِمْتُمُ النَّشْأَةَ الْأُوْلٰى فَلَوْلَا تَذَكَّرُوْنَ ۝ (٥٦:٥٨_٦٢)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా ప్రశ్నించెను: "ఓ ప్రజలారా! మీరు భార్యలను సంభోగించు సమయాన జార్చు రేతస్సు నీటిని గురించి ఆలోచించారా! దానికి మానవ రూపమిచ్చే పని మీరు చేస్తున్నారా లేక మేము చేయుచున్నామా? మేము మీ అందరి కొరకు మృత్యువును నిర్ణయించి ఉన్నాము. మేము తలచుకుంటే మీ రూపురేఖలు మార్చి వేసి మీకు తెలియని విధంగా సృష్టించగలము. ఈ పని మాకు అసాధ్యం కాజాలదు. మీ మొదటి పుట్టుక మీకు అర్థమైంది కదా! ఇక మీరు పునరుజ్జీవన యదార్థాన్ని తెలుసుకోరెందుకు?"

(సూరయే వాఖిఅహ్ : 58-62)

أَفَرَأَيْتُمْ مَّا تَحْرُثُوْنَ ۝ أَ أَنْتُمْ تَزْرَعُوْنَهٗ أَمْ نَحْنُ الزَّارِعُوْنَ ۝ لَوْ نَشَآءُ لَجَعَلْنَاهُ
حُطَامًا فَظَلْتُمْ تَفَكَّهُوْنَ ۝ إِنَّا لَمُغْرَمُوْنَ ۝ بَلْ نَحْنُ مَحْرُوْمُوْنَ۝ (٥٦:٦٣_٦٧)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా ప్రశ్నించెను. "ఓ ప్రజలారా! మీరు చేసే వ్యవసాయాన్ని గురించి మీరు ఆలోచించారా! నేల నుండి మొక్కలను మొలిపించి, ధ్యాన్యాన్ని పండించే పని మీరు చేస్తున్నారా లేక మేము చేస్తున్నామా? మేము తలచుకుంటే ఆ ధాన్యాన్ని నాశనం చేసి పనికిరాని పొట్టువలె మార్చి వేయగలము! ఈ విధంగా నష్టపోతే ఏమీ తోచక, నష్టపోయామని, దురదృష్టవంతులని చెప్పుకోవటమే తప్ప మరింకేమి చేయగలరు?"

(సూరయే వాఖిఅ: 63-67)

وَ إِنَّ لَكُمْ فِي الْأَنْعَامِ لَعِبْرَةً نُسْقِيْكُمْ مِّمَّا فِيْ بُطُوْنِهٖ مِنْ بَيْنِ فَرْثٍ وَّ دَمٍ لَّبَنًا خَالِصًا
سَآئِغًا لِّلشَّارِبِيْنَ ۝ (١٦:٦٦)

అనువాదం: "మీ వద్ద గల పశువుల యందు మీ కొరకు అతి స్పష్టమైన గుణపాఠం కలదు. మీ కొరకు ఆ పశువుల కడుపుల నుండి పేడ కోశం మరియు రక్త నాళాల మధ్య పాలకోశం ఏర్పాటు చేసి దాని నుండి అతి స్వచ్ఛమైన, త్రాగుటకు రుచికరమైన పాలు తయారు చేసి మీకు మేము త్రాగించుచున్నాము."

(సూరయే నహ్ల్ : 66)

فَلَوْلَآ إِذَا بَلَغَتِ الْحُلْقُوْمَ ○ وَأَنْتُمْ حِيْنَئِذٍ تَنْظُرُوْنَ ○ وَنَحْنُ أَقْرَبُ إِلَيْهِ مِنْكُمْ وَلٰكِنْ لَّا تُبْصِرُوْنَ ○ فَلَوْلَآ إِنْ كُنْتُمْ غَيْرَ مَدِيْنِيْنَ ○ تَرْجِعُوْنَهَآ إِنْ كُنْتُمْ صٰدِقِيْنَ○ (٥٦:٨٣-٨٧)

అనువాదం: "ఓ ప్రజలారా! మీరు దైవ విధేయతను తిరస్కరిస్తున్నారు కదా! అయితే ఒక పని చేయండి! మీలో యే వ్యక్తియైనా సరే మరణించునపుడు, అతని ఆత్మ గొంతు వరకు వచ్చి ఆగుతుంది. అపుడు మీరందరూ ఆ దృశ్యాన్ని చూస్తూ ఉంటారు కదా! యదార్థానికి ఆ సమయాన మీరందరికంటే మేమే అతనికి అతి సమీపంగా ఉంటాము. ఒకవేళ మీరు నిజంగానే దైవ విధేయులు కాకపోతే, మీకు విచారణ జరగదని నమ్మకముంటే, మరియు మీరు సత్యవంతులైతే, మరణించే వ్యక్తి యొక్క ప్రాణాన్ని మరల్చి తీసుకురండి."

(సూరయే వాఖిఅ : 83-87)

# تَعْرِيفُ التَّوْحِيدِ وَ أَنْوَاعُهُ

# 6. అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం దాని వివరణ- దాని రకాలు

ధార్మిక అంశం 24:అల్లాహ్ అద్వితీయుడు, ఏకైక దేవుడు, సాటి లేనివాడు, అతనికి భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు ఉండరు.

ధార్మిక అంశం 25:అల్లాహ్ యొక్క ఏక దైవత్వం మూడు రకాలు 1. అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడు; 2. అల్లాహ్ ఒక్కడే సర్వవిధాల ఆరాధనలకు, అన్ని రకాల పూజలకు అర్హుడు; 3. అల్లాహ్ తన గుణ విశేషణాల్లో సాటిలేని వాడు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ قَالَ اللَّهُ كَذَّبَنِي ابْنُ آدَمَ وَلَمْ يَكُنْ لَهُ ذَلِكَ وَشَتَمَنِي وَلَمْ يَكُنْ لَهُ ذَلِكَ فَأَمَّا تَكْذِيبُهُ إِيَّايَ فَقَوْلُهُ لَنْ يُعِيدَنِي كَمَا بَدَأَنِي وَلَيْسَ أَوَّلُ الْخَلْقِ بِأَهْوَنَ عَلَيَّ مِنْ إِعَادَتِهِ وَأَمَّا شَتْمُهُ إِيَّايَ فَقَوْلُهُ اتَّخَذَ اللَّهُ وَلَدًا وَأَنَا الْأَحَدُ الصَّمَدُ لَمْ أَلِدْ وَلَمْ أُولَدْ وَلَمْ يَكُنْ لِي كُفُواً أَحَدٌ رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ఇలా ఉల్లేఖించారు: సత్య దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఇలా తెలిపారు. సత్య దేవుడైన అల్లాహ్ ఈ విధంగా పలికెను. మానవుడు నేను తెలిపేది నిజం కాదని చెప్పి తప్పు పడుతున్నాడు, కానీ ఇలా చేయటం అతనికి తగదు. మానవుడు నన్ను తిడుతున్నాడు, కానీ ఇలా చేయటం అతనికి తగదు. అతడు నా మాటను తప్పని చెప్పేదేమిటంటే నేనతని విచారణ కొరకు అతన్ని పునర్జీవింపజేయలేనని పలుకుతున్నాడు. కానీ అతి కష్ట కార్యమైన మొదటి సృష్టియే నా కొరకు అతి తేలికైనపుడు అతన్ని పునర్జీవింప చేయటం అత్యంత తేలికయేగాని, అసాధ్యం కాజాలదు. అలాగే అతడు నన్ను తిట్టేది యెలాగంటే నాకు సంతానం ఉంటుందని అతడు పలుకుతుంటాడు. కానీ నేను ఒంటరివాడను, అతీతుడను. నేనెవరినీ కనలేదు. నాకు సంతానం ఉండదు. నన్నెవరూ కనలేదు. నాకు తల్లిదండ్రులుండరు. నాకు సరి సమానులెవరూ లేరు. (బుఖారీ)[1]

ధార్మిక అంశం26: అన్ని రకాల ఆరాధనలు: ఉదాహరణకు:- పూజలు మ్రొక్కుబడులు, ప్రార్థనలు, వేడుకోవటం, సాష్టాంగం

1) కితా బుత్తఫ్సీర్

చేయుటం, విధేయతతో ప్రవర్తించటం మొదలగు వాటన్నిటినీ అల్లాహ్ సమక్షాన్నే చేస్తూ, వాటిని అల్లాహ్ కొరకే అంకితం చేయాలి.

عَنْ مُعَاذٍ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ كُنْتُ رِدْفَ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ عَلَى حِمَارٍ يُقَالُ لَهُ عُفَيْرٌ فَقَالَ يَا مُعَاذُ! هَلْ تَدْرِي حَقَّ اللَّهِ عَلَى عِبَادِهِ وَمَا حَقُّ الْعِبَادِ عَلَى اللَّهِ؟ قُلْتُ اللَّهُ وَرَسُولُهُ أَعْلَمُ قَالَ: فَإِنَّ حَقَّ اللَّهِ عَلَى الْعِبَادِ أَنْ يَعْبُدُوهُ وَلَا يُشْرِكُوا بِهِ شَيْئًا وَحَقَّ الْعِبَادِ عَلَى اللَّهِ أَنْ لَا يُعَذِّبَ مَنْ لَا يُشْرِكُ بِهِ شَيْئًا، فَقُلْتُ يَا رَسُولَ اللَّهِ! أَفَلَا أُبَشِّرُ بِهِ النَّاسَ؟ قَالَ: لَا تُبَشِّرْهُمْ فَيَتَّكِلُوا رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: ముఆజ్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ఒక సారి నేను దైవ ప్రవక్త గారి వెనుక వాహనంపై కూర్చుని ఉండగా, ఆయనిలా ప్రశ్నించారు: ఓ ముఆజ్! అల్లాహ్ గురించి అతని దాసులు నెరవేర్చ వలసిన విధి యేమిటో మరియు తన దాసుల గురించి అల్లాహ్ చేయునదేమిటో నీకు తెలుసా? ఇది విని ముఆజ్ ఇలా జవాబిచ్చారు: ఈ విషయాలు అల్లాహ్‌కు మరియు అతని ప్రవక్తకు మాత్రమే తెలుసు. అపుడు దైవప్రవక్త ఇలా వివరించారు: అల్లాహ్ గురించి అతని దాసులు నెరవేర్చవలసిన విధియేమిటంటే ఒక్క అల్లాహ్‌ను మాత్రవేు ఆరాధించాలి, ఆయన ఆరాధనలో యెవ్వరికీ భాగస్వామ్యమివ్వరాదు. ఇక తన దాసుల గురించి అల్లాహ్ చేయునదేమిటంటే ఎవరైనాసరే ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధిస్తూ, అతని ఆరాధనలో యెవ్వరికీ భాగస్వామ్యం కల్పించకుండా ఉంటే, వాళ్లకు శిక్షా విముక్తి ప్రసాదించును. ఇక ముఆజ్ ఇలా ప్రశ్నించారు: ఓ దైవప్రవక్తా! ఈ శుభసందేశం ప్రజలకు వినిపించగలనా? అపుడు దైవప్రవక్త ఇలా వారించారు: వద్దు, నీవలా చేస్తే ప్రజలు దాన్నే నమ్ముకుని సత్కార్యాలు చేయటం మానేస్తారు. (బుఖారీ గ్రంథం)[1]

**ధార్మిక అంశం 26: అల్లాహ్ తన గుణ విశేషణాల్లో అద్వితీయుడు, వాటియందు అతని కెవరూ సాటిలేరు.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: إِنَّ لِلَّهِ تِسْعَةً وَتِسْعِينَ اسْمًا مَنْ حَفِظَهَا دَخَلَ الْجَنَّةَ وَإِنَّ اللَّهَ وِتْرٌ يُحِبُّ الْوِتْرَ رَوَاهُ مُسْلِمٌ (٢)

అనువాదం: అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త మహమ్మద్ (సఅసం) ఈ విధంగా బోధించారు: అల్లాహ్‌కు తొంభై తొమ్మిది గుణ విశేషణాల సుందర నామాలు గలవు. వాటిని కంఠస్థం చేయువారు తప్పక స్వర్గానికి అర్హులు కాగలరు. అల్లాహ్ ఒంటరి వాడైన ఒకే ఒక దేవుడు. బేసి సంఖ్య అంటే అల్లాహ్‌కు ఇష్టం (ముస్లిం గ్రంథం)[2]

(గమనిక: అల్లాహ్ యొక్క నామాలను కంఠస్థం చేయటం, వాటిని స్మరించి అల్లాహ్‌ను ప్రార్థించటం, వాటి యందు విశ్వాసం కలిగి ఉండటం, విధేయతతో ప్రవర్తించటం మొదలగునవి చేయాలి)

1) కితాబుల్ జిహాద్ 2) కితాబుజ్జిక్రి వద్దుఆ

# اَلتَّوْحِيْدُ فِــى الــذَّاتِ

# 7. అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడు

ధార్మిక అంశం28: అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడు, ఒంటరివాడు, అద్వితీయుడు, అతనికి భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు ఉండరు.

ధార్మిక అంశం 29: అల్లాహ్ సర్వలోకాల్లోని ఏ వస్తువులోనూ సమైక్యం కాలేదు. ఆయన ఏ వస్తువు యొక్క భాగము కాదు. అనగా సర్వలోకాల్లోని ఏ వస్తువైనా- జీవియైనా సరే, నిర్జీవియైనాసరే అల్లాహ్ యందు సమైక్యం కాలేదు, ఏ వస్తువైనా సరే అల్లాహ్ యొక్క భాగం కాదు.

﴿ قُلْ هُوَ اللهُ أَحَدٌ ٥ أَللهُ الصَّمَدُ ٥ لَمْ يَلِدْ وَ لَمْ يُوْلَـدْ ٥ وَ لَـمْ يَكُـنْ لَـهُ كُفُـوًا أَحَـدٌ ٥ ﴾ (١١٢: ١-٤)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా ఆదేశించెను: ఓ ప్రవక్తా! ఇలా ప్రకటించుము: అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడు, అల్లాహ్ ఒంటరివాడు, అల్లాహ్ ఇతరుల అవసరం లేనివాడు. అల్లాహ్ ఎవరినీ కనలేదు- అల్లాహ్‌కు బిడ్డలుండరు, అల్లాహ్‌ను ఎవరూ కనలేదు- అల్లాహ్‌కు తల్లిదండ్రులుండరు. అల్లాహ్‌కు సరి సమానులెవరూలేరు. (సూరయే ఇఖ్లాస్ 1-4)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِي اللَّهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ قَالَ اللَّهُ كَذَّبَنِي ابْنُ آدَمَ وَلَمْ يَكُنْ لَهُ ذَلِكَ وَشَتَمَنِي وَلَمْ يَكُنْ لَهُ ذَلِكَ فَأَمَّا تَكْذِيبُهُ إِيَّايَ فَقَوْلُهُ لَنْ يُعِيدَنِي كَمَا بَدَأَنِي وَلَيْسَ أَوَّلُ الْخَلْقِ بِأَهْوَنَ عَلَيَّ مِنْ إِعَادَتِهِ وَأَمَّا شَتْمُهُ إِيَّايَ فَقَوْلُهُ اتَّخَذَ اللَّهُ وَلَدًا وَأَنَا الْأَحَدُ الصَّمَدُ لَمْ أَلِدْ وَلَمْ أُولَدْ وَلَمْ يَكُنْ لِي كُفُواً أَحَدٌ رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ఇలా ఉల్లేఖించారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఇలా తెలిపారు: సత్య దేవుడైన అల్లాహ్ ఈ విధంగా

పలికెను: మానవుడు నేను చెప్పేది నిజం కాదని చెప్పి తప్పుపడుతున్నాడు, కానీ ఇలా చేయటం అతనికి తగదు: మానవుడు నన్ను తిడుతున్నాడు; కానీ ఇలా చేయటం అతనికి తగదు. అతడు నా మాటను తప్పని చెప్పే దేమిటంటే నేనతని విచారణ కొరకు అతన్ని పునర్జీవింపజేయలేనని పలుకుతున్నాడు. కానీ అతన్ని మొదటిసారి సృష్టించటం అసాధ్యం కానప్పుడు, అతని పునర్జీవింపజేయటం నాకు అసాధ్యం కాజాలదు. అతడు తిట్టేది యెలాగంటే అల్లాహ్‌కు పిల్లలున్నారని అతడు పలుకుతున్నాడు. కానీ యదార్థానికి నేను ఒంటరివాడను, అతీతుడను, నేనెవరినీ కనలేదు. నాకు బిడ్డలుండరు. నేనెవరికీ జన్మించ లేదు- నాకు తల్లిదండ్రులుండరు, నాకు సరి సమానులెవరూ లేరు.

(బుఖారీ గ్రంథం)[1]

**ధార్మిక అంశం30:** అల్లాహ్ యొక్క ఉనికి శాశ్వతమైనది, అనాదియైనది, తొలి నుండి ఉన్నది, అల్లాహ్ నిత్యజీవి, అల్లాహ్ ఉనికికి అంతం ఉండదు.

**ధార్మిక అంశం 31:** ఈ లోకంలో అల్లాహ్‌ను చూడటం మానవ దృష్టికి సాధ్యం కాదు, కానీ అతని శక్తి సర్వ వస్తువుల యందు స్పష్టంగా కాన వస్తుంది.

هُوَ الْاَوَّلُ وَ الْاٰخِرُ وَ الظَّاهِرُ وَالْبَاطِنُ وَ هُوَ بِكُلِّ شَـىْءٍ عَلِيْـمٌ ○

అనువాదం: "అల్లాహ్ ఉనికి అనాదియైనది. అల్లాహ్ ఉనికి శాశ్వతమైనది, అల్లాహ్ ఉనికి అతి బహిరంగమైనది కానీ దృష్టికి కనపడని అగోచర గుణం కలిగి ఉంది. అల్లాహ్‌కు సర్వ వస్తువుల గురించి తెలుసు."

عَنْ سُهَيْلٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كَانَ أَبُو صَالِحٍ يَأْمُرُنَا إِذَا أَرَادَ أَحَدُنَا أَنْ يَنَامَ أَنْ يَضْطَجِعَ عَلَى شِقِّهِ الْأَيْمَنِ ثُمَّ يَقُولُ: اللّٰهُمَّ رَبَّ السَّمَاوَاتِ وَرَبَّ الْأَرْضِ وَرَبَّ الْعَرْشِ الْعَظِيمِ رَبَّنَا وَرَبَّ كُلِّ شَيْءٍ فَالِقَ الْحَبِّ وَالنَّوَى وَمُنْزِلَ التَّوْرَاةِ وَالْإِنْجِيلِ وَالْفُرْقَانِ أَعُوذُ بِكَ مِنْ شَرِّ كُلِّ شَيْءٍ أَنْتَ آخِذٌ بِنَاصِيَتِهِ اللّٰهُمَّ أَنْتَ الْأَوَّلُ فَلَيْسَ قَبْلَكَ شَيْءٌ وَأَنْتَ الْآخِرُ فَلَيْسَ بَعْدَكَ شَيْءٌ وَأَنْتَ الظَّاهِرُ فَلَيْسَ فَوْقَكَ شَيْءٌ وَأَنْتَ الْبَاطِنُ فَلَيْسَ دُونَكَ شَيْءٌ اقْضِ عَنَّا الدَّيْنَ وَأَغْنِنَا مِنَ الْفَقْرِ وَكَانَ يَرْوِي ذَلِكَ عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: సుహైల్ అబూస్వాలిహ్ నుండి అబూస్వాలిహ్

1) కితాబుత్తఫ్‌సీర్

అబూహురైరా నుండి ఉల్లేఖించినదేమనగా అబూహురైరా (రజియల్లాహు అన్హు) ఇలా పలికారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఇలా బోధించారు: ఎవరైనా సరే నిద్ర పోదలచుకున్నపుడు తన కుడి ప్రక్కపై పడుకుని ఇలా పలకాలి: ఓ అల్లాహ్! భూమ్యాకాశాలకు ప్రభువా! మహోన్నతాసనానికి ప్రభువా! ఓ మా ప్రభువా! ఓ సర్వానికి ప్రభువా! బీజముల నుండి విత్తనముల నుండి మొక్కలను, వృక్షములను మొలిపించువాడవా! తౌరాత్, ఇంజీల్ మరియు పవిత్ర ఖుర్‌ఆన్‌ను అవతరింప జేసిన ఓ ప్రభువా! ప్రతి వస్తువు నీ ఆధీనంలో ఉంది. కాబట్టి నీవు ప్రతి వస్తువు యొక్క కీడు నుండి నన్ను రక్షించి శరణునిమ్ము. నీవు అనాదియైన ఉనికి గలవాడవు. నీకు మునుపు యెవరూ లేరు, నీవు శాశ్వత ఉనికి గలవాడవు! కాబట్టి నిత్యం ఉంటావు, అంతం ఉండదు, నీ ఉనికి బహిరంగమైనది, నిన్ను మించిన బహిరంగ వస్తువేమీ లేదు. నీ ఉనికి అగోచరమైనది, నీ ఉనికిని మించిన అగోచర వస్తువేమి లేదు. ఓ అల్లాహ్! మా రుణాలను తీర్చుము. మా పేదరికాన్ని దూరం చేయుము. (ముస్లిం గ్రంథం)[1]

## ధార్మిక అంశం32: అల్లాహ్ ఆకాశాలపై గల మహోన్నతాసనం పై ఆసీనుడై ఉన్నాడు.

﴿ اَللهُ الَّذِىْ خَلَقَ السَّمٰوَاتِ وَ الْأَرْضَ وَ مَا بَيْنَهُمَا فِىْ سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ مَا لَكُمْ مِّنْ دُوْنِه مِنْ وَّلِىٍّ وَّ لَا شَفِيْعٍ أَفَلَا تَتَذَكَّرُوْنَ۝ ﴾ (٣٢:٤)

అనువాదం: వాస్తవ మేమిటంటే అల్లాహ్ సర్వాకాశాలను, భూమిని మరియు వాటి మధ్య నున్న ప్రతి వస్తువును అరు దినములలో సృజించెను. ఆ తర్వాత మహోన్నతాసనంపై ఆసీనుడయ్యేను. అల్లాహ్ తప్ప వేరే యెవరూ సంరక్షకులు కాజాలరు, యెవరూ ఆయన యెదుట సిఫారసు చేయలేరు. ఇంత వివరంగా బోధించినా మీరు యదార్థాన్ని గ్రహించరా? (సూరయే సజ్దా: 4)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ يَتَنَزَّلُ رَبُّنَا تَبَارَكَ وَتَعَالَى كُلَّ لَيْلَةٍ إِلَى السَّمَاءِ الدُّنْيَا حِينَ يَبْقَى ثُلُثُ اللَّيْلِ الْآخِرُ يَقُولُ مَنْ يَدْعُونِي فَأَسْتَجِيبَ لَهُ مَنْ يَسْأَلُنِي فَأُعْطِيَهُ مَنْ يَسْتَغْفِرُنِي فَأَغْفِرَ لَهُ رَوَاهُ الْبُخَارِيُّ (١)

---

1) కితాబుజ్జిక్రి వద్దు ఆ

అనువాదం: అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య ప్రవక్త ముహమ్మద్ ఈ విధంగా పలికారు: ప్రతి రాత్రి ఉష:కాలమున, అనగా రాత్రిలో మిగిలి ఉండే సమయాన, మనందరి ప్రభువైన అల్లాహ్ మనకు కనిపిస్తున్న ఆకాశానికి దిగి వచ్చి ఈ విధంగా పిలుపునిస్తాడు. ఎవరైనా సరే నన్ను ప్రార్థిస్తే నేను ఆలకించి, బదులు పలుకుతాను, ఎవరైనా సరే అవసరాలు తీరటం కోసం నన్ను పిలిస్తే, నేను వారి అవసరాలన్నీ తీరుస్తాను, ఎవరైనా సరే నన్ను క్షమాపణ కోరితే నేను వారిని క్షమిస్తాను.

(బుఖారీ గ్రంథం)[1]

**ధార్మిక అంశం33: స్వర్గ వాసులు పరలోకంలో సత్యదేవుడైన అల్లాహ్‌ను స్వయంగా తమ కనులతో చూడగలరు.**

وُجُوْهٌ يَّوْمَئِـذٍ نَّـاضِرَةٌ ۝ إِلَـى رَبِّهَـا نَـاظِرَةٌ ۝ (٧٥:٢٢-٢٣)

అనువాదం: "విచారణ దినమున అనేక ముఖాలు వికసించి, ఉత్సాహంగా, ప్రకాశవంతంగా ఉంటాయి. ఆ ముఖాలు తమ ప్రభువైన అల్లాహ్‌ను చూస్తూ ఉంటాయి."

(ఖియామా: 22-23)

عَنْ جَرِيْرِ بْنِ عَبْدِ اللهِ قَالَ كُنَّا جُلُوْسًا عِنْدَ النَّبِيِّ ﷺ إِذْ نَظَـرَ إِلَـى الْقَمَـرِ لَيْلَـةَ الْبَدْرِ قَـالَ إِنَّكُـمْ سَتَرَوْنَ رَبَّكُـمْ كَمَـا تَـرَوْنَ هَـذَا الْقَمَـرَ ، لاَ تُضَـامُّوْنَ فِىْ رُؤْيَتِـهِ رَوَاهُ الْبُخَـارِيُّ (١)

అనువాదం: జరీర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ఒక రోజు నేను మరియు ఇతర స్నేహితులు కలసి దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి వద్ద కూర్చుని ఉన్నాము. ఆ రాత్రి సమయాన ప్రవక్త ముహమ్మద్ పున్నమి చంద్రుని చూసి ఇలా పలికారు: మీరు ఈ పున్నమి చంద్రుని చూస్తున్నట్లే అంతిమ దినాన మీ ప్రభువైన అల్లాహ్‌ను చూడగలరు. ఆ విధంగా చూడటం మీ కొరకు అతి సులభమే అవుతుంది, కానీ కష్ట కార్యం కాజాలదు.

(బుఖారీ గ్రంథం)[2]

వివరణ: ఇహ లోకంలో ఎవరైనాసరే అల్లాహ్‌ను చూడలేరు. అంతేకాక, దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) కూడ ఇహ లోకంలో అల్లాహ్‌ను చూడలేదు. ప్రవక్తగారి ధర్మపత్ని ఆయిషా (రజియల్లాహు అన్హా) ఇలా స్పష్టపర్చారు. దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇహలోకంలో తమ ప్రభువైన అల్లాహ్‌ను చూశారని ఎవరైనా వాదిస్తే,

1) కితాబుద్దఅవాత్ 2) కితాబుత్తౌహీద్

అతడు అసత్యం పలుకుతున్నాడని తెలుసుకోండి.

(బుఖారీ, ముస్లిం)

అంతేకాక దివ్య ఖుర్‌ఆన్ లో పేర్కొనబడిన ప్రవక్త మూసా యొక్క వృత్తాంతం కూడ పైన పేర్కొన్న యదార్థాన్ని ధృవీకరిస్తుంది

(ఆరాఫ్: 143)

**అల్లాహ్ యొక్క ఏక దైవత్వ విశ్వాసానికి విరుద్ధమైన కొన్ని తప్పుడు నమ్మకాలు:**

1. దేవదూతలు, ప్రవక్తలు లేక ఇతర వ్యక్తులు ఎవరైనా సరే అల్లాహ్‌కు బిడ్డలని నమ్మటం లేక అల్లాహ్ యొక్క భాగమని, లేక అల్లాహ్ యొక్క కాంతి నుండి సృజింపబడెనని నమ్మటం ధర్మవిరుద్ధం, మహాపాపం మరియు బహు దైవారాధన అవుతుంది.

2. అల్లాహ్ గురించి త్రిదైవ విశ్వాసం ఉంచటం, అనగా ఒకే దేవుడు ముగ్గురు దేవుళ్లుగా మారెనని, ముగ్గురు దేవుళ్లు ఒకే దేవునివలె మారినారని నమ్మటం ధర్మ విరుద్ధం, మహాపాపం, బహుదైవారాధన అవుతుంది.

3. మహోన్నత దేవుడైన అల్లాహ్ లోకంలోని ప్రతి వస్తువులో ఉన్నాడని నమ్మటం ధర్మవిరుద్ధం, మహాపాపం, బహుదైవారాధన అవుతుంది.

4. మానవుడు అల్లాహ్ యందు విలీనం- సమైక్యం అవుతాడని నమ్మటం ధర్మ విరుద్ధం, మహాపాపం, బహుదైవారాధన అవుతుంది.

5. అల్లాహ్ తన దాసుల యందు విలీనం- సమైక్యం అవుతాడని నమ్మటం ధర్మ విరుద్ధం, మహాపాపం, బహుదైవారాధన అవుతుంది. (ఈ ఐదింటి ఆధారాల కొరకు ధార్మిక ఆదేశాలు: 28-29 చూడండి).

# اَلتَّوْحِيْدُ فِــى الْعِبَــادَةِ

# 8. అల్లాహ్ ఒక్కడే సర్వ విధాల ఆరాధనలకు, అన్ని రకాల పూజలకు అర్హుడని విశ్వసించటం:

**ధార్మిక అంశం 34:** సర్వ విధాల- ఉచ్ఛరిత, శారీరక, ధన రూప- ఆరాధన లన్నిటినీ ఒక్క అల్లాహ్ కొరకు మాత్రమే అంకితం చేయాలి.

**قُلْ إِنَّ صَلَاتِـىْ وَ نُسُكِيْ وَ مَحْيَـاىَ وَ مَمَـاتِىْ ِ لِلّٰهِ رَبِّ الْعَـالَمِيْنَ ٥ لَا شَـرِيْكَ لَـهُ وَ بِذٰلِكَ أُمِـرْتُ وَ أَنَـا أَوَّلُ الْمُسْـلِمِيْنَ٥ ﴾ (٦:١٦٢_١٦٣)**

అనువాదం: ఓ ప్రవక్తా! ఈ విధంగా ప్రకటించుము: 'నా ఆరాధన, నా త్యాగం, నా జీవితం, నా మరణం, అన్నీ సర్వలోకాలకు ప్రభువైన అల్లాహ్ ఒక్కనికే అంకితం. ఆయనకు భాగస్వాము లెవరూ లేరు. ఈ విధంగానే విశ్వసించాలని నాకు ఆదేశమివ్వబడింది, మరియు నేను మొట్టమొదటి విధేయుడను.'

(సూరయే అన్ ఆమ్: 162-163)

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا أَنَّهُ قَالَ كَانَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْـهِ وَسَلَّمَ يُعَلِّمُنَـا التَّشَـهُّدَ كَمَـا يُعَلِّمُنَـا السُّورَةَ مِنَ الْقُرْآنِ فَكَـانَ يَقُـولُ **التَّحِيَّـاتُ الْمُبَارَكَـاتُ الصَّلَوَاتُ الطَّيِّبَاتُ لِلّٰهِ السَّلَامُ عَلَيْكَ أَيُّهَا النَّبِـيُّ وَرَحْمَـةُ اللّٰهِ وَبَرَكَاتُـهُ السَّـلَامُ عَلَيْنَـا وَعَلَى عِبَادِ اللّٰهِ الصَّالِحِينَ أَشْهَدُ أَنْ لَـا إِلَـهَ إِلَّـا اللّٰـهُ وَأَشْـهَدُ أَنَّ مُحَمَّـدًا رَسُـولُ اللّٰـهِ** رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: ఇబ్నె అబ్బాస్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) మాకు దివ్య ఖుర్ఆన్ లోని అధ్యాయాలు నేర్పినట్లే తషహ్హుద్‌లోని ప్రార్థన కూడా నేర్పేవారు. ఆయన ఈ విధంగా నేర్పారు. అన్ని రకాల నోటి ప్రార్థనలు, శారీరక, ధన రూప ప్రార్థనలు అన్నీ అల్లాహ్ కొరకు మాత్రమే అంకితం. ఓ దైవప్రవక్తా!

మీపై శాంతి, అల్లాహ్ యొక్క కరుణ, శుభాలు, అనుగ్రహాలు కురియుగాక! మనందరికీ శాంతి కలుగుగాక! అల్లాహ్ యొక్క సజ్జన దాసులందరికీ శాంతి కలుగుగాక! అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యులెవరూ లేరని, నేను విశ్వసించి సాక్ష్యమిస్తున్నాను. ముహమ్మద్ అల్లాహ్ యొక్క దాసుడు మరియు అతని సత్య ప్రవక్తయని విశ్వసించి సాక్ష్యమిస్తున్నాను.

(ముస్లిం గ్రంథం)[1]

**ధార్మిక అంశం 35: నమాజ్‌లో నిలబడినట్లు, చలనం లేకుండా, వినయంగా, చేతులు కట్టుకుని నిలబడటం- ఒక్క అల్లాహ్ కొరకు మాత్రమే చేయాలి.**

﴿ حٰفِظُوْا عَلَى الصَّلَوٰتِ وَالصَّلٰوةِ الْوُسْطٰى وَ قُوْمُوْا لِلّٰهِ قٰنِتِيْنَ ۝ ﴾ (٢:٢٣٨)

అనువాదం: "అన్ని నమాజులను, ప్రత్యేకంగా అస్ర్ నమాజును అతి శ్రద్ధగా ఆచరించండి, అంతేకాక విధేయులైన దాసుల వలె అతి వినయంతో అల్లాహ్ సమక్షాన నిలబడుము."

(సూరయే బఖరా: 238)

عَنْ مُعَاوِيَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ
مَنْ سَرَّهُ أَنْ يَتَمَثَّلَ لَهُ الرِّجَالُ قِيَامًا فَلْيَتَبَوَّأْ مَقْعَدَهُ مِنَ النَّارِ رَوَاهُ التِّرْمِذِيُّ (١) (صَحِيح)

అనువాదం: ముఆవియా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా హెచ్చరించారు: ప్రజలు తమ యెదుట వినయంగా గౌరవిస్తూ నిలబడాలని ఎవరైతే కోరుకుంటారో వారు తప్పక నరకవాసులవుతారు.

(తిర్మిజీ గ్రంథం)[2]

**ధార్మిక అంశం 36: ఆరాధనా పూర్వకంగా వంగటం, సాష్టాంగం పడటం ఒక్క అల్లాహ్ కొరకు మాత్రమే అంకితం చేయాలి.**

﴿ يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا ارْكَعُوْا وَاسْجُدُوْا وَاعْبُدُوْا رَبَّكُمْ وَافْعَلُوا الْخَيْرَ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ۝ ﴾ (٢٢ : ٧٧)

అనువాదం: "ఓ విశ్వాసులారా! ఓ ముస్లిం లారా! అల్లాహ్ కొరకు వినయంతో వంగండి, సాష్టాంగం చేయండి, మీ ప్రభువైన అల్లాహ్‌ను మాత్రమే పూజించండి. మీరు సత్కార్యాలు చేయండి!

---

1) మిష్కాత్ 2) సహీహ్ సుననె తిర్మిజీ 2212వ హదీసు

ఈ విధంగా మీరు కృతార్థులు కాగలరు."

(సూరయే హజ్ : 77)

عَنْ قَيْسِ بْنِ سَعْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ أَتَيْتُ الْحِيرَةَ فَرَأَيْتُهُمْ يَسْجُدُونَ لِمَرْزُبَانٍ لَهُمْ فَقُلْتُ رَسُولُ اللّٰهِ أَحَقُّ أَنْ يُسْجَدَ لَهُ قَالَ فَأَتَيْتُ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَقُلْتُ إِنِّي أَتَيْتُ الْحِيرَةَ فَرَأَيْتُهُمْ يَسْجُدُونَ لِمَرْزُبَانٍ لَهُمْ فَأَنْتَ يَا رَسُولَ اللّٰهِ أَحَقُّ أَنْ نَسْجُدَ لَكَ قَالَ أَرَأَيْتَ لَوْ مَرَرْتَ بِقَبْرِي أَكُنْتَ تَسْجُدُ لَهُ قَالَ قُلْتُ لَا قَالَ فَلَا تَفْعَلُوا لَوْ كُنْتُ آمِرًا أَحَدًا أَنْ يَسْجُدَ لِأَحَدٍ لَأَمَرْتُ النِّسَاءَ أَنْ يَسْجُدْنَ لِأَزْوَاجِهِنَّ لِمَا جَعَلَ اللّٰهُ لَهُمْ عَلَيْهِنَّ مِنَ الْحَقِّ رَوَاهُ أَبُوْدَاوُدَ (٢) (صَحِيْح)

అనువాదం: ఖైస్ ఇలా తెలిపారు: నేనొకసారి యమన్ దేశంలోని హీరా అను నగరానికి వెళ్లినపుడు అక్కడి ప్రజలు తమ నాయకునికి సాష్టాంగం చేయటం చూశాను. ఇక నేను ఇంతకంటే అతి గొప్ప స్థానం గల ముహమ్మద్ (సఅసం) ప్రవక్తకు సాష్టాంగం చేయటం చాలా గొప్ప కార్యమని ఆలోచిస్తూ దైవప్రవక్తగారి సమక్షానికి వచ్చి ఇలా విన్నవించుకున్నాను: ఓ దైవప్రవక్తా! నేను యమన్ దేశంలోని హీరా అను నగరానికి వెళ్లినపుడు అక్కడి ప్రజలు తమ నాయకునికి సాష్టాంగం చేయటం చూశాను. కానీ వాస్తవానికి తమరు సాష్టాంగం చేయబడటానికి ఎక్కువ అర్హులు కాబట్టి మీ యెదుట సాష్టాంగం చేయదలచుకున్నాము. అప్పుడు దైవప్రవక్త ఇలా ప్రశ్నించారు: సరే నేను మరణించిన తర్వాత నా సమాధి వద్ద నుండి వెళ్లవలసి వస్తే నీవు నా సమాధికి సాష్టాంగం చేస్తావా? నేను తమ సమాధికి సాష్టాంగం చేయనని జవాబిచ్చాను. అపుడు దైవప్రవక్త ఇలా బోధించారు: నా సమాధి యెదుట సాష్టాంగం చేసే అనుమతి లేనట్లే, నా యెదుట కూడా సాష్టాంగం చేసే అనుమతి యెవరికీ లేదు. ఇస్లాం, ధర్మంలో ఒక మానవుడు వేరొక మానవుని యెదుట సాష్టాంగం చేసే అనుమతి ఉంటే స్త్రీ లందరూ తమ భర్తల యెదుట సాష్టాంగం చేయాలని ఆజ్ఞాపించేవాడిని, ఎందుకంటే భార్యలు తమ భర్తలను ఇంత అధికంగా గౌరవించాలని అల్లాహ్ ఆదేశించెను. కానీ ఇస్లాం ధర్మ ఆదేశమేమిటంటే అల్లాహ్ కొరకు తప్ప వేరే ఎవరి కొరకూ సాష్టాంగం చేయరాదు.

(అబూదావూద్ గ్రంథం)[1]

**ధార్మిక అంశం37:** పుణ్య సంకల్పంతో ప్రదక్షిణలు చేయటం, ఏదైనా ప్రాంతంలో పుణ్య సంకల్పంతో ఒంటరిగా కూర్చోవటం మొదలగునవన్నీ ఒక్క అల్లాహ్ కొరకు మాత్రమే చేయాలి.

1) అల్‌బానిగారి సహీహ్ సునన అబూదావూద్ 1873వ హదీసు

﴿ وَ عَهِدْنَآ إِلَىٰٓ إِبْرَاهِيمَ وَ إِسْمَاعِيلَ أَنْ طَهِّرَا بَيْتِيَ لِلطَّآئِفِينَ وَ الْعَاكِفِينَ وَ الرُّكَّعِ السُّجُودِ ۝ ﴾ (۲:۱۲۵)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా పేర్కొనెను: "ప్రవక్త ఇబ్రాహీం మరియు ప్రవక్త ఇస్మాయీల్‌కు మేమిచ్చిన ఆదేశమేమనగా మీరిద్దరూ కలిసి నా గృహం చుట్టూ ప్రదక్షిణలు చేసేవారి కొరకు, నా గృహం వద్ద ఒంటరిగా కూర్చుని నన్ను పూజించే వారి కొరకు, నా కొరకు వంగుతూ సాష్టాంగాలు చేసేవారి కొరకు, నా గృహాన్ని పరిశుభ్ర పర్చండి". (సూరయే బఖరా: 125)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ لَا تَقُومُ السَّاعَةُ حَتَّى تَضْطَرِبَ أَلَيَاتُ نِسَاءِ دَوْسٍ حَوْلَ ذِي الْخَلَصَةِ مُتَّفَقٌ عَلَيْهِ (۲)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మనిషి ఏదైనా సమాధి దగ్గర కూర్చోవటం కంటే అగ్నిజ్వాల మీద కూర్చోవటం మేలు. అది తన బట్టల్ని తన శరీరాన్ని కాల్చివేసినా సరే. (బుఖారీ-ముస్లిం)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ لَا تَقُومُ السَّاعَةُ حَتَّى تَضْطَرِبَ أَلَيَاتُ نِسَاءِ دَوْسٍ حَوْلَ ذِي الْخَلَصَةِ مُتَّفَقٌ عَلَيْهِ (۲)

అనువాదం: అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా పలికారు: ప్రళయదిన సంభవానికి మునుపు తప్పక జరుగు విషయమేమిటంటే దౌస్ వంశానికి చెందిన స్త్రీలు జుల్‌ఖలసా అనునొక విగ్రహాన్ని తిరిగి పూజింప నారంభిస్తారు. (బుఖారీ- ముస్లిం గ్రంథం)[1]

## ధార్మిక అంశం 38:మ్రొక్కుబడులు, కోర్కెలు, బలిచేయటాల మొదలగు వాటన్నిటినీ అల్లాహ్ పేరు మీదనే చేయాలి.

إِنَّمَا حَرَّمَ عَلَيْكُمُ الْمَيْتَةَ وَالدَّمَ وَ لَحْمَ الْخِنْزِيرِ وَ مَآ أُهِلَّ بِهِ لِغَيْرِ اللّٰهِ ۝

అనువాదం: దివ్య ఖుర్‌ఆన్‌లో ఈ విధంగా తెలుపబడింది: "అతి నిశ్చయమేమిటంటే అల్లాహ్ మీ కొరకు ఈ క్రింది వాటిని నిషేధపర్చెను: తనకు తానుగా మరణించిన పశువు, రక్తం, పంది మాంసం, మరియు ఏ వస్తువు మీదనైతే అల్లాహ్ తప్ప ఇతరుల పేరు స్మరింపబడుతుందో ఆ వస్తువు. (సూరయే బఖరా: 173)

1) సహీహ్ ముస్లిం కితాబుల్ ఫితన్

عَنْ طَارِقِ بْنِ شِهَابٍ رَضِيَ اللّٰهُ عَنْهُ اَنَّ رَسُوْلَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ
دَخَلَ الْجَنَّةَ رَجُلٌ فِيْ ذُبَابٍ وَ دَخَلَ النَّارَ رَجُلٌ فِيْ ذُبَابٍ قَالُوْا وَ كَيْفَ ذَلِكَ يَا رَسُوْلَ
اللّٰهِ (صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ) قَالَ : مَرَّ رَجُلَانِ عَلَى قَوْمٍ صَنَمٌ لَا يُجَاوِزُه اَحَدٌ حَتّٰى
يُقَرِّبُ لَه شَيْاً فَقَالُوْا لِاَحَدِهِمَا قَرِّبْ ، لَيْسَ عِنْدِيْ شَيْءٌ اُقَرِّبُ قَالُوْا لَه قَرِّبْ وَ لَوْ
ذُبَاباً فَقَرَّبَ ذُبَاباً فَخَلُّوْا سَبِيْلِهِ فَدَخَلَ النَّارَ وَ قَالُوْا لِلآخَرِ : قَرِّبَ فَقَالَ مَا كُنْتُ
لِاُقَرِّبَ لِاَحَدٍشَيْئًا دُوْنَ اللّٰهِ عَزَّ وَجَلَّ فَضَرَبُوْا عُنُقَه فَدَخَلَ الْجَنَّةَ رَوَاهُ أَحْمَدُ (١)

అనువాదం: తారిఖ్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఒకసారి ఈ విధంగా ఒక సంఘటన వినిపించారు: ఒక వ్యక్తి ఒక్క ఈగ వల్ల స్వర్గంలో ప్రవేశించగా, మరొక వ్యక్తి ఒక్క ఈగ వల్లనే నరకంలో ప్రవేశించాడు. ఇది విని దైవప్రవక్త గారి అనుచరులు ఆశ్చర్యపడి ఓ దైవప్రవక్తా! అదెలా జరిగిందని ప్రశ్నించారు. అపుడు దైవప్రవక్త ఈ విధంగా వివరించారు: ఒకప్పుడు ఇద్దరు స్నేహితులు ప్రయాణిస్తూ ఒక ప్రాంతం వద్ద నుండి వెళ్ళుచుండగా, ఆ ప్రాంతీయులు వారిద్దరినీ ఆపి, ఇక ముందుకు సాగనివ్వలేదు. వారి వల నుండి బయట పడాలంటే వారి వద్ద గల విగ్రహం పేర ఏదైనా వస్తువు అర్పించటం తప్పని సరి. ఇక ఆ విగ్రహారాధకులు ఒక వ్యక్తి నుద్దేశించి విగ్రహం పేర ఏమైన అర్పించుకొమ్ము అన్నారు. అతడు అర్పించటానికి నాదగ్గరేమీ లేదని పలికాడు. అపుడు వాళ్లిలా అన్నారు. ఏమైనా సరే, కనీసం ఒక్క ఈగనైనా సరే అర్పించుము. ఇది విని, సరేనని అతడు ఒక ఈగను పట్టుకుని ఆ విగ్రహం పేర అర్పించాడు. దీని వల్ల శతృవులు సంతృప్తి పడి అతన్ని విడిచి పెట్టారు. కానీ అతడు విగ్రహారాధనకు పాల్పడ్డాడు. కాబట్టి నరకాగ్నిలో వేయబడినాడు. ఆ శతృవులు రెండవ వ్యక్తిని కూడా ఉద్దేశించి విగ్రహం పేర ఏదైన అర్పించుకొమ్ము అన్నారు. కానీ అతడు సత్య విశ్వాసధీరుడు కాబట్టి నేను అల్లాహ్ పేర తప్ప వేరే యెవరికీ యేమీ అర్పించుకోనని అతి స్పష్టంగా జవాబిచ్చాడు. ఈ మాట విని మండిపడి, శత్రువులు అతన్ని చంపివేశారు. కానీ యదార్ధానికతను వీర మరణం పొందినాడు. కాబట్టి స్వర్గ ప్రవేశ భాగ్యం పొందినాడు.

(ముస్నదె అహ్మద్ గ్రంథం)[1]

## ధార్మిక అంశం 39:పశు బలి అల్లాహ్ పేర మాత్రమే చేయాలి.

﴿ وَلَا تَأْكُلُوْا مِمَّا لَمْ يُذْكَرِاسْمُ اللّٰهِ عَلَيْهِ وَ إِنَّهُ لَفِسْقٌ وَ إِنَّ الشَّيٰطِيْنَ لَيُوْحُوْنَ إِلٰى
أَوْلِيٰٓـِٕهِمْ لِيُجَادِلُوْكُمْ وَ إِنْ أَطَعْتُمُوْهُمْ إِنَّكُمْ لَمُشْرِكُوْنَ ۝ ﴾ (١٢١:٦)

1) కితాబుత్తౌహీద్

అనువాదం: “సత్య దేవుడైన అల్లాహ్ ముస్లింలకు ఈ విధంగా బోధించెను. ఏ పశువైనా కోయబడునపుడు దానిపై అల్లాహ్ పేరు స్మరింపబడక పోతే ఆ పశువు మాంసాన్ని మీరు తినవద్దు. అటువంటి మాంసం తినటం మహా పాప కార్యమవుతుంది. షైతానులు తమ నేస్తాలైన విగ్రహారాధకులను వివిధ సందేహాలకు గురిచేస్తూ మీతో జగడం చేయడానికై ఉసికొల్పుతుంటారు. కానీ మీరు వాళ్ల మాటలకు తలవంచితే మీరు కూడా వారి వలెనే విగ్రహారాధకుల్లో పరిగణింపబడుతారు.”

(సూరయే అన్ ఆమ్ : 121)

عَنْ عَلِيٍّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ لَعَنَ اللّٰهُ مَنْ ذَبَحَ لِغَيْرِ اللّٰهِ وَلَعَنَ اللّٰهُ مَنْ سَرَقَ مَنَارَ الْأَرْضِ وَلَعَنَ اللّٰهُ مَنْ لَعَنَ وَالِدَهُ وَلَعَنَ اللّٰهُ مَنْ آوَى مُحْدِثًا رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: అలీ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా హెచ్చరించారు: ఎవరైతే అల్లాహ్‌ను విడిచి ఇతరుల పేర పశుబలి చేస్తారో వారిపై అల్లాహ్ శాపాగ్ని కురియుగాక! ఇతరుల భూమిని అన్యాయంగా ఆక్రమించుకోవడానికి ఎవరైతే సరిహద్దు చిహ్నాలను మార్చివేస్తారో వారిపై అల్లాహ్ శాపాగ్ని కురియుగాక! ఎవరైతే తమ తల్లిదండ్రులను శపిస్తారో వారిపై అల్లాహ్ శాపాగ్ని కురియుగాక! ఎవరైతే దురాచార కర్తకు స్థానమిచ్చి నివాసం ఏర్పాటు చేస్తారో వారిపై అల్లాహ్ శాపాగ్ని కురియుగాక! (ముస్లిం)[1]

## ధార్మిక అంశం 40: ప్రతి వ్యక్తి సూటిగా అల్లాహ్‌ను మాత్రమే ప్రార్థించాలి, వేడుకోవాలి.

﴿ وَإِذَا سَأَلَكَ عِبَادِي عَنِّي فَإِنِّي قَرِيبٌ أُجِيبُ دَعْوَةَ الدَّاعِ إِذَا دَعَانِ فَلْيَسْتَجِيبُوا لِي وَلْيُؤْمِنُوا بِي لَعَلَّهُمْ يَرْشُدُونَ ۝ ﴾ (٢:١٨٦)

అనువాదం: అల్లాహ్ తన ప్రవక్తకు ఇలా బోధించెను: “నా దాసులు నన్ను గురించి మిమ్ములను ప్రశ్నిస్తే నా పలుకులు ఈ విధంగా వినిపించుము: నేను మీకు అతి సమీపంగానున్నాను. నన్ను ప్రార్థించే ప్రతి వ్యక్తి మొరనాలకించి బదులు పలుకుతాను. కావున ప్రజలందరూ నా ఆజ్ఞలకు విధేయులు కావాలి, నా ఏక దైవత్వం పట్ల విశ్వాసం కలిగి ఉండాలి, ఈ విధంగానే వాళ్లు సన్మార్గం పొందగలరు.” (సూరయే బఖరా: 186)

1) కితాబుల్ అజాహీ

عَنِ النُّعْمَانِ بْنِ بَشِيرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ سَمِعْتُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ:
**الدُّعَاءُ هُوَ الْعِبَادَةُ ثُمَّ قَرَأَ ( وَقَالَ رَبُّكُمُ ادْعُونِي أَسْتَجِبْ لَكُمْ إِنَّ الَّذِينَ يَسْتَكْبِرُونَ**
**عَنْ عِبَادَتِي سَيَدْخُلُونَ جَهَنَّمَ دَاخِرِينَ )** رَوَاهُ التِّرْمَذِيُّ

అనువాదం: నోమాన్ బిన్ బషీర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా పలికారు. అల్లాహ్‌ను ప్రార్థించటమే అసలు ఆరాధన అవుతుంది. ఆ తర్వాత ఆయన దివ్య ఖుర్‌ఆన్‌లోని ఈ వాక్యాన్ని పఠించారు. మీ ప్రభువైన అల్లాహ్ ఆజ్ఞ ఏమనగా మీరు నన్నే (అల్లాహ్‌నే) ప్రార్థించండి. నేను మీ మొరలాలకించి బదులు పలుకుతాను. కానీ ఎవరైతే నన్ను (అల్లాహ్‌ను) ఆరాధించి ప్రార్థించడానికి బదులు అహంకారంతో ప్రవర్తిస్తారో వారు అతిహీనులై నరకంలో వేయబడతారు. (సూరయే మూమిన్:60) (తిర్మిజీ గ్రంథం)[1]

## ధార్మిక అంశం41 : ఎవరైనా సరే శరణు వేడుకోవాలనుకుంటే ఒక్క అల్లాహ్‌నే వేడుకోవాలి.

﴿ قُلْ أَعُوذُ بِرَبِّ النَّاسِ ○ مَلِكِ النَّاسِ ○ إِلٰهِ النَّاسِ ○ مِنْ شَرِّ الْوَسْوَاسِ الْخَنَّاسِ ○ الَّذِي يُوَسْوِسُ فِي صُدُورِ النَّاسِ ○ مِنَ الْجِنَّةِ وَ النَّاسِ ○ ﴾ (١١٤:١_٦)

అనువాదం: అల్లాహ్ ఇలా ఆజ్ఞాపించెను: "ఓ ప్రవక్తా! ఈ విధంగా ప్రార్థించుము: సర్వ ప్రభువైన, సర్వ మానవాళికి యజమానియైన, సర్వ మానవాళికి దేవుడైన అల్లాహ్‌ను శరణు వేడుకుంటూ, పలుమార్లు వచ్చి మానవుల మనస్సుల్లో దుశ్శంకలు కలిగించే జిన్నులు మరియు మానవుల బారి నుండి నన్ను రక్షించమని అల్లాహ్‌ను ప్రార్థించుచున్నాను.

(సూరయే నాస్: 1-6)

## ధార్మిక అంశం 42:ప్రతి ఒక్కరూ అల్లాహ్‌ను మాత్రమే నమ్ముకోవాలి.

﴿ إِنْ يَنْصُرْكُمُ اللّٰهُ فَلَا غَالِبَ لَكُمْ وَ إِنْ يَخْذُلْكُمْ فَمَنْ ذَا الَّذِي يَنْصُرُكُمْ مِنْ بَعْدِهِ وَ عَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُونَ ○ ﴾(٣:١٦٠)

అనువాదం: అల్లాహ్ ముస్లింల నుద్దేశించి ఇలా పలికెను: "అల్లాహ్ సహాయం మీకు తోడుగా ఉంటే మిమ్ముల నెవరూ ఓడించలేరు. కానీ అల్లాహ్ తన సహాయం లేకుండా చేస్తే ఇక మీకు అల్లాహ్ తప్ప వేరే యెవరు సహాయం చేయగలరు?"

(సూరయే ఆలి ఇమ్రాన్: 160)

1) అల్‌బానిగారి సహీహ్‌సుననెతిర్మిజీ 2685వ హదీసు

عَنْ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ لَوْ أَنَّكُمْ تَوَكَّلْتُمْ عَلَى اللّٰهِ حَقَّ تَوَكُّلِهِ لَرَزَقَكُمْ كَمَا يَرْزُقُ الطَّيْرَ تَغْدُو خِمَاصًا وَتَرُوحُ بِطَانًا رَوَاهُ ابْنُ مَاجَةَ (١) (صَحِيح)

అనువాదం: ఉమర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా బోధించారు: మీరు అల్లాహ్‌ను సరియైన విధంగా నమ్ముకుంటే పక్షులకు జీవనాధారం ప్రసాదించినట్లే మీకు కూడా ప్రసాదించును. ఈ పక్షులను చూడండి! అవి ఉదయాన తమ గూళ్ల నుండి ఖాళీ కడుపుతో బయటకు వెళ్లి సాయంత్రం తమ గూళ్లకు నిండు కడుపుతో తిరిగి వస్తాయి. (ఇబ్నెమాజా గ్రంథం)[1]

## ధార్మిక అంశం 43: ఏ సత్కార్యాన్నైనా సరే, అల్లాహ్‌ను సంతుష్ట పర్చటం కోసమే చేయాలి.

﴿ فَآتِ ذَا الْقُرْبٰى حَقَّهُ وَ الْمِسْكِيْنَ وَابْنَ السَّبِيْلِ ذٰلِكَ خَيْرٌ لِّلَّذِيْنَ يُرِيْدُوْنَ وَجْهَ اللّٰهِ وَ أُولٰئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴾ (٣٨:٣٠)

అనువాదం: “బంధువులకు, అక్కరగల వారికి, బాటసారులకు ఇవ్వవలసినది ఇచ్చి బాధ్యత నెరవేర్చుము. ఈ సత్కార్యం అల్లాహ్‌ను సంతుష్టపర్చటం కోసం ఎవరు చేస్తారో వారికి శుభభాగ్యాలు చేకూరును. యదార్థానికి వారే అసలు కృతార్థులు.” (సూరయే రూం:38)

كَتَبَ مُعَاوِيَةُ رَضِيَ اللّٰهُ عَنْهُ إِلَى عَائِشَةَ أُمِّ الْمُؤْمِنِينَ رَضِيَ اللّٰهُ عَنْهَا أَنِ اكْتُبِي إِلَيَّ كِتَابًا تُوصِينِي فِيهِ وَلَا تُكْثِرِي عَلَيَّ فَكَتَبَتْ عَائِشَةُ رَضِيَ اللّٰهُ عَنْهَا إِلَى مُعَاوِيَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ سَلَامٌ عَلَيْكَ أَمَّا بَعْدُ فَإِنِّي سَمِعْتُ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ مَنِ الْتَمَسَ رِضَا اللّٰهِ بِسَخَطِ النَّاسِ كَفَاهُ اللّٰهُ مُؤْنَةَ النَّاسِ وَمَنِ الْتَمَسَ رِضَا النَّاسِ بِسَخَطِ اللّٰهِ وَكَلَهُ اللّٰهُ إِلَى النَّاسِ وَالسَّلَامُ عَلَيْكَ رَوَاهُ التِّرْمِذِيُّ (٢) (صَحِيح)

అనువాదం: ముఆవియా (రజియల్లాహు అన్హు) దైవప్రవక్తగారి సతీమణియైన ఆయిషా (రజియల్లాహు అన్హా)కు ఈ విధంగా ఉత్తరం వ్రాశారు: ఓ అమ్మా! నా కొరకు అతి క్లుప్తంగా ఒక హితోపదేశం వ్రాసి పంపగోరుచున్నాను. అపుడు ఆయిషా ఇలా వ్రాసి పంపించారు. నీకు సలాములు! నీ కొరకు దైవ ప్రవక్తగారు బోధించిన ఈ హితోపదేశం వ్రాయుచున్నాను: ఎవరైనాసరే ప్రజల అయిష్టతను లెక్క చేయక అల్లాహ్‌ను సంతుష్ట

1) అల్‌బానిగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా

పరిస్తే, అల్లాహ్ స్వయంగా అతని అక్కరలు తీర్చి అతనికి ప్రజల అవసరం లేకుండా అనుగ్రహం ప్రసాదించును. కానీ, ఎవరైనా సరే అల్లాహ్ అయిష్టతను లెక్క చేయక ప్రజలను సంతుష్ట పరచదలచుకుంటే అల్లాహ్ అతన్ని ప్రజలకే అప్పగిం మను. మరియు నీకు సలాములు! (తిర్మిజీ గ్రంథం)[1]

## ధార్మిక అంశం 44: అత్యధికంగా, అందరి కంటే ఎక్కువగా అల్లాహ్‌నే ప్రేమించాలి.

﴿ وَمِنَ النَّاسِ مَنْ يَتَّخِذُ مِنْ دُوْنِ اللهِ أَنْدَادًا يُحِبُّوْنَهُمْ كَحُبِّ اللهِ وَ الَّذِيْنَ آمَنُوْٓا أَشَدُّ حُبًّا لِلّٰهِ ﴾ (١٦٥:٢)

అనువాదం: "అనేక మంది ప్రజలు అల్లాహ్‌ను విడిచి తప్పుడు దేవుళ్లను ఏర్పరచుకుని, అల్లాహ్‌ను ఎలా ప్రేమించాలో ఆ విధంగా ఆ తప్పుడు దేవుళ్లను ప్రేమిస్తుంటారు. కానీ సత్య విశ్వాసులైన ముస్లింలు అమితంగా, అత్యధికంగా అల్లాహ్ పట్ల ప్రేమ కలిగి ఉంటారు."

(సూరయే బఖరా: 165)

عَنْ أَنَسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ ثَلَاثٌ مَنْ كُنَّ فِيهِ وَجَدَ بِهِنَّ حَلَاوَةَ الْإِيمَانِ مَنْ كَانَ اللّٰهُ وَرَسُولُهُ أَحَبَّ إِلَيْهِ مِمَّا سِوَاهُمَا وَأَنْ يُحِبَّ الْمَرْءَ لَا يُحِبُّهُ إِلَّا لِلّٰهِ وَأَنْ يَكْرَهَ أَنْ يَعُودَ فِي الْكُفْرِ بَعْدَ أَنْ أَنْقَذَهُ اللّٰهُ مِنْهُ كَمَا يَكْرَهُ أَنْ يُقْذَفَ فِي النَّارِ رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: అనస్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా బోధించారు: ఏ వ్యక్తి యందైనా సరే ఈ మూడు సద్గుణాలుంటే అతడు వాటివల్ల సత్య విశ్వాస తీయదనం పొందగలడు. 1. ఇతరములన్నిటికంటే ఎక్కువగా అల్లాహ్‌ను మరియు అతని ప్రవక్తను ప్రేమించటం; 2. ఎవరి పట్లనైనా ప్రేమాభిమానాలు కలిగి ఉండాలంటే ఒక్క అల్లాహ్‌ను సంతుష్టపర్చడం కోసమే ప్రేమాభిమానాలు కలిగి ఉండటం; 3. ఎవరైనా వ్యక్తి అగ్ని నుండి బయట పడిన తర్వాత మరల అగ్నిలో వెళ్లడాన్ని ఏ విధంగా అసహ్యించుకుంటాడో, అలాగే ఎవరినైనా సరే అల్లాహ్ ధర్మ తిరస్కారం నుండి విముక్తి కలిగించి, విశ్వాసం కలిగి ముస్లిం అయ్యే విధంగా అనుగ్రహం ప్రసాదించిన తర్వాత మరల ధర్మ తిరస్కారంలో మరలి వెళ్లడాన్ని అసహ్యించుకోవటం.... (ముస్లిం గ్రంథం)

1) అల్‌బానిగారి సహీహ్ సుననె తిర్మిజీ 1967వ హదీసు. 2) కితాబుల్ ఈమాన్

ధార్మిక అంశం 45: ఇతర భయాల కంటే ఎక్కువగా అల్లాహ్ గురించి అత్యధికంగా భయభక్తులు కలిగి ఉండాలి.

أَتَخْشَوْنَهُمْ فَاللَّهُ أَحَقُّ أَنْ تَخْشَوْهُ إِنْ كُنْتُمْ مُؤْمِنِينَ (۹:۱۳)

అనువాదం: "అల్లాహ్ ముస్లింలను ఈ విధంగా ప్రశ్నించెను: ఏమిటీ! మీరు మానవ మాత్రులైన శత్రువులకు భయపడుతున్నారా? మీరు వాస్తవంగా విశ్వాసులైతే అల్లాహ్‌కు మాత్రమే భయ పడుతూ భక్తి కలిగి ఉండాలి."

(సూరయే తౌబా:13)

ధార్మిక అంశం 46: ధార్మిక- ప్రాపంచిక; సర్వ విషయాల్లో అల్లాహ్‌కు విధేయులై, అల్లాహ్ ఆజ్ఞలను మాత్రమే పాటించాలి.

وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَسُولاً أَنِ اعْبُدُوا اللهَ وَ اجْتَنِبُوا الطَّاغُوتَ فَمِنْهُمْ مَنْ هَدَى اللهُ وَ مِنْهُمْ مَنْ حَقَّتْ عَلَيْهِ الضَّلَالَةُ (۱٦:۳٦)

అనువాదం: సత్య దేవుడైన అల్లాహ్ ఈ విధంగా పేర్కొనెను: "మేము ప్రతి జాతి వారి కొరకు ఒక్కొక్క ప్రవక్తను నియమించి తెలిపిన సందేశమేమనగా మీరు అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించండి మరియు తాగూత్ షైతానుల (తిరస్కారుల) విధేయతను నిరాకరించి, వారికి దూరంగా ఉండాలి. ఆ తర్వాత అల్లాహ్ వారిలోని అనేక మందికి సన్మార్గం చూపగా, మరి అనేక మంది మార్గ భ్రష్టతకు గురయ్యారు.

(సూరయే నహ్లా-36)

عَنْ عَدِيِّ بْنِ حَاتِمٍ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ أَتَيْتُ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ وَفِي عُنُقِي صَلِيبٌ مِنْ ذَهَبٍ فَقَالَ يَا عَدِيُّ اطْرَحْ عَنْكَ هَذَا الْوَثَنَ وَسَمِعْتُهُ يَقْرَأُ فِي سُورَةِ بَرَاءَةٌ ( اتَّخَذُوا أَحْبَارَهُمْ وَرُهْبَانَهُمْ أَرْبَابًا مِنْ دُونِ اللَّهِ ) قَالَ أَمَا إِنَّهُمْ لَمْ يَكُونُوا يَعْبُدُونَهُمْ وَلَكِنَّهُمْ كَانُوا إِذَا أَحَلُّوا لَهُمْ شَيْئًا اسْتَحَلُّوهُ وَإِذَا حَرَّمُوا عَلَيْهِمْ شَيْئًا حَرَّمُوهُ
رَوَاهُ التِّرْمِذِيُّ (۱) (صَحِيح)

అనువాదం: అదీ బిన్ హాతిం (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: నేనొకసారి సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) వద్ద హాజరయ్యాను. అపుడు నా మెడలో బంగారు సిలువ వేలాడుతుండగా చూసి, ఈ విగ్రహరూపాన్ని తీసి పారవేయమని ఆజ్ఞాపించారు.

ఆ తర్వాత ఆయనొకసారి దివ్య ఖుర్ఆన్‌లోని ఈ వాక్యాన్ని పఠించుచుండగా విన్నాను: యూదులు, క్రైస్తవులు సత్యదేవుడైన అల్లాహ్‌ను విడిచి తమ మత గురువులను, మతాచార్యులను దేవుళ్లుగా ఎంచుకున్నారు. ఈ వాక్యం విని యదార్థమేమిటని నేను ప్రశ్నించగా దైవప్రవక్త ఈ విధంగా వివరించారు: యూదులు, క్రైస్తవులు తమ మత గురువులను, మతాచార్యులను బహిర్గతంగా పూజించరేమోగానీ, ఆ గురువులు ధర్మ శాస్త్రాలను వ్యతిరేకిస్తూ తమ ఇష్టానుసారం ఏదైనా ధర్మ సమ్మత వస్తువును నిషేధ పర్చినా, ఏదైనా ధర్మ నిషేధిత వస్తువును సమ్మత పర్చినా, వాళ్లు తమ గురువుల మాటలను అంధంగా అంగీకరించుచున్నారు కదా! ఇదే వారిని దేవుళ్లుగా ఎంచుకోవటానికి సమానమవుతుంది. (తిర్మిజీ హసన్)[1]

అల్లాహ్ యొక్క అద్వితీయ దైవత్వానికి విరుద్ధమైన విషయాలు

1. అల్లాహ్ ఎదుట తప్ప వేరే యెవరి ఎదుటనైనా సరే, ఎవరైనా సజీవ నిర్జీవ ప్రవక్త, వలీ, పీరు, గురువు, సమాధి, ఈ విధంగా ఎవరి ఎదుటనైనా సరే తలవంచుకుని, చేతులు కట్టుకుని, చలనం లేకుండా గౌరవ ప్రదంగా నిలబడటం బహుదైవారాధన మరియు మహాపాపకార్యం అవుతుంది.
(చూడండి అంశం:35)

2. అల్లాహ్ యెదుట తప్ప వేరే యెవరి యెదుటనైనా సరే, యెవరైనా సజీవ, నిర్జీవ ప్రవక్త, వలీ, పీరు, గురువు, సమాధి - ఈ విధంగా ఎవరి యెదుటనైనాసరే వంగటం, సాష్టాంగం చేయటం బహుదైవారాధన మరియు మహాపాపకార్యం అవుతుంది.
(చూడండి అంశం:36)

3. సమాధుల వద్ద పుణ్యసంకల్పంతో మకాము వేయటం ముజావిర్ల పేరు పెట్టుకుని సమాధుల వద్ద కూర్చోవటం, సమాధులకు ప్రదక్షిణం చేయటం మొదలగునవన్నీ బహుదైవారాధన పనులు మరియు మహాపాప కార్యాలవుతాయి.
(చూడండి అంశం:37)

4. అల్లాహ్‌ను విడిచి వేరే యెవరినైనా ప్రార్థించటం, యెవరైనా ప్రవక్తను, వలీని, గురువును, పీరును. ఈ విధంగా యెవరినైనా ప్రార్థించటం బహుదైవారాధన మరియు మహాపాపకార్యం అవుతుంది. (చూడండి అంశం:38)

---

1) అల్‌బానిగారి సహీహ్ సుననె తిర్మిజీ 2471 వ హదీసు

అలాగే అల్లాహ్‌ను ప్రార్థించు సమయాన ఎవరినైనా, ఏ ప్రవక్తనైనా ఏ పీరునైనా మధ్యవర్తిగా ఎంచుకోవటం కూడా బహుదైవారాధన మరియు మహాపాపకార్యం అవుతుంది.

(చూడండి అంశం:39)

5. ఎటువంటి కష్ట పరిస్థితుల్లోనైనాసరే అల్లాహ్‌ను విడిచి వేరే యెవరినైనా పిలవటం, వేడుకోవటం; యెవరైనా ప్రవక్తను, వలీని, పీరును, సమాధిని, ఈ విధంగా యెవరినైనాసరే పిలవటం, వేడుకోవటం బహుదైవారాధన మరియు మహాపాపకార్యం అవుతుంది.

(చూడండి అంశం:41)

6. అల్లాహ్ పేరు మీద కాక వేరే యెవరి పేరనైనాసరే: యెవరైనా సజీవ, నిర్జీవ ప్రవక్త, వలీ, పీరు, గురువు, సమాధి; ఈ విధంగా యెవరి పేరనైనా సరే పశుబలిచేయడం మ్రొక్కుబడిచేయటం, నోములు నోచుకోవటం మొదలగునవన్నీ బహుదైవారాధక పనులు మరియు మహాపాపకార్యాలు అవుతాయి.

(చూడండి అంశం:38, 39)

7. ఇహపరలోకాల్లో అల్లాహ్ తప్ప వేరే యెవరైనా సరే, ప్రవక్త, వలీ, గురువు, పీరు, సమాధి, ఈ విధంగా ఎవరైనా సరే నష్టం కలిగించగలరని, అల్లాహ్ తప్ప ఇతరులకు భయ పడటం బహుదైవారాధన మరియు మహాపాపకార్యం అవుతుంది.

(చూడండి అంశం:45)

8. ఇహ పరలోకాల్లో కృతార్థత కొరకు అల్లాహ్‌ను విడిచి వేరే యెవరినైనా సరే, యెవరైనా ప్రవక్త, వలీ, గురువు, సమాధి; ఈ విధంగా యెవరినైనా సరే సంతుష్ట పర్చే సంకల్పం కలిగి ఉండటం బహుదైవారాధన మరియు మహాపాపకార్యం అవుతుంది.

(చూడండి అంశం:43)

9. యెవరైనా ప్రవక్త, వలీ, పీరు, గురువు, ఈ విధంగా యెవరి పట్లనైనా సరే అల్లాహ్‌ను మించిన ప్రేమ కలిగి ఉండటం బహుదైవారాధన మరియు మహాపాపకార్యం అవుతుంది.

(చూడండి అంశం:44)

10. అల్లాహ్‌ను విడిచి వేరే యెవరినైనా సరే యెవరైనా ప్రవక్త వలీ, పీరు, గురువు, ఈ విధంగా యెవరినైనా నమ్ముకోవటం బహుదైవారాధన మరియు మహాపాపకార్యం అవుతుంది.

(చూడండి అంశం:42)

11. అల్లాహ్ నియమించిన ధర్మ సమ్మత, ధర్మ నిషేధిత నియమాలను త్రోసిపుచ్చి వేరే యెవరైనా పీరు, గురువు, మతాచార్యుడు, రాజకీయ నాయకుడు; మొదలగు వారు నియమించిన ధర్మసమ్మత, ధర్మ నిషేధితాలను నమ్మటం కూడా బహుదైవారాధన మరియు మహాపాపకార్యం అవుతుంది.

(చూడండి అంశం:46)

# اَلتَّوْحِيْدُ فِــي الصِّفَــاتِ

# 9. అల్లాహ్ తన సద్గుణ విశేషణాల యందు అద్వితీయుడని విశ్వసించటం

**ధార్మిక అంశం 47::.** సర్వలోకాల సర్వ వస్తువులకు అల్లాహ్ ఒక్కడే అసలు యజమాని మరియు చక్రవర్తి

هُوَ اللّٰهُ الَّذِىْ لَآ اِلٰـهَ اِلَّا هُـوَ اَلْمَلِكُ الْقُدُّوْسُ السَّلَامُ الْمُؤْمِنُ الْمُهَيْمِنُ الْعَزِيْزُ الْجَبَّارُ الْمُتَكَبِّرُ سُبْحَانَ اللّٰهِ عَمَّا يُشْرِكُوْنَ ٥ (٥٩:٢٣)

అనువాదం: "అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడు, అల్లాహ్ తప్ప వేరే పూజ్యులెవరూ లేరు. అల్లాహ్ సర్వలోక మహోన్నత చక్రవర్తి, అతి పవిత్రుడు, శాంతి దాత, రక్షకుడు, ఎదురు లేనివాడు, అణచువాడు, గర్వానికి అర్హుడు: ప్రజలు కల్పించు సాటికి అల్లాహ్ అతీతుడు."

(సూరయే హష్ర్:23)

عَنْ عَبْدُ اللّٰهِ بْنُ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَطْوِي اللّٰهُ عَزَّ وَجَلَّ السَّمَاوَاتِ يَوْمَ الْقِيَامَةِ ثُمَّ يَأْخُذُهُنَّ بِيَدِهِ الْيُمْنَى ثُمَّ يَقُولُ أَنَا الْمَلِكُ أَيْنَ الْجَبَّارُونَ أَيْنَ الْمُتَكَبِّرُونَ ثُمَّ يَطْوِي الْأَرَضِينَ بِشِمَالِهِ رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా పలికారు. అల్లాహ్ ప్రళయదినాన ఆకాశాలన్నిటినీ మడిచి తన కుడిచేత్తో పట్టుకొని ఇలా ప్రకటించును:- "నేనే అసలు చక్రవర్తిని, భూలోకంలో నున్నపుడు అహంకరిస్తూ, గర్విస్తూ గడిపిన వ్యక్తులు ఈ రోజు ఎక్కడున్నారు?" ఇలా పలికి, అల్లాహ్ భూములనన్నిటినీ తన ఎడమ చేత్తో పట్టుకొనును. (ముస్లిం గ్రంథం)[1]

**ధార్మిక అంశం 48:** సర్వలోకాల పాలనాధికార ఆధీనాలు అల్లాహ్ చేతిలో మాత్రమే ఉన్నాయి.

---

1) మిష్కాత్, కితాబుల్ ఫితన్

﴿ أَنِ الْحُكْمُ إِلاَّ لِلَّهِ أَمَرَ أَلاَّ تَعْبُدُوْا إِلاَّ إِيَّاهُ ذَالِكَ الدِّيْنُ الْقَيِّمُ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاس
لاَ يَعْلَمُوْنَ ٥ ﴾ (١٢:٤٠)

అనువాదం: "సర్వలోకాల పాలనాధికార అధీనాలు అల్లాహ్ చేతిలోనే ఉన్నాయి. ఆయన ఆజ్ఞ యేమనగా, అల్లాహ్‌ను విడిచి వేరే యెవరినీ ఆరాధించవద్దు. ఇదే సత్యధర్మ సన్మార్గం. కానీ అనేక మంది అర్థం చేసుకోవటం లేదు.

(సూరయే యూసుఫ్: 40)

عَنِ ابْنِ عباسٍ رَضِيَ اللَّهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ يَا جِبْرِيلُ مَا يَمْنَعُكَ أَنْ تَزُورَنَا أَكْثَرَ مِمَّا تَزُورُنَا فَنَزَلَتْ ( وَمَا نَتَنَزَّلُ إِلَّا بِأَمْرِ رَبِّكَ لَهُ مَا بَيْنَ أَيْدِينَا وَمَا خَلْفَنَا وَمَا بَيْنَ ذَلِكَ وَمَا كَانَ رَبُّكَ نَسِيًّا ) قَالَ كَانَ هَذَا الْجَوَابَ لِمُحَمَّدٍ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (రజియల్లాహు అన్హు) ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) దైవదూత హజ్రత్ జిబ్రయీల్ (అలైహిస్సలాం) నుద్దేశ్యించి ఇలా అడిగారు: "మీరు (ప్రస్తుతం) నా దగ్గరకు వస్తున్న దాని కన్నా ఎక్కువసార్లు ఎందుకు రారు?" దీనిపై ఈ ఆయత్ అవతరించింది: "ఓ ప్రవక్తా! మేము మీ ప్రభువు అనుజ్ఞ లేనిదే రాలేము. మన ముందర, మన వెనుక ఏదయితే ఉందో, వాటి మధ్య మరేదైతే ఉందో దానికి యజమాని ఆయనే. మరియు మీ ప్రభువు మరపుకు గురయ్యేవాడు కాడు సుమా!". ఈ ఆయత్ దైవ ప్రవక్త (స.అ.వ.స) ప్రశ్నకు సమాధానంగా వచ్చింది. (బుఖారీ)[1]

## ధార్మిక అంశం 49: సర్వలోకాల సర్వకార్య నిర్వాహకుడు అల్లాహ్ ఒక్కడే

﴿ أَللّٰهُ الَّذِىْ رَفَعَ السَّمٰوَاتِ بِغَيْرِ عَمَدٍ تَرَوْنَهَا ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ وَ سَخَّرَ الشَّمْسَ وَ الْقَمَرَ كُلٌّ يَّجْرِىْ لِاَجَلٍ مُّسَمًّى يُدَبِّرُ الْأَمْرَ يُفَصِّلُ الْآيَاتِ لَعَلَّكُمْ بِلِقَآءِ رَبِّكُمْ تُوْقِنُوْنَ ٥ ﴾ (٢:١٣)

అనువాదం: "సత్యదేవుడైన అల్లాహ్ సర్వాకాశాలను మీకు కానవచ్చే ఏ విధమైన స్తంభాలు లేకుండానే నిర్మించి నిలబెట్టెను. ఆ తర్వాత

1) కితాబుత్తౌహీద్

ఆయన మహోన్నతాసనంపై ఆసీనుడయ్యెను. అంతేకాక ఆయన సూర్యచంద్రులను మీ సేవ కొరకు నియమించెను. ప్రతి వస్తువూ అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం నిర్ణీత వ్యవధి మరియు పరిధి వరకు పయనించుచున్నది. అల్లాహ్ ఒక్కడే సర్వలోక సర్వకార్యాలను నిర్వహించును. ఆయన తన నిదర్శనాలను స్పష్టంగా వివరించుచున్నాడు. ఈ విధంగానైనా మీరు మీ ప్రభువైన అల్లాహ్ యెదుట విచారణ కొరకు హాజరు కావటం తప్పనిసరియని విశ్వసించగలరు." (సూరయే రఅద్ : 2)

عَنْ أَبُو هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ سَمِعْتُ رَسُوْلَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُوْلُ قَالَ اللّٰهُ عَزَّ وَجَلَّ يَسُبُّ ابْنُ آدَمَ الدَّهْرَ وَأَنَا الدَّهْرُ بِيَدِيَ اللَّيْلُ وَالنَّهَارُ رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: అబూహురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స.) ఇలా పలికారు. సత్యదేవుడైన అల్లాహ్ ఈ విధంగా స్పష్ట పర్చెను. మానవుడు కాలాన్ని తిడుతున్నాడు. యదార్థానికి నేనే కాలాన్ని. అనగా నేనే కాలాన్ని క్రమంగా నడిపించుచున్నాను. రేయింబవళ్ల రాకపోకలు నా చేతిలోనే ఉన్నాయి. (ముస్లిం గ్రంథం)[1].

## ధార్మిక అంశం 50: భూమ్యాకాశాల సర్వఖజానాలకు, సంభారాలకు అధికారి అల్లాహ్ ఒక్కడే

﴿ قُلْ لاَّ أَقُوْلُ لَكُمْ عِنْدِيْ خَزَآئِنُ اللّٰهِ وَ لاَ أَعْلَمُ الْغَيْبَ وَ لاَ أَقُوْلُ لَكُمْ إِنِّيْ مَلَكٌ إِنْ أَتَّبِعُ إِلاَّ مَا يُوْحٰى إِلَيَّ قُلْ هَلْ يَسْتَوِى الْأَعْمٰى وَ الْبَصِيْرُ أَفَلاَ تَتَفَكَّرُوْنَ ۝ ﴾

అనువాదం: "ఓ ప్రవక్తా! ప్రజలకిలా తెలుపుము: ఓ ప్రజలారా! నా వద్ద అల్లాహ్ యొక్క ఖజానాలూ లేవు, నాకు అగోచర జ్ఞానమూ లేదు. నేను దేవదూతను కాను. అల్లాహ్ నాకిచ్చిన సందేశం ప్రకారమే నేనాచరించు చున్నాను. అంధులు మరియు దృష్టి గలవారు, సరిసమానులు కాగలరా? ఇంత వినిపించినా మీరు యదార్థాన్ని గ్రహించరా?" (సూరయే అన్అమ్: 50)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ يَدُ اللّٰهِ مَلْأَى لَا يَغِيضُهَا نَفَقَةٌ سَحَّاءُ اللَّيْلَ وَالنَّهَارَ وَقَالَ أَرَأَيْتُمْ مَا أَنْفَقَ مُنْذُ خَلَقَ السَّمَوَاتِ وَالْأَرْضَ فَإِنَّهُ لَمْ يَغِضْ مَا فِي يَدِهِ رَوَاهُ الْبُخَارِيُّ (٢)

1) కితాబుల్ అల్ఫాజ్

అనువాదం: అబూహురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స.) ఈ విధంగా బోధించారు: అల్లాహ్ చేతులు ఎల్లప్పుడు నిండి ఉంటాయి. ఆయన రేయింబవళ్లు ఎడతెగక తన దాసులకు భాగ్యాలు ప్రసాదించినా సరే ఆయన చేతులు ఖాళీ కాజాలవు. ఆయన భూమ్యాకాశాలను సృష్టించినప్పటి నుండి తన దాసులకు భాగ్యాలు ప్రసాదిస్తున్నప్పటికీ, ఆయన ఖజానాల్లో రవ్వంతైనా కొరత రాలేదు. (బుఖారీ గ్రంథం)[1]

ధార్మిక అంశం 51: ప్రళయదినాన యెవరైనా సరే, యెవరి కొరకైనా సరే సిఫారసు చేయాలంటే అల్లాహ్ అనుమతి తప్పనిసరి. అంతేకాక ఆ సిఫారసును ఆమోదించటం లేక త్రోసిపుచ్చటం అల్లాహ్ అధికారంలో ఉంటుంది.

أَمِ اتَّخَذُوا مِنْ دُوْنِ اللهِ شُفَعَآءَ قُلْ أَوَلَوْ كَانُوْا لاَ يَمْلِكُوْنَ شَيْئًا وَّ لاَ يَعْقِلُوْنَ ○
لِلّٰهِ الشَّفَاعَةُ جَمِيْعًا لَهُ مُلْكُ السَّمٰوَاتِ وَ الْاَرْضِ ثُمَّ إِلَيْهِ تُرْجَعُوْنَ ○

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా ప్రశ్నించెను: "ఏమిటీ? విగ్రహారాధకులు, బహుదైవారాధకులు అల్లాహ్‌ను విడిచి తమ సిఫారసు కొరకు చిల్లర దేవుళ్లను నియమించుకున్నారా? ఓ ప్రవక్తా! వారినిలా ప్రశ్నించుము: ఈ విగ్రహరూపులు, సమాధి వాసులు నిర్జీవంగా ఎటువంటి అధికారమూ లేకుండా ఏమీ అర్థం చేసుకోకుండా ఉన్నా సరే మీరు వారిని పూజిస్తారా? ఓ ప్రవక్తా! ఇలా ప్రకటించుము: సిఫారసు యొక్క సర్వ హక్కులు అల్లాహ్ చేతిలోనే ఉన్నాయి. అనగా ఎవరైనా సరే ఎవరి కొరకైనా సరే, సిఫారసు చేయటానికి అనుమతి నివ్వటం, ఆ సిఫారసును ఆమోదించటం, త్రోసి పుచ్చటం, ఇవన్నీ అల్లాహ్ చేతిలోనే ఉంటాయి. భూమ్యాకాశాల పరిపాలనాధికారం ఆయన చేతిలోనే ఉంది. ఇక మీరందరూ మరణించిన తర్వాత ఆయన వద్దకే మరలిపోక తప్పదు."

(సూరయే జుమర్: 43-44)

1) కితాబుత్తౌహీద్

عَنْ أَنَسٍ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَجْمَعُ اللَّهُ
نَّاسَ يَوْمَ الْقِيَامَةِ فَيَقُولُونَ لَوِ اسْتَشْفَعْنَا عَلَى رَبِّنَا حَتَّى يُرِيحَنَا مِنْ مَكَانِنَا فَيَأْتُونَ آدَمَ
يَقُولُونَ أَنْتَ الَّذِي خَلَقَكَ اللَّهُ بِيَدِهِ وَنَفَخَ فِيكَ مِنْ رُوحِهِ وَأَمَرَ الْمَلَائِكَةَ فَسَجَدُوا
كَ فَاشْفَعْ لَنَا عِنْدَ رَبِّنَا فَيَقُولُ لَسْتُ هُنَاكُمْ وَيَذْكُرُ خَطِيئَتَهُ وَيَقُولُ ائْتُوا نُوحًا أَوَّلَ
سُولٍ بَعَثَهُ اللَّهُ فَيَأْتُونَهُ فَيَقُولُ لَسْتُ هُنَاكُمْ وَيَذْكُرُ خَطِيئَتَهُ ائْتُوا إِبْرَاهِيمَ الَّذِي اتَّخَذَهُ
للَّهُ خَلِيلًا فَيَأْتُونَهُ فَيَقُولُ لَسْتُ هُنَاكُمْ وَيَذْكُرُ خَطِيئَتَهُ ائْتُوا مُوسَى الَّذِي كَلَّمَهُ اللَّهُ
يَأْتُونَهُ فَيَقُولُ لَسْتُ هُنَاكُمْ فَيَذْكُرُ خَطِيئَتَهُ ائْتُوا عِيسَى فَيَأْتُونَهُ فَيَقُولُ لَسْتُ هُنَاكُمْ
ائْتُوا مُحَمَّدًا صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَدْ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ وَمَا تَأَخَّرَ فَيَأْتُونِي
فَأَسْتَأْذِنُ عَلَى رَبِّي فَإِذَا رَأَيْتُهُ وَقَعْتُ سَاجِدًا فَيَدَعُنِي مَا شَاءَ اللَّهُ ثُمَّ يُقَالُ لِي ارْفَعْ
رَأْسَكَ سَلْ تُعْطَهْ وَقُلْ يُسْمَعْ وَاشْفَعْ تُشَفَّعْ فَأَرْفَعُ رَأْسِي فَأَحْمَدُ رَبِّي بِتَحْمِيدٍ يُعَلِّمُنِي
ثُمَّ أَشْفَعُ فَيَحُدُّ لِي حَدًّا ثُمَّ أُخْرِجُهُمْ مِنَ النَّارِ وَأُدْخِلُهُمُ الْجَنَّةَ ثُمَّ أَعُودُ فَأَقَعُ سَاجِدًا
مِثْلَهُ فِي الثَّالِثَةِ أَوِ الرَّابِعَةِ حَتَّى مَا بَقِيَ فِي النَّارِ إِلَّا مَنْ حَبَسَهُ الْقُرْآنُ رَوَاهُ الْبُخَارِيُّ (1)

అనువాదం: అనస్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స.) ఈ విధంగా ప్రబోధించారు: అల్లాహ్ ప్రళయదినాన విచారణ కొర్కై సర్వమానవాళిని ఒక చోట చేర్చును. ప్రజలు ఆ కఠిన స్థితిని భరించలేక, విముక్తి కోసం అల్లాహ్ సమక్షాన సిఫారసు చేయడానికై ఎవరినైనా తీసుకు వద్దామని సమాలోచన చేసుకుని ఆదం వద్దకు వెళ్ళి ఇలా చెప్పుకుంటారు: ఓ ఆదం! అల్లాహ్ స్వయంగా తన చేత్తో మిమ్ము సృష్టించెను. తన ఆత్మ నుండి మీ యందు పోసెను. మీకు సాష్టాంగం చేయాలని దైవదూతలను ఆజ్ఞాపించెను. మీది ఇంత గొప్పస్థానం కాబట్టి మీరు వచ్చి మా ప్రభువు వద్ద మా కొరకు సిఫారసు చేయండి. ఇది విని ఆదం వెనుకాడుతూ, ఈ పని నా వల్ల కాజాలదని చెబుతూ, తన వల్ల జరిగిన పొరపాటును ప్రస్తావిస్తూ, ప్రవక్త నూహ్ వద్దకు వెళ్ళండని సలహా ఇస్తారు. ఇక వాళ్ళందరూ ప్రవక్త నూహ్ వద్దకు వెళ్ళి విన్నవించుకొనగా, ఆయన కూడా వెనుకాడుతూ, ఈ పని నా వల్ల కాదని చెబుతూ తన వల్ల జరిగిన పొరపాటును ప్రస్తావిస్తూ, ప్రవక్త ఇబ్రాహీం వద్దకు వెళ్ళండని సలహా ఇస్తారు. ఇక వాళ్ళందరూ ప్రవక్త ఇబ్రాహీం వద్దకు వెళ్ళగా ఆయన కూడా వెనుకాడుతూ, ఈ పని నా వల్ల కాదని, చెబుతూ, తన వల్ల జరిగిన పొరపాటును ప్రస్తావిస్తూ, ప్రవక్త మూసాతో అల్లాహ్ సంభాషించెను కాబట్టి ఆయన వద్దకు వెళ్ళండని సలహా ఇస్తారు. ఇక వాళ్ళందరూ ప్రవక్త మూసా వద్దకు వెళ్ళగా, ఆయన కూడా వెనుకాడుతూ, ఈ పని నా వల్ల కాదని

చెబుతూ, తన వల్ల జరిగిన పొరపాటును ప్రస్తావిస్తూ, ప్రవక్త ఈసా వద్దకు వెళ్ళండని సలహా ఇస్తారు. ఇక వాళ్ళందరూ ప్రవక్త ఈసా వద్దకు వెళ్ళగా, ఆయన కూడా వెనుకాడుతూ, ఈ పని తన వల్ల కాదని చెబుతూ, ప్రవక్త ముహమ్మద్ వద్దకు వెళ్ళండని, అల్లాహ్ ఆయనను పాపాలు లేకుండా ఉంచెనని సలహా ఇస్తారు. ఇక వాళ్ళందరూ నా వద్దకు రాగా నేను వాళ్ళను వెంట తీసుకుని అల్లాహ్ సమక్షానికి వెళ్ళి, సిఫారసుకై అనుమతి కోరుతూ ప్రార్థిస్తాను. ఆ తర్వాత నేను అల్లాహ్‌ను చూడగానే సాష్టాంగం చేస్తాను. ఇక అల్లాహ్ తన ఇష్టం వచ్చినంత కాలం నన్ను అదే స్థితిలో ఉండనిచ్చి, ఆ తర్వాత ఇలా అనును: ఓ ముహమ్మద్ ప్రవక్తా! తల పైకెత్తుము! ఏమి కావాలో కోరుకొనుము, నీ ప్రతి కోరికా తీర్చబడును! పలుకుము! నీ ప్రతి పలుకూ ఆలకించబడును! సిఫారసు చేయుము! నీ సిఫారసు ఆమోదింపబడును! అప్పుడు నేను తల పైకెత్తి అల్లాహ్ నాకు నేర్పిన విధంగానే ఆయనను స్తుతిస్తాను. అటు పిమ్మట సిఫారసు చేయటానికి నాకు పరిమిత అనుమతి ఇవ్వబడును. ఇక నా సిఫారసు ప్రకారం అనేక మంది నరక విముక్తి పొంది స్వర్గంలో ప్రవేశిస్తారు. ఆ తర్వాత నేను మరల అల్లాహ్ సమక్షానికి వెళ్ళి సాష్టాంగపడతాను. ఈసారి కూడా మొదటిసారి వలెనే, అనేక మంది నరక విముక్తి పొంది స్వర్గ ప్రవేశం పొందుతారు. ఈ విధంగా మూడు లేక నాలుగు సార్లు జరుగును. ఆ తర్వాత దివ్య ఖుర్ఆన్‌లో తెలుపబడినట్టుగానే, తమ విధిలో శాశ్వత నరక శిక్ష వ్రాయబడి ఉన్న వారు - అవిశ్వాసులు, బహు దైవారాధకులు నరక విముక్తి పొంద లేక అందులోనే శాశ్వతంగా ఉంటారు. (బుఖారీ గ్రంథం)[1]

## ధార్మిక అంశం 52: ప్రళయ దినాన సత్ఫల దుష్ఫలితాలను నిర్ణయించే అధికారం అల్లాహ్ చేతిలోనే ఉంటుంది.

﴿ ضَرَبَ اللهُ مَثَلاً لِّلَّذِيْنَ كَفَرُوا امْرَاَتَ نُوْحٍ وَّ امْرَاَتَ لُوْطٍ كَانَتَا تَحْتَ عَبْدَيْنِ
مِنْ عِبَادِنَا صَالِحَيْنِ فَخَانَتٰهُمَا فَلَمْ يُغْنِيَا عَنْهُمَا مِنَ اللهِ شَيْئًا وَّ قِيْلَ ادْخُلاَ النَّارَ مَعَ

అనువాదం: అవిశ్వాసుల గుణపాఠం కొరకు అల్లాహ్ నూహ్ భార్య మరియు లూత్ భార్య యొక్క ఉదాహరణ పేర్కొనుచున్నాడు. "ఆ స్త్రీ లిద్దరూ మా పుణ్య దాసులకు భార్యలుగా ఉండి కూడా, తమ భర్తలను వంచించారు. ఆ స్త్రీల పాప ఫలితం వల్ల, ఆ ప్రవక్తలు తమ తమ భార్యలను దైవశిక్ష నుండి రక్షించలేకపోయారు. అంతేకాక మీరిద్దరూ నరకంలో ప్రవేశించవలసిందని, ఆ ఇద్దరు స్త్రీలకు ఉత్తరువియ్యబడింది." (సూరయే తహ్రీం : 10)

అనువాదం: అబూహురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: అల్లాహ్ తన ప్రవక్త నిలా ఆదేశించెను: ఓ ప్రవక్తా! మొదట నీ సమీప బంధువులను హెచ్చరించుము!

1) కితాబుర్రిఖాఖ్

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ قَامَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ حِينَ أَنْزَلَ اللَّهُ (وَأَنْذِرْ عَشِيرَتَكَ الْأَقْرَبِينَ) قَالَ يَا مَعْشَرَ قُرَيْشٍ أَوْ كَلِمَةً نَحْوَهَا اشْتَرُوا أَنْفُسَكُمْ لَا أُغْنِي عَنْكُمْ مِنَ اللَّهِ شَيْئًا يَا بَنِي عَبْدِمَنَافٍ لَا أُغْنِي عَنْكُمْ مِنَ اللَّهِ شَيْئًا يَا عَبَّاسَ بْنَ عَبْدِالْمُطَّلِبِ لَا أُغْنِي عَنْكَ مِنَ اللَّهِ شَيْئًا وَيَا صَفِيَّةُ عَمَّةَ رَسُولِ اللَّهِ لَا أُغْنِي عَنْكِ مِنَ اللَّهِ شَيْئًا وَيَا فَاطِمَةُ بِنْتَ مُحَمَّدٍ سَلِينِي مَا شِئْتِ مِنْ مَالِي لَا أُغْنِي عَنْكِ مِنَ اللَّهِ شَيْئًا رَوَاهُ الْبُخَارِيُّ (١)

అపుడు ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) తన సమీప బంధువులను సమావేశపర్చి ఇలా ప్రసంగించారు: ఓ ఖురైష్, వంశస్థులారా! మిమ్మ మీరే రక్షించుకోండి! అల్లాహ్ సమక్షాన నేను మిమ్ములను రక్షింపజాలను. ఓ అబ్దె మునాఫ్ వంశస్థులారా! అల్లాహ్ సమక్షాన నేను మిమ్ములను రక్షింపజాలను. ఓ నా పినతండ్రి అబ్బాస్! అల్లాహ్ సమక్షాన నేను మిమ్ములను రక్షింపజాలను. ఓ నా మేనత్త సఫియ్యా! అల్లాహ్ సమక్షాన నేను నిన్ను రక్షింపజాలను. ఓ నా కుమార్తె ఫాతిమా! నా సొత్తైన ధనం నుండి ఏమైనా కావాలంటే అడిగి తీసుకో! కానీ అల్లాహ్ సమక్షాన మాత్రం నేను నిన్ను రక్షింపజాలను. (బుఖారీ)[1]

## ధార్మిక అంశం 53: పాపాలను క్షమించటం - లేక క్షమించక పోవటం మొదలగు విషయాల అధికారం అల్లాహ్ చేతిలోనే ఉంటుంది.

اِسْتَغْفِرْ لَهُمْ أَوْ لَا تَسْتَغْفِرْ لَهُمْ إِنْ تَسْتَغْفِرْ لَهُمْ سَبْعِيْنَ مَرَّةً فَلَنْ يَّغْفِرَ اللهُ لَهُمْ ذَالِكَ بِأَنَّهُمْ كَفَرُوْا بِاللهِ وَرَسُوْلِهٖ وَاللهُ لَا يَهْدِى الْقَوْمَ الْفَاسِقِيْنَ ۝ ﴾ (٩:٨٠)

అనువాదం: అల్లాహ్ తన ప్రవక్తకు ఇలా స్పష్టపర్చెను: “ఓ ప్రవక్తా! అవిశ్వాసులను, వంచకులను క్షమించమని, నీవు అల్లాహ్‌ను వేడుకున్నా, వేడుకోకపోయినా ఒకటే! వారిని క్షమించమని నీవు అల్లాహ్‌ను డెబ్బైసార్లు ప్రార్థించినా సరే అల్లాహ్ వారిని యేనాటికీ క్షమించడు. ఎందుకంటే వారు అల్లాహ్‌ను మరియు అతని ప్రవక్తను, విశ్వసించక తిరస్కరించారు. అవిధేయులైన జనులకు అల్లాహ్ దారి చూపడు.” (సూరయే తౌబా: 80)

عَنْ أُمِّ الْعَلَاءِ الْأَنْصَارِيَّةِ رَضِيَ اللَّهُ عَنْهَا قَالَتْ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ وَاللَّهِ مَا أَدْرِي وَأَنَا رَسُولُ اللَّهِ مَا يُفْعَلُ بِي رَوَاهُ الْبُخَارِيُّ (١)

---

1) కితాబుత్తఫ్సీర్

అనువాదం: ఉమ్మెఅలా (రజియల్లాహు అన్హా) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఈ విధంగా హితవు చేశారు: అల్లాహ్ పేర ప్రమాణం చేసి చెబుతున్నాను వినండి: నేను దైవప్రవక్త నైనప్పటికీ, మరణం తర్వాత నా గతి యేమవుతుందో, నాకు రవంతైనా తెలియదు. (బుఖారీ గ్రంథం)[1]

**ధార్మిక అంశం 54: తాను తలచుకున్నది తన ఇష్ట ప్రకారం పూర్తి చేసే అధికారం అల్లాహ్‌కు మాత్రమే ఉంది.**

**ధార్మిక అంశం 55: అల్లాహ్ తాను తలచుకున్నది తన ఇష్ట ప్రకారం పూర్తి చేయాలనుకుంటే దాని కొరకు ఇతరుల అనుమతి ఆమోదాల అవసరం ఉండజాలదు.**

**إِنَّمَا أَمْرُهُ إِذَا أَرَادَ شَيْئًا أَنْ يَقُولَ لَهُ كُنْ فَيَكُونُ ۝ ﴾ (٨٢:٣٦)**

అనువాదం: "అతి నిశ్చయంగా అల్లాహ్ పద్ధతి యేమిటంటే, ఆయన ఏదైనా చేయదలిస్తే దానిని అగుము అని చెప్పిన తోడనే అది అగును." (సూరయే యాసీన్ : 82)

**عَنْ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا جَاءَ رَجُلٌ إِلَى النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَرَاجَعَهُ فِيْ بَعْضِ الْكَلَامِ فَقَالَ مَا شَاءَ اللّٰهُ وَشِئْتَ ! فَقَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ اجَعَلْتَنِيْ مَعَ اللّٰهِ عَدْلًا (وَفِيْ لَفْظٍ نِدًّا) لَا بَلْ مَا شَاءَ اللّٰهُ وَحْدَهُ رَوَاهُ الْبُخَارِيُّ فِيْ الْأَدَبِ الْمُفْرَدِ (٢)**

అనువాదం: ఇబ్నె అబ్బాస్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ఒక నాడొక వ్యక్తి దైవప్రవక్త గారి వద్దకు వచ్చి మాట్లాడుతూ, మాటల మధ్యలో ఇలా అన్నాడు. అల్లాహ్ తలచుకున్న ప్రకారం మరియు మీరు తలచుకున్న ప్రకారం జరుగును. ఈ మాటలు విని ప్రవక్తగారు కోపంతో ఇలా హితవు చేశారు: ఏమిటీ! నన్ను అల్లాహ్‌కు సాటిగా జేశావా? యదార్థానికి అల్లాహ్ ఒక్కడే తాను తలచుకున్న ప్రకారం చేయగలడు.

(బుఖారీ-అదబె ముఫ్రద్)[2]

**ధార్మిక అంశం 56: ధర్మశాసనాలు, ధర్మ సమ్మతాలు, ధర్మ నిషేధితాలు మొదలగు వాటిని నిర్ణయించే అధికారం అల్లాహ్ ఒక్కనికే ఉంది.**

**﴿ يَا أَيُّهَا النَّبِيُّ لِمَ تُحَرِّمُ مَا أَحَلَّ اللّٰهُ لَكَ تَبْتَغِي مَرْضَاتَ أَزْوَاجِكَ وَاللّٰهُ غَفُورٌ رَحِيمٌ ۝ ﴾ (١:٦٦)**

---

1) కితాబుల్ జనాయెజ్ 2) అల్‌బానిగారి సిలసిలతుల్ అహాదీసుస్సహీహా 1/139

అనువాదం: అల్లాహ్ తన ప్రవక్తనిలా సంబోధించెను: "ఓ ప్రవక్తా! అల్లాహ్ నీ కొరకు సమ్మత పర్చిన వస్తువులను, నీ భార్యలను సంతుష్ట పర్చుటకై నిషేధపర్చే హక్కు నీ కెవరిచ్చారు? కానీ అల్లాహ్ గొప్ప క్షమించువాడు, అనంత దయామయుడు."

(సూరయే తహ్రీం:1)

## ధార్మిక అంశం 57: అగోచర వస్తువుల జ్ఞానం అల్లాహ్ ఒక్కనికే కలదు.

﴿ قُلْ لاَّ أَمْلِكُ لِنَفْسِيْ نَفْعًا وَّ لاَ ضَرًّا إِلاَّ مَا شَآءَ اللهُ وَ لَوْ كُنْتُ أَعْلَمُ الْغَيْبَ لاَسْتَكْثَرْتُ مِنَ الْخَيْرِ وَ مَا مَسَّنِيَ السُّوْءُ إِنْ أَنَا إِلاَّ نَذِيْرٌ وَّ بَشِيْرٌ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ۝ ﴾ (١٨٨:٧)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించెను: "ఓ ప్రవక్తా! ఇలా ప్రకటించుము. సర్వం అల్లాహ్ ఇష్ట ప్రకారం జరుగుతుంది. కానీ స్వయంగా నా లాభనష్టాల గురించి నాకు ఎటువంటి అధికారమూ లేదు. నాకు అగోచర జ్ఞానం తెలిసి ఉంటే నేను అత్యధికంగా స్వీయ ప్రయోజనాలు పొంది ఉండేవాడిని, అంతేకాక నాకు ఒక్క నష్టమూ కలిగి ఉండేది కాదు. ఇక నా కర్తవ్యమేమిటంటే నేను హెచ్చరించువాడను మరియు విశ్వసించు జనులకు శుభ సందేశం వినిపించువాడను మాత్రమే"

(సూరయే అరాఫ్: 188)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ كَانَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَوْمًا بَارِزًا لِلنَّاسِ فَأَتَاهُ رَجُلٌ فَقَالَ يَا رَسُولَ اللَّهِ مَتَى السَّاعَةُ؟ قَالَ: مَا الْمَسْئُولُ عَنْهَا بِأَعْلَمَ مِنَ السَّائِلِ وَلَكِنْ سَأُحَدِّثُكَ عَنْ أَشْرَاطِهَا إِذَا وَلَدَتِ الْأَمَةُ رَبَّهَا فَذَاكَ مِنْ أَشْرَاطِهَا وَإِذَا كَانَتِ الْعُرَاةُ الْحُفَاةُ رُءُوسَ النَّاسِ فَذَاكَ مِنْ أَشْرَاطِهَا وَإِذَا تَطَاوَلَ رِعَاءُ الْبَهْمِ فِي الْبُنْيَانِ فَذَاكَ مِنْ أَشْرَاطِهَا فِي خَمْسٍ لَا يَعْلَمُهُنَّ إِلَّا اللَّهُ ثُمَّ تَلَا صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ ( إِنَّ اللَّهَ عِنْدَهُ عِلْمُ السَّاعَةِ وَيُنَزِّلُ الْغَيْثَ وَيَعْلَمُ مَا فِي الْأَرْحَامِ وَمَا تَدْرِي نَفْسٌ مَاذَا تَكْسِبُ غَدًا وَمَا تَدْرِي نَفْسٌ بِأَيِّ أَرْضٍ تَمُوتُ إِنَّ اللَّهَ عَلِيمٌ خَبِيرٌ ) رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: అబూహుర్రైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు. ఒక రోజు దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) తన అనుచరుల మధ్య కూర్చుని ఉండగా ఒక అపరిచిత వ్యక్తి వచ్చి ఇలా ప్రశ్నించాడు: ఓ దైవప్రవక్తా! ప్రళయ దినం ఎప్పుడు రానున్నది? ఈ ప్రశ్నకు దైవప్రవక్త ఇలా జవాబిచ్చారు. దాని గురించి నీకెంత తెలుసో నాకూ అంతే

తెలుసు. అనగా ప్రళయదిన సంభవ సమయం అల్లాహ్‌కు తప్ప వేరే యెవరికీ తెలియదు. కానీ దానికి మునుపు తప్పక సంభవించు కొన్ని సంఘటనలు మరియు సూచనల గురించి నీకు తెలుపగలను. ఒక సూచన యేమిటంటే నగ్న శరీరాలు, నగ్న పాదాలు గల వ్యక్తులు చక్రవర్తులవుతారు. ఇంకొక సూచన యేమిటంటే పశువుల కాపర్లు పెద్ద పెద్ద భవంతులు నిర్మిస్తూ గర్విస్తారు. ఈ విధంగా ప్రళయ దిన సంభవం అల్లాహ్‌కు తప్ప వేరే యెవరికీ, తెలియని అయిదు రహస్య విషయాల్లో ఒకటి. ఆ తర్వాత దైవప్రవక్త దివ్య ఖుర్‌ఆన్‌లోని ఈ వాక్యాన్ని పఠించారు. అతి నిశ్చయంగా అల్లాహ్ ఒక్కడికే ప్రళయ దిన సంభవ సమయం తెలుసు. ఆయనే వర్షం కురిపించును. తల్లుల కడుపుల్లో ఏముంటుందో ఆయనకే తెలుసు. ఏ వ్యక్తియైనా సరే తాను మరుసటి రోజు యేమి చేయబోతున్నాడో స్వయంగా అతనికే తెలియదు. ఏ వ్యక్తియైనా సరే తాను యెక్కడ మరణిస్తాడో స్వయంగా అతనికే తెలియదు. అతి నిశ్చయంగా అల్లాహ్ గొప్ప జ్ఞానవంతుడు, సర్వం తెలిసినవాడు.

(సూరయే లుఖ్మాన్:34) (ముస్లిం గ్రంథం)[1]

ధార్మిక అంశం 58: ఎప్పుడైనా సరే, ఎక్కడైనా సరే, ఎవరైనా సరే ప్రార్థిస్తే, ఆ ప్రార్థనలను ఆలకించేవాడు అల్లాహ్ ఒక్కడే.

ధార్మిక అంశం 59: ప్రతి చోటు, ప్రతి ప్రాంతం, ప్రతి ప్రదేశం గురించి ఎరుక మరియు అధికారం కలిగి ఉండువాడు అల్లాహ్ ఒక్కడే.

وَ إِذَا سَأَلَكَ عِبَادِىْ عَنِّىْ فَإِنِّىْ قَرِيْبٌ أُجِيْبُ دَعْوَةَ الدَّاعِ إِذَا دَعَانِ فَلْيَسْتَجِيْبُوْا
لِىْ وَ لْيُؤْمِنُوْا بِىْ لَعَلَّهُمْ يَرْشُدُوْنَ ○ ﴾ (١٨٦:٢)

అనువాదం: అల్లాహ్ తన ప్రవక్తకిలా తెలిపెను: "నా దాసులు నన్ను గురించి ప్రశ్నించినపుడు, వారికి, నా పలుకులిలా వినిపించుము. నేను మీకు అతి సమీపంగా నున్నాను. ఎవరైనాసరే, ఎప్పుడైనాసరే నన్ను ప్రార్థిస్తే, వెంటనే ఆలకించి బదులు పలుకుతాను. ఇక నా దాసులందరూ నా ఆజ్ఞ యెదుట తలవంచుతూ, నా యందు విశ్వాసం కలిగి ఉండాలి. ఈ విధంగా వాళ్లు సన్మార్గం పొందగలరు." (సూరయే బఖరా: 186)

﴿ وَ هُوَ مَعَكُمْ أَيْنَ مَا كُنْتُمْ وَ اللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ○ ﴾ (٤:٥٧)

అనువాదం: "మీరు ఎక్కడున్నా సరే అల్లాహ్ మీకు తోడుగా

1) కితాబుల్ ఈమాన్

ఉండును. మరియు మీరు చేసే ప్రతి కార్యం అల్లాహ్ దృష్టిలో ఉంటుంది."

(సూరె హదీద్: 4)

عَنْ أَبِي مُوسَى رَضِي اللَّهُ عَنْهُ قَالَ كُنَّا مَعَ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فِي سَفَرٍ فَجَعَلَ النَّاسُ يَجْهَرُونَ بِالتَّكْبِيرِ فَقَالَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَيُّهَا النَّاسُ ارْبَعُوا عَلَى أَنْفُسِكُمْ إِنَّكُمْ لَيْسَ تَدْعُونَ أَصَمَّ وَلَا غَائِبًا إِنَّكُمْ تَدْعُونَ سَمِيعًا قَرِيبًا وَهُوَ مَعَكُمْ رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: అబూ మూసా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు. ఒకసారి మేము దైవ ప్రవక్తగారితో పాటు ప్రయాణంలో ఉండగా కొందరు వ్యక్తులు బిగ్గరగా దైవ స్తుతి చేయసాగారు. ఇది విని దైవప్రవక్త ఈ విధంగా హితవు చేశారు. ఓ ప్రజలారా! అనవసరంగా అలసిపోకుండా గొంతు కాస్త తగ్గించండి. ఎందుకంటే అల్లాహ్ వినలేని, అలకించలేని అశక్తుడు కాదు. మీరు ప్రార్థించే దేవుడైన అల్లాహ్ మీకతిసమీపంగా, మీకు తోడుగా ఉన్నాడు. మీ ప్రతి ప్రార్థనా వినుచున్నాడు. (ముస్లిం గ్రంథం)[1]

## ధార్మిక అంశం 60: మానవుల మనస్సుల్లో గల రహస్యాలు ఒక్క అల్లాహ్‌కు మాత్రమే తెలియగలవు.

وَ أَسِرُّوْا قَوْلَكُمْ أَوِاجْهَرُوْا بِهٖ إِنَّهٗ عَلِيْمٌ بِذَاتِ الصُّدُوْرِ ○ أَلَا يَعْلَمُ مَنْ خَلَقَ وَ هُوَ اللَّطِيْفُ الْخَبِيْرُ ○ (٦٧:١٣-١٤)

అనువాదం: ఓ ప్రజలారా! మీరు నెమ్మదిగా మాట్లాడినా సరే, బిగ్గరగా మాట్లాడినా సరే, మీ ప్రతి మాటా అల్లాహ్‌కు తెలియును. అతి నిశ్చయంగా, మానవుల మనస్సుల్లోని రహస్యాలన్నీ అల్లాహ్‌కు తెలుసు. సృష్టించిన వాడు తెలుసుకోలేడా? ప్రతి సూక్ష్మం అల్లాహ్‌కు కాన వస్తుంది, సర్వ విషయాలు అల్లాహ్‌కు తెలుసు.

(సూరయే ముల్క్: 13-14)

عَنْ أَنَس رَضِي اللَّهُ عَنْهُ أَنَّ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَنَتَ شَهْرًا بَعْدَ الرُّكُوعِ يَدْعُو عَلَى أَحْيَاءٍ مِنْ بَنِي سُلَيْمٍ قَالَ بَعَثَ أَرْبَعِينَ أَوْ سَبْعِينَ يَشُكُّ فِيهِ مِنَ الْقُرَّاءِ إِلَى أُنَاسٍ مِنَ الْمُشْرِكِينَ فَعَرَضَ لَهُمْ هَؤُلَاءِ فَقَتَلُوهُمْ وَكَانَ بَيْنَهُمْ وَبَيْنَ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ عَهْدٌ فَمَا رَأَيْتُهُ وَجَدَ عَلَى أَحَدٍ مَا وَجَدَ عَلَيْهِمْ رَوَاهُ الْبُخَارِيُّ (٢)

---

1) కితాబుజ్జిక్రి వద్దుఆ

అనువాదం: అనస్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) జీవితకాలంలోని ఒక వృత్తాంతమేమనగా ఆయన నమాజ్ ఆచరించు సమయాన రుకూ తర్వాత ప్రార్ధన చేస్తూ బనూ సులైం వంశస్తులను శపించేవారు. ఈ విధంగా ఒక నెల వరకు చేశారు. దానికి కారణమేమనగా ఒక సారి దైవ ప్రవక్త ఇస్లాం ధర్మ ప్రచారం కొరకు నలభై మంది లేక డెబ్భైమంది ధార్మిక విద్యావేత్తలను, ఖుర్ఆన్ కంఠస్థకులను సాగనంపగా, బనూ సులైం వంశస్థులు దారిలో అడ్డుపడి ఆ ముస్లింలనందరినీ చంపివేశారు. ఆ దుర్మార్గులు ముస్లింలకు, తమకు మధ్య గల ఒప్పందాన్ని కూడా లెక్క చేయలేదు. ఈ దుర్ఘటనపై దైవ ప్రవక్త అత్యధికంగా దుఃఖించారు.

(బుఖారీ గ్రంథం)[1]

**ధార్మిక అంశం 61: ధార్మిక, ప్రాపంచిక శుభాలన్నీ అల్లాహ్ చేతిలోనే ఉంటాయి. అల్లాహ్ తన ఇష్ట ప్రకారం ఎవరికైనా సరే శుభ భాగ్యాలు ప్రసాదించగలడు. ఎవరినైనా సరే దౌర్భాగ్యానికి గురి చేయగలడు.**

﴿ قُلِ اللَّهُمَّ مَالِكَ الْمُلْكِ تُؤْتِي الْمُلْكَ مَنْ تَشَاءُ وَتَنْزِعُ الْمُلْكَ مِمَّنْ تَشَاءُ وَتُعِزُّ مَنْ تَشَاءُ وَتُذِلُّ مَنْ تَشَاءُ بِيَدِكَ الْخَيْرُ إِنَّكَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ○ ﴾ (٣:٢٦)

అనువాదం: ఓ ప్రవక్తా! ఇలా ప్రకటించుము: "ఓ అల్లాహ్ సర్వలోకాలకు పాలకుడవైన ఓ ప్రభువా! నీవు నీ ఇష్టమొచ్చిన వారికి రాజరికం ప్రసాదించగలవు. నీ ఇష్ట ప్రకారం ఎవరినైనా సరే రాజరికం నుండి తొలగించగలవు. నీవు నీ ఇష్ట ప్రకారం ఎవరికైనా సరే గౌరవ స్థానం ప్రసాదించగలవు. మరియు నీ ఇష్ట ప్రకారం ఎవరినైనా సరే హీనపర్చగలవు. సర్వ శుభాలు నీ చేతిలోనే ఉన్నాయి. అతి నిశ్చయంగా నీవు సర్వాధికారాలు గల వాడవు."

(సూరయే ఆలి ఇమ్రాన్ : 26)

عَنْ أَنَسٍ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ كَانَ أَكْثَرُ دُعَاءِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ اللَّهُمَّ رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَفِي الْآخِرَةِ حَسَنَةً وَقِنَا عَذَابَ النَّارِ مُتَّفَقٌ عَلَيْهِ (١)

అనువాదం: అనస్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స.) అత్యధికంగా, ఈ విధంగా అల్లాహ్‌ను ప్రార్థించేవారు: ఓ అల్లాహ్! మాకు ఇహలోకంలోనూ, పరలోకంలోనూ, శుభభాగ్యాలు ప్రసాదించుము, మరియు నరకాగ్ని శిక్ష నుండి మమ్మల్ని రక్షించి శరణునిమ్ము. (బుఖారీ, ముస్లిం గ్రంథం)

1) కితాబుల్ జిహాద్ వస్సియర్

## ధార్మిక అంశం62: మనసులను మార్చటం ఒక్క అల్లాహ్‌కు తప్ప వేరే యెవ్వరికీ చేత కాజాలదు.

﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اسْتَجِيبُوا لِلَّهِ وَلِلرَّسُولِ إِذَا دَعَاكُمْ لِمَا يُحْيِيكُمْ وَاعْلَمُوا أَنَّ اللَّهَ يَحُولُ بَيْنَ الْمَرْءِ وَقَلْبِهِ وَأَنَّهُ إِلَيْهِ تُحْشَرُونَ ﴾ (٨:٢٤)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా ఆదేశించెను: "ఓ విశ్వాసులారా! అల్లాహ్ మరియు అతని ప్రవక్త పిలిచినంతనే బదులు పలుకుము. వారి సందేశము నందే మీ కొరకు యదార్థ జీవితం కలదు. మరియు మీరు తప్పక తెలుసుకోవలసిన దేమనగా అల్లాహ్ ప్రతి వ్యక్తికి, అతని మనసుకు మధ్య అడ్డుగా నుండును. మరియు అతి నిశ్చయంగా మీరందరూ అల్లాహ్ వద్దకే మరలిపోక తప్పదు."

(సూరయే అన్‌ఫాల్: 24)

عَنْ شَهْرِ بْنِ حَوْشَبٍ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ قُلْتُ لِأُمِّ سَلَمَةَ رَضِيَ اللَّهُ عَنْهَا يَا أُمَّ الْمُؤْمِنِينَ مَا كَانَ أَكْثَرُ دُعَاءِ رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا كَانَ عِنْدَكِ؟ قَالَتْ كَانَ أَكْثَرُ دُعَائِهِ يَا مُقَلِّبَ الْقُلُوبِ ثَبِّتْ قَلْبِي عَلَى دِينِكَ. قَالَتْ فَقُلْتُ يَا رَسُولَ اللَّهِ مَا لِأَكْثَرِ دُعَاءِكَ يَا مُقَلِّبَ الْقُلُوبِ ثَبِّتْ قَلْبِي عَلَى دِينِكَ قَالَ يَا أُمَّ سَلَمَةَ إِنَّهُ لَيْسَ آدَمِيٌّ إِلَّا وَقَلْبُهُ بَيْنَ إِصْبَعَيْنِ مِنْ أَصَابِعِ اللَّهِ فَمَنْ شَاءَ أَقَامَ وَمَنْ شَاءَ أَزَاغَ . رَوَاهُ التِّرْمِذِيُّ(١) (صَحِيح)

అనువాదం: షహర్ బిన్ హౌషబ్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: నేనొకసారి దైవ ప్రవక్త గారి సతీమణియైన ఉమ్మె సలమా (రజియల్లాహు అన్హా) ను ఇలా ప్రశ్నించాను: ఓ అమ్మా! దైవప్రవక్తగారు మీ దగ్గర ఉన్నపుడు ఎక్కువగా ఏ ప్రార్థన పఠించేవారు? అపుడామె ఈ విధంగా జవాబిచ్చారు: దైవప్రవక్త అధికంగా ఈ ప్రార్థన పఠించేవారు: ఓ అల్లాహ్! ఓ మనసులను మార్చువాడవైన ప్రభువా! మా మనసును నీ ధర్మమైన ఇస్లాంపై స్థిరపర్చుము. అపుడు నేను దైవ ప్రవక్త గారిని యిలా ప్రశ్నించాను: ఓ ప్రవక్తా! అత్యధికంగా ఈ ప్రార్థన పఠిస్తుంటారు కదా! దానికి కారణమేమిటి? ఇది విని దైవ ప్రవక్త ఇలా జవాబిచ్చారు: ప్రతి వ్యక్తి యొక్క మనస్సు అల్లాహ్ వ్రేళ్ల మధ్య ఉంటుంది. అల్లాహ్ దాన్ని తన ఇష్ట ప్రకారం మార్చును. తలచుకుంటే ఎవరినైనా సరే సత్య ధర్మంపై స్థిరంగా ఉంచును. తలచుకుంటే ఎవరినైనా సరే భ్రష్ట పర్చును. (తిర్మిజీ సహీహ్)

1) సహీహ్ సుననె తిర్మిజీ అల్‌బాని 3/2792

**ధార్మిక అంశం 63:** ఎవరికైనా సరే జీవనాధారం ప్రసాదించటం, ఎవరికైనా సరే జీవనాధారం లేకుండా చేయటం, ఒక్క అల్లాహ్ చేతిలోనే ఉంటుంది.

**ధార్మిక అంశం 64:** జీవనాధారం అధికంగా ప్రసాదించటం - అతి స్వల్పంగా ప్రసాదించటం, ఇవన్నీ అల్లాహ్ చేతిలోనే ఉంటాయి.

**وَ لاَ تَقْتُلُوْا أَوْلاَدَكُمْ خَشْيَةَ إِمْلاَق نَحْنُ نَرْزُقُهُمْ وَ إِيَّاكُمْ إِنَّ قَتْلَهُمْ كَانَ خِطْ كَبِيْرًا ○ (٣١:١٧)**

అనువాదం: "మీరు పేదరికం వస్తుందని భయపడి మీ బిడ్డలను చంపుకోవద్దు. మేము వారికి, మీకును ఆహారం ప్రసాదించుచున్నాము. బిడ్డలను చంపటం నిశ్చియంగా ఘోరపాపం."

(సూరయే బనీ ఇస్రాయీల్ : 31)

**﴿ قُلْ إِنَّ رَبِّىْ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ وَ يَقْدِرُ وَلٰكِنَّ أَكْثَرَ النَّاسِ لاَ يَعْلَمُوْنَ ○ (٣٦:٣٤)**

అనువాదం: ఓ ప్రవక్తా! ఇలా ప్రకటించుము: "నిశ్చయమేమిటంటే నా ప్రభువు తన ఇష్ట ప్రకారం కొందరికి విశాలముగా ఆహారము నొసంగును. మరియు తన ఇష్ట ప్రకారం మరి కొందరికి తక్కువగా నొసంగును. కానీ అనేక మంది ఈ యదార్థాన్ని గ్రహించుట లేదు." (సూరయే సబా: 36)

عَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فِيمَا رَوَى عَنِ اللّٰهِ تَبَارَكَ وَتَعَالَى أَنَّهُ قَالَ **يَا عِبَادِي كُلُّكُمْ جَائِعٌ إِلَّا مَنْ أَطْعَمْتُهُ فَاسْتَطْعِمُونِي أُطْعِمْكُمْ يَا عِبَادِي كُلُّكُمْ عَارٍ إِلَّا مَنْ كَسَوْتُهُ فَاسْتَكْسُونِي أَكْسُكُمْ** رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: అబూజర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) ఈ విధంగా పలికారు: అల్లాహ్ ఈ విధంగా బోధించెను: ఓ నా దాసులారా!.నేను ఎవరికైతే ఆహారం ప్రసాదిస్తానో వారు తప్ప మిగతా వారందరూ ఆకలికి గురి కాక తప్పదు. కావున ఆహారం కొరకు మీరు నన్నే ప్రార్థించండి. నేనే మీకు ఆహారం ప్రసాదిస్తాను. ఓ నా దాసులారా! నేను ఎవరికైతే దుస్తులు ధరింపజేస్తానో వారు తప్ప మిగతా వారందరూ నగ్నంగా ఉండక తప్పదు. కావున వస్త్రధారణ కొరకు మీరు నన్నే ప్రార్థించండి, నేనే మీకు దుస్తులు ప్రసాదించి ధరింప జేయుదును. (ముస్లిం గ్రంథం)[1]

---

1) కితాబుల్ గనమ్

ధార్మిక అంశం 65: ఎవరికైనా సంతానం ప్రసాదించటం - సంతానం లేకుండా చేయటం అల్లాహ్ చేతిలోనే ఉంటుంది.

ధార్మిక అంశం 66: మగ సంతానం ప్రసాదించటం - ఆడ సంతానం ప్రసాదించటం, అల్లాహ్ చేతిలోనే ఉంటుంది.

لِلَّهِ مُلْكُ السَّمٰوَاتِ وَ الْاَرْضِ يَخْلُقُ مَا يَشَآءُ يَهَبُ لِمَنْ يَشَآءُ اِنَاثًا وَّ يَهَبُ لِمَنْ يَشَآءُ الذُّكُوْرَ○ اَوْ يُزَوِّجُهُمْ ذُكْرَانًا وَّ اِنَاثًا وَّ يَجْعَلُ مَنْ يَّشَآءُ عَقِيْمًا اِنَّهُ عَلِيْمٌ قَدِيْرٌ○ (٤٢:٤٩- ٥٠)

అనువాదం: "ఆకాశాలు మరియు భూమి యొక్క పాలనాధికారం అల్లాహ్ చేతిలోనే ఉంది. అల్లాహ్ తాను కోరిన దాన్ని సృష్టించును. ఆయన తన ఇష్ట ప్రకారం యెవరికైనా సరే కుమార్తెల నొసంగును. మరియు తన ఇష్ట ప్రకారం యెవరికైనా సరే కుమారుల నొసంగును, లేదా తన యిష్ట ప్రకారం యెవరికైనా సరే ఆడ సంతానం - మగ సంతానం, రెండూ కలిపి ప్రసాదించును. అంతే కాక తన ఇష్ట ప్రకారం యెవరికైనా సరే సంతానం లేకుండా చేయును. అతి నిశ్చయంగా అల్లాహ్ సర్వం తెలిసినవాడు. సర్వశక్తివంతుడు." (సూరయే షూరా: 49,50)

عَنْ اِبْنِ شَهَابٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ وَاَمَّا اُمّ كُلْثُوْمٍ بِنْتِ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَتَزَوَّجَهَا اَيْضًا عُثْمَانُ ابْنُ عَفَّانَ رَضِيَ اللّٰهُ عَنْهُ بَعْدَ اُخْتِهَا رُقَيَّةَ بِنْتِ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ ثُمَّ تُوَفِّيَتْ عِنْدَهُ وَلَمْ تَلِدْ لَهُ شَيْئًا رَوَاهُ الطَّبَرَانِيُّ (٢)

అనువాదం: ఇబ్నె షిహాబ్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త గారి ఒక ప్రముఖ అనుచరుడైన ఉస్మాన్ (రజియల్లాహు అన్హు) ప్రవక్త గారి కుమార్తెయైన రుఖయ్యా (రజియల్లాహు అన్హా)ను వివాహం చేసుకున్నారు. కానీ ఆమె మరణించింది. అపుడు ఉస్మాన్, ప్రవక్త గారి మరొక కుమార్తెయైన ఉమ్మె కుల్సూం (రజియల్లాహు అన్హా)ను వివాహం చేసుకున్నారు. కొంత కాలానికి ఆమె కూడా మరణించింది. కానీ ఆయనకు వారిద్దరి వల్లా సంతానం కలగలేదు.

(తబ్రానీ గ్రంథం)[1]

1) అత్రబ్బుతుత్తాహిరతున్న బవియ్యాహ్ 75వ హదీసు

## ధార్మిక అంశం 67: రోగ నివారణ చేసి స్వస్థత ప్రసాదించే శక్తి అల్లాహ్ చేతిలోనే ఉంటుంది.

﴿ اَلَّذِیْ خَلَقَنِیْ فَهُوَ یَهْدِیْنِ ۝ وَ الَّذِیْ هُوَ یُطْعِمُنِیْ وَ یَسْقِیْنِ ۝ وَ اِذَا مَرِضْتُ فَهُوَ یَشْفِیْنِ ۝ وَالَّذِیْ یُمِیْتُنِیْ ثُمَّ یُحْیِیْنِ ۝ وَا لَّذِیْ اَطْمَعُ اَنْ یَّغْفِرَ لِیْ خَطِیْٓئَتِیْ یَوْمَ الدِّیْنِ ۝ ﴾ (٢٦:٧٨-٨٢)

అనువాదం: దైవ ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) పలుకులు దివ్య ఖుర్‌ఆన్‌లో ఈ విధంగా పేర్కొనబడినవి. "నా దేవుడైన అల్లాహ్‌యే నన్ను సృష్టించెను, మరియు ఆయనే నాకు సన్మార్గం చూపును, మరియు ఆయనే నాకు ఆహారం తినిపించును మరియు నీరు త్రాగించును. నేను అనారోగ్యానికి గురైతే ఆయనే నాకు స్వస్థత ప్రసాదించును. ఆయనే నాకు మృత్యువు నిచ్చి, మరల నన్ను జీవింపజేయును. నా పొరపాటును ప్రళయదినాన ఆయనే క్షమించునని ఆశించుచున్నాను."

(సూరయే షుఅరా : 78-82)

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ كَانَ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يُعَوِّذُ بَعْضَهُمْ يَمْسَحُهُ بِيَمِينِهِ **أَذْهِبِ الْبَاسَ رَبَّ النَّاسِ وَاشْفِ أَنْتَ الشَّافِي لَا شِفَاءَ إِلَّا شِفَاؤُكَ شِفَاءً لَا يُغَادِرُ سَقَمًا** رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: ఆయిషా (రజియల్లాహు అన్హా) ఇలా తెలిపారు: ఎవరైనా రోగులు దైవ ప్రవక్తగారి సమక్షానికి వస్తే, ఆయన రోగిపై తన కుడి చేయి ఉంచి, అతని స్వస్థత కొరకు ఇలా ప్రార్థించేవారు: సర్వ ప్రజలకు ప్రభువైన ఓ అల్లాహ్! రోగాన్ని దూరం చేయుము మరియు స్వస్థత ప్రసాదించుము. నీవే స్వస్థత ప్రసాదించగలవు. నీవు తప్ప వేరే యెవరి వద్దా స్వస్థత ప్రసాదించే శక్తి లేదు. సర్వ రోగ నివారణ ప్రాప్తమయ్యే విధంగా, నీవు స్వస్థత ప్రసాదించుము.

(బుఖారీ గ్రంథం)[1]

## ధార్మిక అంశం 68: ఎవరికైనా సరే సన్మార్గ ఆచరణ ప్రసాదించే శక్తి అల్లాహ్ చేతిలోనే ఉంటుంది.

اِنَّكَ لَا تَهْدِیْ مَنْ اَحْبَبْتَ وَ لٰكِنَّ اللّٰهَ یَهْدِیْ مَنْ یَّشَآءُ وَ هُوَ اَعْلَمُ بِالْمُهْتَدِیْنَ ۝ (٢٨:٥٦)

1) కితాబుత్తిబ్

అనువాదం: అల్లాహ్ తన ప్రవక్తను ఇలా స్పష్టపర్చెను: "ఓ ప్రవక్తా! నీవు నీ ఇష్ట ప్రకారం ఎవరికైనా సరే సన్మార్గం చూపలేవు. కానీ అల్లాహ్ ఒక్కడే తన ఇష్ట ప్రకారం ఎవరికైనా సరే సన్మార్గ ఆచరణ ప్రసాదించగలడు. అంతేకాక సన్మార్గానికి అర్హులెవరో అల్లాహ్‌కు బాగా తెలుసు."

(సూరయే ఖసస్: 56)

عَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللَّهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فِيمَا رَوَى عَنِ اللَّهِ تَبَارَكَ وَتَعَالَى أَنَّهُ قَالَ يَا عِبَادِي كُلُّكُمْ ضَالٌّ إِلَّا مَنْ هَدَيْتُهُ فَاسْتَهْدُونِي أَهْدِكُمْ رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: అబూజర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఇలా పలికారు: సత్య దేవుడైన అల్లాహ్ ఈ విధంగా బోధించెను. ఓ నా దాసుల్లారా! నేను ఎవరికైతే సన్మార్గ ఆచరణ ప్రసాదిస్తానో వారు తప్ప మిగతా వారందరూ మార్గభ్రష్టులు కాక తప్పదు. కావున సన్మార్గం కొరకు నన్నే ప్రార్థించండి. మీరు సన్మార్గాన్ని అనుసరించునట్లు నేనే అనుగ్రహిస్తాను.

(ముస్లిం గ్రంథం)[1]

## ధార్మిక అంశం 69: సత్కార్యాలు చేయునట్లు, దుష్కార్యాలు చేయకుండునట్లు అనుగ్రహించే శక్తి అల్లాహ్ చేతిలోనే ఉంటుంది.

إِنْ أُرِيدُ إِلَّا الْإِصْلَاحَ مَا اسْتَطَعْتُ وَمَا تَوْفِيقِي إِلَّا بِاللَّهِ عَلَيْهِ تَوَكَّلْتُ وَإِلَيْهِ أُنِيبُ ○ (١١:٨٨)

అనువాదం: ప్రవక్త షుఐబ్ తమ జాతి వారికి ఇలా తెలిపినారు: నేను మాత్రం నా శక్తి మేరకు మిమ్మల్ని సంస్కరించదలచుకున్నాను. నేను చెయ్యదలచు కున్నదంతా పూర్తిగా అల్లాహ్ సహాయంపైనే ఆధారపడి వుంది. ఆయననే నేను నమ్ముకున్నాను.

عَنْ مُعَاذِ بْنِ جَبَلٍ رَضِيَ اللَّهُ عَنْهُ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَخَذَ بِيَدِهِ وَقَالَ يَا مُعَاذُ وَاللَّهِ إِنِّي لَأُحِبُّكَ وَاللَّهِ إِنِّي لَأُحِبُّكَ فَقَالَ أُوصِيكَ يَا مُعَاذُ لَا تَدَعَنَّ فِي دُبُرِ كُلِّ صَلَاةٍ تَقُولُ اللَّهُمَّ أَعِنِّي عَلَى ذِكْرِكَ وَشُكْرِكَ وَحُسْنِ عِبَادَتِكَ رَوَاهُ أَبُودَاوُدَ(٢) (صَحِيح)

1) కితాబుల్ ఇల్మ్

అనువాదం: ముఆజ్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ఒకసారి దైవ ప్రవక్త నా చేయి పట్టుకుని ఓ ముఆజ్! నీ పట్ల నాకు ప్రేమాభిమానాలు గలవు అన్నారు. నాకు కూడా తమరి పట్ల అమిత ప్రేమాభిమానాలు ఉన్నాయని నేను సమాధానమిచ్చాను. అపుడు దైవ ప్రవక్త ఇలా హితవు చేశారు: నీవు ప్రతిసారీ నమాజ్ ఆచరించిన తర్వాత ఈ విధంగా తప్పక ప్రార్థించుము: ఓ నా ప్రభువైన అల్లాహ్! నేను నీ నామ జపం చేయునట్లు, నీ ఉపకార స్మరణం చేయునట్లు, అతి మంచి విధంగా నిన్ను పూజించునట్లు అనుగ్రహించుము. (నసాయి, అబూదావూద్ సహీహ్)[1]

**ధార్మిక అంశం 70: లాభ నష్టాలు కలిగించే అధికారం మరియు శక్తి అల్లాహ్ చేతిలోనే ఉంటాయి.**

**ధార్మిక అంశం 71: విధి వ్రాతలు, అదృష్ట జాతకాలు అల్లాహ్ యొక్క అధికార ఆధీనాల్లోనే ఉంటాయి.**

﴿ قُلْ فَمَنْ يَمْلِكُ لَكُمْ مِنَ اللهِ شَيْئًا إِنْ أَرَادَ بِكُمْ ضَرًّا أَوْ أَرَادَ بِكُمْ نَفْعًا بَلْ كَانَ اللهُ بِمَا تَعْمَلُونَ خَبِيرًا ۝ ﴾ (۱۱:٤۸)

అనువాదం: ఓ ప్రవక్తా! ఇలా ప్రశ్నించుము: "ఓ ప్రజల్లారా! అల్లాహ్ మీకు నష్టం కలిగించాలనుకున్నా, లాభం కలిగించాలనుకున్నా, అతని తీర్మానానికి, నిర్ణయానికి విరుద్ధంగా ఎవరికైనా, ఏమైనా అధికారం ఉందా? యదార్థ మేమిటంటే మీరు చేసే కార్యాలన్నీ అల్లాహ్‌కు బాగా తెలుసు."

(సూరయే ఫతహ్:11)

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ كُنْتُ خَلْفَ رَسُولِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَوْمًا فَقَالَ يَا غُلَامُ إِنِّي أُعَلِّمُكَ كَلِمَاتٍ احْفَظِ اللّٰهَ يَحْفَظْكَ احْفَظِ اللّٰهَ تَجِدْهُ تُجَاهَكَ إِذَا سَأَلْتَ فَاسْأَلِ اللّٰهَ وَإِذَا اسْتَعَنْتَ فَاسْتَعِنْ بِاللّٰهِ وَاعْلَمْ أَنَّ الْأُمَّةَ لَوِ اجْتَمَعَتْ عَلَى أَنْ يَنْفَعُوكَ بِشَيْءٍ لَمْ يَنْفَعُوكَ إِلَّا بِشَيْءٍ قَدْ كَتَبَهُ اللّٰهُ لَكَ وَإِنِ اجْتَمَعُوا عَلَى أَنْ يَضُرُّوكَ بِشَيْءٍ لَمْ يَضُرُّوكَ إِلَّا بِشَيْءٍ قَدْ كَتَبَهُ اللّٰهُ عَلَيْكَ رُفِعَتِ الْأَقْلَامُ وَجَفَّتِ الصُّحُفُ رَوَاهُ التِّرْمِذِيُّ (۱) (صَحِيح)

అనువాదం: ఇబ్నె అబ్బాస్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ఒక రోజు నేను దైవ ప్రవక్త వెనుక ఒక వాహనంలో కూర్చుని ఉన్నాను. అపుడు దైవ ప్రవక్త నాకిలా బోధించారు: నేను నీకు కొన్ని ముఖ్య విషయాలు బోధించుచున్నాను, నీవు అల్లాహ్‌ను స్మరిస్తూ మరవకుండా ఉంటే అల్లాహ్ నిన్ను సర్వ కష్ట బాధల నుండి రక్షించును. నీవు

1) అల్‌బాని, సహీహ్ సుననె అబూదావూద్ 1/1522

అల్లాహ్‌ను స్మరిస్తే అల్లాహ్ నీకు నీ యెదుట కాన వచ్చును. ఎప్పుడైనాసరే ఏదైనా అవసరం వస్తే అల్లాహ్‌ను ప్రార్థించుము. ఎప్పుడైనా సరే సంకట స్థితులు వచ్చి నిస్సహాయ స్థితులేర్పడితే, అల్లాహ్ సహాయం వేడుకొనుము. ఇక నీవు తెలుసుకోవలసిన దేమనగా సర్వ మానవాళి కలిసి నీకు లాభం కలిగించాలనుకున్నా సరే, అల్లాహ్ నీ జాతకంలో వ్రాసి ఉన్నంత తప్ప వేరే యేమాత్రం లాభమూ కలిగించ లేరు. అలాగే సర్వ మానవాళి కలిసి నీకు నష్టం కలిగించాలనుకున్నా సరే, అల్లాహ్ నీ జాతకంలో వ్రాసి ఉన్నంత తప్ప వేరే యే మాత్రం నష్టమూ కలిగించ లేరు. విధి వ్రాసిన కలాల పని పూర్తయిపోయింది. విధి వ్రాయబడిన పత్రాలు భద్రం చేయబడినవి. (తిర్మిజీ గ్రంథం) [1]

గమనిక: విధివ్రాత రెండు రకాలు: మారని విధి వ్రాత, మారగల విధివ్రాత. ఈ వ్రాత ప్రార్థనల వల్ల మారగలదు. అనగా ఈ వ్యక్తి ఈ విధంగా ప్రార్థిస్తే అతని విధివ్రాత ఈ విధంగా మారుతుందని వ్రాయబడి ఉంటుంది. దీని గురించియే దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఇలా స్పష్ట పర్చారు: అల్లాహ్‌ను ప్రార్థించటం వల్లనే విధివ్రాత మారుతుంది.

## ధార్మిక అంశం 72: జీవితం ప్రసాదించటం, మృత్యువునివ్వటం, ఈ రెంటి అధికారం అల్లాహ్ చేతిలోనే ఉంటుంది.

هُوَ الَّذِىْ يُحْيِىْ وَ يُمِيْتُ فَإِذَا قَضٰى أَمْرًا فَإِنَّمَا يَقُوْلُ لَهُ كُنْ فَيَكُوْنُ ۝

అనువాదం: "అల్లాహ్ ఒక్కడే జీవితం ప్రసాదించగలడు, మృత్యువు నివ్వగలడు. ఆయన ఏదైనా చేయాలని నిర్ణయిస్తే, ఆ పని జరిగి తీరాలని ఆదేశించగానే అది జరిగిపోతుంది."

(సూరయే మూమిన్: 68)

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كُنَّا مَعَ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ بِذَاتِ الرِّقَاعِ فَإِذَا أَتَيْنَا عَلَى شَجَرَةٍ ظَلِيلَةٍ تَرَكْنَاهَا لِلنَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَجَاءَ رَجُلٌ مِنَ الْمُشْرِكِينَ وَسَيْفُ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ مُعَلَّقٌ بِالشَّجَرَةِ فَاخْتَرَطَهُ فَقَالَ تَخَافُنِي قَالَ لَا قَالَ فَمَنْ يَمْنَعُكَ مِنِّي؟ قَالَ: **اللّٰهُ** رواه البخاري -- وَ فِي رِوَايَةِ اَبِي بَكْرٍ الإِسْمَاعِيلِي فِيْ صَحِيحِهِ قَالَ: **مَنْ يَمْنَعُكَ مِنِّي؟** فَقَالَ كُنْ خَيْرَ آخِذٍ أَوْرَدَهُ النَّوَوِيُّ (١)

అనువాదం: జాబిర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: మేము ఒకసారి దైవ ప్రవక్తకు తోడుగా నున్నపుడు విశ్రాంతి కొరకు ఒక చోట మకాము వేశాము. ఒక దట్టమైన

1) సహీహ్ సుననె తిర్మిజీ అల్‌బాని 2/2516

వృక్షం నీడలో విశ్రాంతికై దైవప్రవక్త కొరకు పడక ఏర్పాటు చేశాము. దైవ ప్రవక్త తన కరవాలాన్ని చెట్టు కొమ్మపై వ్రేలాడ గట్టి పడకపై నిద్రించు చుండగా, దూరం నుండి ఒక శత్రువు చూసి, దుస్సంకల్పంతో సమీపానికి వచ్చి ఆ కరవాల్నాన్ని తీసుకున్నాడు. ఇంతలో దైవ ప్రవక్త నిద్ర నుండి లేచారు. అపుడు ఆ శత్రువిలా ప్రశ్నించాడు. నేనంటే నీకు భయం లేదా? నాకు భయం లేదని ప్రవక్త జవాబిచ్చారు. మరల ఆ శత్రువిలా అన్నాడు. ఇక నా దెబ్బ నుండి నిన్ను రక్షించేవారెవరు? అల్లాహ్ ఒక్కడే నన్ను రక్షిస్తాడని ప్రవక్త జవాబిచ్చారు.

(బుఖారీ గ్రంథం)

మరొక గ్రంథంలో ఇలా ఉంది: అల్లాహ్ నామం స్మరించినప్పుడు శత్రువు చేతి నుండి కరవాలం జారి క్రింది పడింది. అప్పుడు దైవ ప్రవక్త కరవాలాన్ని తీసుకుని ఇక నా చేతి దెబ్బ నుండి నిన్నెవరు రక్షిస్తారని ఎదురు ప్రశ్న వేశారు. అపుడతను భయపడుతూ క్షమాపణ వేడుకున్నాడు. కరుణామయులైన దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) ప్రతీకారం తీర్చుకోకుండా, అతన్ని క్షమించి విడిచిపెట్టారు. (నవవీ)[1]

సుగుణ విశేషణాల యందు అల్లాహ్ యొక్క అద్వితీయతకు భంగం కలిగించే కొన్ని ధర్మ విరుద్ధ నమ్మకాలు.

1. లోక కార్య నిర్వహణలో అల్లాహ్‌కు తోడుగా ప్రవక్తలు, వలీలు, పీరులు ఉంటారని నమ్మటం మూఢం మరియు మహా పాపం.(ధార్మిక ఆదేశం: 48)

2. భూమ్యాకాశాల ఖజానాల గురించి అధికారం కలిగి ఉండటంలో అల్లాహ్‌కు తోడుగా ప్రవక్తలు, వలీలు, పీరులు భాగస్వామ్యం కలిగి ఉంటారని నమ్మటం మూఢం మరియు మహాపాతకం. (ధార్మిక ఆదేశం: 49)

3. తీర్పు దినాన సిఫారసు చేసే అనుమతి ఇవ్వటం, ఇవ్వకపోవటం, సిఫారసును ఆమోదించటం, ఆమోదించకపోవటం, సత్ఫలమివ్వటం, దుష్ఫలమివ్వటం, పుణ్య మొసంగటం, శిక్షించటం, మొదలగు దైవాధికారాల్లో అల్లాహ్‌తోపాటు ప్రవక్తలకు, వలీలకు, పీర్లకు భాగస్వామ్యం ఉంటుందని నమ్మటం మూఢం మరియు ఘోర పాతకం.

(ధార్మిక ఆదేశం: 50)

4. అగోచర జ్ఞానం కలిగి ఉండటం, సర్వలోక జ్ఞానం కలిగి ఉండటం, మొదలగు దైవ శక్తుల యందు అల్లాహ్‌తోపాటు ప్రవక్తలకు, వలీలకు, పీర్లకు కూడా

1) బుఖారి, రియాజుస్సాలిహీన్ 1/267 వ హదీసు.

భాగస్వామ్యం ఉంటుందని నమ్మటం మూఢం మరియు ఘోర పాపం.
(ధార్మిక అదేశాలు: 56, 58)

5. మనసులను మార్చటం, సన్మార్గ, సత్కార్య ఆచరణ అనుగ్రహించటం మొదలగు దైవాధికారాల యందు అల్లాహ్‌తోపాటు ప్రవక్తలకు, వలీలకు, పీర్లకు, కూడా భాగస్వామ్యం ఉంటుందని నమ్మటం మూఢం మరియు ఘోర పాతకం.
(ధార్మిక ఆదేశాలు: 61, 67, 68)

6. ఆహారం విశాలంగాను, స్వల్పంగాను ఒసంగటం, స్వస్థత నివ్వటం, రోగానికి గురి చేయటం. లాభనష్టాలు కలిగించటం, జీవన్మరణాలివ్వటం మొదలగు దైవాధికారాల్లో అల్లాహ్‌తోపాటు ప్రవక్తలకు, వలీలకు, పీర్లకు కూడా భాగస్వామ్యం ఉంటుందని నమ్మటం మూఢం మరియు ఘోరం పాతకం.
(ధార్మిక ఆదేశాలు: 62, 63, 66, 69, 71)

7. సంతానం ఇవ్వటం, ఇవ్వక పోవటం, ఆడ-మగ సంతానం ప్రసాదించటం మొదలగు దైవ శక్తుల్లో ప్రవక్తలకు, వలీలకు, పీర్లకు కూడా భాగస్వామ్యం ఉంటుందని నమ్మటం మూఢం మరియు ఘోరపాపం. (ధార్మిక ఆదేశాలు: 64, 65)

8. ఇహ పర లోకాల శుభభాగ్యాలు ప్రసాదించే శక్తి అల్లాహ్‌తో పాటు ప్రవక్తలకు, వలీలకు, పీర్లకు కూడా ఉంటుందని నమ్మటం మూఢం మరియు ఘోర పాతకం.
(ధార్మిక ఆదేశం: 60)

9. మానవ మనస్సుల్లోని రహస్యాలు అల్లాహ్‌కు మాత్రమేకాక, ప్రవక్తలకు, వలీలకు, పీర్లకు కూడా తెలుస్తాయని నమ్మటం మూఢం మరియు ఘోర పాపం.
(ధార్మిక ఆదేశం: 59)

# تَعْرِيفُ الشِّرْكِ وَ أَنْوَاعُهُ

# 10. దైవత్వంలో అల్లాహ్‌కు సాటి కల్పించటం- దాని రకాలు

ధార్మిక అంశం73: అల్లాహ్‌కు సాటి కల్పించటం రెండు విధాలుగా జరుగుతుంది; 1. ఘోరం, 2, స్వల్పం

ధార్మిక అంశం 74: అల్లాహ్ తన దైవత్వంలో, ఆరాధనా అర్హతలో, తన ప్రత్యేక సుగుణ విశేషణాల్లో అద్వితీయుడు, సాటిలేని వాడు. కావున దైవత్వంలో, ఆరాధనా అర్హతలో, సుగుణ విశేషణాల్లో అల్లాహ్‌తో పాటు వేరే యే సజీవికైనా, నిర్జీవికైనా భాగస్వామ్యం ఉంటుందని నమ్మటం ఘోర పాపం, భయంకర ద్వైతం మరియు బహుదైవారాధన అవుతుంది.

ధార్మిక అంశం 75: అల్లాహ్‌కు సాటి కల్పించువాడు నరకాగ్ని శిక్షలో శాశ్వతంగా ఉంటాడు.

عَنْ عَبْدِاللّٰهِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ مَاتَ يَجْعَلُ لِلّٰهِ نِدًّا أُدْخِلَ النَّارَ رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా హెచ్చరించారు: ఎవరైనా సరే, దైవత్వంలో అల్లాహ్‌కు భాగస్థులున్నారని నమ్మకం కలిగి మరణిస్తే అతడికి శాశ్వత నరకాగ్ని ప్రవేశం తప్పదు. (బుఖారీ గ్రంథం)[1]

ధార్మిక అంశం76: అల్లాహ్ యొక్క దైవత్వం, ఆరాధనా అర్హత, సద్విశేషణాలు,

1) కితాబుల్ ఈమాన్

మొదలగు వాటి యందు ఇతరులకు భాగస్వామ్యం కల్పించటం నిషేధం. దీన్నే బహుదైవారాధన అంటారు. అంతేకాక అల్లాహ్‌ను సంతుష్ట పర్చడానికి బదులు పరుల పొగడ్త కొరకు సత్కార్యాలు చేయటం, అల్లాహ్ పేర కాక పరుల పేర ప్రమాణం చేయటం మొదలగునవి కూడా బహుదైవారాధనా పరిధిలోకే వస్తాయి.

عَنْ مَحْمُودِ بْنِ لَبِيدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ إِنَّ أَخْوَفَ مَا أَخَافُ عَلَيْكُمُ الشِّرْكُ الْأَصْغَرُ قَالُوا وَمَا الشِّرْكُ الْأَصْغَرُ يَا رَسُولَ اللّٰهِ؟ قَالَ الرِّيَاءُ رَوَاهُ أَحْمَدُ (١)

అనువాదం: ముహమ్మద్ బిన్ లబీద్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా హెచ్చరించారు: మీరు స్వల్పద్వైతానికి పాల్పడతారేమోనని భయంగా ఉంది. అపుడు ఆయన అనుచరులిలా ప్రశ్నించారు: ఓ దైవ ప్రవక్తా! స్వల్ప ద్వైతమంటే యేమిటి? ఈ ప్రశ్నకు దైవ ప్రవక్త ఇలా జవాబిచ్చారు: సంకల్ప శుద్ధి లేకుండటం. అనగా సత్కార్యాలు దైవ సంతుష్టి కొరకు కాకుండా పరుల పొగడ్త కొరకు చేయటం. (ముస్నదె అహ్మద్ గ్రంథం)[1]

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ فَإِنِّي سَمِعْتُ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ مَنْ حَلَفَ بِغَيْرِ اللّٰهِ فَقَدْ كَفَرَ أَوْ أَشْرَكَ رَوَاهُ التِّرْمِذِيُّ (صَحِيح)

అనువాదం: ఉమర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా హెచ్చరించారు: ఎవరైనాసరే అల్లాహ్ పేర తప్ప, ఇతరుల పేర ప్రమాణం చేస్తే, వారు అవిశ్వాసులుగా, బహు దైవారాధకులుగా పరిగణింప బడతారు. (తిర్మిజీ గ్రంథం)[2]

గమనిక:

1. స్వల్ప ద్వైతానికుదాహరణలు దానికి సంబంధించిన అధ్యాయంలో తెలుసుకోగలరు.

1) మిష్కాత్ బాబుర్రియా వస్సుమఅ
2) సహీహ్ సుననె తిర్మిజీ, అల్‌బాని, 3/3389 వ హదీసు.

2. ఘోర ద్వైతానికి పాల్పడేవాడు ఇస్లాం ధర్మం పరిధి నుండి బహిష్కృతుడవుతాడు. అంతేకాక నరకాగ్నిలో శాశ్వతంగా ఉంటాడు. స్వల్ప ద్వైతానికి పాల్పడేవాడు ఇస్లాం ధర్మం పరిధి నుండి బహిష్కృతుడు కాడు కానీ ఘోరపాతకం చేసిన వాడవుతాడు, దాని శిక్ష కూడా నరకాగ్నియే, కానీ, అల్లాహ్ అతనికి విముక్తి నిచ్చేవరకు అందులోనే ఉంటాడు. కానీ యెవరైనా స్వల్ప ద్వైతాన్ని విడనాడకుండా ఉంటే, అతని చేత ఘోర ద్వైతం కూడా జరుగుతుంది.

ధార్మిక అంశం 77: అంతర్గత ద్వైతం అనగా మనసులో దాగి ఉండు ద్వైత విశ్వాసం. ఇది స్వల్పం కూడా కావచ్చు, ఉదాహరణకు సత్కార్యాల ద్వారా పరుల పొగడ్త కోరటం, అలాగే అది ఘోరం కూడా కావచ్చు, ఉదాహరణకు వంచకుల కపట విశ్వాసం.

عَنْ أَبِي سَعِيدٍ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ خَرَجَ عَلَيْنَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ وَنَحْنُ نَتَذَاكَرُ الْمَسِيحَ الدَّجَّالَ فَقَالَ أَلَا أُخْبِرُكُمْ بِمَا هُوَ أَخْوَفُ عَلَيْكُمْ عِنْدِي مِنَ الْمَسِيحِ الدَّجَّالِ؟ قَالَ قُلْنَا بَلَى! فَقَالَ الشِّرْكُ الْخَفِيُّ أَنْ يَقُومَ الرَّجُلُ يُصَلِّي فَيُزَيِّنُ صَلَاتَهُ لِمَا يَرَى مِنْ نَظَرِ رَجُلٍ رَوَاهُ اِبْنُ مَاجَةَ (٢) (صَحِيح)

అనువాదం: అబూ సయీద్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు. ఒకరోజు మేము మస్జిద్‌లో కూర్చుని అతి దుర్మార్గుడైన దజ్జాల్ గురించి మాట్లాడుకొనుచుండగా దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) మా వద్దకు వచ్చి ఇలా ప్రశ్నించారు: దుర్మార్గుడైన దజ్జాల్ కంటే ఎక్కువగా మీకు హాని కలిగించే ఒక భయంకర విషయం గురించి మీకు తెలుపనా? అపుడు మేమందరం ఉత్సుకతతో మాకు తప్పక తెలపండని కోరాము. ఇది విని దైవప్రవక్త ఇలా పలికారు: అది అంతర్గత ద్వైతం. అనగా ఎవరైనా వ్యక్తి నమాజ్ ఆచరణ ప్రారంభించి, ఇతరులు చూస్తున్నారని, వారి పొగడ్త పొందాలని నమాజులు ఎక్కువగా ఆచరించటం. అంటే ఇది కూడా ఒక విధమైన బహుదైవారాధనయేనన్నమాట.

(ఇబ్నెమాజా గ్రంథం)[1]

1) సహీహ్ సుననె ఇబ్నెమాజా, అల్‌బాని, 4204

## اَلشِّرْكُ فِىْ ضَوْءِ الْقُرْآن

# 11. దివ్య ఖుర్‌ఆన్ ద్వారా ద్వైత విశ్వాస ఖండన

ధార్మిక అంశం 78: అల్లాహ్‌కు సాటి కల్పించటం అత్యంత అజ్ఞానం.

ధార్మిక అంశం 79: ఏ వ్యక్తియైనా సరే, ప్రవక్త అయినాసరే అల్లాహ్‌కు భాగస్వాములను కల్పిస్తే అతని సత్కార్యాలన్నీ వృధా అవుతాయి.

قُلْ أَفَغَيْرَ اللهِ تَأْمُرُوْنِّىْ أَعْبُدُ أَيُّهَا الْجَاهِلُوْنَ ۝ وَ لَقَدْ أُوْحِىَ إِلَيْكَ وَ إِلَى الَّذِيْنَ مِنْ قَبْلِكَ لَئِنْ أَشْرَكْتَ لَيَحْبَطَنَّ عَمَلُكَ وَ لَتَكُوْنَنَّ مِنَ الْخَاسِرِيْنَ ۝

(٦٥-٦٤:٣٩)

అనువాదం: ఓ ప్రవక్తా! ఇలా ప్రకటించుము: "ఓ అజ్ఞానులారా! నేను మీ మాట విని అల్లాహ్‌ను విడిచి ఇతరులను పూజించాలా? ఓ ప్రవక్తా! అల్లాహ్ సమక్షం నుండి నీకు మరియు నీకంటే ముందు వచ్చిన ప్రవక్తలకు ఇవ్వబడిన సందేశమేమనగా అల్లాహ్ ఆరాధనలో ఇతరులకు భాగస్వాములు కల్పిస్తే, నీ కార్యాలన్నీ వృధా అవుతాయి. అంతేకాక నీవు వినాశానికి గురవుతావు."

(సూరయే జుమర్: 64-65)

ధార్మిక అంశం 80: అల్లాహ్‌కు భాగస్వాములను కల్పించువాడు ఆకాశాల ఉన్నత స్థానం నుండి భూమిలోని నీచ స్థానానికి పారవేయబడతాడు. అంతేకాక వివిధ దుష్ట మార్గాల ఊబిలో చిక్కుకుని, చివరకు వినాశానికి గురువుతాడు.

وَمَنْ يُشْرِكْ بِاللّٰهِ فَكَأَنَّمَا خَرَّ مِنَ السَّمَآءِ فَتَخْطَفُهُ الطَّيْرُ أَوْ تَهْوِىْ بِهِ الرِّيْحُ فِىْ مَكَانٍ سَحِيْقٍ ○ (٣١:٢٢)

అనువాదం: "ఎవరైనా సరే అల్లాహ్‌కు సాటి కల్పిస్తే, అల్లాహ్ పూజలో ఇతరులకు భాగమిస్తే, అతడి పర్యవసానానికి ఉదాహరణ యేమిటంటే ఎవరైనా వ్యక్తి ఆకాశం నుండి పారవేయబడినపుడు క్రూర పక్షులు- దుర్మార్గ మతాచారులు అతన్ని కరచుకుని ఇటునటు పారవేస్తాయి. లేదా పెనుగాలులు- మనోకాంక్షలు అతన్ని పైకెత్తి నిర్మానుష్య సుదూర ప్రాంతంలో పారవేస్తాయి. అక్కడతను వినాశానికి గురికాక తప్పదు. అల్లాహ్‌కు సాటి కల్పించువారు కూడా ఇదే పర్యవసానానికి గురవుతారు."

(సూరయే హజ్:31)

ధార్మిక అంశం 81: ద్వైత మతస్థుల యెదుట అల్లాహ్ యొక్క ఏక దైవత్వాన్ని ప్రస్తావిస్తే వాళ్లు మనస్సులను మాడ్చుకుంటారు.

وَ إِذَا ذُكِرَ اللّٰهُ وَحْدَهُ اشْمَأَزَّتْ قُلُوْبُ الَّذِيْنَ لاَ يُؤْمِنُوْنَ بِالْآخِرَةِ وَ إِذَا ذُكِرَ الَّذِيْنَ مِنْ دُوْنِهِ إِذَا هُمْ يَسْتَبْشِرُوْنَ ○ (٤٥:٣٩)

అనువాదం: "అంతిమ దిన సంభవాన్ని తిరస్కరించే అవిశ్వాసుల యెదుట అల్లాహ్ ఒక్కడే దేవుడని పలికితే వారి మనసులు మాడిపోతాయి. కానీ అల్లాహ్ తప్ప ఇతరుల ప్రస్తావన వస్తే వారి మనసులు సంతసంతో వికసిస్తాయి."

(సూరయే జుమర్ : 45)

ధార్మిక అంశం 82: అల్లాహ్‌కు సాటి కల్పించమని, అల్లాహ్‌తో పాటు ఇతరులను పూజించమని ఎవరు చెప్పినాసరే, తల్లిదండ్రులైనా, గురువులైనా, మత విద్వాంసులైనా- ఈ విధంగా ఆ దుష్కార్యం చేయమని యెవరు చెప్పినా వారి మాట వినరాదు.

وَ وَصَّيْنَا الْإِنْسَانَ بِوَالِدَيْهِ حُسْنًا وَ إِنْ جَاهَدَاكَ لِتُشْرِكَ بِىْ مَا لَيْسَ لَكَ بِهِ عِلْمٌ فَلاَ تُطِعْهُمَا إِلَىَّ مَرْجِعُكُمْ فَأُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ○ (٨:٢٩)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా స్పష్టపర్చెను: "మా ఆదేశమేమనగా ప్రతి వ్యక్తి తన తల్లిదండ్రుల పట్ల అతి మంచి విధంగా ప్రవర్తించాలి. కానీ నాకు సాటి కల్పించమని, నాతోపాటు ఇతరులను కూడా పూజించమని చెప్పి తల్లి దండ్రులు బలవంతం చేసినాసరే వారి మాట వినరాదు. చివరకు మీరందరూ నా వద్దకే మరలి రాక తప్పదు. ఇప్పుడు మీరు చేయుచున్న సర్వకార్యాల గురించి అప్పుడు మీకు తెలుపుతాను."

(సూరయే అన్కబూత్:8)

ధార్మిక అంశం 83: ఏక దైవోపాసకులైన పురుషులు, స్త్రీలు మరియు బహు దైవారాధకులైన స్త్రీలు, పురుషుల మధ్య వివాహం నిషేధం.

وَلاَ تَنْكِحُوا الْمُشْرِكَاتِ حَتَّى يُؤْمِنَّ وَ لأَمَةٌ مُؤْمِنَةٌ خَيْرٌ مِّنْ مُشْرِكَةٍ وَّ لَوْ أَعْجَبَتْكُمْ وَ لاَ تُنْكِحُوا الْمُشْرِكِيْنَ حَتَّى يُؤْمِنُوْا وَ لَعَبْدٌ مُؤْمِنٌ خَيْرٌ مِّنْ مُشْرِكٍ وَّ لَوْ أَعْجَبَكُمْ ○ (٢٢١:٢)

అనువాదం: "ఓ ముస్లింలారా! బహు దైవారాధక స్త్రీలను వివాహమాడవద్దు కానీ ఆ స్త్రీలు ఇస్లాం స్వీకరిస్తే ఫరవాలేదు. బహు దైవారాధక స్త్రీ ఎంత అందగత్తె యైనా సరే, ఆమెకంటే ఒక సామాన్య ముస్లిం స్త్రీ ఎంతో మేలు. ఓ ముస్లింలారా! బహు దైవారాధక పురుషులకు మీ కుమార్తెలనిచ్చి వివాహం చేయవద్దు. బహు దైవారాధక పురుషుడు ఎంత అందగాడైనా సరే, అతని కంటే ఒక సామాన్య ముస్లిం పురుషుడు ఎంతో మేలు."

(సూరయే బఖరా: 221)

ధార్మిక అంశం 84: బహు దైవారాధకులు ఇస్లాం స్వీకరించకుండా తమ దుష్ట విశ్వాస స్థితిలోనే మరణిస్తే వారి క్షమాపణ కొరకు దేవుని ప్రార్థించరాదు.

مَا كَانَ لِلنَّبِيِّ وَالَّذِيْنَ آمَنُوْا أَنْ يَّسْتَغْفِرُوْا لِلْمُشْرِكِيْنَ وَ لَوْ كَانُوْا أُوْلِيْ قُرْبٰى مِنْ بَعْدِ مَا تَبَيَّنَ لَهُمْ أَنَّهُمْ أَصْحَابُ الْجَحِيْمِ ○ (١١٣:٩)

అనువాదం: "బహు దైవారాధకులు- అల్లాహ్‌ను విడిచి ఇతరులను పూజించువారు శాశ్వత నరక వాసులని స్పష్టమయ్యెను కాబట్టి, వారు యెంత సమీప బంధువులైనాసరే, వారి కొరకు క్షమాపణ

కోరే అనుమతి ప్రవక్తకూ లేదు, ఇతర విశ్వాసులకూ లేదు."
(సూరయే తౌబా: 113)

ధార్మిక అంశం 85: బహు దైవారాధకులకు స్వర్గ ప్రవేశం నిషేధం, మరియు వారు నరకం లోనే శాశ్వతంగా ఉంటారు.

وَ قَالَ الْمَسِيْحُ يٰبَنِيْٓ اِسْرَآئِيْلَ اعْبُدُوْا اللّٰهَ رَبِّيْ وَ رَبَّكُمْ اِنَّهٗ مَنْ يُّشْرِكْ بِاللّٰهِ فَقَدْ حَرَّمَ اللّٰهُ عَلَيْهِ الْجَنَّةَ وَمَاْوٰىهُ النَّارُ وَمَا لِلظّٰلِمِيْنَ مِنْ اَنْصَارٍ ○ (٥:٧٢)

అనువాదం: దైవ ప్రవక్త ఈసా (యేసుక్రీస్తు) ఈ విధంగా బోధించెను: "ఓ ఇస్రాయీలీయులారా! నా ప్రభువు మరియు మీ అందరి ప్రభువైన అల్లాహ్‌నే పూజించండి. అతి నిశ్చయమేమిటంటే ఎవరైతే అల్లాహ్‌కు సాటి కల్పిస్తారో వారి కొరకు అల్లాహ్ స్వర్గాన్ని నిషేధ పర్చెను. నరకాగ్నియే వారి శాశ్వత నివాసం, అంతేకాక ఆ దుర్మార్గులను రక్షించే వారెవరూ ఉండరు."
(సూరయే మాయిదా: 72)

اِنَّ الَّذِيْنَ كَفَرُوْا مِنْ اَهْلِ الْكِتٰبِ وَ الْمُشْرِكِيْنَ فِيْ نَارِ جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَا اُولٰٓئِكَ هُمْ شَرُّ الْبَرِيَّةِ ○ (٩٨:٦)

అనువాదం: "అతి నిశ్చయమేమిటంటే- దైవ గ్రంథం ఇవ్వబడిన తర్వాత కూడా దైవ ధర్మాన్ని తిరస్కరించిన అవిశ్వాసులు- యూదులు, క్రైస్తవులు మరియు అల్లాహ్‌ను విడిచి ఇతరులను పూజించు బహు దైవారాధకులు మొదలగు వారందరూ నరకాగ్నిలో శాశ్వతంగా ఉంటారు. వారందరూ అతి దిగజారిన నీచులు."
(సూరయే బయ్యినా: 6)

ధార్మిక అంశం 86: దివ్య ఖుర్‌ఆన్‌లోని కొన్ని ఉపమానాల ద్వారా ద్వైత మత ఖండన

١ – مَثَلُ الَّذِيْنَ اتَّخَذُوْا مِنْ دُوْنِ اللّٰهِ اَوْلِيَآءَ كَمَثَلِ الْعَنْكَبُوْتِ اِتَّخَذَتْ بَيْتًا وَ اِنَّ اَوْهَنَ الْبُيُوْتِ لَبَيْتُ الْعَنْكَبُوْتِ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ○ (٢٩:٤١)

అనువాదం: సాలె పురుగు తన గూడు అల్లుకొని దాన్ని తన రక్షణ స్థావరంగా భావించినట్లే, బహు దైవారాధకులు అల్లాహ్‌ను విడిచి, బూటకపు దేవుళ్లను కల్పించుకుని, వాళ్లే తమ రక్షకులని భావిస్తుంటారు. కానీ యదార్థమేమిటంటే సాలె పురుగు గూడు

అతి బలహీనమైనది. రక్షణ కల్పించలేనిది. అలాగే బూటకపు దేవుళ్లు కూడా అశక్తులే. కాని బహుదైవారాధకులు అర్థం చేసుకుంటే ఎంత బాగుంటుంది.

(సూరయే అన్కబూత్:41)

٢- يَا أَيُّهَا النَّاسُ ضُرِبَ مَثَلٌ فَاسْتَمِعُوا لَهُ إِنَّ الَّذِينَ تَدْعُونَ مِنْ دُونِ اللهِ لَنْ يَخْلُقُوا ذُبَابًا وَلَوِ اجْتَمَعُوا لَهُ وَإِنْ يَسْلُبْهُمُ الذُّبَابُ شَيْئًا لَا يَسْتَنْقِذُوهُ مِنْهُ ضَعُفَ الطَّالِبُ وَالْمَطْلُوبُ ○ مَا قَدَرُوا اللهَ حَقَّ قَدْرِهِ إِنَّ اللهَ لَقَوِيٌّ عَزِيزٌ ○ (٢٢:٧٣-٧٤)

అనువాదం: "ఓ ప్రజలారా! మీ కొరకు ఒక ఉపమానం పేర్కొనబడుచున్నది. శ్రద్ధగా వినుము, అల్లాహ్‌ను విడిచి మీరు ఏ చిల్లర దేవుళ్లనైతే పూజిస్తున్నారో వాళ్లందరూ కలిసి యేకమైనాసరే కనీసం ఒక్క ఈగనైనా సృష్టించలేరు. సృష్టించటం మాట అటుంచి ఒక మామూలు ఈగ వారి ఎదుటి నుండి ఒక చిన్న వస్తువు తీసుకొని ఎగిరిపోతే దాన్ని కూడా వాపసు తీసుకోలేరు. ఈ విధంగా ఆరాధకులును, ఆరాధ్యులును అశక్తులే. వాళ్లు అల్లాహ్ యొక్క యదార్థ ఔన్నత్యాన్ని గ్రహించలేదు. అల్లాహ్ అతి నిశ్చయంగా అతి శక్తివంతుడు."

(సూరయే హజ్: 73-74)

٣- وَالَّذِينَ يَدْعُونَ مِنْ دُونِهِ لَا يَسْتَجِيبُونَ لَهُمْ بِشَيْءٍ إِلَّا كَبَاسِطِ كَفَّيْهِ إِلَى الْمَاءِ لِيَبْلُغَ فَاهُ وَمَا هُوَ بِبَالِغِهِ وَمَا دُعَاءُ الْكَافِرِينَ إِلَّا فِي ضَلَالٍ ○ (١٣:١٤)

అనువాదం: "బహు దైవారాధకులు అల్లాహ్‌ను విడిచి ఏ బూటకపు దేవుళ్లనైతే ప్రార్థిస్తున్నారో, వాళ్లు ఏ మాత్రమూ ఆలకించలేరు.ఒక్క మాటైనా జవాబుగా పలుకలేరు. వారి ఉపమానమేమనగా ఎవరైనా వ్యక్తి దాహం తీర్చుకోవడానికి నీటి యెదుట కూర్చుని, తన రెండు చేతులు చాచి, ఆ నీరు స్వయంగా వచ్చి నోటిలో పడాలని కోరితే అది యేనాటికీ జరగదు. ధర్మ తిరస్కారుల ప్రార్థనలు బూడిదలో పోసిన పన్నీరు వలెనే వృథా అవుతాయి."

(సూరయే రఅద్: 14)

٤- ضَرَبَ اللهُ مَثَلًا رَجُلًا فِيهِ شُرَكَاءُ مُتَشَاكِسُونَ وَرَجُلًا سَلَمًا لِرَجُلٍ هَلْ يَسْتَوِيَانِ مَثَلًا الْحَمْدُ لِلّٰهِ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُونَ ○ (٣٩:٢٩)

అనువాదం: అల్లాహ్ పేర్కొన్న ఉపమానం: ఒకవైపు పరస్పరం కలహించుకొను అనేక యజమానులకు విధేయుడైన ఒక దాసుడు, మరొక వైపు ఒకే ఒక యజమానికి విధేయుడైన ఒక దాసుడు, వారిద్దరూ సరి సమానులు కాగలరా? సర్వస్తోత్రాలు అల్లాహ్‌కే అంకితం. కానీ అనేక మంది తెలుసుకోవటం లేదు."

(సూరయే జుమర్: 39)

٥– ضَرَبَ لَكُمْ مَثَلاً مِّنْ أَنفُسِكُمْ هَلْ لَّكُم مِّنْ مَا مَلَكَتْ أَيْمَانُكُمْ مِّنْ شُرَكَآءَ فِي مَا رَزَقْنَاكُمْ فَأَنْتُمْ فِيهِ سَوَآءٌ تَخَافُونَهُمْ كَخِيفَتِكُمْ أَنفُسَكُمْ كَذَالِكَ نُفَصِّلُ الْآيَاتِ لِقَوْمٍ يَعْقِلُونَ ٥ (٢٨:٣٠)

అనువాదం: అల్లాహ్ మీ గురించి పేర్కొన్న ఉపమానం: "మీ ఆధీనంలో నున్న మీ బానిసలు మేము మీకు ప్రసాదించిన ఆస్తుల్లో మీకు భాగస్వాములు కాగలరా? మీ సంపదల్లో మీరు, మీ బానిసలు సరిసమానులు కాగలరా? మీరు తోటివారికి భయపడినట్లే బానిసలకు కూడా భయపడతారా? ఈ విధంగా మేము బుద్ధి జ్ఞానం గల వారి కొరకు మా నిదర్శనాలను స్పష్టపర్చుచున్నాము."

(సూరయే రూం: 28)

٦– ضَرَبَ اللهُ مَثَلاً عَبْدًا مَّمْلُوكًا لاَّ يَقْدِرُ عَلَى شَيْءٍ وَّ مَنْ رَّزَقْنَاهُ مِنَّا رِزْقًا حَسَنًا فَهُوَ يُنْفِقُ مِنْهُ سِرًّا وَّ جَهْرًا هَلْ يَسْتَوُونَ اَلْحَمْدُ لِلّٰهِ بَلْ أَكْثَرُهُمْ لاَ يَعْلَمُونَ ٥ (٧٥:١٦)

అనువాదం: అల్లాహ్ పేర్కొన్న ఉపమానం: "ఒక వైపు ఎటు వంటి స్వేచ్ఛా, స్వతంత్రమూ, అధికారమూ శక్తీ లేని ఒక బానిస; మరొక వైపు మా సమక్షం నుండి అసంఖ్యాక సంపదలు పొంది వాటిని తన ఇచ్ఛ ప్రకారం బహిరంగంగా, రహస్యంగా వ్యయ పర్చు వ్యక్తి; అయితే ఈ ఇద్దరూ సరి సమానులు కాగలరా? కాజాలరు! కానీ అనేక మంది అర్థం చేసుకోవటం లేదు."

(సూరయే నహ్ల్: 75)

ధార్మిక అంశం 87: ఎవరైతే ఈ లోకంలో దైవ దూతలను, ప్రవక్తలను, సజ్జనులను, వలీలను పూజిస్తుంటారో, ప్రళయ దినాన ఆ పూజకులకు వ్యతిరేకంగా ఆ పూజితులే సాక్ష్యమిస్తారు.

ధార్మిక అంశం 88: బహు దైవారాధకులు ఈ లోకంలో అల్లాహ్‌ను విడిచి వేరే

యెవరినైతే పూజించేవారో, ఆ పూజితులు తమ పూజకులను, ప్రళయ దినాన రక్షింపజాలరు.

అ. దైవ దూతలు:

وَ يَوْمَ يَحْشُرُهُمْ جَمِيعًا ثُمَّ يَقُولُ لِلْمَلَائِكَةِ أَهٰؤُلَاءِ إِيَّاكُمْ كَانُوا يَعْبُدُونَ ○ قَالُوا سُبْحَانَكَ
أَنْتَ وَلِيُّنَا مِنْ دُونِهِمْ بَلْ كَانُوا يَعْبُدُونَ الْجِنَّ أَكْثَرُهُمْ بِهِمْ مُؤْمِنُونَ ○ (٣٤:٤٠-٤١)

అనువాదం: తీర్పు దినాన అల్లాహ్ సర్వ సృష్టిరాశులను ఒక చోట చేర్చి, ఆ తర్వాత దైవ దూతల నిలా ప్రశ్నించును: "ఏమిటీ? ఈ బహు దైవారాధకులు మిమ్ములనే ఆరాధించేవారా?" అపుడు దైవ దూతలిలా జవాబిస్తారు: "ఓ అల్లాహ్! నీవు అతి పవిత్రుడవు! మా సంబంధం నీ తోనే ఉంది, గానీ వాళ్లతో లేదు. వాళ్లు మమ్ములను కాదు, జిన్నులను ఆరాధించే వారు, అంతేకాక వారిలోని అధిక మంది జిన్నులనే విశ్వసించేవారు."

(సూరయే సబా: 40-41)

ఆ. దైవ ప్రవక్తలు:

يَوْمَ يَجْمَعُ اللهُ الرُّسُلَ فَيَقُولُ مَاذَا أُجِبْتُمْ قَالُوا لَا عِلْمَ لَنَا إِنَّكَ أَنْتَ عَلَّامُ الْغُيُوبِ ○
(٥:١٠٩)

అనువాదం: ప్రళయ దినాన అల్లాహ్ తన ప్రవక్తలనందరినీ ఒక చోట చేర్చి ఇలా ప్రశ్నించును: మీరు ప్రజలను సత్య మార్గానికి ఆహ్వానించినపుడు వారేమి సమాధాన మిచ్చారు? అపుడు ప్రవక్తలిలా జవాబిస్తారు: ఓ అల్లాహ్! మాకేమీ తెలియదు. అతి నిశ్చయంగా నీవే అగోచర విషయాల జ్ఞానం కలవాడవు.

(సూరయే మాయిదా: 109)

وَ إِذْ قَالَ اللهُ يٰعِيسَى ابْنَ مَرْيَمَ ءَأَنْتَ قُلْتَ لِلنَّاسِ اتَّخِذُونِي وَ أُمِّيَ إِلٰهَيْنِ مِنْ دُونِ اللهِ قَالَ
سُبْحَانَكَ مَا يَكُونُ لِي أَنْ أَقُولَ مَا لَيْسَ لِي بِحَقٍّ إِنْ كُنْتُ قُلْتُهُ فَقَدْ عَلِمْتَهُ تَعْلَمُ مَا فِي نَفْسِي
وَ لَا أَعْلَمُ مَا فِي نَفْسِكَ إِنَّكَ أَنْتَ عَلَّامُ الْغُيُوبِ ○ مَا قُلْتُ لَهُمْ إِلَّا مَا أَمَرْتَنِي بِهِ أَنِ اعْبُدُوا
اللهَ رَبِّي وَ رَبَّكُمْ وَ كُنْتُ عَلَيْهِمْ شَهِيدًا مَا دُمْتُ فِيهِمْ فَلَمَّا تَوَفَّيْتَنِي كُنْتَ أَنْتَ الرَّقِيبَ عَلَيْهِمْ
وَأَنْتَ عَلَىٰ كُلِّ شَيْءٍ شَهِيدٌ ○ (٥:١١٦-١١٧)

అనువాదం: ప్రళయదినాన అల్లాహ్ ఈ విధంగా ప్రశ్నించును: "ఓ ఈసా! మర్యం కుమారుడా! అల్లాహ్‌ను విడిచి నన్ను మరియు నా తల్లిని పూజించమని నీవు ప్రజలకు బోధించావా?" అపుడు ప్రవక్త ఈసా ఇలా జవాబిచ్చును: "ఓ అల్లాహ్! నీవు అతి పవిత్రుడవు. నీ అనుమతి లేనిదే

నేను ఒక్క మాటైనా పలుక జాలను. ఒక వేళ అలా పలికి ఉంటే నీకు తప్పక తెలిసి ఉండేది. నా మనసులోని ప్రతి విషయం నీకు తెలుసు. కానీ నీ మనసులోని యే విషయమూ నాకు తెలియదు. అతి నిశ్చయంగా నీకు అగోచర విషయాలన్నీ తెలుసు. నీ ఆజ్ఞ ప్రకారం నేనిలా బోధించాను:" ఓ ప్రజలారా! నా ప్రభువైన మరియు మీకందరికీ ప్రభువైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించండి. నేను వారి మధ్య ఉన్నంతకాలం పర్యవేక్షకుడిగా ఉన్నాను. కానీ నేను నీ సమక్షానికి వచ్చినప్పటి నుండి ఇక నీవే పర్యవేక్షకుడవు. అంతేకాక నీవే సర్వలోక పర్యవేక్షకుడవు.

(సూరయే మాయిదా: 116-117)

ఇ. సజ్జనులు- సత్పురుషులు:

وَ يَوْمَ يَحْشُرُهُمْ وَ مَايَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللهِ فَيَقُوْلُ ءَ أَنْتُمْ أَضْلَلْتُمْ عِبَادِىْ هَؤُلَاءِ أَمْ هُمْ ضَلُّواالسَّبِيْلَ ○ قَالُوْا سُبْحَانَكَ مَا كَانَ يَنْبَغِىْ لَنَا أَنْ نَتَّخِذَ مِنْ دُوْنِكَ مِنْ أَوْلِيَاءَ وَ لَكِنْ مَتَّعْتَهُمْ وَ أَبَاءَهُمْ حَتّٰى نَسُوْاالذِّكْرَ وَ كَانُوْا قَوْمًا بُوْرًا ○ (٢٥:١٧-١٨)

అనువాదం: అల్లాహ్ ప్రళయ దినాన బహు దైవారాధకులను మరియు వారి పూజితులను, అందరినీ ఒక చోట చేర్చి ఈ విధంగా ప్రశ్నించును: "నా దాసులను మీరు భ్రష్ట పర్చారా? లేక స్వయంగా వారే భ్రష్టులయ్యారా?" అపుడు వారిలా అంటారు: "ఓ అల్లాహ్! నీవు అతి పవిత్రుడవు! మేము నిన్ను విడిచి వేరే యెవరినీ నేస్తాలుగా ఎంచుకోజాలము. కానీ నీవు దుర్మార్గులకు, వారి తాత ముత్తాతలకు భాగ్యాలు ప్రసాదించావు. కాబట్టి వారు నీ బోధనలను విస్మరించారు. అతి నిశ్చయంగా వారు నష్ట జాతకులు."

(సూరయే ఫుర్ఖాన్: 17-18)

وَ يَوْمَ نَحْشُرُهُمْ جَمِيْعًا ثُمَّ نَقُوْلُ لِلَّذِيْنَ أَشْرَكُوْا مَكَانَكُمْ أَنْتُمْ وَ شُرَكَاؤُكُمْ فَزَيَّلْنَا بَيْنَهُمْ وَ قَالَ شُرَكَاؤُهُمْ مَاكُنْتُمْ إِيَّانَا تَعْبُدُوْنَ ○ فَكَفٰى بِاللهِ شَهِيْدًا بَيْنَنَا وَ بَيْنَكُمْ إِنْ كُنَّا عَنْ عِبَادَتِكُمْ لَغٰفِلِيْنَ ○ (١٠:٢٨-٢٩)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా స్పష్ట పర్చెను: "మేము ప్రళయ దినాన అందరినీ ఒక చోట చేర్చి బహు దైవారాధకులకు ఇలా తెలుపుతాము: మీరందరు మరియు మీ పూజితులందరు కదలకుండా ఒకే చోట నిలబడండి. అంతేకాక వారి మధ్య గల అడ్డు తెరను తొలగిస్తాము. అపుడు పూజితులు పూజకులను సంబోధించి ఇలా పలుకుతారు: మీరు మమ్ములను అసలు పూజించనే లేదు. అనగా ఆ విషయం మాకు తెలియదు. ఈ యదార్థం గురించి అల్లాహ్ ఒక్కడే సత్య సాక్ష్యం

పలుకుటకు చాలు. అంతేకాక మీరు మమ్ములను పూజించే వారని మాకు తెలియనే తెలియదు."

(సూరయే యూనుస్: 28-29)

ధార్మిక అంశం 89: బహు దైవారాధకులకు మరియు వారు పూజించు చుండిన బూటకపు దేవుళ్లకు, ప్రళయదినాన జరుగు పరాభవం గురించి ఈ విధంగా తెలుప బడింది.

أُحْشُرُوا لَّذِيْنَ ظَلَمُوْا وَ أَزْوَاجَهُمْ وَ مَا كَانُوْا يَعْبُدُوْنَ ○ مِنْ دُوْنِ اللهِ فَاهْدُوْهُمْ إِلٰى صِرَاطِ الْجَحِيْمِ ○ وَ قِفُوْهُمْ إِنَّهُمْ مَسْئُوْلُوْنَ ○ مَالَكُمْ لاَ تَنَاصَرُوْنَ ○ بَلْ هُمُ الْيَوْمَ مُسْتَسْلِمُوْنَ○ (٣٧:٢٢-٢٦)

అనువాదం: చుట్టుముట్టి, లాక్కు వచ్చి వాళ్లకు నరక మార్గం చూపించండి. వారిని విచారణ కొరకు పట్టుకుని ఉంచండి. ఆ తర్వాత ఆ బహు దైవారాధకుల నిలా ప్రశ్నించును: ఈ రోజు మీకేమైంది? పరస్పరం రక్షించుకోవటానికి ప్రయత్నం చేయరేమిటి? కానీ ఈ రోజు వారందరూ తలవంచుకుని విధేయులై నిలబడి ఉన్నారు.

(సూరయే స్వాఫ్ఫాత్: 22-26)

ధార్మిక అంశం 90: ప్రళయ దినాన బహు దైవారాధకులు దైవ శిక్షను చూసి, తమ తప్పు తెలుసుకుని, తమ తప్పుడు మతాన్ని తిరస్కరిస్తూ, తాము అల్లాహ్ యొక్క ఏక దైవత్వాన్ని విశ్వసించుచున్నామని పలుకుతారు. కానీ ఆ రోజు విశ్వసించటం వల్ల ప్రయోజనమేమీ ఉండదు.

فَلَمَّا رَأَوْ بَاْسَنَا قَالُوْا آمَنَّا بِا للهِ وَ كَفَرْنَا بِمَا كُنَّا بِه مُشْرِكِيْنَ ○ فَلَمْ يَكُ يَنْفَعُهُمْ إِيمَانُهُمْ لَمَّا رَأَوْ بَاْسَنَا سُنَّتَ اللهِ الَّتِىْ قَدْ خَلَتْ فِىْ عِبَادِهٖ وَ خَسِرَ هُنَالِكَ الْكَافِرُوْنَ ○ (٤٠:٨٤-٨٥)

అనువాదం: అవిశ్వాసులు మేము విధించు శిక్షను చూసి ఈ విధంగా వేడుకుంటారు: "అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడని మేము విశ్వసించుచున్నాము. అంతేకాక మేము ఏ బూటకపు దేవుళ్లనైతే పూజించుచుండేవారమో వారందరినీ తిరస్కరించు చున్నాము. కానీ మేము విధించు శిక్షను చూసిన తర్వాత విశ్వసించటం వల్ల, వారికి ప్రయోజన మేమీ ఉండజాలదు. అల్లాహ్ తన దాసుల కొరకు

నిర్ణయించిన నియమం ఇదే. అచ్చట అవిశ్వాసులందరూ సర్వనాశనం పొందుతారు."

(సూరయే మూమిన్: 84-85)

## ధార్మిక అంశం 91: అవిశ్వాసులకు, బహు దైవారాధకులకు దివ్య ఖుర్ఆన్ ఆహ్వానం

١- قُلْ مَنْ يُنَجِّيكُمْ مِّنْ ظُلُمَاتِ الْبَرِّ وَ الْبَحْرِ تَدْعُوْنَهُ تَضَرُّعًا وَّ خُفْيَةً لَئِنْ أَنْجَانَا مِنْ هٰذِهِ لَنَكُوْنَنَّ مِنَ الشَّاكِرِيْنَ ○ قُلِ اللّٰهُ يُنَجِّيكُمْ مِّنْهَا وَ مِنْ كُلِّ كَرْبٍ ثُمَّ أَنْتُمْ تُشْرِكُوْنَ ○ (٦:٦٣-٦٤)

అనువాదం: ఓ ప్రవక్తా! ఇలా ప్రశ్నించుము: "ఓ అవిశ్వాసులారా! ఎడారియానం మరియు సముద్రయానం యొక్క గాఢాంధకారాల్లో మిమ్ములను రక్షించి కాపాడేది ఎవరు? అటువంటి సంకట పరిస్థితుల్లో విముక్తికై మీరు వేడుకుంటూ, మెల్ల మెల్లగా ప్రార్థించేది యెవరిని? ఈ ఆపద నుండి రక్షిస్తే నీ ఉపకారస్మరణ చేస్తామని మీరు వేడుకునేది యెవరిని? ఓ ప్రవక్తా! ఇలా ప్రకటించుము: అల్లాహ్ ఒక్కడే మిమ్ములను ఈ ఆపద నుండి మరియు ప్రతి ఆపద నుండి రక్షించును. కానీ ఓ విశ్వాస ఘాతకులారా! మీరు ఆపద నుండి విముక్తి పొందిన తర్వాత మరల అల్లాహ్‌ను విడిచి బూటకపు దేవుళ్లను పూజించటం ప్రారంభిస్తారు."

(సూరయే అన్ఆం 63-64)

٢- قُلْ لِّمَنِ الْاَرْضُ وَ مَنْ فِيْهَآ إِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ○ سَيَقُوْلُوْنَ لِلّٰهِ قُلْ أَفَلَا تَذَكَّرُوْنَ ○ قُلْ مَنْ رَّبُّ السَّمٰوَاتِ السَّبْعِ وَ رَبُّ الْعَرْشِ الْعَظِيْمِ ○ سَيَقُوْلُوْنَ لِلّٰهِ قُلْ أَفَلَا تَتَّقُوْنَ ○ قُلْ مَنْ بِيَدِهِ مَلَكُوْتُ كُلِّ شَيْءٍ وَ هُوَ يُجِيْرُ وَ لَا يُجَارُ عَلَيْهِ إِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ○ سَيَقُوْلُوْنَ لِلّٰهِ قُلْ فَأَنّٰى تُسْحَرُوْنَ ○ (٢٣:٨٤-٨٩)

అనువాదం: ఓ ప్రవక్తా! ఇలా ప్రశ్నించుము: "ఓ అవిశ్వాసులారా! ఈ భూమి మరియు అందు గల సర్వ సృష్టిరాశులు ఎవరి ఆధీనంలో ఉన్నాయి? మీకు జ్ఞానం ఉంటే జవాబివ్వండి! అవన్నీ అల్లాహ్ ఆధీనంలోనే ఉన్నాయని వారు జవాబిస్తారు. అప్పుడు ఇలా ప్రశ్నించుము: అయితే మీరు సన్మార్గాన్ని అనుసరించరా? మరియు ఇలా ప్రశ్నించుము: ఏడు ఆకాశాలకు ప్రభువు, మహోన్నతాసనానికి ప్రభువు ఎవరు? వాటన్నిటికీ ప్రభువు అల్లాహ్ ఒక్కడేనని వారు జవాబిస్తారు. అపుడిలా ప్రశ్నించుము: అయితే ఇక మీరు దైవ శిక్షకు భయపడరా? ఆ తర్వాత ఇలా ప్రశ్నించుము: సర్వ వస్తువుల అధికారం యెవరి చేతిలో ఉంది?

సర్వాన్ని రక్షించువాడు, ఎవరూ తప్పించ లేని విధంగా నిర్బంధించు వాడు యెవరు? మీకు జ్ఞానం ఉంటే జవాబివ్వండి! నిశ్చయంగా అల్లాహ్ ఒక్కడేనని వారు జవాబిస్తారు. అపుడు వారికిలా తెలుపుము: అయితే మీరు బుద్ధి లేకుండా ఎక్కడ తిరుగుతున్నారు"?

٣– أَمِ اتَّخَذُوْا آلِهَةً مِّنَ الْأَرْضِ هُمْ يُنْشِرُوْنَ ○ لَوْ كَانَ فِيْهِمَا آلِهَةٌ إِلاَّ اللهُ
لَفَسَدَتَا فَسُبْحَانَ اللهِ رَبِّ الْعَرْشِ عَمَّا يَصِفُوْنَ ○ (٢١:٢١–٢٢)

(సూరయే మూమినూన్: 84-89)

అనువాదం: "'ఏమిటీ! బహు దైవారాధకులు భూమి యందు ఏర్పరచుకున్న బూటకపు దేవుళ్లు నిర్జీవుల యందు ప్రాణం పోయగలరా? ఈ భూమ్యాకాశాల్లో అల్లాహ్ కాక ఇతర అనేక దేవుళ్లు గనక ఉండి ఉంటే భూమ్యాకాశాలు సర్వనాశనం అయి ఉండేవి. మహోన్నత ఆసనానికి ప్రభువైన అల్లాహ్ బహుదైవారాధకుల తప్పుడు మాటలకు అతీతుడు, అతి పవిత్రుడు."

(సూరయే అంబియా: 21-22)

٤– أَمَّنْ جَعَلَ الْأَرْضَ قَرَارًا وَّ جَعَلَ خِلٰلَهَآ أَنْهٰرًا وَّ جَعَلَ لَهَا رَوَاسِيَ وَ جَعَلَ بَيْنَ
الْبَحْرَيْنِ حَاجِزًا ءَ إِلٰهٌ مَّعَ اللهِ بَلْ أَكْثَرُهُمْ لاَ يَعْلَمُوْنَ ○ (٢٧:٦١)

అనువాదం: భూమిని నివాస స్థలంగా ఏర్పరచింది యెవరు? దాని యందు నదులను, ప్రవహింప జేసినది యెవరు? మరియు దాన్ని కదలకుండా స్థిర పర్చడానికై పర్వతాలను నాటింది యెవరు? అంతే కాక తీపి మరియు ఉప్పు సముద్రాలు పరస్పరం కలిసిపోకుండా వాటి మధ్య అడ్డు తెర నిర్మించింది యెవరు? ఈ సర్వ కార్యాలన్నీ నిర్వహించిన అల్లాహ్‌కు తోడుగా వేరే యెవరైనా దేవుడున్నాడా? లేదు, ఉండ జాలడు. కానీ అనేక మంది అజ్ఞానంలో పడి ఉన్నారు.

(సూరయే నమల్: 61)

# اَلشِّرْكُ فِىْ ضَوْءِ السُّنَّةِ

# 12. ప్రవక్త గారి ప్రవచనాల ద్వారా ద్వైత విశ్వాస ఖండన

ధార్మిక అంశం 92: అల్లాహ్‌ను విడిచి ఇతరులను పూజించటం అత్యంత ఘోర పాతకం.

عَنْ عَبْدِ اللّٰهِ رَضِي اللّٰهُ عَنْهُ قَالَ سَأَلْتُ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ أَيُّ الذَّنْبِ أَعْظَمُ عِنْدَ اللّٰهِ؟ قَالَ: **أَنْ تجعَلَ لِلّٰهِ نِدًّا وَهُوَ خَلَقَكَ** قَالَ قُلْتُ لَهُ إِنَّ ذَٰلِكَ لَعَظِيمٌ قَالَ قُلْتُ ثُمَّ أَيٌّ؟ قَالَ: **ثُمَّ أَنْ تَقْتُلَ وَلَدَكَ مَخَافَةَ أَنْ يَطْعَمَ مَعَكَ** قَالَ قُلْتُ ثُمَّ أَيٌّ؟ قَالَ: **ثُمَّ أَنْ تُزَانِيَ حَلِيلَةَ جَارِكَ** رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: అబ్దుల్లాహ్ బిన్ మస్‌ఊద్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: నేనొకసారి దైవ ప్రవక్త నిలా ప్రశ్నించాను: అన్నిటినీ మించిన మహా పాపమేమిటి? ఆయనిలా జవాబిచ్చారు: నిన్ను సృష్టించిన, నీకు దేవుడైన అల్లాహ్‌కు సాటి కల్పించటం, అతన్ని విడిచి ఇతరులను పూజించటం. అపుడు నేనిలా అన్నాను: అది నిశ్చయంగా అతి ఘోరపాతకమే; అయితే దాని తర్వాత మహా పాతక మేమిటి? ఈ ప్రశ్నకు ఆయనిలా జవాబిచ్చారు: నీ బిడ్డలు నీకు తోడుగా అన్నం తింటే నీకు పేదరికం వస్తుందని భయపడి వారిని హత్యచేయటం. ఇది విని నేనిలా ప్రశ్నించాను: దాని తర్వాత మహా పాతకమేమిటి? ఈ ప్రశ్నకు ప్రవక్త ఇలా జవాబిచ్చారు: పొరుగింటి స్త్రీని వ్యభిచరించటం.

(ముస్లిం గ్రంథం)[1]

ధార్మిక అంశం 93: అల్లాహ్‌కు సాటి కల్పించటం, ఇతరులను పూజించటం- అన్నిటినీ మించిన దుర్మార్గం మరియు దౌర్జన్యం

عَنْ عَبْدِاللّٰهِ رَضِي اللّٰهُ عَنْهُ قَالَ لَمَّا نَزَلَتْ هَذِهِ الْآيَةُ ( **اَلَّذِينَ آمَنُوا وَلَمْ يَلْبِسُوا إِيمَانَهُمْ بِظُلْمٍ** ) شَقَّ ذَلِكَ عَلَى أَصْحَابِ رَسُولِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ وَقَالُوا أَيُّنَا لَمْ يَلْبِسْ إِيمَانَهُ بِظُلْمٍ؟ فَقَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: **إِنَّهُ لَيْسَ بِهٰذَاكَ أَلَا تَسْمَعُ إِلَى قَوْلِ لُقْمَانَ لِابْنِهِ (إِنَّ الشِّرْكَ لَظُلْمٌ عَظِيمٌ)** رَوَاهُ الْبُخَارِيُّ (٢)

1) కితాబుల్ ఈమాన్

అనువాదం: అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ముస్లింలు తమ విశ్వాసాన్ని దౌర్జన్యం ద్వారా పాడుచేసుకోకూడదని దివ్య ఖుర్ఆన్ ద్వారా తెలుపబడినపుడు ముస్లింలు కంగారు పడి ప్రవక్తగారి సమక్షానికి వచ్చి ఇలా విన్నవించుకున్నారు: ఓ ప్రవక్తా! మాలోని ప్రతి వ్యక్తి చేతా యెంతో కొంత దౌర్జన్యం జరుగుతూనే ఉంటుంది కదా? అపుడు ప్రవక్త ఇలా నచ్చ చెప్పారు: దౌర్జన్యం అంటే అది కాదు; లుఖ్మాన్ తన కుమారునికి హితవు చేస్తూ చెప్పిన మాట వినలేదా! అతను చెప్పినదేమిటంటే: అల్లాహ్‌కు సాటి కల్పించటం అతి ఘోర దౌర్జన్యం.

(బుఖారీ గ్రంథం)[1]

**ధార్మిక అంశం 94:** అల్లాహ్‌కు సాటి కల్పించటం యెంతటి మహా పాపమంటే- దాని వల్ల అల్లాహ్‌కు బాధ కలుగుతుంది, కోపం వస్తుంది

عَنْ أَبِي مُوسَى الْأَشْعَرِيِّ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ قَالَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ مَا أَحَدٌ أَصْبَرُ عَلَى أَذًى سَمِعَهُ مِنَ اللَّهِ يَدَّعُونَ لَهُ الْوَلَدَ ثُمَّ يُعَافِيهِمْ وَيَرْزُقُهُمْ رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: అబూ మూసా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (స్వఅ.వ.స) ఈ విధంగా బోధించారు: తప్పుడు మాటలు విని కూడా, అల్లాహ్ కంటే ఎక్కువగా ఓర్పు వహించి సహించే వారెవరూ లేరు. ఎందుకంటే అల్లాహ్‌కు సంతానం ఉంటుందని అవిశ్వాసులు బొంకుతున్నా సరే, అల్లాహ్ వారికి సుఖశాంతులు మరియు ఆహార పానీయాలు ప్రసాదించు చున్నాడు.

(బుఖారీ గ్రంథం)[2]

**ధార్మిక అంశం 95:** అల్లాహ్‌కు సాటి కల్పించటం అల్లాహ్‌ను తిట్టడమే అవుతుంది దీని వివరణ కొరకు ధార్మిక ఆదేశం- 29-లో ఇవ్వబడిన ప్రవచనాన్ని చూడండి.

**ధార్మిక అంశం 96:** అల్లాహ్‌కు సాటి కల్పించటం వల్ల, అల్లాహ్‌ను విడిచి ఇతరులను పూజించటం వల్ల, సత్కార్యాలన్నీ వృధా అవుతాయి.

---

1) కితాబుత్తఫ్‌సీర్ 2) కితాబుత్తౌహీద్

عَنْ مَحْمُودِ بْنِ لَبِيدٍ رَضِيَ اللَّهُ عَنْهُ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ إِنَّ أَخْوَفَ مَا أَخَافُ عَلَيْكُمُ الشِّرْكُ الْأَصْغَرُ قَالُوا وَمَا الشِّرْكُ الْأَصْغَرُ يَا رَسُولَ اللَّهِ؟ قَالَ: الرِّيَاءُ يَقُولُ اللَّهُ عَزَّ وَجَلَّ لَهُمْ يَوْمَ الْقِيَامَةِ إِذَا جُزِيَ النَّاسُ بِأَعْمَالِهِمْ اذْهَبُوا إِلَى الَّذِينَ كُنْتُمْ تُرَاءُونَ فِي الدُّنْيَا فَانْظُرُوا هَلْ تَجِدُونَ عِنْدَهُمْ جَزَاءً؟ رَوَاهُ أَحْمَدُ (٢)

అనువాదం: మహ్మూద్ బిన్ లబీద్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఈ విధంగా హెచ్చరించారు: స్వల్ప ద్వైతం మిమ్ములను నాశనం చేస్తుందని నాకు అతి భయంగా ఉంది. స్వల్ప ద్వైతం యేమిటని ఆయన అనుచరులు ప్రశ్నించగా, ప్రవక్త ఇలా జవాబిచ్చారు: సత్కార్యాల ద్వారా పరుల పొగడ్త కోరటం. అల్లాహ్ ప్రళయ దినాన ప్రజలు విచారణ జరుపుతూ అటువంటి ద్వైతానికి పాల్పడిన వారినిలా నిందించును: మీరు ప్రపంచంలో ఎవరి పొగడ్తల కొరకు సత్కార్యాలు చేసే వారో వాళ్ల దగ్గరకు వెళ్లి, వాళ్లు మీకు పుణ్యం ప్రసాదిస్తారేమో చూడండి!

(అహ్మద్ గ్రంథం)[1]

## ధార్మిక అంశం 97: బహు దైవారాధకులకు సర్వ నాశనం తప్పదు

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: اجْتَنِبُوا السَّبْعَ الْمُوبِقَاتِ قِيلَ يَا رَسُولَ اللَّهِ وَمَا هُنَّ؟ قَالَ: الشِّرْكُ بِاللَّهِ وَالسِّحْرُ وَقَتْلُ النَّفْسِ الَّتِي حَرَّمَ اللَّهُ إِلَّا بِالْحَقِّ وَأَكْلُ مَالِ الْيَتِيمِ وَأَكْلُ الرِّبَا وَالتَّوَلِّي يَوْمَ الزَّحْفِ وَقَذْفُ الْمُحْصَنَاتِ الْغَافِلَاتِ الْمُؤْمِنَاتِ رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఈ విధంగా హెచ్చరించారు: యేడు వినాశకారకాలకు అతి దూరంగా ఉండండి. అవి యేమిటని అనుచరులు ప్రశ్నించగా ప్రవక్త ఇలా జవాబిచ్చారు. అవి 1. అల్లాహ్‌కు సాటి కల్పించటం, అల్లాహ్‌ను విడిచి ఇతరులను పూజించటం. 2. గారడీ చేయటం. 3. అనవసరంగా హత్య చేయటం. 4. అనాధల సొమ్ము తినటం. 5. వడ్డీ ధనం తినటం. 6. ధర్మ యుద్ధ సమయాన వెనుదిరిగి పారిపోవటం. 7. పతివ్రతలైన, అమాయకులైన, విశ్వాసులైన ముస్లిం స్త్రీలపై అపనింద మోపటం.

(ముస్లిం గ్రంథం)[2]

---

1) సిల్‌సిలతు అహాదీసిస్సహీహా, అల్‌బాని 2/951

2) కితాబుల్ ఈమాన్

## ధార్మిక అంశం 98: దైవప్రవక్తగారు బహు దైవారాధకులను శపించారు

عَنْ عَبْدِ اللّٰهِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ اسْتَقْبَلَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ الْبَيْتَ فَدَعَا عَلَى سِتَّةِ نَفَرٍ مِنْ قُرَيْشٍ فِيهِمْ أَبُو جَهْلٍ وَأُمَيَّةُ بْنُ خَلَفٍ وَعُتْبَةُ بْنُ رَبِيعَةَ وَشَيْبَةُ بْنُ رَبِيعَةَ وَعُقْبَةُ بْنُ أَبِي مُعَيْطٍ فَأُقْسِمُ بِاللّٰهِ لَقَدْ رَأَيْتُهُمْ صَرْعَى عَلَى بَدْرٍ قَدْ غَيَّرَتْهُمُ الشَّمْسُ وَكَانَ يَوْمًا حَارًّا رَوَاهُ مُسْلِمٌ (٢)

అనువాదం: అబ్దుల్లాహ్ బిన్ మస్‌ఊద్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ఇస్లాం ప్రారంభ దశలో ఖురైష్ వంశానికి చెందిన బహు దైవారాధకులు ముస్లింలను తీవ్రంగా బాధించు చున్నందున, దైవప్రవక్తగారు పవిత్ర కాబా గృహం యెదట నిలబడి ఆరు మంది దుర్మార్గ బహు దైవారాధకులను శపించారు. వారి పేర్లు ఇవి: అబూజహల్, ఉమయ్యా బిన్ ఖలఫ్, ఉత్బా బిన్ రబీఅ, షైబా బిన్ రబీఅ, ఉఖ్బా బిన్ అబీ ముఐత్. ఇక నేను అల్లాహ్ పేర ప్రమాణం చేసి చెప్పే దేమిటంటే బద్ర్ సంగ్రామంలో ఈ ఆరుగురు శత్రువులూ ముస్లింల చేత చంపబడ్డారు. ఆ రోజు ఎండ తీవ్రత వల్ల వారి శవాల రంగు మాడి పోయింది (ముస్లిం గ్రంథం)[1]

## ధార్మిక అంశం 99: మరణించిన బహు దైవారాధకుల ఆత్మలకు పుణ్యం చేరాలని, యెవరైనా, ఎన్ని సత్కార్యాలు చేసినా సరే ప్రయోజన మేమీ ఉండ జాలదు.

గమనిక: ధార్మిక ఆదేశం- 14- లో ఇవ్వబడిన ఆధారాన్ని చూడండి.

## ధార్మిక అంశం 100: అల్లాహ్‌కు సాటి కల్పించు వారికి శాశ్వత నరక శిక్ష తప్పదు

عَنْ عَبْدِاللّٰهِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: مَنْ مَاتَ يَجْعَلُ لِلّٰهِ نِدًّا أُدْخِلَ النَّارَ رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: ఇబ్నె మస్‌ఊద్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఈ విధంగా హెచ్చరించారు: ఎవరైనా సరే అల్లాహ్‌తో పాటు ఇతర దేవుళ్లు కూడా ఉన్నారని విశ్వసిస్తూ అదే స్థితిలో మరణిస్తే, వారికి శాశ్వత నరక శిక్ష తప్పదు.

(బుఖారీ గ్రంథం)[2]

1) కితాబుల్ జిహాద్ వస్సియర్ 2) కితాబుల్ ఈమాన్ వన్నుజూర్

**ధార్మిక అంశం 101:** ఏ ప్రవక్త యైనా సరే, యెంత గొప్ప వ్యక్తి యైనా సరే, అతని బంధువులు బహు దైవారాధనకు పాల్పడి, అదే స్థితిలో మరణిస్తే, వాళ్లను నరకాగ్ని శిక్ష నుండి రక్షించ లేరు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِي اللَّهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ يَلْقَى إِبْرَاهِيمُ أَبَاهُ آزَرَ يَوْمَ الْقِيَامَةِ وَعَلَى وَجْهِ آزَرَ قَتَرَةٌ وَغَبَرَةٌ فَيَقُولُ لَهُ إِبْرَاهِيمُ أَلَمْ أَقُلْ لَكَ لَا تَعْصِنِي فَيَقُولُ أَبُوهُ فَالْيَوْمَ لَا أَعْصِيكَ فَيَقُولُ إِبْرَاهِيمُ يَا رَبِّ إِنَّكَ وَعَدْتَنِي أَنْ لَا تُخْزِيَنِي يَوْمَ يُبْعَثُونَ فَأَيُّ خِزْيٍ أَخْزَى مِنْ أَبِي الْأَبْعَدِ؟ فَيَقُولُ اللَّهُ تَعَالَى إِنِّي حَرَّمْتُ الْجَنَّةَ عَلَى الْكَافِرِينَ ثُمَّ يُقَالُ يَا إِبْرَاهِيمُ مَا تَحْتَ رِجْلَيْكَ فَيَنْظُرُ فَإِذَا هُوَ بِذِيخٍ مُلْتَطِخٍ فَيُؤْخَذُ بِقَوَائِمِهِ فَيُلْقَى فِي النَّارِ رَوَاهُ الْبُخَارِيُّ(٢)

అనువాదం: అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఈ విధంగా స్పష్ట పర్చారు: ప్రళయ దినాన దైవ ప్రవక్త ఇబ్రాహీం తన తండ్రి ఆజర్‌ను చూస్తారు. ఆజర్ ముఖం దుమ్ము ధూళితో నల్లబడి ఉంటుంది. అపుడు ఇబ్రాహీం ఇలా ప్రశ్నిస్తారు: నా హితవును పెడ చెవిన పెట్ట వద్దని చెప్పలేదా? ఇది విని ఆజర్ ఇలా జవాబిస్తాడు: ఈ రోజు నేను నీ మాట తప్పక వింటాను. అపుడు ఇబ్రాహీం అల్లాహ్ ఎదుట ఇలా వేడుకుంటారు: ఓ నా ప్రభువా! నీవు పునరుత్థాన దినాన నన్ను అవమానపర్చవని వాగ్దానం చేశావు కదా! ఈ రోజు నా తండ్రి నీ దయకు అనర్హుడై, హీనుడై ఉన్నాడు. నాకు ఇంతకు మించిన అవమాన మేమికాగలదు? దానికి జవాబుగా అల్లాహ్ ఇలా స్పష్ట పర్చును: నేను అవిశ్వాసుల కొరకు స్వర్గ ప్రవేశాన్ని నిషేధ పర్చాను. ఆ తర్వాత ఇలా తెలుపబడును: ఓ ఇబ్రాహీం! నీ కాళ్ల క్రింద ఏ ముందో చూసుకో! అపుడాయన తన దృష్టిని క్రిందికి సారించగా ఆజర్ ఇనాలతో నిండిన ఒక జంతువు వలె కాన వస్తాడు. ఆ తర్వాత దైవ దూతలు ఆజర్ కాళ్లు పట్టుకుని నరకాగ్నిలో పారవేస్తారు. (బుఖారీ గ్రంథం)[1]

**ధార్మిక అంశం 102:** ప్రళయ దినాన బహు దైవారాధకులు భూమిలోని సర్వ సంపదలను పరిహారంగా చెల్లించి, నరకాగ్ని శిక్ష నుండి విముక్తి పొందాలని ఆశించినా సరే వారి ఆశలు అడియాసలవుతాయి.

---

1) కితాబు బద్‌యిల్ ఖల్‌ఖి

عَنْ أَنَسِ ابْنَ مَالِكٍ رَضِي اللَّهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: يَقُولُ اللَّهُ تَعَالَى لِأَهْوَنِ أَهْلِ النَّارِ عَذَابًا يَوْمَ الْقِيَامَةِ لَوْ أَنَّ لَكَ مَا فِي الْأَرْضِ مِنْ شَيْءٍ أَكُنْتَ تَفْتَدِي بِهِ؟ فَيَقُولُ نَعَمْ فَيَقُولُ أَرَدْتُ مِنْكَ أَهْوَنَ مِنْ هَذَا وَأَنْتَ فِي صُلْبِ آدَمَ أَنْ لَا تُشْرِكَ بِي شَيْئًا فَأَبَيْتَ إِلَّا أَنْ تُشْرِكَ بِي رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: అనస్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఈ విధంగా వివరించారు: ప్రళయ దినాన నరకాగ్నిలో అతి స్వల్ప శిక్ష పొందు వ్యక్తి నుద్దేశించి అల్లాహ్ ఇలా ప్రశ్నించును: భూమిలోని సంపదలన్నీ నీ ఆధీనంలో ఉంటే నీ విముక్తి కొరకు పరిహారంగా వాటిని చెల్లించి ఉండేవాడివా? తప్పక చెల్లిస్తానని అతడు జవాబిస్తాడు. అపుడు అల్లాహ్ ఈ విధంగా స్పష్ట పర్చును: ఓ మానవుడా! నీవు భూలోకంలో నున్నపుడు నేను ఒక చిన్న విషయం మాత్రమే కోరాను. స్వచ్ఛంగా నన్నే ఆరాధించాలని, నా దైవత్వంలో ఇతరులకు భాగం కల్పించవద్దని ఆదేశించాను. కానీ నీవు నా మాట పెడచెవిన పెట్టి నాకు సాటి కల్పించావు. ఇతరులను దేవుళ్ళుగా ఎంచుకుని పూజించావు. (బుఖారీ గ్రంథం)[1]

**ధార్మిక అంశం 103:** బహు దైవారాధకులతో సంబంధాలు పెట్టుకోవటం వల్ల ముస్లింల ధార్మిక వ్యవహారాలకు అంతరాయం కలిగే భయం ఉంటే ఆ సంబంధాలను వెంటనే త్రెంచుకోవాలి.

عَن جَرِيرٍ رَضِي اللهُ عَنْهُ قَالَ أَتَيْتُ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ وَهُوَ يُبَايِعُ فَقُلْتُ يَا رَسُولَ اللهِ ابْسُطْ يَدَكَ حَتَّى أُبَايِعَكَ وَاشْتَرِطْ عَلَيَّ فَأَنْتَ أَعْلَمُ قَالَ أُبَايِعُكَ عَلَى أَنْ تَعْبُدَ اللَّهَ وَتُقِيمَ الصَّلَاةَ وَتُؤْتِيَ الزَّكَاةَ وَتُنَاصِحَ الْمُسْلِمِينَ وَتُفَارِقَ الْمُشْرِكِينَ رَوَاهُ النَّسَائِيُّ (٢) (صَحِيح)

అనువాదం: జరీర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: నేనొక సారి ప్రవక్త గారి చేతిలో చేయివేసి, దేవుని పేర ప్రమాణం చేసి ఇస్లాం ధర్మం పై స్థిరంగా ఉంటానని తెలపడానికి హాజరయ్యాను. ఇతరులు కూడా ప్రమాణం చేయుచుండగా, నేను కూడా ప్రమాణం చేస్తానని, దానికి కావలసిన నిబంధన లేమిటో తమరికే తెలుసు కాబటి తమరే తెలపండని విన్న వించుకున్నాను. అపుడు ప్రవక్త ఇలా బోధించారు: నీవు ప్రమాణం చేసి తు.చ. తప్పకుండా చేయవలసిన కార్యాలేమనగా: ఒక్క అల్లాహ్‌ను మాత్రమే పూజించాలి. నమాజ్ ఆచరించాలి, విధి దానం చెల్లించాలి, ముస్లింల మేలుకోరాలి, బహు దైవారాధకులతో గల సంబంధాలను త్రెంచుకోవాలి.

(నసాయీ గ్రంథం)[2]

---

1) కితాబుర్రిఖాఖ్ 2) అల్‌బానిగారి సహీహ్ సుననె నసాయి 3/3893వ హదీసు

**ధార్మిక అంశం 104: ఏ ప్రదేశంలోనైనాసరే అల్లాహ్‌ను విడిచి ఇతరుల-తప్పుడు దేవుళ్ల పూజ జరుగుతూ ఉంటే, ఆ ప్రదేశంలో అల్లాహ్‌ను పూజించరాదు. ఎందుకంటే దాని వల్ల అపార్థం ఏర్పడే అవకాశముంటుంది.**

عَنْ ثَابِتِ بْنِ الضَّحَّاكِ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ نَذَرَ رَجُلٌ عَلَى عَهْدِ رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ يَنْحَرَ إِبِلًا بِبُوَانَةَ فَأَتَى النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ إِنِّي نَذَرْتُ أَنْ أَنْحَرَ إِبِلًا بِبُوَانَةَ فَقَالَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: **هَلْ كَانَ فِيهَا وَثَنٌ مِنْ أَوْثَانِ الْجَاهِلِيَّةِ يُعْبَدُ؟** قَالُوا لَا قَالَ: **هَلْ كَانَ فِيهَا عِيدٌ مِنْ أَعْيَادِهِمْ؟** قَالُوا لَا قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: **أَوْفِ بِنَذْرِكَ فَإِنَّهُ لَا وَفَاءَ لِنَذْرٍ فِي مَعْصِيَةِ اللَّهِ وَلَا فِيمَا لَا يَمْلِكُ ابْنُ آدَمَ** رَوَاهُ أَبُودَاوُدَ (١) **(صَحِيح)**

అనువాదం: సాబిత్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ఒక వ్యక్తి దైవ ప్రవక్తగారి వద్దకు వచ్చి, తాను బువానా అను ప్రాంతంలో ఒంటె కోస్తానని మ్రొక్కుకున్నానని, అలా చేసే అనుమతి ఉందా అని ప్రశ్నించాడు. అపుడు ప్రవక్త తన అనుచరుల నిలా ప్రశ్నించారు: ఆ ప్రాంతంలో అజ్ఞాన కాలంలో విగ్రహారాధన ప్రతి మార్చన- ఇటువంటిదేమైనా జరుగుతూ ఉండేదా? అటువంటి వేమీ లేదని వాళ్ళు బదులు పలికారు. ప్రవక్త మరల ఇలా ప్రశ్నించారు. ఆ ప్రాంతంలో అవిశ్వాసుల, ముస్లిమేతరుల జాతరలు, తీర్థాలు-ఇటువంటి వేమైనా జరుగుతూ ఉండేవా? అచ్చట అటువంటి వేమి జరిగేవి కాదని ప్రవక్త అనుచరులు సమాధానమిచ్చారు. అపుడు దైవప్రవక్త ఈ విధంగా బోధించారు. నీవుచేసిన మ్రొక్కుబడిని పూర్తి చేసుకో! కానీ ఏ మ్రొక్కుబడియైనా అల్లాహ్ ఆదేశాలకు వ్యతిరేకంగా ఉంటే, అలాగే ఏదైనా మ్రొక్కుబడి మానవుని ఆధీనంలో లేకుంటే అటువంటి మ్రొక్కుబడులను పూర్తి చేయరాదు.

(అబూదావూద్ గ్రంథం)[1]

1) అల్‌బానిగారి సహీహ్ సుననె అబూదావూద్ 2/2834వ హదీసు

# اَلشِّرْكُ الاَصْغَر

# 13. స్వల్ప ద్వైత వివరాలు

ధార్మిక అంశం 105: దిష్టి తగలకూడదని, రోగనివారణ కొరకని రింగులు, గొలుసులు, దారాలు, కడియాలు, తావీజులు వేసుకోవటం కూడా ఒక విధమైన బహుదైవారాధనయే అవుతుంది.

గమనిక: కొందరు ముస్లిం విద్యావేత్తల అభిప్రాయం ప్రకారం ఖుర్‌అన్ వాక్యాలు, ప్రవక్తగారు బోధించిన ప్రార్థనలు వ్రాయబడి ఉన్న తావీజులను ఉపయోగించటం తప్పుకాదు.

ధార్మిక అంశం 106: దిష్టి తగల కూడదని, దుస్సంఘటన జరగ కూడదని వాహనాలకు, ఇండ్లకు, దుకాణాలకు ఎదుట దిష్టి బొమ్మలు, గుఱ్ఱపునాడాలు, మట్టి కుండలు వ్రేలాడగట్టటం కూడా బహుదైవారాధనయే అవుతుంది.

ధార్మిక అంశం 107: నూతన శిశువులకు దిష్టి తగలకూడదనే సంకల్పంతో ఇంటి గుమ్మానికి ప్రత్యేక వృక్షాల కొమ్మలు వ్రేలాడ గట్టటం కూడా అల్లాహ్‌కు విరుద్ధమైన ఆరాధనయే అవుతుంది.

ధార్మిక అంశం 108: దుస్సంఘటనలు జరగకూడదని రక్షణ కోసం చేతి దండలకు ఇమాం జామిన్ పేరున గల తావీజులు కట్టుకోవటం కూడా అల్లాహ్‌ను విడిచి పరులను పూజించటమే అవుతుంది.

عَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ الْجُهَنِيِّ رَضِيَ اللَّهُ عَنْهُ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ
إِلَيْهِ رَهْطٌ فَبَايَعَ تِسْعَةً وَأَمْسَكَ عَنْ وَاحِدٍ فَقَالُوا يَا رَسُولَ اللَّهِ بَايَعْتَ تِسْعَةً وَتَرَكْتَ
قَالَ: **إِنَّ عَلَيْهِ تَمِيمَةً فَأَدْخَلَ يَدَهُ فَقَطَعَهَا فَبَايَعَهُ وَقَالَ مَنْ عَلَّقَ تَمِيمَةً فَقَدْ أَشْرَكَ**
أَحْمَدُ (٢)

అనువాదం: ఉఖ్బా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ఒక సారి దైవ ప్రవక్త గారి చేతిలో చేయి ఉంచి ప్రమాణం చేస్తూ ఇస్లాం స్వీకరించడానికై పది మంది వ్యక్తులు వచ్చారు. అపుడు దైవ ప్రవక్త తొమ్మిది మంది ప్రమాణాలను ఆమోదించి ఒక వ్యక్తికి తన చేతి నివ్వలేదు. ఇక వాళ్లకు అసలు విషయం తెలియక తొమ్మిది మంది ప్రమాణాలను ఆమోదించి, ఒకతనికి చేయి నివ్వక పోవటానికి కారణమడుగగా దైవ ప్రవక్త ఇలా స్పష్ట పర్చెను: ఇతడు తావీజు కట్టుకుని ఉన్నాడు. ఇలా పలికి దైవ ప్రవక్త తన చేత్తో తావీజును త్రెంచి, అతని చేత ప్రమాణం చేయించి ఆమోదించి ఇలా హెచ్చరించారు: ఎవరైతే తావీజు కట్టుకుంటాడో అతడు అల్లాహ్‌ను విడిచి పరులను పూజించినట్లే లెక్క.

(ముస్నద్ అహ్మద్ గ్రంథం)[1]

عَنْ عَبْدِ اللّٰهِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ **الرُّقَى وَالتَّمَائِمَ وَالتِّوَلَةَ شِرْكٌ** رَوَاهُ أَبُوْدَاؤُدَ (١)

అనువాదం: ఇబ్నె మస్‌ఊద్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఇలా హెచ్చరించారు: మంత్ర తంత్రాలు, తావీజులు, కడియాలు వేసుకుంటే అల్లాహ్‌ను విడిచి పరులను పూజించినట్లే అవుతుంది.

(అబూ దావూద్ గ్రంథం)[2]

أَبِي بَشِيرٍ الْأَنْصَارِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّهُ كَانَ مَعَ رَسُولِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ بَعْضِ أَسْفَارِهِ قَالَ فَأَرْسَلَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ رَسُولًا قَالَ عَبْدُ اللّٰهِ بْنُ بَكْرٍ حَسِبْتُ أَنَّهُ قَالَ وَالنَّاسُ فِي مَبِيتِهِمْ **لَا يَبْقَيَنَّ فِي رَقَبَةِ بَعِيرٍ قِلَادَةٌ مِنْ وَتَرٍ أَوْ قِلَادَةٌ إِلَّا قُطِعَتْ** قَالَ مَالِكٌ أُرَى ذَلِكَ مِنَ الْعَيْنِ رَوَاهُ مُسْلِمٌ (٢)

అనువాదం: అబూ బషీర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త గారు తన అనుచరులతో పాటు ఒక ప్రయాణంలో నుండగా, ప్రజలు విశ్రాంతి తీసుకుంటున్నపుడు ప్రవక్తగారు తన దూతను పంపి ఇలా ప్రకటింపజేశారు: ఏ ఒంటె మెడలోనైనా సరే మంత్రించిన త్రాళ్లు, పట్టాలు, మొక్కుబడి కంటెలు వగైరాలు ఉంటే వాటిని వెంటనే త్రెంచి, తీసి పారవేయాలి. ఇమాం మాలిక్ ఇలా తెలిపారు: ఇస్లాంకు మునుపు విగ్రహారాధకులు తమ ఒంటెలకు దిష్టి తగల కూడదనే సంకల్పంతో కంటెలు, పట్టాలు వేసే వారు. కానీ ఇస్లాం ధర్మం అటువంటి మూఢ వస్తువులను నిషేధించింది.

(ముస్లిం గ్రంథం)[3]

---

1) సిల్‌సిలతు అహాదీసుస్సహీహా 492వ హదీసు.

2) సిల్‌సిలతు అహాదీసుస్సహీహా 331వ హదీసు. 3) కితాబుల్లిబాస్

**ధార్మిక అంశం 109: అపశకునాన్ని నమ్మే వ్యక్తి అల్లాహ్‌ను విడిచి పరులను పూజించిన వాడవుతాడు.**

عَنْ فُضَالَةَ ابْنِ عُبَيْدِ الْاَنصَارِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ صَاحِبُ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ اَنَّهُ قَالَ مَنْ رَدَّتْهُ الطِّيَرَةُ فَقَدْ قَارَفَ الشِّرْكَ رَوَاهُ ابْنِ وَهَبٍ فِيْ الْجَامِعِ (٣)

అనువాదం: ఫుజాలా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఈ విధంగా హెచ్చరించారు. ఎవరైనా సరే అపశకునాన్ని నమ్ముతూ తన పనులను మానివేస్తే, అతడు అల్లాహ్‌ను విడిచి పరులను పూజించిన వాడవుతాడు. (ఇబ్నె వహబ్ గ్రంథం)[1]

**ధార్మిక అంశం 110: అల్లాహ్ పేర కాక ఇతరుల పేర ప్రమాణం చేయటం, ఉదాహరణకు తల్లిదండ్రుల పేర, భార్య పేర, ఖుర్‌ఆన్ పేర, కాబా గృహం పేర, సంతానం పేర ప్రమాణం చేయటం బహు దైవారాధన అవుతుంది. అనగా అల్లాహ్‌ను విడిచి పైన పేర్కొన్న వాటిని పూజించినట్లవుతుంది.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ حَلَفَ مِنْكُمْ فَقَالَ فِي حَلِفِهِ بِاللَّاتِ فَلْيَقُلْ لَا إِلَهَ إِلَّا اللّٰهُ وَمَنْ قَالَ لِصَاحِبِهِ تَعَالَ أُقَامِرْكَ فَلْيَتَصَدَّقْ رَوَاهُ مُسْلِمٌ (٢)

అనువాదం: ఉమర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఈ విధంగా హెచ్చరించారు: ఎవరైనాసరే అల్లాహ్‌ను విడిచి ఇతరుల పేర ప్రమాణం చేస్తే అతడు అల్లాహ్‌ను విడిచి ఆ ఇతరులను పూజించిన వాడవుతాడు లేదా ధర్మ తిరస్కారియవుతాడు. (తిర్మిజీ గ్రంథం)[2]

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ حَلَفَ مِنْكُمْ فَقَالَ فِي حَلِفِهِ بِاللَّاتِ فَلْيَقُلْ لَا إِلَهَ إِلَّا اللّٰهُ وَمَنْ قَالَ لِصَاحِبِهِ تَعَالَ أُقَامِرْكَ فَلْيَتَصَدَّقْ رَوَاهُ مُسْلِمٌ (٢)

అనువాదం: అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఈ విధంగా బోధించారు: ఎవరైనా సరే ప్రమాణం చేయునపుడు అల్లాహ్ నామానికి బదులు విగ్రహాల పేరు స్మరిస్తే అతని విశ్వాసం తొలగి పోతుంది కాబట్టి అతడు వెంటనే అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడని, ఆయన తప్ప వేరే యెవరూ దేవుడు కాజాలడని పలికి తన విశ్వాసాన్ని వ్యక్త పర్చాలి. అలాగే ఎవరైనా వ్యక్తి జూదమాడటం

1) సిల్‌సిలతు అహాదీసిస్సహీహా 1065 2) సహీహ్ సునన్ తిర్మిజీ 1241 వ హదీసు

కోసం తన స్నేహితుని పిలిస్తే, పాపం కలుగుతుంది. కాబట్టి దాని పరిహారం కోసం తన స్థోమత ప్రకారం దాన ధర్మాలు చేయాలి.

(ముస్లిం గ్రంథం)[1]

**ధార్మిక అంశం 111:** అల్లాహ్ సంతుష్టి కోసం కాకుండా పరుల పొగడ్త కోసం సత్కార్యాలు చేస్తే, ఆ పరులను పూజించినట్లే అవుతుంది.

عَنْ أَبِيْ سَعِيدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ خَرَجَ عَلَيْنَا رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ وَنَحْنُ نَتَذَاكَرُ الْمَسِيحَ الدَّجَّالَ فَقَالَ أَلَا أُخْبِرُكُمْ بِمَا هُوَ أَخْوَفُ عَلَيْكُمْ عِنْدِي مِنَ الْمَسِيحِ الدَّجَّالِ؟ قَالَ قُلْنَا بَلَى فَقَالَ: الشِّرْكُ الْخَفِيُّ أَنْ يَقُومَ الرَّجُلُ يُصَلِّي فَيُزَيِّنُ صَلَاتَهُ لِمَا يَرَى مِنْ نَظَرِ رَجُلٍ رَوَاهُ اِبْنُ مَاجَة (٣) (صَحِيْح)

అనువాదం: అబూ సయీద్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ప్రవక్తగారి అనుచరులమైన మేము ఒక రోజు మస్జిద్‌లో కూర్చుని దుర్మార్గుడైన దజ్జాల్ గురించి చెప్పుకొనుచుండగా, దైవ ప్రవక్త వచ్చి ఇలా ప్రశ్నించారు: దుర్మార్గుడైన దజ్జాల్ కంటే ఎక్కువగా మిమ్ములను నాశనం చేయగల భయంకర విషయం గురించి మీకు తెలుపనా? తప్పక తెలుపండని మేము కోరినాము. అపుడు ప్రవక్త ఇలా హెచ్చరించారు: ఆ భయంకర విషయం స్వల్ప ద్వైతం. అనగా ఎవరైనా వ్యక్తి నమాజ్ ఆచరణ ప్రారంభించి, ఇతరులు చూస్తుంటే వారి పొగడ్త పొందటానికై నమాజును చక్కగా చేసి ఆచరించటం.

(ఇబ్నెమాజా గ్రంథం హసన్)[2]

**ధార్మిక అంశం 112:** నమాజ్‌ను విడనాడు వ్యక్తి ధర్మ బహిష్కృతుడు మరియు అల్లాహ్‌ను విడిచి పరులను పూజించిన వాడవుతాడు.

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ يَقُولُ سَمِعْتُ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ إِنَّ بَيْنَ الرَّجُلِ وَبَيْنَ الشِّرْكِ وَالْكُفْرِ تَرْكَ الصَّلَاةِ رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: జాబిర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఈ విధంగా హెచ్చరించారు: నమాజు ఆచరించు వాడే అసలు ముస్లిం; నమాజ్ ఆచరించని వాడు ధర్మ తిరస్కారి మరియు విగ్రహారాధకుడవుతాడు. (ముస్లిం)[3]

1) కితాబుల్ ఈమాన్ 2) సహీహ్ సుననె ఇబ్నెమాజా 3389వ హదీసు 3) కితాబుల్ ఈమాన్

**ధార్మిక అంశం 113:** తన జాతకం తెలుసుకోవటం కోసం జ్యోతిష్కులకు చేయి చూపితే, ఆ జ్యోతిష్కులను పూజించినట్లే అవుతుంది.

عَنْ صَفِيَّةَ رَضِيَ اللَّهُ عَنْهَا عَنْ بَعْضِ أَزْوَاجِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ عَنِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: **مَنْ أَتَى عَرَّافًا فَسَأَلَهُ عَنْ شَيْءٍ لَمْ تُقْبَلْ لَهُ صَلَاةٌ أَرْبَعِينَ لَيْلَةً** رَوَاهُ مُسْلِمٌ (٢)

అనువాదం: దైవ ప్రవక్తగారి సతీమణి సఫియ్యా (రజియల్లాహు అన్హా) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఈ విధంగా హెచ్చరించారు. ఎవరైనా సరే జ్యోతిష్కుని వద్దకు వెళ్లి తన జాతకం గురించి- భవిష్యత్కాల జ్ఞానం గురించి అడిగితే నలభై రోజుల వరకు అతడు చేసే పూజలు తిరస్కరింపబడతాయి.

(ముస్లిం గ్రంథం)[1]

**ధార్మిక అంశం 114:** దైవ ప్రవక్తలు, వలీలు, సజ్జనులు మొదలగు వారిని అభిమానించటంలో హద్దు మీరటం వల్లనే, వారిని అల్లాహ్‌కు సమానులుగా భావించి, వారిని పూజించటం ప్రారంభమైంది.

عَنْ أَبِي هُرَيْرَةَ عَنْ رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ **قَالَ مَا أَنْزَلَ اللَّهُ مِنَ السَّمَاءِ مِنْ بَرَكَةٍ إِلَّا أَصْبَحَ فَرِيقٌ مِنَ النَّاسِ بِهَا كَافِرِينَ يُنْزِلُ اللَّهُ الْغَيْثَ فَيَقُولُونَ الْكَوْكَبُ كَذَا وَكَذَا** رَوَاهُ مُسْلِمٌ (٣)

అనువాదం: ఉమర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (స్వ.అ.వ.స) ఈ విధంగా స్పష్ట పర్చారు: క్రైస్తవులు మర్యం కుమారుడైన యేసు గురించి హద్దుమీరి ప్రవర్తించి భ్రష్టులయ్యారు కాబట్టి మీరు నా గురించి హద్దు మీరవద్దు. నేను ఒక దాసుడను మాత్రమే! కావున మీరిలా పలకండి: ముహమ్మద్ అల్లాహ్ యొక్క దాసుడు మరియు అల్లాహ్ యొక్క ప్రవక్త.

(బుఖారీ గ్రంథం)[2]

**ధార్మిక అంశం 115:** నక్షత్రాలకు శక్తులు, ప్రభావాలు ఉంటాయని భావించటం వాటిని పూజించటమే అవుతుంది.

1) కితాబుస్సలాత్ 2) కితాబుల్ ఈమాన్

عَنْ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: لَا تُطْرُونِي كَمَا أَطْرَتِ النَّصَارَى ابْنَ مَرْيَمَ فَإِنَّمَا أَنَا عَبْدُهُ فَقُولُوا عَبْدُ اللّٰهِ وَرَسُولُهُ مُتَّفَقٌ عَلَيْهِ (١)

అనువాదం: అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ.స) ఈ విధంగా స్పష్ట పర్చారు: అల్లాహ్ ఆకాశం నుండి వర్షం రూపంలో శుభ భాగ్యాలు కురిపించినపుడు అనేక మంది ప్రజలు అల్లాహ్ చేసిన ఉపకారాన్ని, మేలును మరచిపోతారు. వర్షాన్ని అల్లాహ్ కురిపించును, కానీ ప్రజలు మాత్రం నక్షత్రాల వల్ల వర్షం కురుస్తుందని భావించి భ్రష్టులవుతుంటారు. (ముస్లిం గ్రంథం)[1]

1) సహీహ్ బుఖారీ. కితాబుల్ అంబియా

# اَلاَحَادِيْثُ الضَّعِيْفَةُ وَ الْمَوْضُوْعَةُ

# 14. నిరాధార కల్పిత వచనాలు

1. అనువాదం: అల్లాహ్ ఇలా తెలిపెనట: నేనొక రహస్యనిధిగా ఉండినాను, నా గొప్పతనం వ్యక్తం కావటానికే నేను సర్వాన్ని సృష్టించాను.

గమనిక: ఇదొక కల్పిత వచనం; (అల్బానీ పరిశోధన- కల్పిత వచనాల సంకలనం:66)

2. అనువాదం: ఎవరైనా తన స్వీయ వాస్తవం తెలుసుకుంటే తన దేవుని వాస్తవం తెలుసుకున్నట్లే.

గమనిక: ఇదొక నిరాధార వచనం; (అల్బానీ పరిశోధన-కల్పిత వచనాల సంకలనం; సంపుటం:1; వచనం:66)

3. అనువాదం: దైవ ప్రవక్త ఇలా తెలిపెనట: ఎవరైనాసరే నన్ను తెలుసుకుంటే దేవుడిని తెలుసుకున్నట్లే! ఎవరైనా నన్ను చూస్తే దేవుడిని చూసినట్లే! (రియాజుస్సాలిహీన్; పేజి:72)

గమనిక: ఇదొక కల్పిత వచనం; (షరీఅత్-తరీఖత్; పేజి: 463)

4. అనువాదం: అల్లాహ్ ఇలా తెలిపెనట: నేను ముహమ్మద్ (స.అ.వ.స)ను నా ముఖ కాంతితో సృష్టించాను. ముఖమంటే పూర్తిగా నేనే. (రియాజుస్సాలిహీన్: 90)

గమనిక: ఇదొక కల్పిత వచనం; (షరీఅత్-తరీఖత్:463)

5. అనువాదం: దైవ ప్రవక్త ఇలా తెలిపినారట: ఓ జాబిర్! అల్లాహ్ మొట్ట మొదట తన కాంతి నుండి నీ ప్రవక్త కాంతిని సృష్టించెను.

గమనిక: ఇదొక అసత్యవచనం; (సీరతున్నబీ- రచన: సయ్యద్ సులైమాన్ నద్వీ; సంపుటం: 4;పేజీ: 737)

6. అనువాదం: దైవ ప్రవక్త ఇలా తెలిపినారట: అల్లాహ్ నన్ను తన కాంతి నుండి సృష్టించెను. నా కాంతి నుండి అబూ బకర్‌ను సృష్టించెను, అబూ బకర్ కాంతి నుండి ఉమర్‌ను సృష్టించెను, ఉమర్ కాంతి నుండి నా అనుచరకూటమిని

సృష్టించెను. ఉమర్ స్వర్గ వాసులందరికీ వెలుగు వంటివారు.

గమనిక: ఇది వట్టి అబద్ధం; (మీజానుల్ ఏతిదాల్- రచన: జహబీ; సంపుటం: ఒకటి; పేజీ:166)

7. అనువాదం: దైవ ప్రవక్త ఇలా తెలిపినారట: జిబ్రయీల్ నా వద్దకు వచ్చి ఇలా అన్నారు: అల్లాహ్ ఇలా పలికెను: నీవే లేకపోతే స్వర్గ నరకాలను సృష్టించే అవసరం ఉండేది కాదు.

గమనిక: పైన పేర్కొన్న వచనం వట్టి అబద్ధం; (అల్ అసారుల్ మర్ఫూఅ ఫిల్ అఖ్బారిల్ మౌజూఆ;పేజీ:44)

8. అనువాదం: అల్లాహ్ ఇలా పలికెనట: ఓ ముహమ్మద్! నీవే లేకపోతే ప్రపంచాన్ని సృష్టించక పోదును.

గమనిక: ఇదొక అసత్య వచనం; (కల్పిత వచనాలు- రచన: ఇబ్నె జౌజీ; సంపుటం: ఒకటి; పేజీ: 289)

9. అనువాదం: ఓ ముహమ్మద్! నీవే లేకపోతే భూమ్యాకాశాలను సృష్టించక పోదును.

గమనిక: ఇదొక కల్పిత వచనం; (కల్పిత వచనాల సంకలనం-రచన-అల్బానీ; సంపుటం: ఒకటి; వచనం:282)

10. అనువాదం: అల్లాహ్ ఇలా పలికెనట: ఓ ముహమ్మద్! నీవే నేను, నేనే నీవు.

గమనిక: ఇదొక కల్పిత వచనం; (షరీఅత్- తరీఖత్: 463)

11. అనువాదం: దైవ ప్రవక్త తన అనుచరులనిలా ప్రశ్నించారట: అందరి కంటే గొప్ప విశ్వాసం గల వారెవరు? దేవ దూతలని వారు జవాబిచ్చారట. అపుడు ప్రవక్త ఇలా అన్నారట: దేవ దూతలు తమ ప్రభువు వద్దనే ఉంటారు కాబట్టి వారు తప్పక విశ్వసిస్తారు. కాబట్టి వారి విశ్వాసంలో గొప్ప తనం లేదు. అపుడు ఆయన అనుచరులిలా పలికారట: దైవ ప్రవక్తల విశ్వాసం అతి గొప్పది కావచ్చు. ఇది విని ప్రవక్త ఇలా పలికారట: ప్రవక్తలకు సూటిగా దైవ సందేశం అందుతుంది కాబట్టి వారు తప్పక విశ్వసిస్తారు. కావున వారి విశ్వాసంలో గొప్పతనం లేదు. అపుడు ప్రవక్తగారి అనుచరులిలా తెలిపారట: అయితే మా విశ్వాసం గొప్పది కావచ్చు. దానిపై ప్రవక్త ఇలా అన్నారట: నేను మీ మధ్య ఉన్నాను కాబట్టి మీరు తప్పక విశ్వసిస్తారు. కావున మీ విశ్వాసం గొప్పది కాదు. చివరకు ప్రవక్త ఇలా స్పష్ట పర్చారట:

మీ తర్వాతి కాలంలో వచ్చు ముస్లింల విశ్వాసం అందరి కంటే గొప్పది. ఎందుకంటే వారు ధార్మిక గ్రంథాలలోని సందేశాలను పఠించి వాటి ప్రకారం విశ్వసిస్తారు.

గమనిక: ఇది నమ్మదగిన వచనం కాజాలదు; (కల్పిత వచనాల సంకలనం- రచన: అల్బానీ; సంపుటం: రెండు; పేజీ: 647)

12. అనువాదం: ఉమర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారట: దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా పలికారట: బహు దైవారాధకులకు సత్కార్యాల వల్ల ఏ ప్రయోజనమూ లభించనట్లే, విశ్వాసులు యే పాపం చేసినా దాని వల్ల నష్టం కలగదు.

గమనిక: ఇది వట్టి కల్పిత వచనం; (కల్పిత వచనాలు- సంపుటం: ఒకటి)

13. అనువాదం: విశ్వాసంలో హెచ్చు తగ్గులు జరుగుతాయని ఎవరైనా పలికితే అతడు అల్లాహ్ ఆదేశాన్ని ధిక్కరించినవాడవుతాడు. అల్లాహ్ తలచుకుంటే నేను విశ్వాసకుడను అని యెవరైనా పలికితే అతనికి ఇస్లాం ధర్మంలో యెటువంటి స్థానమూ ఉండదు.

గమనిక: ఇది వట్టి కల్పితం; (ఫవాయిదె మజ్మూఆ; వచనం: 1294)

14. అనువాదం: స్థిరమైన పర్వతాల వలె విశ్వాసం కూడా మనసులో స్థిరంగా ఉంటుంది. విశ్వాసంలో హెచ్చుతగ్గులు జరుగుతాయని భావించువాడు ధర్మ తిరస్కారియవుతాడు.

గమనిక: ఇది వట్టి కల్పిత వచనం; (కల్పిత వచనాల సంకలనం- రచన: అల్బానీ; సంపుటం: ఒకటి; వచనం: 462)

15. అనువాదం: విశ్వాసానికి రెండే రెండు భాగాలు; అవి సహనం, కృతజ్ఞత.

గమనిక: ఇది వట్టి కల్పిత వచనం; (కల్పిత వచనాల సంకలనం-రచన: అల్బానీ; వచనం: 625)

16. అనువాదం: మాతృ భూమిని ప్రేమించటం కూడా విశ్వాసంలోని ఒక భాగమే.

గమనిక: ఇది వట్టి బూటక వచనం; (కల్పిత వచనాల సంకలనం- రచన: అల్బానీ; సంపుటం: ఒకటి; వచనం: 36)

17. అనువాదం: మీరు ఉన్ని వస్త్రాలు తొడగండి, దాని వల్ల మీరు మనసుల్లో విశ్వాస తీయదనాన్ని చవి చూడ గలరు.

గమనిక: ఇది వట్టి అబద్ధం. (కల్పిత వచనాల సంకలనం- రచన: అల్బానీ; సంపుటం: ఒకటి; వచనం: 90)

18. అనువాదం: అల్లాహ్ ఇలా పలికెనట: నా ప్రియ భక్తులు నా గుడారంలో ఉంటారు. కాబట్టి నేను తప్ప వేరే యెవరూ వారిని గుర్తు పట్ట లేరు.

గమనిక: ఇది అల్లాహ్ పలుకు కాజాలదు. ఇదొక కల్పిత వచనం; (షరీఅత్-తరీఖత్: 466)

19. అనువాదం: అల్లాహ్ ఇలా పలికెనట: అల్లాహ్ యొక్క భక్తులే అల్లాహ్‌కు శిష్యులు.

గమనిక: ఇది అల్లాహ్ పలుకు కాజాలదు. ఇదొక కల్పిత వచనం; (షరీఅత్- తరీఖత్: 466)

20. అనువాదం: నా ధర్మానుచర కూటమిలో ముప్పై మంది మహాత్ములుంటారు. వారి ద్వారానే ఈ భూమి నిలిచి ఉంటుంది. వారి ద్వారానే ఈ లోకంలో వర్షం కురుస్తుంది. అంతేకాక వారి ద్వారానే మీకు విజయం లభించగలదు.

గమనిక: ఇదొక నిరాధార వచనం; (జయీఫ్ జామిఎ సగీర్; రచన: అల్బానీ; వచనం: 2267)

# "రబ్బిగ్‌ఫిర్ వర్‌హమ్"

ప్రభూ! నన్ను క్షమించు, నామీద దయజూపు

## ఓ సర్వలోక ఆరాధ్య దేవా!

భూమ్యాకాశాలు, వాటిమధ్య ఉన్న సమస్త వస్తువుల సృష్టికర్తవి, వాటి యజమానివి నీవే. భూమ్యాకాశాలు, వాటిమధ్య ఉన్న సమస్త వస్తువులను నిలబెట్టినవాడివి నీవే భూమ్యాకాశాలు, వాటి మధ్య జరిగే ప్రతి పనికి వ్యూహరచన చేసేవాడివీ నీవే. భూమ్యాకాశాలు, వాటి మధ్య ఉన్న ప్రతి వస్తువుని పోషించేవాడివి నీవే. పొగడ్తలు, ప్రశంసలన్నీ నీకే శోభిస్తాయి.

## మహోన్నతుడా.. మహిమాన్వితుడా!

అస్తిత్వం, గుణగణాల రీత్యా నీవు సాటిలేని మేటివి. నీకు ఉపమానం లేదు. నీకు భాగస్వాములు ఎవరూ లేరు. సహవర్తులు కూడా ఎవరూ లేరు. నీవు లోపాలకు అతీతుడవు. ప్రశంసలు, పొగడ్తలన్నీ నీకే శోభిస్తాయి.

## దయామయుల్లో కెల్లా గొప్ప దయామయా....!

నీవు పరిపాలకులందరిలోకెల్లా గొప్ప పరిపాలకుడివి. కరుణించే వారందరిలో కెల్లా మహా కరుణామయుడివి. దయజూపే వారందరిలోకెల్లా పరమ దయామయుడివి. గౌరవవంతుల్లోకెల్లా గొప్ప గౌరవవంతుడివి. పౌరుషం కల వారందరిలో కెల్లా మహా పౌరుషవంతుడివి. ప్రశంసలు, పొగడ్తలన్నీ నీకే శోభిస్తాయి.

## కరుణామయుల్లోకెల్లా గొప్ప కరుణామయా !

గ్రంథాన్ని అవతరింపజేసినవాడివి నీవే. ముహమ్మద్ (సల్లం) బిన్ అబ్దుల్లాహ్‌ను ప్రవక్తగా నియమించి పంపింది నీవే. ముహమ్మద్ (సల్లం)ను శుభవార్తాహరునిగా, హెచ్చరికలు చేసేవాడిగా నియమించి పంపించింది నీవే. మమ్మల్ని శ్రేష్ఠసమాజంగా రూపొందించినవాడివి నీవే. మాకు ఇస్లాం ధర్మం మీద నడవటం సులభం చేసినవాడివి నీవే. ప్రశంసలు, పొగడ్తలన్నీ అల్లాహ్‌కే శోభిస్తాయి.

## దానశీలుల్లోకెల్లా మహాదానశీలి...!

**మా సుదీర్ఘ జీవితపు ఒక్కో క్షణాన్ని శ్రేయోశుభాలతో, సాఫల్యక్షేమాలతో గడిపేవాడివి నీవే. ఇప్పుడు.. జీవితపు ప్రయాణం అయిపోవచ్చింది. జీవిత నౌక ఒడ్డుకు చేరబోతోంది.** జీవిత గమ్యం ముందు కనిపిస్తోంది. ఆ గమ్యంలో ప్రతి క్షణంలోనూ నీ దయ, నీ ఉపకారం, నీ కరుణా కటాక్షాలు అవసరమవుతాయి. నీ నిరపేక్ష సన్నిధిలో నీ పాపిష్టిదాసులమైన మేము చేతులు చాపి నీ కరుణాకటాక్షాల భిక్షం అడుక్కుంటున్నాం.

కరుణామయుడవు, కృపాశీలుడవయిన ప్రభువా...! నీ కరుణాకటాక్షాలతో జీవితపు చరమ ఘడియలు మా కొరకు సులభం చెయ్యి.

కరుణామయుడవు, కృపాశీలుడవు అయిన ప్రభువా! నీ కరుణా కటాక్షాలతో మరణ సమయంలో మా దగ్గరికి కారుణ్య దూతల్ని పంపించాలి.

కరుణామయుడవు కృపాశీలుడవయిన ప్రభువా! మరణించే సమయంలో నీ కరుణాకటాక్షాలతో 'లా ఇలాహ ఇల్లల్లాహ్' కలిమా పఠించే అదృష్టాన్ని ప్రసాదించు.

కరుణామయుడవు, కృపాశీలుడవైన ప్రభువా! మా ఆత్మల కొరకు నీ కరుణాకటాక్షాలతో ఆకాశద్వారాలు తెరువాలి.

కరుణామయుడవు కృపాశీలుడవైన ప్రభువా! నీ సన్నిహిత దూతలను నీ కరుణా కటాక్షాలతో మా పాలిట శ్రేయోశుభాల సాక్షులుగా నియమించు.

కరుణామయుడవు కృపాశీలుడవైన ప్రభువా! నీ కరుణా కటాక్షాలతో మా పేర్లు ఇల్లియ్యీన్‌లో నమోదు చేయమని ఆదేశించు.

కరుణామయుడవు కృపాశీలుడవైన ప్రభువా! మమ్మల్ని నీ కరుణా కటాక్షాలతో సమాధిలోని భయాందోళనల నుంచి సురక్షితంగా ఉంచాలి.

కరుణామయుడవు కృపాశీలుడవైన ప్రభువా! మా సమాధుల్లో నీ కరుణా కటాక్షాలతో పౌర్ణమినాటి పండు వెన్నెల నింపాలి.

కరుణామయుడవు కృపాశీలుడవైన ప్రభువా! నీ కరుణా కటాక్షాలతో మా సమాధులను కనుచూపుమేరకు విశాల పరచు.

కరుణామయుడవు కృపాశీలుడవైన ప్రభువా! నీ కరుణాకటాక్షాలతో మా సమాధిని స్వర్గవనాల్లోని ఒక వనంగా మార్చాలి.

కరుణామయుడవు కృపాశీలుడవైన ప్రభువా! పాపాత్ములమైన మేము నీ

కరుణాకటాక్షాల బిచ్చగాళ్ళం. నీ కరుణాకటాక్షాల భిక్షం అడుక్కుంటున్నాం.

**కరుణామయుడవు కృపాశీలుడవైన ప్రభువా! నీ అనంత కరుణా కటాక్షాలతో మా** సంచులు నింపు.

కరుణామయుడవు కృపాశీలుడవైన ప్రభువా! కరుణించు.

కరుణామయుడవు కృపాశీలుడవైన ప్రభువా! కరుణించు.

పాపాలను మరుగుపరిచేవాడవు, క్షమాశీలుడవైన ప్రభువా! కరుణించు.

మహోపకారి, అనుగ్రహప్రదాతవు అయిన ప్రభువా....! కరుణించు.

﴿رَبِّ اغْفِرْ وَارْحَمْ وَاَنْتَ خَيْرُ الرّٰحِمِيْنَ﴾

"ప్రభూ! క్షమించు, కరుణించు, నీవే కరుణించేవారందరిలోకెల్లా గొప్ప కరుణామయుడివి."

(సూరె మూమినూన్, 118వ సూక్తి)

# ఇదే మా సందేశం

وَمَآ ءَاتَىٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَىٰكُمْ عَنْهُ فَٱنتَهُوا۟

అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తన అనుచర వర్గానికి దేని గురించి ఆదేశించారో, దేనిని స్వయంగా ఆచరించి చూపించారో, మరి దేన్ని అనుమతించారో దాన్ని యథావిధిగా ఆచరించాలి. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "దైవప్రవక్త మీకు ఇచ్చిన దానిని పుచ్చుకోండి. ఇంకా ఆయన మిమ్మల్ని వారించిన దానికి దూరంగా ఉండండి." *(దివ్యఖుర్ఆన్-59:7)*

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تُقَدِّمُوا۟ بَيْنَ يَدَىِ ٱللَّهِ وَرَسُولِهِۦ

దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) తన జీవిత కాలంలో చేయని దానిని మీరు మీ ఇష్టానుసారం చేసి కొత్తపుంతలు తొక్కకండి. అలా చేస్తే మీరు దైవప్రవక్త (సఅసం) విధానాన్ని నిర్లక్ష్యం చేసిన వారవుతారు. దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా హెచ్చరించాడు: "విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను మించిపోయే యత్నం చేయకండి." *(దివ్యఖుర్ఆన్-49:1)*


يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ أَطِيعُوا۟ ٱللَّهَ وَأَطِيعُوا۟ ٱلرَّسُولَ وَلَا تُبْطِلُوٓا۟ أَعْمَٰلَكُمْ


మహనీయ ముహమ్మద్ (సఅసం) గారి విధానమే ఆదర్శనీయం, అనుసరణీయం. దాన్ని కాదని ఇతరత్రా విధానాలను అనుసరించి, ఇతరుల అభిప్రాయాలను ప్రమాణంగా తీసుకుని మీ సదాచరణలను పాడుచేసుకోకండి. ఈ విషయాన్నే పరమ ప్రభువు తన గ్రంథంలో ఇలా పేర్కొన్నాడు. "ఓ విశ్వసించిన వారలారా! అల్లాహ్‌కు, మరియు ఆయన ప్రవక్త (స)కు విధేయత చూపండి. ఇంకా మీ ఆచరణలను వృథా చేసుకోకండి." *(దివ్యఖుర్ఆన్-47:33)*


మా సందేశంతో ఏకీభవించే వారంతా మాతో సహకరించాలని కోరుతున్నాము.


హదీస్ పబ్లికేషన్స్
హైదరాబాద్, ఏ.పి.






















































హదీస్ పబ్లికేషన్స్, హైదరాబాద్